అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శుక్రవారం 19-4-2024 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 109 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు + వెల : 6.50



మాట్లాడుతున్న బీవీ రాఘవులు చిత్రంలో తమ్మినేని, వీరయ్య, జ్యోతి

"ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలను కాంగ్రెస్ కలుపుకుపోవాలి. కానీ ప్రధాన పార్టీగా కాంగ్రెస్ ఆ ప్రయత్నం చేయడం లేదు. కలిసొచ్చే పార్టీలతో సంప్రదింపులు ఆ పార్టీ బాధ్యత"

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

రేవంత్..బీజేపీని అడ్డుకో

తెలంగాణలో ఆ పార్టీ ఒక్క సీటు గెలవకుండా చూడు

"మా కృషికి మీరు తోడుకావాలి. కేరళలో కాంగ్రెస్సే సీపీఐ(ఎం)కు ప్రధాన ప్రతిపక్షం. అయినా మేం బీజేపీని అడుగు పెట్టనివ్వలేదు. పార్లమెంటు ఎన్నికల్లో సీపీఐ(ఎం)ను ఆదరించాలి. దేశంలో వామపక్షాల బలం పెరగాలి. బీజేపీ, దాని మిత్రపక్షాలను ఓడించాలి. ఒకే దేశం ఒకే ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ప్రమాదం. ప్రజాస్వామ్యానికి, లౌకికత్వానికి కేంద్రం హాని కలిగిస్తోంది. పన్నుల్లో 50 శాతం నిధులను రాష్ట్రాలకు కేటాయించాలి"

-సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

వివరాలు 3లో

తెలుగులో ఎన్నికల ప్రణాళిక విడుదల

నేడు భువనగిరి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్ నామినేషన్



- రైల్వే స్టేషన్ నుంచి ఏఆర్ గార్డెన్ వరకు భారీ ర్యాలీ, సభ
- అంబేద్కర్ చౌరస్తా వద్ద రోడ్ షో
- హాజరుకానున్న బీవీ రాఘవులు, తమ్మినేని
- ప్రజలు,పార్టీ శ్రేణులు భారీగా తరలిరండి : చెరుపల్లి సీతారాములు

3లో..



మాట్లాడుతున్న కేసీఆర్

మనల్నే వదలనోడు వాళ్లనొదుల్తడా?

ఏడాది తర్వాత కాంగ్రెస్ సర్కార్‌లో గందరగోళం

- మోడీ ఓ దుర్మార్గుడు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనాలని చూసిండు
- రేవంత్ బీజేపీలోకి వెళతాడని నేను అనుకోవటం లేదు
- 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నాతో టచ్‌లో ఉన్నరు
- లిక్కర్ కేసంతా ఉత్తిదే
- బీఎల్ సంతోశ్ వ్యవహారంలో ప్రధాని మనపై కక్షగట్టిండు : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'గతంలో బీఆర్ఎస్‌కు 104 మంది ఎమ్మెల్యేలున్నప్పుడే ప్రధాని మోడీ మన సర్కారును కూల్చాలని చూసిండు. ఆయన అంతటి దుర్మార్గుడు. అలాంటిది ఇప్పుడు 64 మంది ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్‌ను వదలిపెడతడా..? మోడీ మూడోసారి అధికారంలోకి వస్తే కచ్చితంగా రేవంత్ సర్కార్‌ను కూలుస్తడు...' అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఏడాది తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం గందరగోళంలో పడుతుందంటూ ఆయన హాట్ హాట్ కామెంట్లు చేశారు. రేవంత్ బీజేపీలోకి వెళతాడని తాను భావించటం లేదన్నారు. ఒకవేళ ఆయన ఆ పార్టీలోకి వెళ్లినా... కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వెళ్లబోరని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు ప్రయత్నించిన వారిని దొరకబట్టామని అన్నారు. ఆ కేసులో బీజేపీ నేత బీఎల్ సంతోశ్‌ను అరెస్టు చేసేందుకు రాష్ట్ర పోలీసులను ఢిల్లీకి పంపించామని చెప్పారు. అప్పటి నుంచి మోడీ... బీఆర్ఎస్‌పై కక్ష కట్టారని విమర్శించారు. అందుకే కవితను అరెస్టు చేసి జైలుకు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. లిక్కర్ కేసంతా ఉత్తిదేనంటూ ఆయన ఈ సందర్భంగా కొట్టిపారేశారు.

గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థులకు కేసీఆర్ బీఫాంలను అందజేశారు. ఎన్నికల నియమావళిని అనుసరించి ఎలక్షన్ ఖర్చుల కోసం ఒక్కో అభ్యర్థికి రూ.95 లక్షల చెక్కును అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ఎంపీ అభ్యర్థులతోపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, శాసన సభ, మండలి మాజీ సభ్యులు, ఆ పార్టీ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు, జడ్పీ చైర్‌పర్సన్లు, ముఖ్యులు హాజరయ్యారు. వారందరినీ ఉద్దేశించి కేసీఆర్ మాట్లాడుతూ... గతంలో బీఆర్ఎస్‌లో ఉండి, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరిన నేతలు ఇప్పుడు బాధపడుతున్నారని చెప్పారు. 'అధికారంలో ఉంది కదాని హస్తం పార్టీలోకి వెళితే...అక్కడంతా ...3లో

ఫుడ్ పాలిట్రిక్స్

లోక్‌సభ ఎన్నికల వేళ వెజ్..నాన్ వెజ్ రాజకీయం

సార్వత్రికంలో గెలవటానికి బీజేపీ ఎన్నో అడ్డదారులు వెతుకుతోంది. మతంతో రెచ్చగొడుతున్నా.. ఆశించిన మేర ఫలితాలు కనిపించటం లేదన్న భావన ఆ పార్టీ నేతల్లో వ్యక్తమవుతోంది. ఇప్పుడు తినే తిండిలోనూ రాజకీయ కోణంతో ఓట్లు రాల్చుకునే ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే వెజిటేరియన్, నాన్ వెజిటేరియన్ అంటూ కమలం పార్టీ చేస్తున్న ఫుడ్ పాలిట్రిక్స్ హాట్ టాపిక్‌గా మారాయి.



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తినే తిండి విషయంలో ఎవరి ఇష్టాయిష్టాలు వారివి. అయితే ఇటీవల ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ చేపల వీడియో పోస్టు చేస్తే.. దాన్ని బీజేపీ రాజకీయ అస్త్రంగా మలుచుకునే ప్రయత్నం చేస్తోంది. తాను స్వచ్ఛ వెజిటేరియన్ అంటూ ఉప్మా తింటూ ప్రధాని మోడీ ఫోజులివ్వగా...బీజేపీ ఐటీసెల్ తెగ ప్రచారం చేస్తోంది. దేన్నైనా రాజకీయం చేయాలనే ధోరణి కమలం పార్టీలో కనిపించటంతో.. ఈ లోక్‌సభ ఎన్నికల సీజన్‌లో ఆహారం కూడా రాజకీయ చర్చగా మారింది.. అయితే ఈ ఫుడ్ పాలిటిక్స్ ఓటర్లను ఏమేరకు ప్రభావితం చేస్తాయన్న టాక్ అందరినోళ్లలో నానుతోంది.

లాలూ నుంచి షురూ..

రాజకీయ నాయకులు ఓటర్లతో కనెక్ట్ కావడానికి ఆహార రూపకాలను ఉపయోగిస్తున్నారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ దశాబ్దాల నాటి "జబ్ తక్ సమోసా మే రహేగా ఆలూ, బీహార్ మే రహేగా లాలూ" నినాదం ఇప్పటికీ మన చెవుల్లో మారుమోగుతూనే ఉంది. ప్రధాని మోడీ తన "చాయ్ వాలా" (టీ అమ్మేవాడు) మూలాలను ప్రయోగించారు. వాస్తవానికి, 2014 లోక్‌సభ ఎన్నికల సమయంలో, ఆయన 'చాయ్ పే చర్చా' ప్రచారం ద్వారా ఓటర్లతో కనెక్ట్ అయ్యారు. ఇపుడు చాయ్ వాలా సంగతి మర్చిపోయారు. అవసరాన్ని బట్టి పూటకో గెటప్‌లో ప్రచారం చేయటమే కాదు... ప్రతిపక్షాలపై అదుపులేనట్టుగా ప్రసంగాలు చేస్తూనే ఉన్నారు.

ఉప్మా సే మైసూర్‌పాక్

దక్షిణాది ఓటర్లను ప్రభావితం చేసేందుకు ఉప్మా అంటే ఎక్కడా లేని ఇష్టమున్నట్టు మోడీ ఫోజులిచ్చారు. ఉప్మా తనకు ఇష్టమైన తమిళ ఆహారం అని, పొట్టలో తేలికగా, సులభంగా జీర్ణం కావడానికి అతను పొంగల్‌ను కూడా ఇష్టపడతానని చెప్పారు. దీన్ని బట్టి చూస్తే..నార్త్, ఈస్ట్‌లో బీజేపీలో సీట్లు తగ్గే ఛాన్స్ ఉండటంతో..దక్షిణాది ఓటర్లను బుట్టలో వేయటానికి ఉప్మా టేస్టు గురించి ప్రచారం చేసుకుంటున్నారనిపిస్తోంది.

స్టాలిన్‌కు అప్యాయంగా..

స్టాలిన్‌కు రాహుల్ మైసూర్ పాక్ బహుమతిగా ఇవ్వటం తమిళనాడులో విపరీతమైన ప్రచారంలో ఉన్నది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కోసం ప్రధానంగా నెయ్యి, శెనగపిండితో తయారు చేసిన ప్రముఖ స్వీట్ మైసూర్ పాక్‌ను కొనుగోలు చేయడానికి కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ రోడ్డు డివైడర్‌పై నుండి దూకినట్టు చూపించిన వీడియో ఒకటి వెలువడింది. ఈ వీడియోను తన హ్యాండిల్‌లో ...13లో

నేడే తొలిదశ ఎన్నికలు

- 21 రాష్ట్రాల్లో 102 లోక్‌సభ స్థానాలకు పోలింగ్
- బరిలో 1,625 మంది అభ్యర్థులు
- పోటీలో మహిళా అభ్యర్థులు 8 శాతమే

3లో..

ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా ఉండాలి

- ఎటువంటి అనుమానాలకు తావివ్వొద్దు
- స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలి
- వంద శాతం వీవీ ప్యాట్ స్లిప్‌ల మ్యాచింగ్‌పై సుప్రీంకోర్టు తీర్పు రిజర్వ్

5లో..



నామినేషన్ దాఖలు చేస్తున్న మల్లు రవి

తొలి రోజు నామినేషన్ల పర్వం

పత్రాలు సమర్పించిన కీలక నేతలు

కాంగ్రెస్, బీజేపీ, స్వతంత్ర అభ్యర్థులు

నవతెలంగాణ-విలేకరులు

తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల శంఖారావం ప్రారంభమైంది. గురువారం ప్రారంభమైన నామినేషన్ల పర్వం ఈ నెల 25వ తేదీ వరకు కొనసాగనున్నది. తొలిరోజు వివిధ పార్టీలకు చెందిన కీలకనేతలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీలు నిర్వహించారు. మేడ్చల్-మల్కాజిగిరి పార్లమెంట్ స్థానానికి గురువారం 8 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. మల్కాజిగిరి జిల్లా పార్లమెంట్ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా ఈటల రాజేందర్, అలాగే బీజేపీ అభ్యర్థిగానే ఆయన భార్య ఈటల జమున నామినేషన్ దాఖలు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పాలది పవన్ కుమార్, బేగరి లోకేష్, చిలకా చంద్రశేఖర్, మలోటు శంకర్, అలయెన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థిగా మేడే సత్యం నామినేషన్ దాఖలు చేశారు. పెసరికాయల పరీక్షిత్తు రెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థిగా రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా మొత్తం 9 నామినేషన్లు దాఖలయ్యాయి.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానానికి బీజేపీ అభ్యర్థి డీకే అరుణ మహబూబ్‌నగర్ కలెక్టర్ రవికుమార్‌కు తన నామినేషన్ పత్రాలు అందజేశారు. నాగర్‌కర్నూల్ ఎస్సీ రిజర్వ్‌డ్ పార్లమెంట్‌కు బీజేపీ పార్టీ అభ్యర్థిగా పోతుగంటి భరత్ ప్రసాద్ తన మొదటి సెట్ నామినేషన్ పత్రాలు సమర్పించగా, ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మల్లు రవి తన నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్‌కు సమర్పించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో తొలి రోజు ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి నాలుగు నామినేషన్లు, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఒక నామినేషన్ సమర్పించారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థిగా రఘునందన్‌రావు, కాంగ్రెస్ ...13లో



క్లీన్ ఇమేజ్‌ని చూడండి

రియల్టర్‌ను కాదు..కాంట్రాక్టర్‌ను కాదు

- ఇప్పటి వరకూ నాపై అవినీతి మచ్చలేదు
- తెలంగాణ, సికింద్రాబాద్ కోసం ఎంతో చేశా
- అభివృద్ధి చేయలేదనుకుంటే ఓటెయ్యకండి : కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో చేసిన అభివృద్ధి పనులను, తన క్లీన్ ఇమేజ్‌ని చూసి ప్రజలు ఆదరించాలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి కోరారు. బీజేపీ లేకపోతే తాను లేననీ, తనపై ఇప్పటి వరకూ అవినీతి మచ్చ లేదని చెప్పారు. తాను రియల్టర్‌ను, కాంట్రాక్టర్‌ను కాదని స్పష్టం చేశారు. రియల్టర్లు, కాంట్రాక్టర్లను బెదిరించిన దాఖలాలు కూడా లేవన్నారు. గురువారం హైదరాబాద్‌లో ప్రగతి నివేదిక పేరుతో ఐదేండ్ల పాలన గురించి వివరించారు. కరోనా కాలంలో రాష్ట్రాలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు సేవలందించడంలో, ఆర్టికల్ 370 రద్దు విషయంలో, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించానని చెప్పారు. పదేండ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రూ.10 లక్షల కోట్లు కేటాయించిందని గణాంకాలతో సహా వివరించారు. జాతీయ రహదారులు, రైల్వేలైన్లు, యూనివర్సిటీల ...13లో

3.31 కోట్ల మంది ఓటర్లు

రాష్ట్రంలో నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిందే

- ఆన్‌లైన్‌లోనూ నామినేషన్ దాఖలు చేయొచ్చు
- తొలి రోజు 48 నామినేషన్లు
- మహిళా ఓటర్లు పెరిగారు : సీఈవో వికాస్ రాజ్ వెల్లడి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 3.31 కోట్ల మంది ఓటర్లున్నారని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కంటే ప్రస్తుతం మహిళా ఓటర్ల సంఖ్య పెరిగిందని తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 18 నుంచి 19 ఏండ్ల మధ్య వయస్సున్న ఓటర్లు దాదాపు 10 లక్షల ...5లో

వేసవి తాగునీటికి సాగర్ నీరు

తెలంగాణకు 8.5 టీఎంసీలు

ఏపీకి 5.5 టీఎంసీలు : కేఆర్ఎంబీ ఆదేశాలు 13లో

కరీంనగర్ టిక్కెట్ అందుకే ఆపారా?

బీఆర్ఎస్ కీలక నేతకు కాంగ్రెస్ వల | నిలుపుకునేందుకు బీఆర్ఎస్ యత్నం

- బీజేపీ కీలక నేతలు సైతం కాంగ్రెస్‌కు టచ్‌లో...
- ఆసక్తి గొలుపుతున్న తెరచాటు మంతనాలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో లోక్‌సభ నామినేషన్ల పర్వం మొదలైంది. కానీ కాంగ్రెస్‌కు అత్యంత కీలకమైన కరీంనగర్, ఖమ్మం, హైదరాబాద్ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. మిగతా అభ్యర్థుల సంగతి ఎలా ఉన్నా...ప్రస్తుతం కాంగ్రెస్‌లో కరీంనగర్ కహానీ మాత్రం చర్చనీయాంశమవుతున్నది. ఆ అభ్యర్థిని ఇంకెప్పుడు ప్రకటిస్తారనే చర్చ ఒకవైపు సాగుతుండగా... మరోవైపు ఆ సీటును కైవసం చేసుకునేందుకు హస్తం పార్టీ పెద్ద స్కెచ్‌నే సిద్ధం చేసినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దాన్ని అమలు చేయడంలో భాగంగానే ఆ సీటుకు అభ్యర్థిని ప్రకటించడం లేదనే చర్చ కూడా సాగుతున్నది.

కొత్త దారికి 'పాత స్నేహం' బాటలు

కరీంనగర్‌కు చెందిన బీఆర్ఎస్ కీలక నేతతో ప్రభుత్వ సలహాదారు ఒకరు మంతనాలు జరుపుతున్నట్టు తెలిసింది. తెలుగుదేశం పార్టీలో వారిద్దరు అత్యంత స్నేహితులుగా మెలిగారు. ఆ సత్సంబంధాలను దృష్టిలో ఉంచుకునే ముఖ్యమంత్రి, ఆ సలహాదారున్ని రంగంలోకి దింపినట్టు సమాచారం. ఒకవైపు ఆయనతో స్నేహపూర్వకమైన చర్చలు చేస్తూనే...కాదు, కూడదంటే, సదరు నేతపై గతంలో వచ్చిన ఎన్నో ఆరోపణలపై విచారణకు కూడా వెనుకాడకూడదనే ...13లో



భూదాన భూములను కాపాడండి

- 20 ఏండ్లలో రూ. 5వేల కోట్ల విలువ చేసే భూములు అన్యాక్రాంతం
- బోర్డును ఏర్పాటు చేసి జ్యుడీషియల్ అధికారాలు కల్పించాలి : 74 భూదాన దినోత్సవ సభలో పలువురు వక్తలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో భూదాన భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని అని పలువురు వక్తలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల భారత సర్వసేవా సంఘ్ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో 74వ భూదాన్ దినోత్సవాన్ని గురువారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జాతీయ మేనేజింగ్ ట్రస్టీ మహాదేవ్ విద్రోహి మాట్లాడుతూ 1951లో అచార్య వినోభా బావే పోచంపల్లికి వచ్చినప్పుడు వెదిరె రాంచంద్రరెడ్డితో ప్రారంభమైన భూదానోద్యంతో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండు లక్షల ఎకరాల భూములను పేదలకు పంచేందుకు స్వచ్ఛందంగా ఇచ్చారని తెలిపారు. అయితే 70 ఏండ్లలో ఇప్పటి వరకు కేవలం 95 వేల ఎకరాలు మాత్రమే పంచారనీ, మిగిలిన లక్షా 5 వేల ఎకరాల్లో 5వేల కోట్ల విలువ చేసే భూములు ఆక్రమణలకు గురయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. భూదాన ట్రస్ట్ సిఫారసు వాటిని మేరకు పంచాలనే సర్కార్ నిర్ణయాన్ని కాదని కొంతమంది తప్పుడు బోర్డును సృష్టించి ఆక్రమణలకు పాల్పడ్డారని విమర్శించారు, వారిపై తాము చేసిన ఫిర్యాదు మేరకు చేపట్టిన విచారణ అతీగతీ లేదని విమర్శించారు. రాజకీయనాయకులు, ప్రభుత్వంలోని పెద్దలు, రియల్టర్లు భూదాన భూములను ఆక్రమించుకొన్నారని ఆరోపించారు. వెంటనే కొత్తగా భూదాన బోర్డును ఏర్పాటు చేసి జ్యుడీషియల్ అధికారాలు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ట్రస్ట్ అధ్యక్షులు వెదిరె అరవింద్ రెడ్డి మాట్లాడుతూ భూదాన ఉద్యమం ద్వారా సేకరించిన భూములను అర్హులైన పేదలకు పంచడం ద్వారా భూదాన ఉద్యమ ప్రక్రియను సంపూర్ణం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. భూమిలేని నిరుపేదలకు భూములు పంచాలనే నాటి భూదానయోధుల లక్ష్యం నేటికీ నెరవేరలేదని వాపోయారు. గత ప్రభుత్వం భూదాన భూముల పంపిణీ గురించి పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ ప్రత్యేక చొరవ తీసుకుని పేదలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ట్రస్టీ తోలుపునూరి కృష్ణ గౌడ్, తెలంగాణ సాయుధపోరాట యోధులు, భూదాన దాతల కుటుంబ సభ్యులు డాక్టర్ ప్రబోద్ చంద్రా రెడ్డి, సురవరం కృష్ణవర్ధన్ రెడ్డి, సాగర్ రెడ్డి, మల్లు కరుణ, బీంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆరుట్ల సుశీలా దేవి, రావి ప్రతిభ, మమత, సర్వసేవా సంఘ్ రాష్ట్ర నాయకులు గరిగంటి రమేష్, చందూ పటేల్, దిడ్డి రాంబాబు, దిలీప్ నేత, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

ఫామ్ నెం. యుఆర్‌సి-2

కంపెనీ చట్టం,2013లోని చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి ప్రకటనకు సంబంధించి అడ్వర్టైజ్ ప్రకటన

(కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374 (బి) మరియు కంపెనీస్ (అథరైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014 యొక్క రూల్ 4(1)ను అనుసరించి)

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 366 యొక్క ఉప-సెక్షన్ (2)ను అనుసరించి కంపెనీల చట్టం, 2013 యొక్క చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద వాటాల ద్వారా పరిమితమైన ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ అయినటువంటి మెసర్స్ హైమాక్ హైడ్రాలిక్స్ వారు రిజిస్ట్రార్ ఎట్ సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్‌సి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసిఎ), ప్లాట్ నెం.6,7,8, సెక్టర్ 5, ఐఎంటి మానేసర్, గుర్గావ్ జిల్లా హర్యానా-122050, ఇండియా వారికి రిజిస్ట్రేషన్ నిమిత్తం ఇప్పటి నుంచి పదిహేను రోజుల తర్వాత మరియు ముప్పై రోజుల గడువు ముగియక ముందుగా దరఖాస్తు చేసుకున్నారు.

2) కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు దిగువ విధంగా ఉన్నవి:

(ఎ) హైడ్రాలిక్ ఉత్పత్తుల, మెషినరీ మరియు ఇతర మెషినరీల యొక్క తయారీ వాణిజ్యం మరియు వర్తకం మరియు సేవలను నిర్వహించడం.

(బి) పరస్పర అంగీకారం మేరకు పైన పేర్కొన్న ఉపకరణాల యొక్క వాణిజ్యం నిర్వహించడం.

3) ప్రతిపాదిత డ్రాఫ్ట్ మెమోరాండమ్ మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌ను కంపెనీ యొక్క కార్యాలయ చిరునామాలో తనిఖీ చేసుకోవచ్చును.

చిరునామా: ప్లాట్ నెం.77/ఎ/2, రోడ్ నెం.17, ఫేజ్-1, సర్వే నెం.251, సుభాష్ నగర్ ఆటో స్టాండ్, ఐడిఎ జీడిమెట్ల, కుత్బుల్లాపూర్ (గ్రామం& మండలం), మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500055.

4) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఈ దరఖాస్తుకు సంబంధించి అభ్యంతరాలున్న ఎవరైనా వ్యక్తి ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి ఇరవై ఒక (21) రోజుల్లోపు రిజిస్ట్రార్ ఎట్ సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్‌సి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసిఎ), ప్లాట్ నెం.6,7, 8, సెక్టర్ 5, ఐఎంటి, మానేసర్, గుర్గావ్ జిల్లా (హర్యానా), పిన్ కోడ్: 122050 చిరునామాకు లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరాలను తెలియజేయవచ్చును. దీనితో పాటు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయంలో ఒక ప్రతిని అందజేయవలెను.

దరఖాస్తుదారుల పేరు :

1. వి.శ్రీనివాస రావు 2. ఎం. వాణి 3.ఎం.మానస

చిరునామా: ప్లాట్ నెం.77/ఎ/2, రోడ్ నెం.17, ఫేజ్-1, సర్వే నెం.251, సుభాష్ నగర్ ఆటో స్టాండ్, ఐడిఎ జీడిమెట్ల, కుత్బుల్లాపూర్ (గ్రామం& మండలం), మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500055.

తేది:19,ఏప్రిల్, 2024

ఏబీవీపీ మూకల దాడిని ఖండిస్తున్నాం

- నిందితులను కఠినంగా శిక్షించాలి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, జిల్లా కార్యదర్శి అశోక్ రెడ్డి
- నారాయణగూడ చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై ఏబీవీపీ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, నిందితులను తక్షణమే కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్.మూర్తి, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్ నారాయణగూడ చౌరస్తాలో ఏబీవీపీ గుండాల దిష్టిబొమ్మని దహనం చేశారు. ఈ సందర్భంగా ఆర్.ఎల్.మూర్తి, అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. నిత్యం విద్యారంగ సమస్యలపై ప్రభుత్వాలతో కొట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకుల మీద దాడి చేయడం సిగ్గుచేటని, సైద్ధాంతికంగా ఎస్ఎఫ్ఐని ఎదుర్కొలేక ఆర్థిక బలం, రాజకీయ అండతో దాడులు చేస్తున్నారని అన్నారు. అర్ధరాత్రి వర్సిటీలోని ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులపై ఏబీవీపీ నాయకులు దాడిచేసి.. కత్తులతో పొడిచి గాయపర్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 100 మంది మతోన్మాద మూకలు విద్యార్థులపై దాడి చేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు.రెండ్రోజుల కిందట పీడబ్ల్యూడీ విద్యార్థిపై దాడి చేసిన ఏబీవీపీ వారు.. చేయలేదని అబద్ధాలు ప్రచారం చేయడంతో ఎస్ఎఫ్ఐ సాక్ష్యాలతో నిరూపించిందని చెప్పారు.

केनरा बैंक Canara Bank Syndicate

మారెడుపల్లి బ్రాంచ్, 10-1-5/12ఎ, ఎంట్రెన్స్‌మెంట్ రోడ్డు, శెనాయ్ హాస్పిటల్ ఎదురుగా, మారెడుపల్లి, సికింద్రాబాద్-500026.Ph : 040- 23438662, Email:cb0624@canarabank.com :

బంగారం వేలం ప్రకటన

ఇందుమూలంగా దిగువ పేర్కొన్న వ్యక్తులకు తెలియజేయునది ఏమనగా వారి యొక్క లోన్ అకౌంట్లకు సంబంధించిన బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. వారి యొక్క చిరునామాలకు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపించిన నోటీసులు బట్వాడా కాకుండా బ్యాంక్‌కు తిరిగి వచ్చాయి. ఇందుమూలంగా వారికి అభ్యర్థించునది ఏమనగా బకాయి ఉన్న మొత్తాన్ని చార్జీలతో పాటుగా కలుపుకొని తిరిగి చెల్లించి వారి ద్వారా తనఖాపెట్టిన సెక్యూరిటీలను 25-04-2024 తేదీన లేదా అంతకంటే ముందుగా విడిపించుకోవాలి. ఒకవేళ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే తనఖాపెట్టిన సెక్యూరిటీలను బ్యాంక్ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించి బకాయిలను రాబట్టుకునేందుకు తేది:26-04-2024, సాయంత్రం గం.4-00కు లేదా మరే ఇతర సౌకర్యవంతమైన తేదీలో ఇకపై ఎలాంటి నోటీసు ఇవ్వకుండా బ్యాంక్ వారి నిర్ణయం మేరకు విక్రయించబడునని తెలియజేయనైనది.

క్ర. సం.	రుణం పొందిన తేది	లోన్ నెంబర్	రుణం పొందిన మొత్తం	బంగారం బరువు (గ్రాముల్లో)	రుణగ్రహీత పేరు & చిరునామా	వేలం నిర్వహించే ప్రదేశం
1	14.12.2021	180040155865	Rs. 31,500	11.00 (వెనుక చైన్ లేకుండా 1 ప్లెయిన్ నక్లెస్)	శ్రీ జె ప్రిన్స్ ఆరోకియారాజ్, నెం.4, జన అపార్ట్‌మెంట్, శివ అరుణ్ కాలనీ, వెస్ట్ మారెడుపల్లి-500026.	కెనరా బ్యాంక్, మారెడుపల్లి బ్రాంచ్, 10-1-5/12ఎ, ఎంట్రెన్స్‌మెంట్ రోడ్డు, శెనాయ్ హాస్పిటల్ ఎదురుగా, మారెడుపల్లి, సికింద్రాబాద్-500026, ఫోన్: 040-23438662, ఇ-మెయిల్: www.canarabank.com

తేది:18-04-2024, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

'హెచ్‌సీయూ' ఘటనపై చర్యలు తీసుకోండి

రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆందోళన

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) విద్యార్థులపై ఏబీవీపీ గుండాల దాడి అమానుషమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి నాగరాజు గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. విద్యార్థినీలను వదలకుండా విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డారనీ, సంబంధిత గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్యాంపస్‌లో విద్యార్థులపై వరసగా దాడులు జరుగుతున్నాయని తెలిపారు. నిందితులను తగిన రీతిలో శిక్షించకపోవటం వల్లనే అవి పునరావృతమవుతున్నాయని పేర్కొన్నారు.బుధవారం రాత్రి సుమారు 100 మంది మతోన్మాద మూకలు విద్యార్థులపై దాడి చేశారనీ, యూనివర్సిటీలో భయోత్పాతాన్ని సృష్టించారని తెలిపారు. రెండు రోజుల క్రితం పీడబ్ల్యూడీ విద్యార్థిపై ఏబీవీపీ మూకలు దాడి చేశాయని తెలిపారు. వారి అబద్ధాలను ఎస్ఎఫ్ఐ విద్యార్థులు నిరూపించటంతో అసహనానికి లోనై దాడులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. దాడిని అడ్డుకున్న యూనియన్ అధ్యక్షుడు అతీక్, ఎస్ఎఫ్ఐ యూనిట్ కార్యదర్శి కృపాజార్జ్, మరో 20 మంది విద్యార్థులపై దారుణంగా భౌతిక దాడికి పాల్పడ్డారని తెలిపారు. అమ్మాయిలను సైతం జుట్టు పట్టుకుని ఈడ్చి దాడిచేసి గాయపర్చారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా విద్యార్థులను అంబులెన్స్ ద్వారా హెల్త్ సెంటర్‌కు తరలిస్తుంటే ఆస్పత్రికి వెళ్ళకుండా అడ్డుకున్నారని తెలిపారు. సెక్యూరిటీ, ఇతర విద్యార్థులను సైతం భయభ్రాంతులకు గురిచేస్తూ దాడులు చేశారని పేర్కొన్నారు.

పైగా ఎస్ఎఫ్ఐ విద్యార్థులు తమపై దాడులు చేశారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. భిన్న అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే హెచ్‌సీయూ క్యాంపస్‌లో విద్వేషాలు, దాడులు చేసే సంస్కృతిని ఏబీవీపీ తీసుకొస్తున్నదని ఆరోపించారు. క్యాంపస్‌లో విద్యార్థుల నుంచి ఆ సంఘం తిరస్కరణకు గురవుతోందనీ, దీంతో ఎస్ఎఫ్ఐపై దాడులు చేసి, బెదిరింపులకు దిగుతోందని తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD

O. S. No. 5477 of 2022

Between :-

M/s. ICICI Bank Ltd. Having Registered Office at ICICI Towers, Near Chakli Circle, Old Padra Road, Vadodara - 390 007 and having its Corporate Office at ICICI Bank Towers, Bandra Kurla Complex, Bandra (East), Mumbai - 400 051. And amongst others Having its branch office at H. No. 6-2-1012, TGV Mansions, Opp. Institution of Engineers, Khairatabad Road, Taj Enclave, Khairtabad, Hyderabad, Telangana- 500004. Rep. by its Authorised Signatory POA Holder Sri Deveraboina Akshay S/o. Mr. Deveraboina Srnivas Age : 23 Years, Occ: Manager, R/o Hyderabad. **...Plaintiff**

Versus

Mr. Rohit Khemnani S/o Ramchand Khemnani Aged Major, Occ: Pvt Service/Business, R/o Balaji Traders, 2 1 78 Dharamraj galli, Tobaccobazar, Secundeabad, Hyderabad- 500004 **...Defendant**

To,
Mr. Rohit Khemnani S/o. Ramchand Khemnani Aged Major, Occ: Pvt. Service/ Business, R/o. Balaji Traders, 2 1 78 Dharamrajgalli, Tobacco Bazar, Secunderabad, Hyderabad- 500 004

Sir,
This is to inform you that my clients M/s. ICICI Bank Ltd., filed the above O.S. No.5477 of 2022 on the file of Hon'ble XIXth Junior Civil Judge City Civil Court at Hyderabad against you for recovery of money. The said case is posted on **08-05-2024**, therefore hereby directed to appear before the said Court on **08-05-2024** either in person or through an Advocate. This is for your information.

RAMACHANDRAN .P
ADVOCATE
Flat No: 6, Dharam Apartments Begumpet, Hyderabad-16

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD

O. S. No. 5479 of 2022

Between:-

M/s. ICICI Bank Ltd. Having Registered Office at ICICI Towers, Near Chakli Circle Old Padra Road, Vadodara - 390 007 and having its Corporate Office at ICICI Bank Towers, Bandra Kurla Complex, Bandra (East), Mumbai- 400 051. And amongst others Having its branch office at H. No. 6-2-1012, TGV Mansions, Opp. Institution of Engineers, Khairatabad Road, Taj Enclave, Khairatabad, Hyderabad, Telangana- 500 004. Rep. by its Authorised Signatory POA Holder Sri Deveraboina Akshay S/o. Mr. Deveraboina Srnivas Age: 23 Years, Occ: Manager, R/o. Hyderabad. **...Plaintiff**

Versus

Mr. Kannan S/o. Chinna Samy Aged Major, Occ: Pvt. Service/Business, R/o. H. No 1-10-60, Housing Board Colony, Gadwal Mahbubnagar, Mahaboobnagar- 509 125 **...Defendant**

To,
Mr. Kannan S/o. Chinna Samy Aged Major, Occ: Pvt. Service/Business, R/o. H. No. 1-10-60, Housing Board Colony, Gadwal Mahbubnagar, Mahaboobnagar- 509 125

Sir,
This is to inform you that my clients M/s. ICICI Bank Ltd., filed the above **O.S. No. 5479 of 2022** on the file of Hon'ble XIXth Junior Civil Judge City Civil Court at Hyderabad against you for recovery of money. The said case is posted on **08-05-2024**, therefore hereby directed to appear before the said Court on **08-05-2024** either in person or through an Advocate. This is for your information

Ramachandran P.
Advocate
Flat No. 6, Dharam Apartment Begumpet, Hyderabad-16

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా
హబ్సిగూడ బ్రాంచ్, గొరిశెట్టి బిల్డింగ్, ఇ.నెం.1-76/2, స్ట్రీట్ నెం.8, హబ్సిగూడ, హైదరాబాద్-500007.

సంక్షిప్త వాహనం ఇ-వేలం ప్రకటన

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలచే డిఫాల్ట్ అయిన దృష్ట్యా, పార్టీలచే నిర్వహించిన హైపోతికేషన్ ఒప్పందం క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని, బ్యాంకు దిగువ పేర్కొన్న హైపోతికేటెడ్ మోటార్ వెహికల్‌ను తిరిగి స్వాధీనంచేసుకుంది/సీజ్‌చేసింది మరియు దానిని **అక్కడ అలాగే ఉన్నది & అక్కడ అలాగే ప్రాతిపదికన**" వేలం వేయబడుతుంది.

రుణగ్రహీత పేరు & చిరునామా/ రుణ ఖాతా నెం: శ్రీ చిప్పకుల విష్ణు మూర్తి & శ్రీ చిప్పకుల నరసింహ మూర్తి, ఇ.నెం.2-3-706/3, ప్లాట్ నెం.149, రోడ్ నెం.4/4, కమ్యూనిటీ హాల్ దగ్గర, చైతన్యపురి కాలనీ, నాగోల్, హైదరాబాద్, తెలంగాణ-500069. **ఖాతా నెం.75820600002354. మొత్తం బకాయిలు:** రూ.21,58,847/-, 08-09-2023 నుండి బకాయి ఉన్న కాంట్రాక్టు రేటుపై తదుపరి వడ్డీతో పాటు + చట్టపరమైన మరియు ఇతర ఖర్చులు.

క్ర. సం.	వాహనం వివరణ	రిజర్వు ధర	ధరావత్తు
1	Reg No.: TS 07JN1637; Chassis No.: MAT631116NWG64707 Engine No.: 46343841-4198221, Model: TATA SAFARI XTA +2.0L KRYOTEC BSVI; Colour: TRO_MIST; MFG Month/ Year: 07/07/2022	Rs.13,12,000/-	Rs.1,32,000/-
		కనీస బిడ్ పెంపుదల మొత్తం: రూ.5,000/- (రూపాయలు ఐదువేలు మాత్రమే)	

ఖాతా పేరు: న్యూ ఇంటర్మీడియరీ ఖాతా, ఖాతా నెం.75820600002354, ఐఎఫ్ఎస్‌సి కోడ్: BARB0VJHABS (ఐదవ అక్షరం-జీరో), బ్యాంక్& బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా, హబ్సిగూడ బ్రాంచ్.

ఆన్‌లైన్ మోడ్: https://bob.auctiontiger.net ద్వారా వాహన వేలం జరుగును. ఇ-వేలం తేది/రోజు/సమయం: 07-05-2024, మంగళవారం, మ.12.00గం.ల నుండి సా.4.00గం.లు, బిడ్ సమర్పించుటకు ఆఖరు తేది: 06-05-2024, సోమవారం, సా.4.00 గం.లోపు. ఆసక్తిగల కొనుగోలుదారులు/ బిడ్డరుదారులు వాహనాన్ని 04-05-2024& 06-05-2024న సమయం ఉ.10.30గం.ల నుండి సా.4.00గం.ల మధ్య (పార్కింగ్ యార్డు: బ్రైట్ సెక్యూరిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం.484, రోడ్ నెం.5ఎ, గోపాల్‌నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072) వద్ద పరిశీలించవచ్చును. ఆన్‌లైన్ వేలం ప్రక్రియ కొరకు దయచేసి అధీకృత అధికారి వారిని ఫోన్ నెం.8367788238/7975503762 పై సంప్రదించండి.

ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు: 1) ఎటువంటి కారణాలు తెలుపకుండానే ఏదేని లేదా అన్ని ఆఫర్లు లేదా బిడ్ (లు) ను ఆమోదించు/ తిరస్కరించు అధికారం **బ్యాంకు బరోడా**కు ఉంటుంది. 2) ఎటువంటి కారణాలు తెలుపకుండానే ఇ-వేలంను ఆమోదించు/ తిరస్కరించు/వాయిదావేయు/ రద్దుచేయు అధికారం **బ్యాంకు బరోడా**కు ఉంటుంది. 3) అధీకృత అధికారికి తెలిసిన సమాచారం మేరకు వెహికల్‌పై ఎలాంటి రుణ భారాలు లేవు. అయితే, ఆసక్తిగల బిడ్డరుదారులు వెహికం యొక్క టైటిల్, వెహికల్‌పైగల రుణభారాలను స్వంతగా స్వతంత్రంగా విచారణలు చేసి & తనఖీచేసి వారంతటవారు సంతృప్తి చెందాలి.

(వివరణాత్మక నియమ నిబంధనల కోసం దయచేసి https://bob.auctiontiger.net లో రిఫర్ చేయండి).

తేది: 18-04-2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ SHRIRAM Finance

రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, దక్షిణ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు(లెవల్2), బిల్డింగ్ నెం.క్యూ2, అరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె బేలాపూర్ రోడ్డు, ఘన్సోలి, నవి ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

ఎవైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు **శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్** వారు **శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌**తో అమాల్గమేట్ అయ్యారు. దీని తదనంతరం **శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్‌ను శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌**గా మార్చడం జరిగింది. రుణ సదుపాయాన్ని పొందినప్పటికీ రుణగ్రహీతలు/హామీదారులు బకాయి ఉన్న తేదీల నాటికి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. బకాయిలను సకాలానికి చెల్లించని కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క నిర్దేశాలు/మార్గదర్శకాల ప్రకారం వారి యొక్క అకౌంట్‌ను నాన్ పెర్ఫామింగ్ అస్సెట్‌గా వర్గీకరించడం జరిగింది. దీనికి అనుగుణంగా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం మరియు సెక్షన్ 13(2)తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్3కు అనుగుణంగా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని బకాయిలు చెల్లించాల్సిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు దిగువ పేర్కొన్న తేదీల్లో పంపించారు. **సర్ఫేసి యాక్ట్,2002**లోని సెక్షన్ 13(2) ప్రకారం అసలు మరియు భవిష్య వడ్డీతో పాటుగా ఒప్పంద వడ్డీరేటు, ఇన్సిడెంటల్ వ్యయాలు, కాస్ట్స్, చార్జీలను కలుపుకొని నోటీసు ముట్టిన తేదీ నుంచి 60 రోజుల్లోపు బకాయిలను తిరిగి చెల్లించాలని కోరుతూ రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులకు తెలియజేయడం జరిగింది. వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు పంపించిన నోటీసులు బట్వాడా కాకుండా తిరుగు రశీదు లేకుండా వచ్చిన కారణంగా ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయనైనది. రుణగ్రహీతకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, తదితర వివరాలను పొందవచ్చును.

క్ర సం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారుల యొక్క పేర్లు	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది
1	1) **రమేష్ గౌడ్,** తండ్రి: స్వర్గీయ నర్సింహ, వయస్సు:50 ఏండ్లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఫ్లాట్ నెం.99/బి, ఫ్లాట్ నెం.జి1, యోగానంద నిలయం, వేణు గోపాల్ రావు నగర్, హైదరాబాద్. 2) **వనజా ఎస్, భర్త: రమేష్ గౌడ్,**నివాసం: ఫ్లాట్ నెం.99/బి, ఫ్లాట్ నెం.జి1, యోగానంద నిలయం, వేణు గోపాల్ రావు నగర్, హైదరాబాద్. 3)**శేషమోని శ్రీనువాసు అలియాస్ కె.శ్రీనివాస్, తండ్రి:** రాములు శేషమోని, వయస్సు: 52ఏండ్లు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: ఫ్లాట్ నెం.37/ఎ, బృందావన్ కాలనీ, చంపాపేట్, హైదరాబాద్, కార్యాలయం: "ప్రాజెక్ట్ డైరెక్టర్ వారి కార్యాలయం", డిస్ట్రిక్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ, రంగారెడ్డి జిల్లా, "ఎం.టి.ఎ(వైజారం)"గా పని చేస్తున్నారు, రూరల్ డెవలప్‌మెంట్, ఏపి ప్రభుత్వం, మూడో అంతస్తు, స్వామి సిల్వర్ జూబ్లీ భవన్, లక్డీకపూల్, హైదరాబాద్ ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధమైన వారసులు	14-07-2010	23-02-2024
		బకాయి ఉన్న మొత్తం రూ. 65,00,000/-	రుణం మొత్తం రూ. 5,89,06,458/-

ఎస్ఆర్‌టిఎఫ్‌డిఎల్ఎస్10ఇ00053- స్థిరాస్తి యొక్క వివరాలు: షెడ్యూల్-ఎ: (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.62/2010 ప్రకారం, తేది: 07-01-2010) ఆస్తికి సంబంధించి పొడి వ్యవసాయ స్థలం యొక్క సర్వే నెం.217/ఉ, విస్తీర్ణం ఎ.2.30 గు. సర్వే నెం.218/ఉ, విస్తీర్ణం ఎ.1.00 గు. మొత్తం విస్తీర్ణం ఎ.3.30 గు. కొంగర కలాన్ గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, రంగారెడ్డి జిల్లా,కొంగర కలాన్ గ్రామ పంచాయితీ, ఇబ్రహీంపట్నం ఎస్ఆర్ఓ మరియు హద్దులు: **తూర్పు:** సిగె కిష్టమ్మ యొక్క స్థలం, **పడమర:** సిగె నర్సింహ్మ యొక్క స్థలం, **ఉత్తరం:** నాదులాల్ యొక్క స్థలం, **దక్షిణం:** సిగె నర్సింహ్మ యొక్క స్థలం, **ఎస్ఆర్‌టిఎఫ్‌డిఎల్ఎస్10ఇ00053- స్థిరాస్తి యొక్క వివరాలు:** షెడ్యూల్-బి: (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.63/2010 ప్రకారం, తేది: 07-01-2010) ఆస్తికి సంబంధించి పొడి వ్యవసాయ స్థలం యొక్క సర్వే నెం.217/అ, విస్తీర్ణం ఎ.2.31 గు. సర్వే నెం.218/అ, విస్తీర్ణం ఎ.0.31 గు. మొత్తం విస్తీర్ణం ఎ.3.22 గు. కొంగర కలాన్ గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, రంగారెడ్డి జిల్లా,కొంగర కలాన్ గ్రామ పంచాయితీ, ఇబ్రహీంపట్నం ఎస్ఆర్ఓ మరియు హద్దులు: **తూర్పు:** సిగె నర్సింహ్మ యొక్క స్థలం, **పడమర:** సిగె నవనీత యొక్క స్థలం, **ఉత్తరం:** నాదులాల్ యొక్క స్థలం, **దక్షిణం:** సిగె నర్సింహ్మ యొక్క స్థలం.

పైన పేర్కొన్న పరిస్థితుల కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలకు, సహ-రుణగ్రహీతలకు మరియు/లేదా వారి యొక్క హామీదారులకు (ఎక్కడైతే వర్తింపదగినట్లయితే) తెలియజేయునది ఏమనగా బకాయి ఉన్న మొత్తాన్ని భవిష్య వడ్డీ మరియు వర్తింపదగిన చార్జీలతో కలుపుకొని నోటీసు ప్రచురణ తేదీ నుంచి 60రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరడమైనది, ఒకవేళ బకాయిని తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) ప్రకారం మరియు ఇతర వర్తింపదగిన నిబంధనలకు అనుగుణంగా బకాయిలను రాబట్టుకునేందుకు రుణగ్రహీతలు మరియు తనఖాపెట్టినవారి యొక్క సెక్యూరిటీ ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో పాటుగా చర్యలు చేపట్టబడునని తెలియజేయనైనది. దయచేసి గమనించాల్సిన విషయం ఏమిటంటే సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం, రుణగ్రహీత ఎవ్వరూ కూడా అతడి యొక్క సెక్యూర్డ్ ఆస్తులను అనగా నోటీసులో పేర్కొనబడినవి విక్రయం ద్వారా బదలాయించడం, లీజుకు ఇవ్వడం లేదా మరే ఇతర మార్గాల ద్వారా లావాదేవీలు నిర్వహించరాదు, ఎలాంటి చర్యలు చేపట్టాలని భావించినా కచ్చితంగా సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి లిఖితపూర్వకంగా అనుమతి పొందాల్సి ఉంటుంది.

తేది:17-04-2024, ప్రదేశం: ఇబ్రహీంపట్నం సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SURANA SOLAR LIMITED

(CIN: L45200TG2006PLC051566)
Regd. & Corp. Office: Plot No. 212/3 & 4, Phase II, IDA, Cherlapally, Hyderabad-500 051,
Ph:+9140 27845119, e-mail: cs@surana.com, Website: www.suranasolar.com

31 మార్చి, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు వార్షికానికి సంబంధించిన స్టాండ్అలోన్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	31.12.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన వార్షికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	31.03.2023 ఆడిట్‌చేసినవి
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	393.32	439.93	780.27	1,770.64	4,218.33
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల ఐటంలకు ముందు)	10.22	32.90	27.61	(90.31)	331.35
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	10.22	32.90	27.61	(90.31)	331.35
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	(15.44)	10.64	25.22	(125.89)	228.49
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	(15.44)	10.64	25.22	(125.89)	228.49
6.	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.5/- చొప్పున)	2,460.33	2,460.33	2,460.33	2,460.33	2,460.33
7.	ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)				3,156.43	3,282.31
8.	వాటా ఒక్కిందికి రాబడి (రూ.5/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ కొరకు)					
	బేసిక్:	(0.03)	0.02	0.05	(0.26)	0.46
	డైల్యూటెడ్:	(0.03)	0.02	0.05	(0.26)	0.46

ముఖ్యాంశాలు:

1. సెబీ (లిస్టింగ్ అండ్ అథర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్చేంజీలతో దాఖలు చేయబడిన త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కుపై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం/ వార్షికం యొక్క ఆర్థిక ఫలితాలు మరియు పరిమిత సమీక్ష రిపోర్టుతోసహా సెగ్మెంట్ ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్చేంజ్ వెబ్‌సైట్లు అనగా www.bseindia.com & www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.suranasolar.com పై అందుబాటులో ఉంటాయి.
2. పైన పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 18,ఏప్రిల్, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For SURANA SOLAR LIMITED
సం/-
నరేందర్ సురానా
చైర్మన్

తేది: 18-04-2024
ప్రదేశం: సికింద్రాబాద్

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హొసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూర్-560068.

ఎవైతే,
దిగువ సంతకందారుడు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	1. మెసర్స్ ఎస్‌కె బయోటెక్, శ్రీమతి లక్ష్మి శ్రీనివాసన్& శ్రీ జొన్నవలస వెంకట రమణ రావు,/ బి-15/1, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియా, మౌలాలి, సికింద్రాబాద్-500040/236505001304/ 2. మెసర్స్ ఎన్విరాన్ బయోటెక్, శ్రీ జొన్నవలస వెంకటరమణా రావు& శ్రీమతి లక్ష్మి శ్రీనివాసన్/ ఇంటి నెం.2-114/1, తిరుమల నగర్, మౌలాలి, సికింద్రాబాద్-500040/236505001299/ 3. మెసర్స్ ఫ్యూమరా అగ్రో కెమికల్స్, శ్రీ జొన్నవలస వెంకట రమణ రావు& శ్రీమతి లక్ష్మి శ్రీనివాసన్/ బి-12, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియా, మౌలాలి, సికింద్రాబాద్-500040/236505001315/ 4. మెసర్స్ జెవిఆర్ అగ్రో కెమికల్స్, శ్రీ జొన్నవలస వెంకట రమణ రావు& శ్రీమతి లక్ష్మి శ్రీనివాసన్/ బి-15/1, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియా, మౌలాలి, సికింద్రాబాద్-500040/ 236505001303/ 5.మెసర్స్ పెట్ సీడ్స్, శ్రీమతి లక్ష్మి శ్రీనివాసన్& శ్రీ జొన్నవలస వెంకట రమణ రావు, బి-12, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియా, మౌలాలి, సికింద్రాబాద్-500040/236505500367/ 6.మెసర్స్ ఎస్‌కె బయో ఎక్స్‌ట్రాక్ట్స్ అండ్ అప్లికేషన్స్ ప్రయివేట్ లిమిటెడ్, శ్రీమతి లక్ష్మి శ్రీనివాసన్& శ్రీ జొన్నవలస వెంకట రమణ రావు/ బి-12, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియా, మౌలాలి, సికింద్రాబాద్-500040/ 236505001297& 236555000005.	ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ ఆస్తితో కూడిన మున్సిపల్ నివాసం యొక్క నెం.8-2-414, స్థలం యొక్క విస్తీర్ణం 3495చ.గ. రోడ్డు నెం.4, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, హద్దులు: ఉత్తరం: మందాలాల్ గుప్తా యొక్క నివాసం, దక్షిణం: స్వర్గీయ నవాబ్ మెండి నవాబ్ జంగ్ బహదూర్ యొక్క బంగ్లా, తూర్పు: రాక్ క్యాసిల్ హోటల్ వైపునకు వెళ్లే ఆర్ రోడ్డు, పడమర: శ్రీ గులామ్ రసూల్ యొక్క నివాసం నెం.8-2-415, రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా, భవనాలు మరియు నిర్మాణాలతో కలుపుకొని ప్లాంట్ అండ్ మెషినరీ, భూమికి అటాచ్‌చేయబడినవి మరియు శాశ్వతంగా పేర్కొనబడినవి కలుపుకొని వర్తమానం,భవిష్యత్‌లోని నిర్మాణాలను కలుపుకొని పేర్కొనబడినవి./ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:15, ఏప్రిల్,2024	09, ఫిబ్రవరి, 2024 1. Rs. 2,12,23,269.05/- 2. Rs. 5,27,26,624.00/- 3. Rs. 2,12,10,779.00/- 4. Rs. 2,11,89,083.16/- 5. Rs. 90,13,399.00/- 6. Rs. 18,69,63,376.67/- మొత్తం నగదు: Rs 31,23,26,530.88/-	హైదరాబాద్ / సికింద్రాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది:19 ఏప్రిల్, 2024
ప్రదేశం:హైదరాబాద్ (సికింద్రాబాద్)

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

YES BANK

బ్రాంచ్ ఆఫీస్ : నెం.1-8-387, HUDA లేను, అగ్రవన్షి ప్లాజా, 2వ అంతస్తు, off ఎస్.పి.రోడ్డు, సికింద్రాబాద్-500003. తెలంగాణ.

SARFAESI చట్టం నిబంధన 13(2) ప్రకారం నోటీసు ప్రకటన

ఈ క్రింద చెప్పబడిన ఋణగ్రహీత(లు), హామీదారు(లు)/తనఖాదారు(లు) తమ ఋణ ఖాతా అసలు మరియు వడ్డీ చెల్లింపుతో విఫలమైనందున పై బ్యాంకు వారిచే నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఏ)గా గుర్తించబడినవి. కనుక పై చట్టం, నిబంధన 13(2) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం, వీరికి మా వద్ద గల చివరిగా తెలిసిన చిరునామాలతో నోటీసు పంపగా మాకు తిరిగి వచ్చినందున ఈ బహిరంగ ప్రకటన జారీచేయడమైనది.

1. **ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు, తనఖాదారుల పేర్లు :**
శ్రీ చల్వాది నాగేశ్వరరావు (ఋణగ్రహీత) మరియు శ్రీ చల్వాది సాయి (లీగల్ రిప్రజెంటేటివ్ - కుమారుడు మరియు సహ-ఋణగ్రహీత)
ఒప్పందం నెం.: లోన్ ఖాతా నెం. **HLN000601119757**
ఋణ విధానం & లోన్ అమౌంట్: రూ.38,39,000/- (అక్షరాలా ముప్పై ఎనిమిది లక్షల ముప్పై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే) & హోమ్ లోన్.
13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.16.03.2024 నాటికి రూ.35,70,704.25 పై (అక్షరాలా ముప్పై ఐదు లక్షల డెబ్బై వేల ఏడు వందల నాలుగు రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రమే)
ఎన్‌పిఏ తేది: 14-జూలై-2023 నోటీసు తేది: 16-మార్చి-2024
సెక్యూర్డ్ ఆస్తి వివరాలు: తెలంగాణ, తూప్రాన్ మున్సిపల్, సంగారెడ్డి, మెదక్ జిల్లా, తూప్రాన్ మండలం మరియు గ్రామం, సర్వే నెం.368 లోని ఓపెన్ ప్లాట్ నెం.117/దక్షిణ భాగం, 122.22 చ.గ. లేదా సమానమైన 102.18 చ.మీ.లోని గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 671.94 చ.అ.లతో ఆర్‌సిసి రూఫ్ ఇంటి నెం.13-137/29/ఏతో గల అరితాస్ "గోల్డెన్ పార్క్"నకు హద్దులు: **ఉత్తరం:** ప్లాట్ నెం.117/ఉత్తర భాగం, **దక్షిణం:** ప్లాట్ నెం.118, **తూర్పు:** పొరుగువారి భూమి, **పడమర:** 30' వెడల్పు రోడ్డు.

2. **ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు, తనఖాదారుల పేర్లు :**
శ్రీ గింజుపల్లి నరేష్ (ఋణగ్రహీత) మరియు శ్రీమతి గింజుపల్లి రమ్య (సహ-ఋణగ్రహీత)
ఒప్పందం నెం.: లోన్ ఖాతా నెం. **HLN000601028146**
ఋణ విధానం & లోన్ అమౌంట్: రూ.74,02,525/- (అక్షరాలా డెబ్బై నాలుగు లక్షల రెండు వేల ఐదు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) & హోమ్ లోన్.
13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.14.03.2024 నాటికి రూ.76,30,812.00 పై (అక్షరాలా డెబ్బై అరు లక్షల ముప్పై వేల ఎనిమిది వందల పన్నెండు రూపాయలు మాత్రమే)
ఎన్‌పిఏ తేది: 13-ఫిబ్రవరి-2024 నోటీసు తేది: 15-మార్చి-2024
సెక్యూర్డ్ ఆస్తి వివరాలు: తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్ఎంసి కూకట్‌పల్లి సర్కిల్ క్రింద, కూకట్‌పల్లి మండలం, హైదర్‌నగర్ గ్రామం, సర్వే నెం.156/2, పార్ట్ మరియు 157 పార్ట్, హుడా వైడ్ పర్మిషన్ నెం.7108/ఎంపి2/హుడా/98, "శిల్పా అవెన్యూ కాలనీ"లో ప్లాట్ నెం.27 (భాగం), 28,29 మరియు 30, "బృందావన్ హోమ్స్" యొక్క మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.3సి, (3బిహెచ్‌కె వెస్ట్ ఫేసింగ్), 1560 చ.అ. (సాధారణ ప్రాంతాలు మరియు కార్ పార్కింగ్‌తో సహా), 58 చ.అ.ల స్థలంలో అవిభాజ్యపు వాటాతో పాటు మొత్తం భూమిలో 873.31 చ.గ. లేదా 730.17 చ.మీ.నకు **హద్దులు: ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **తూర్పు:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు డక్ట్/లిఫ్ట్/కారిడార్.

3. **ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు, తనఖాదారుల పేర్లు :**
మెస్సర్స్ వెరా సొల్యూషన్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ శ్రీ అనిల్ రెడ్డి మరియు శ్రీ నంరెడ్డి నిషాంత్ రెడ్డి (ఋణగ్రహీత) మరియు శ్రీ అనిల్ రెడ్డి, శ్రీ నంరెడ్డి నిషాంత్‌రెడ్డి మరియు శ్రీమతి నేహా సోనీ (సహ-ఋణగ్రహీత)
ఒప్పందం నెం.: లోన్ ఖాతా నెం. కస్టమర్ ఐడి **10494368**, ఓవర్ డ్రాఫ్ట్ లోన్ ఖాతా నెం.**01838460001056, ECLGS** లోన్ ఖాతా నెం.**183LA40202180001** మరియు **183LA40220480002**
ఋణ విధానం & లోన్ అమౌంట్: రూ.40,00,000/- (అక్షరాలా నలభై లక్షల రూపాయలు మాత్రమే) **towards** ఓవర్ డ్రాఫ్ట్ – **SOD, an amount of** రూ.5,68,000/- (అక్షరాలా ఐదు లక్షల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు రూ.3,89,000/- (అక్షరాలా మూడు లక్షల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) **towards** వర్కింగ్ క్యాపిటల్ టర్మ్ లోన్ **(under the Emergency Credit Line Guarantee Scheme of the National Credit Guarantee Trustee Company Ltd)**
13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.25.03.2024 నాటికి రూ.46,42,542.60 పై (అక్షరాలా నలభై ఆరు లక్షల నలభై రెండు వేల ఐదు వందల నలభై రెండు రూపాయల అరవై పైసలు మాత్రమే)
ఎన్‌పిఏ తేది: 15-ఫిబ్రవరి-2024 నోటీసు తేది: 29-మార్చి-2024
సెక్యూర్డ్ ఆస్తి వివరాలు: తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, గండిపేట్ మండలం, మణికొండ జాగీర్ గ్రామం, సర్వే నెం.201లో 13.56 ఎకరాలోని అవిభాజ్యపు వాటా భూమి 26.32 చ.గ. లేదా 236.87 చ.అ.లతో 1580 చ.అ. విస్తీర్ణంలో (ప్రస్తుతం ఎల్‌హెచ్ 14 అని పిలుస్తారు) 8వ అంతస్తులో (గ్రౌండ్ ఫ్లోర్‌తో సహా) డిఎబి 803 (డిఎబి-ఎయిట్ జీరో టూ) ఫ్లాట్/యూనిట్ నెం.బాల్కనీల విస్తీర్ణం మరియు సాధారణ ప్రాంతం) పార్కింగ్ స్థలంతో పాటు బేస్‌మెంట్‌లో 01 కార్ పార్కింగ్ కోసం 134.55 చ.అ. విస్తీర్ణంనకు హద్దులు: **ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **తూర్పు:** ఓపెన్ టు స్కై, **పడమర:** డిఎబి 807.

కనుక పైన చెప్పిన ఋణగ్రహీత(లు) మరియు / లేదా, హామీదారు(లు) తనఖాదారు(లు), పై బ్యాంక్ వారికి బకాయి మొత్తం ఈ ప్రకటన తేదీ నుండి 60 రోజులలోపుగా చెల్లించవలెను. ఒక వేళ పై వ్యక్తులు విఫలమైనచో **SARFAESI** చట్టం యొక్క నిబంధన 13 యొక్క సబ్ సెక్షన్ (4) ప్రకారం, నోటీసు గడువు 60 రోజులు పూర్తి అయిన తరువాత (గడువు ముగిసిన) ఆ తదుపరి చర్యలు తీసుకొనబడును.

మరియు, **SARFAESI** చట్టం యొక్క నిబంధన 13(8) ప్రకారం మా బకాయి వసూలు అగునంత వరకు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు కాస్ట్స్ కలిపి అమ్మకం తేదీ ప్రకటన ముందువరకు, ఈ సెక్యూర్డ్ ఆస్తులను ఎట్టి అమ్మకం, బదలాయింపు జరుపరాదని మీ దృష్టికి తెలియపరచడమైనది.

తేది: 18-04-2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, యస్ బ్యాంక్ లిమిటెడ్

రేవంత్... బీజేపీని అడ్డుకో

తెలంగాణలో ఆ పార్టీ ఒక్క సీటు గెలవకుండా చూడు

- మా కృషికి మీరు తోడుకావాలి
- కేరళలో కాంగ్రెస్సే సీపీఐ(ఎం)కు ప్రధాన ప్రతిపక్షం... కానీ బీజేపీని మేం అడుగు పెట్టనివ్వలేదు
- పార్లమెంటు ఎన్నికల్లో సీపీఐ(ఎం)ను ఆదరించాలి- దేశంలో వామపక్షాల బలం పెరగాలి
- బీజేపీ, దాని మిత్రపక్షాలను ఓడించాలి- ఒకే దేశం ఒకే ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ప్రమాదం
- ప్రజాస్వామ్యానికి, లౌకికత్వానికి హాని కలిగిస్తున్న కేంద్రం
- పన్నుల్లో 50 శాతం నిధులను రాష్ట్రాలకు కేటాయించాలి : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు
- తెలుగులో ఎన్నికల ప్రణాళిక విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేరళలో కాంగ్రెస్, సీపీఐ(ఎం) ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్నా బీజేపీ రాకుండా ఆపగలిగాం. ఈసారి కూడా అదే జరుగుతుంది. తెలంగాణలో బీజేపీ అడుగు పెట్టడమే కాదు ఈసారి అధిక ఎంపీ స్థానాలు గెలవాలని వ్యూహాలు రచిస్తున్నట్టు మీడియాలో వస్తున్నది. ఇంట గెలిచి రచ్చ గెలవాలంటారు. రేవంత్‌రెడ్డి అక్కడికి వెళ్లి ఇండియా కూటమి పార్టీల గురించి వ్యాఖ్యానించాల్సిన అవసరం లేదు. ఇక్కడ బీజేపీని అడ్డుకోవాలి. తెలంగాణలో బీజేపీకి ఒక్క స్థానం రాకుండా చూడాలి. అది ప్రజలకు, దేశానికి, లౌకికవాదానికి మంచిది. మా ఈ కర్తవ్యానికి కాంగ్రెస్ తోడుకావాలి. ఇంకా మంచి ఫలితాలు వస్తాయి. ఆ పని మేం ఒక్కరమే చేయాల్సి వస్తున్నది. అలాంటి పరిస్థితి రాకుండా రేవంత్‌రెడ్డి తగిన నిర్ణయం తీసుకోవాలి.'అని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ గురించి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయనపై విధంగా సమాధానమిచ్చారు. రేవంత్‌రెడ్డి అలా మాట్లాడి ఉండాల్సింది కాదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో తెలుగులో అనువదించిన సీపీఐ(ఎం) ఎన్నికల ప్రణాళికను బివి రాఘవులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, దాని మిత్రపక్షాలను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం)ను ఆదరించాలనీ, వామపక్షాల బలం పెంచాలని కోరారు. కేంద్రంలో ప్రత్యామ్నాయ లౌకిక ప్రభుత్వ ఏర్పాటుకు తోడ్పడాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీజేపీ అనుసరిస్తున్న విధానాలు దేశానికి, ఐక్యతకు, అభివృద్ధికి ఆటంకమని అన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. దాన్ని ప్రతిఘటించాలనీ, నిరోధించాలని చెప్పారు. బీజేపీ పౌరసత్వ చట్టాన్ని సవరించిందనీ, అది లౌకికవాదానికి, మైనార్టీలకు హాని కలిగిస్తుందనీ, దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాశ్మీర్ రాష్ట్ర ప్రతిపత్తిని కాలరాస్తూ 370 అధికరణాన్ని కేంద్రం రద్దు చేసిందన్నారు. కాశ్మీర్ రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించాలని కోరారు. నూతన విద్యావిధానం (ఎన్‌ఈపీ)ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాల హక్కులను, ఆర్థిక పరిస్థితిని బీజేపీ తీవ్రంగా దెబ్బతీసిందన్నారు. దేశంలో వసూలయ్యే అన్ని రకాల పన్నుల్లో 50 శాతం రాష్ట్రాలకు కేటాయించాలని సూచించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలకు కేటాయించే నిధులు 30 శాతానికి పడిపోయాయని వివరించారు. విద్యాహక్కు ఎలాగో ఉపాధి హక్కు, ఆరోగ్య హక్కు కోసం చట్టాలు రావాలన్నారు. ప్రయివేటురంగంలో రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కులగణన చేయాలని కోరారు. రాజ్యాంగ వ్యవస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తున్నదని విమర్శించారు. వాటి స్వయంప్రతిపత్తిని పునరుద్ధరించాలని చెప్పారు.

మోడీ పాలనలో సామాన్యులకు ఒరిగిందేం లేదు

బీజేపీ సంకల్ప్ పత్ర్ పేరుతో మ్యానిఫెస్టోను ప్రకటించిందనీ, అందులో అన్నీ అబద్ధాలేననీ, మోసపూరితమైన వాగాడంబరాలున్నాయని రాఘవులు అన్నారు. పార్టీ మీద, ప్రభుత్వం మీద నమ్మకం లేకుండా మోడీ గ్యారంటీ అంటూ ప్రచారం చేస్తున్నారని వివరించారు. పదేండ్లు ఏం గ్యారంటీ ఇచ్చారనీ, ఏం అభివృద్ధి చేశారని విమర్శించారు. ఈ పదేండ్ల అభివృద్ధి ట్రైలర్ మాత్రమేననీ, అసలు సినిమా ముందుందని మోడీ అంటున్నారని గుర్తు చేశారు. ట్రైలరే ఇంత ముదనష్టంగా ఉంటే, సినిమా ఎంత రోతగా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు. నిరుద్యోగం, అసమానతలు పెరిగాయన్నారు. ఒక శాతం సంపన్నుల వద్ద 23 శాతం ఆదాయం, 40 శాతం సంపద కేంద్రీకృతమై ఉందన్నారు. మోడీ పాలనలో సంపన్నులు లబ్ధిపొందారనీ, సామాన్యులకు ఏమీ ఒరగలేదని అన్నారు. ఇదేనా ట్రైలర్ అని ప్రశ్నించారు. మోడీ అధికారంలోకి వచ్చే నాటికి 2014లో మానవాభివృద్ధి సూచిలో భారత్ 130వ స్థానంలో ఉండగా, ప్రస్తుతం 139వ స్థానానికి దిగజారిందన్నారు. ప్రజలు ఆకలి, అసమానతలతో ఉంటే ప్రపంచం ఈర్ష్య పడేలా మోడీ అభివృద్ధి చేస్తున్నారంటూ బీజేపీ నేతలు చెప్తున్నారని అన్నారు. ఆర్థిక వ్యవస్థలో ఐదో స్థానంలో ఉన్నాం, మూడో స్థానానికి వెళ్తున్నామంటున్నారని గుర్తు చేశారు. భారత్‌లో తలసరి ఆదాయం రూ.2,600 ఉందనీ, ప్రపంచ దేశాలతో పోలిస్తే ఎక్కడున్నామనీ, 120వ స్థానంలో ఉన్నామని వివరించారు. ఇదే విషయాన్ని ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు ప్రస్తావించారని చెప్పారు. అన్యాయాన్ని కప్పిపెట్టుకోవాలని బీజేపీ చూస్తున్నదని విమర్శించారు.



బీజేపీ అణ్వాయుధ ప్రపంచాన్ని కోరుకుంటున్నదా?

అణ్వాయుధాలను రద్దు చేస్తామంటూ సీపీఐ(ఎం) మ్యానిఫెస్టోలో ప్రకటించిందనీ, అది దేశ భద్రతకు ప్రమాదమనీ, దేశద్రోహమని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వ్యాఖ్యానించారని రాఘవులు గుర్తు చేశారు. తమ మ్యానిఫెస్టోను ఆయన సరిగ్గా చదివారో లేదోనని అన్నారు. తమ మీద గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రపంచంలో అణ్వాయుధా లుండొద్దని కోరుకుంటున్నామని చెప్పారు. దేశాలన్నీ ఒక అంగీకారానికి వచ్చి అణ్వాయుధాలను లేకుండా చేయాలన్నదే తమ అభిప్రాయమని అన్నారు. ఏదో ఒక దేశంలో అవి లేకుండా చేస్తే సరిపోదని చెప్పారు. అణ్వాయుధ రహిత ప్రపంచం కావాలంటున్నామని వివరించారు. అణ్వాయుధ ప్రపంచం కావాలని బీజేపీ, రాజ్‌నాథ్‌సింగ్ కోరుకుంటున్నారా?అని ప్రశ్నించారు. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య అణ్వాయుధాలు వినియోగించాలని కోరుకుంటున్నారా? అని నిలదీశారు. ఇది అత్యంత ప్రమాదకర యుద్ధోన్మాద వైఖరి తప్ప మరొకటి కాదన్నారు. సీపీఐ(ఎం) వైఖరిని వక్రీకరిస్తున్నారని చెప్పారు. సీపీఐ(ఎం)ను ఆదరించాలనీ, వామపక్షాల బలం పెంచుకోవాలని అన్నారు. ప్రత్యామ్నాయ విధానాలను ప్రజలు బలపర్చడానికి ముందుకు రావాలని కోరారు.

నేడు జహంగీర్ నామినేషన్ : ఎస్ వీరయ్య

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేస్తారని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య చెప్పారు. అనంతరం ప్రదర్శన, బహిరంగ సభ ఉంటాయనీ, ఈ కార్యక్రమంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి పాల్గొంటారని వివరించారు.

ఇండియా కూటమి పార్టీలను కాంగ్రెస్ సంప్రదించడం లేదు : తమ్మినేని

ఇండియా కూటమిలోని భాగస్వామ్య పార్టీలను కలుపుకుపోయే పని ప్రధాన పార్టీగా ఉన్న కాంగ్రెస్ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం చెప్పారు. కానీ కాంగ్రెస్ అలాంటి ప్రయత్నం చేయడం లేదన్నారు. కలిసొచ్చే పార్టీలతో సంప్రదించే పని చేయడంలేదని అన్నారు. రెండు, మూడు రోజుల్లో సీఎం లేదంటే ఆయన తరఫున ప్రతినిధి సంప్రదింపులకు వస్తారంటూ తెలిసిందన్నారు. భువనగిరి పార్లమెంటు స్థానంలో సీపీఐ(ఎం) పోటీ చేస్తున్నదని వివరించారు. తమ అభ్యర్థి ఎండీ జహంగీర్ బాల్యం నుంచి కమ్యూనిస్టు పార్టీలో ఉన్నారనీ, ప్రజాజీవితంలో ఆదర్శంగా ఉన్నారని చెప్పారు. ఆయనకు ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తోందన్నారు. మిగతా 16 స్థానాల్లో ఇండియా కూటమిలో ఉన్నందున కాంగ్రెస్ ఎలా స్పందిస్తుందో చూడాలన్నారు. పార్టీ అఖిల భారత రాజకీయ విధానానికి అనుగుణంగా తమ నిర్ణయం ఉంటుందని చెప్పారు. ఎవరికి మద్దతివ్వాలో కొద్ది రోజుల్లో స్పష్టత వస్తుందన్నారు. ఇవి సాదాసీదా ఎన్నికలు కాబోవని అన్నారు. బీజేపీ మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నదని విమర్శించారు. ఇది దేశ భవిష్యత్తుకు ఐక్యతకు ప్రమాదమని చెప్పారు. బీజేపీ అధికారంలోకి రాకుండా చూడాలన్నారు. భువనగిరిలో ప్రజాతంత్ర శక్తులు, లౌకికశక్తులు సీపీఐ(ఎం)కు ఓటేయాలని కోరారు.



మనల్నే వదలనోడు వాళ్లనొదుల్తడా?

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ కథనడుస్తోంది...' అంటూ ఓ నాయకుడు తనతో చెప్పి బాధపడినట్టు కేసీఆర్ తెలిపారు. 20 మంది ఎమ్మెల్యేలను తీసుకుని రావాలా సార్...? అంటూ సదరు నేత అడిగితే, ఇప్పుడే వద్దంటూ తాను వారించినట్టు చెప్పారు. కాంగ్రెస్‌లో టీమ్ వర్క్ లేదు, స్థిరత్వం లేదని ఎద్దేవా చేశారు. ఆ పార్టీకి చెందిన 20 మంది ఎమ్మెల్యేలు తనతో టచ్‌లో ఉన్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందనీ, అందువల్ల రానున్న రోజులన్నీ బీఆర్‌ఎస్‌వేనని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను చూస్తారని తెలిపారు. ధాన్యాన్ని కొనుగోలు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ సర్కారు మాటలను అధికారులు సైతం లక్ష్య పెట్టటం లేదని తెలిపారు. ఇలాంటి అనేక విషయాలను ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తనతో పంచుకున్నారని వివరించారు. లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీ ఎనిమిది స్థానాల్లో విజయం సాధిస్తుందని కేసీఆర్ ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. మరో మూడు స్థానాల్లో విజయావకాశాలున్నాయని చెప్పారు. మేడిగడ్డ పిల్లర్ల డ్యామేజీ వెనుక ఇసుక కుంగిపోవటమే కారణమని అన్నారు. కొందరు నేతలు పార్టీని వీడినంత మాత్రాన నష్టమేమీ లేదని ఆయన స్పష్టం చేశారు.

22 నుంచి బస్సు యాత్రలు..

- రైతు సమస్యలపై పోస్టుకార్డు ఉద్యమాలు : కేసీఆర్ పిలుపు

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఈనెల 22 నుంచి బస్సు యాత్రలు చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను, రూట్‌మ్యాప్‌ను తయారు చేయాలంటూ ఆయన సీనియర్లను ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో లోక్‌సభ అభ్యర్థులకు బీఫాంలను అందజేసిన కేసీఆర్... నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఎక్కడెక్కడ బస్సు యాత్రలు చేయాలనే దానిపై జిల్లా స్థాయి నాయకత్వాలు ప్రతిపాదనలు పంపించాలని కోరారు. యాత్రల సందర్భంగా అవసరమైతే తాను జిల్లాల్లోనే బస చేస్తానని వివరించారు. వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్, సిద్ధిపేట లాంటి ప్రాంతాల్లో భారీ బహిరంగ సభలు కూడా నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు రోజురోజుకీ తీవ్రతరమవుతున్న నేపథ్యంలో సాయంత్రం వేళల్లో రోడ్ షోలు, కార్నర్ మీటింగులు నిర్వహించాలని అన్నారు. ప్రతీ రోజూ ఒక్కో లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని రెండు మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో రోడ్ షోలు నిర్వహించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఉదయం వేళల్లో రైతుల వద్దకు వెళ్లి, ధాన్యం కొనుగోళ్లు, మద్దతు ధరలు, వరికి రూ.500 బోనస్ తదితర సమస్యలపై వారితో చర్చించాలని కోరారు. అదే సమయంలో రైతులతో కలిసి కల్లాల్లోనే నిరసనలు తెలిపే విధంగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. రైతులకు సంబంధించిన అనేకాంశాలపై పోస్టు కార్డు ఉద్యమాన్ని ఉధృతం చేయాలనీ, ఒక్కో పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో

నేడే తొలిదశ ఎన్నికలు

- 21 రాష్ట్రాల్లో 102 లోక్‌సభస్థానాలకు పోలింగ్
- బరిలో 1,625మంది అభ్యర్థులు
- పోటీలో మహిళా అభ్యర్థులు 8 శాతమే

న్యూఢిల్లీ : దేశంలో నేడే తొలిదశ ఎన్నికలు ప్రారంభం కానున్నాయి. 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 102 లోక్‌సభ స్థానాలకు శుక్రవారం పోలింగ్ జరగనుంది. కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) సర్వం సిద్ధం చేసింది. ఎన్నికల సంఘం అధికారులిచ్చిన సమాచారం ప్రకారం.. మొదటి దశ ఎన్నికల్లో మొత్తం 1,625 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు, వీరిలో 1,491 మంది పురుషులు, 134 మంది మహిళా అభ్యర్థులు. పోటీలో ఉన్న మహిళల శాతం కేవలం ఎనిమిది మాత్రమే.

అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) 1,618 మంది అభ్యర్థుల అఫిడవిట్లలో అందించిన సమాచారంపై నివేదికను సిద్ధం చేసింది. వీరిలో 16 శాతం మంది అంటే 252 మంది అభ్యర్థులపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి.

450 మంది అంటే 28 శాతం మంది అభ్యర్థులు కోటీశ్వరులు. వీరికి కోటి లేదా అంతకంటే ఎక్కువ విలువైన ఆస్తులున్నాయి. 10 మంది తమ ఆస్తులను జీరోగా ప్రకటించారు. 161 మంది అభ్యర్థులపై హత్య, కిడ్నాప్ వంటి తీవ్రమైన కేసులు నమోదయ్యాయి

28 శాతం అభ్యర్థులు లక్షాధికారులు

తొలి దశ ఎన్నికల్లో 1618 మంది అభ్యర్థుల్లో 450 మంది అంటే 28 శాతం మంది అభ్యర్థులు కోటీశ్వరులేనని ఏడీఆర్ తన నివేదికలో పేర్కొంది. వీరివద్ద కోటి లేదా అంతకంటే ఎక్కువ విలువైన ఆస్తులున్నాయి. అభ్యర్థుల సగటు ఆస్తులు రూ.4.51 కోట్లు. తమిళనాడు లోని తూత్తుకుడి స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థి కె. పొన్‌రాజ్ అత్యంత పేద అభ్యర్థి. ఆయన వద్ద రూ.320 మాత్రమే ఉన్నాయి.

తొలి దశ ఎన్నికల్లో తొమ్మిది హాట్ సీట్లు...

నాగ్‌పూర్ (మహారాష్ట్ర)ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయం అయినప్పటికీ, నాగ్‌పూర్ ఎప్పుడూ కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉంది. ఈ స్థానం 1952 నుంచి 1996 వరకు, 1998 నుంచి 2009 వరకు కాంగ్రెస్ ఆధీనంలో ఉంది. 1996 ఎన్నికల్లో తొలిసారి బీజేపీ ఖాతా తెరిచింది. అప్పుడు బన్వరీలాల్ పురోహిత్ ఎంపీగా ఎన్నికయ్యారు. 2014లో కాంగ్రెస్ విజయ పరంపరకు నితిన్ గడ్కరీ బ్రేక్ వేశారు. అప్పటి నుంచి ఆయన నాగ్‌పూర్ నుంచి ఎంపీగా కొనసాగుతున్నారు. గడ్కరీ ఇప్పుడు మూడోసారి ఎన్నికల బరిలో నిలిచారు. కాంగ్రెస్ అభ్యర్థి వికాస్ ఠాక్రేతో పోటీ నెలకొంది. వికాస్ ఠాక్రే నాగ్‌పూర్ వెస్ట్ నుంచి ఎమ్మెల్యే , మేయర్‌గా ఉన్నారు.

బికనీర్ (రాజస్థాన్) : రాజస్థాన్‌లోని బికనీర్‌లో బీజేపీ ప్రస్తుత న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్‌ను అభ్యర్థిగా నిలబెట్టింది. ఆయనపై రాజస్థాన్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన గోవింద్రామ్ మేఘ్వాల్‌ను కాంగ్రెస్ రంగంలోకి దించింది. గోవింద్‌రామ్ మేఘవాల్ ఇటీవలే ఖాజువాలా స్థానం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు. అర్జున్‌రామ్ మేఘవాల్ ఈ స్థానం నుంచి వరుసగా మూడు సార్లు ఎంపీగా ఉన్నారు.

అల్వార్ (రాజస్థాన్): అల్వార్‌లో బీజేపీ అభ్యర్థి భూపేంద్ర యాదవ్, కాంగ్రెస్ అభ్యర్థి లలిత్ యాదవ్ మధ్య పోటీ నెలకొంది. లలిత్ యాదవ్ ముండావర్ ఎమ్మెల్యే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేలకు పైగా ఓట్లతో గెలుపొందారు. అలాగే భూపేంద్ర యాదవ్ రాజస్థాన్ నుంచి రెండుసార్లు రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి చెందిన బాబా బాలక్‌నాథ్ అల్వార్ స్థానాన్ని గెలుచుకున్నారు.

ఏడీఆర్ నివేదిక ప్రకారం.. 10 శాతం మంది అంటే 161 మంది అభ్యర్థులపై హత్య, కిడ్నాప్ వంటి కేసులు నమోదయ్యాయి. ఏడుగురు అభ్యర్థులపై హత్య, 19 మందిపై హత్యాయత్నం కేసులు ఉన్నాయి. 18 మంది అభ్యర్థులు, మహిళలపై నేరాలకు సంబంధించి కేసులు నమోదయ్యాయి. వీరిలో ఒకరిపై లైంగికదాడి కేసు కూడా నమోదైంది. అదే సమయంలో 35 మంది అభ్యర్థులపై ద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించిన కేసులూ ఉన్నాయి.

చింద్వారా (మధ్యప్రదేశ్) : ఈ సీటు ఏడు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్‌లో ఉంది. గత 45 ఏండ్లుగా ఇక్కడ నాథ్ కుటుంబానికి చెందిన ఒకరు గెలుస్తూ వస్తున్నారు. అయితే 1997లో జరిగిన ఉప ఎన్నికలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి సుందర్‌లాల్ పట్వా కమల్‌నాథ్‌పై 37 వేలకు పైగా ఓట్లతో విజయం సాధించారు. దీని తర్వాత, మరుసటి సంవత్సరం కమల్ నాథ్ కూడా పట్వాను భారీ తేడాతో ఓడించారు.

కమల్ నాథ్ 1980 నుంచి 2019 మధ్య ఇక్కడ తొమ్మిది సార్లు ఎంపీగా ఉన్నారు. 2018లో ముఖ్యమంత్రి అయ్యాక కుమారుడికి బాధ్యతలు అప్పగించారు. 2019లో మోడీ వేవ్ ఉన్నా నకుల్‌నాథ్ ఈ ఎంపీ సీటును కైవసం చేసుకున్నారు. ఈసారి కూడా కాంగ్రెస్ అభ్యర్థి నకుల్‌నాథ్, బీజేపీ అభ్యర్థి వివేక్ బంటీ సాహు మధ్యే పోటీ నెలకొంది. 2019 ఉప ఎన్నికలు, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కమల్‌నాథ్‌పై సాహు ఓడిపోయారు.

మాండ్లా (మధ్యప్రదేశ్) : ఇక్కడి నుంచి బీజేపీ ఆరు సార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా ఎన్నికైన ఫగ్గన్ సింగ్ కులస్తేను పోటీలో నిలబెట్టింది. నాలుగుసార్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన ఓంకార్ సింగ్ మార్కంపై ఆయన పోటీ చేస్తున్నారు. ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మాండ్లా జిల్లా నివాస్ స్థానం నుంచి ఫగ్గన్ సింగ్ కులస్తే ఓటమిని చవిచూడాల్సి రావడంతో ఈ సీటుపై బీజేపీ ఆందోళన పెరిగింది. మండల పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని 8 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ 5, బీజేపీ 3 స్థానాల్లో ఉన్నాయి.

ఉదంపూర్ (జమ్మూ కాశ్మీర్) : జమ్మూ కాశ్మీర్‌లోని ఉదంపూర్-దోడా లోక్‌సభ స్థానం నుంచి కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మూడోసారి ఎన్నికల బరిలో నిలిచారు. 2014లో జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి గులాం నబీ ఆజాద్‌పై 61 వేల ఓట్లతో విజయం సాధించారు.ఆ తర్వాత 2019లో కాంగ్రెస్ అభ్యర్థి విక్రమ్ ఆదిత్య సింగ్ 3 లక్షలకు పైగా ఓట్ల తేడాతో ఓడిపోయారు.

అరుణాచల్ వెస్ట్ : బీజేపీ కేంద్ర మంత్రి కిరణ్ రిజిజును ఈ స్థానం నుంచి బరిలోకి దింపింది. ఆయనకు కాంగ్రెస్ అధ్యక్షుడు నబమ్ తుకీ సవాల్ విసిరారు. టుకీ అరుణాచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పాపం పరే జిల్లాలోని సాగాలి అసెంబ్లీ స్థానం నుంచి ఆరు సార్లు ఎన్నికయ్యారు. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కిరెన్ రిజిజు ఈ స్థానంలో గెలుపొందారు.అదే సమయంలో, 2009 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తకమ్ సంజోయ్ విజయం సాధించారు.





కూచ్ బెహార్ (పశ్చిమ బెంగాల్) : 2019లో కూచ్ బెహార్ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి నిషిత్ ప్రమాణిక్ ఎంపీగా ఎన్నికయ్యారు. ఆయన్ను తృణమూల్ కాంగ్రెస్ బహిష్కరించగా.. బీజేపీ టిక్కెట్‌పై కూచ్ బెహార్ నుంచి ఎన్నికలలో పోటీ చేసి గెలిచారు. తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థి పరేష్ చంద్రపై ఆయన 54,231 ఓట్ల తేడాతో విజయం సాధించారు.

నగీనా (ఉత్తర ప్రదేశ్) : యూపీలోని బిజ్నోర్ జిల్లా నగీనా లోక్‌సభ స్థానం ఈసారి హైప్రొఫైల్‌గా మారింది. ఇక్కడ దళిత యువ నాయకుడు చంద్రశేఖర్ ఆజాద్ తన పార్టీ 'ఆజాద్ సమాజ్ పార్టీ' నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. దీంతో ఈ సీటుపై పోటీ చతుర్ముఖంగా మారింది. బీజేపీ తరఫున నహ్టౌర్ ఎమ్మెల్యే ఓం కుమార్, ఇండియా అలయన్స్ తరఫున మాజీ న్యాయమూర్తి మనోజ్ కుమార్ బరిలో ఉన్నారు.

2019 మోడీ వేవ్‌లో కూడా ఈ సీటును బీఎస్పీ గెలుచుకుంది. ఈ స్థానం నుంచి బీఎస్పీ అభ్యర్థి గిరీష్ చంద్ర జాతవ్ గెలుపొందగా, బులంద్‌షహర్ నుంచి మాయావతి ఈసారి ఆయనను పోటీకి దింపారు.

నత్తనడకన సార్వత్రిక పోలింగ్...

లోక్‌సభ ఎన్నికలు ఏడు దశల్లో జరుగుతున్నాయి, జూన్ 4న ఫలితాలు రానున్నాయి. దేశంలోని 543 స్థానాలకు ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న మొదటి దశ, జూన్ 1న చివరిదశ పోలింగ్ జరగనుంది. లోక్‌సభతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్ , సిక్కిం 4 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తేదీలను కూడా ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఒడిశాలో మే 13, మే 20, 25 మే, జూన్ 1 తేదీల్లో పోలింగ్ జరగనుంది.

జీహెచ్‌ఎంసీలో నాలుగువేల మెగావాట్లు దాటిన విద్యుత్ డిమాండ్

- నిరంతరాయంగా సరఫరా చేశాం : ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



గ్రేటర్ హైదరాబాద్‌లో విద్యుత్ డిమాండ్ గతేడాది కంటే భారీగా పెరిగిందని ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క తెలిపారు. రికార్డు స్థాయిలో గురువారం మధ్యాహ్నం 4,053 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉన్నా, ఎలాంటి ఆటంకం లేకుండా సరఫరా చేసినట్టు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023 ఏప్రిల్ 18న గరిష్ట డిమాండ్ 3,471 మెగావాట్లు కాగా, ఈ ఏడాది 582 మెగవాట్ల డిమాండ్ అదనంగా పెరిగిందని గుర్తు చేశారు. అన్ని కేటగిరీల విద్యుత్ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరాను అందిస్తున్నట్టు తెలిపారు. వచ్చే నెలలో విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశమున్నందున, మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం పట్ల విద్యుత్ సిబ్బందిని భట్టి అభినందించారు.

నానో యూరియాకు ఓకే

- మూడేండ్ల పాటు ఉపయోగించాలని కేంద్రం నోటిఫై
- దాని సామర్థ్యంపై ఇప్పటికే వివాదం
- ఆందోళన వ్యక్తం చేస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతులు
- అయినా పట్టించుకోని మోడీ సర్కారు
- ముందుకే వెళ్లాలని నిర్ణయం



న్యూఢిల్లీ: మూడేండ్ల కాలానికి నానో యూరియా ప్లస్‌ను వినియోగించాలని కేంద్రం నోటిఫై చేసింది. నానో యూరియా ఉపయోగంపై ఇప్పటికే వివాదం ఉన్నది. దాని సామర్థ్యం, సరిపోని ఫీల్డ్ ట్రయల్స్ కారణంగా నానో యూరియాపై రైతుల్లో ఆందోళన నెలకొన్నది. అయినప్పటికీ మోడీ సర్కారు ఇవేమీ పట్టించుకోకుండా నానో యూరియా వినియోగానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఉత్పత్తిని తగ్గించటంతో రైతులు దీని వినియోగంపై అసంతృప్తితో ఉన్నారని ఇప్పటికే పలు నివేదికలు సూచించాయి. నానో యూరియా(ద్రవ రూపంలో).. అమైనో ఆమ్లాలు, పిగ్మెంట్లు, ఎంజైమ్‌లు, జన్యు పదార్థాలను ఉత్పత్తి చేయటానికి అవసరమైన నైట్రోజన్‌ను మొక్కలకు అందిస్తుంది.

నోటిఫికేషన్ నానో యూరియా (లిక్విడ్) 16 కోసం స్పెసిఫికేషన్‌లను అందిస్తుంది. దీనిని మూడు సంవత్సరాల పాటు భారతదేశంలో ఎం/ఎస్ ఐఎఫ్‌ఎఫ్‌సీఓ తయారు చేస్తుంది. ఎరువుల తయారీ, మార్కెటింగ్‌లో నిమగ్నమై ఉన్న బహుళ-రాష్ట్ర సహకార సంఘం అయిన ఐఎఫ్‌ఎఫ్‌సీఓ దాని అధునాతన ఉత్పత్తిని నోటిఫై చేయటానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేసింది.

గతేడాది ఏప్రిల్ 26న కేంద్ర హౌం మంత్రి, సహకార మంత్రి అయిన అమిత్ షా.. న్యూఢిల్లీలో ఐఎఫ్‌ఎఫ్‌సీఓ నానో డీఏపీ (లిక్విడ్)ని ప్రారంభించారు. గ్రాన్యులర్ ఫారమ్‌లకు బదులుగా లిక్విడ్ నానో యూరియా, డీఏపీ వాడాలని ఆయన రైతులను ప్రోత్సహించారు. నానో-యూరియా ధర రూ. 225, నానో-డీఏపీ 500 ఎం.ఎల్ బాటిల్‌కు రూ. 600, గ్రాన్యులర్ యూరియా 50 కిలోల బ్యాగ్‌కు రూ. 266.50, డీఏపీ ధర 50 కిలోల బ్యాగ్‌కు రూ. 1,350గా ఉన్నాయి.

ఈ ఉత్పత్తి అశాస్త్రీయమైనది, అసమర్థమైది : విశ్రాంత ప్రొఫెసర్ తోమర్

కేంద్రం నానో-యూరియా ఉత్పత్తులను దూకుడుగా ప్రోత్సహిస్తున్నందున కొంతమంది వ్యవసాయ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ ఎస్.కె. చౌదరి చరణ్ సింగ్ హర్యానా అగ్రికల్చర్ యూనివర్శిటీలో సాయిల్ సైన్స్ విశ్రాంత ప్రొఫెసర్ తోమర్ మాట్లాడుతూ.. సాంప్రదాయ యూరియాతో పోలిస్తే ఈ ఉత్పత్తి అశాస్త్రీయమైనది, అసమర్థమైనది అని చెప్పారు. ఇది భారతదేశ ఆహార భద్రతకు ముప్పు కలిగిస్తుందని తెలిపారు. నానో యూరియా సామర్థ్యాన్ని కొలవటానికి సరైన శాస్త్రీయ అధ్యయనాలు, ఫీల్డ్ ట్రయల్ డాక్యుమెంటేషన్ లేకపోవడాన్ని ఆయన ఎత్తి చూపారు. తుది నిర్ణయానికి రావటానికి కనీసం మూడు సంవత్సరాల పరీక్షలు అవసరమని తోమర్ తెలిపారు.

పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలూ ఈ ఉత్పత్తిని వ్యతిరేకిస్తున్నప్పటికీ.. వారి అభిప్రాయాలను తెలపటానికి మాత్రం వారు ముందుకు రావటం లేదని కొందరు సామాజికవేత్తలు అంటున్నారు. ఈ విషయంలో మోడీ సర్కారు నిపుణులు, శాస్త్రవేత్తల అభిప్రాయలను గౌరవించి వెనక్కి తగ్గాలని వారు సూచిస్తున్నారు.

చెరువుల రక్షణకు చర్యలు నివేదించండి

- ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

నవతెలంగాణ-హైదరాబాద్

చెరువుల ఆక్రమణల నివారణకు ప్రభుత్వ అధికారులు తీసుకుంటున్న చర్యలను నివేదించాలని హైకోర్టు కోరింది. ఆక్రమణల కారణంగా కుంచించుకుపోతున్న చెరువులు, కుంటల పరిరక్షణకు తీసుకునే చర్యలను వివరించాలని ఆదేశించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులైన హెచ్‌ఎండీఏ, ఇతర ప్రభుత్వ శాఖలను ఆదేశించింది. 'నాలాల్లో నిర్మాణాలు, చెరువుల్లో విల్లాలు'.. శీర్షికతో ఒక పత్రికలో వచ్చిన కథనంపై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఈవీ వేణుగోపాల్ లేఖ రాశారు. దీన్ని పిల్‌గా పరిగణించిన హైకోర్టు గురువారం ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ అలోక్ అరథే, జస్టిస్ జె.అనిల్ కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పురపాలక, హౌం, నీటిపారుదల, రెవెన్యూ శాఖల ముఖ్యకార్యదర్శులు, హెచ్‌ఎండీఏ చెరువుల రక్షణ కమిటీ, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్లకు నోటీసులు జారీ చేసింది. విచారణను వాయిదా వేసింది.


సంపాదకీయం

నాటో ఉన్మాదానికి ఉక్రెయిన్ బలి!

ఇజ్రాయిల్‌పై ఇరాన్ జరిపిన ప్రతిదాడి పశ్చిమ దేశాలకు కొత్త సమస్య, ఒత్తిడిని ముందుకు తెచ్చింది. ఇజ్రాయిల్ మాదిరి తమకు గగనతల దాడుల నుంచి రక్షణ ఛత్రాన్ని ఎందుకు కల్పించరంటూ నాటో కూటమి దేశాలను ఉక్రెయిన్ ప్రశ్నిస్తోంది. ఒక టీవీతో మాట్లాడుతూ జెలెన్‌స్కీ ఇదే అంశాన్ని ముందుకు తెచ్చాడు. రష్యా ప్రారంభించిన సైనిక చర్య 785వ రోజుకు చేరింది.తన సరిహద్దుకు సమీపంలో ఉన్న చెర్నిహివ్ పట్టణంపై రష్యా

రష్యాకు వ్యతిరేకంగా ఆయుధాలను మోహరించం, దాని సార్వభౌమత్వానికి ఎలాంటి ముప్పు తలపెట్టం అనే ఒక్క మాట నాటో నోటి నుంచి వస్తే తక్షణమే దాడులు ఆగుతాయని తెలుసు. అయినప్పటికీ అదేమీ తెలియనట్లు ఆయుధాలిస్తాం, కొట్టండి, చావండి అన్నట్లుగా జర్మనీ స్పందన ఉంది. పార్లమెంటు ఉభయ సభలు ఉక్రెయిన్‌కు ప్రకటించిన సాయానికి ఆమోద ముద్ర వేస్తే వెంటనే సంతకం చేస్తానని, ఇరాన్ లేదా రష్యా ఎట్టి పరిస్థితిలోనూ విజయం సాధించకూడదని ప్రపంచానికి సంకేతం పంపాలని జో బైడెన్ రిపబ్లికన్లను కోరాడు. ఇది యుద్ధోన్మాదం తప్ప మరొకటి కాదు.

ప్రయోగించిన మూడు క్షిపణులు 17మంది ప్రాణాలు తీశాయి. మాకు అవసరమైనన్ని ఆయుధాలు సరఫరా చేయకపోతే మేమెలా ప్రతిఘటించాలి అంటూ పశ్చిమదేశాల పావుగా మారిన జెలెన్‌స్కీ ఆర్తనాదాలు చేస్తున్నాడు. క్షిపణి దాడుల నుంచి రక్షణకు చర్యలు తీసుకోవాలని నాటో అధిపతి స్టోల్టెన్‌బర్గ్ కోరటం, సిద్ధం సుమతీ అన్నట్లుగా మరిన్ని పేట్రియాట్ క్షిపణి నిరోధక వ్యవస్థలను తరలించాలని జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్ షుల్జ్ ప్రకటించాడు. రష్యా హైపర్‌సోనిక్ క్షిపణులను అడ్డుకొనేందుకు తమ దగ్గర ప్రస్తుతం ఒకే ఒక్క పేట్రియాట్ ఉందని, మరో ఏడు కావాలని బ్రసెల్స్‌లో సమావేశమైన ఐరోపా సమాఖ్య నేతలను జెలెన్‌స్కీ కోరాడు. తమకు తగినన్ని ఆయుధాలు అందచేసి ఉంటే చెర్నిహివ్ మీద రష్యా దాడిని ఎదుర్కొని ఉండేవారమ న్నాడు. ఇజ్రాయిల్‌కు మిత్రదేశాల అండతో పాటు రక్షణ చత్రం ఉన్నకారణంగానే ఇరాన్ దాడులను జయప్రదంగా ఎదుర్కొన్నదని లేనట్లయితే రక్తం పారేదని, అదే మాదిరి తమకూ ఇతర దేశాల రక్షణ అవసరమని, లేని కారణంగా రష్యా దాడులను నివారించలేకపోతున్నామని జెలెన్‌స్కీ చెబుతున్నాడు. ఇజ్రాయిల్ సభ్య దేశం కాకున్నప్పటికీ నాటో దేశాలు రక్షిస్తున్నాయని, దాన్నే తమకూ ఎందుకు వర్తింప చేయరని ప్రశ్నించాడు. అమెరికా సాయం వెంటనే



విడుదల చేయకపోతే తామ గెలిచే అవకాశం లేదన్నాడు.రష్యా దగ్గర పది ఫిరంగి గుండ్లు ఉంటే తమ దగ్గర ఒకటే ఉన్నకారణంగా వారు తమను వెనక్కు కొడుతున్నారని చెప్పాడు.

కందకాల్లో ఉన్న తమ మిలిటరీని వెలుపలికి రప్పించేం దుకు టియర్‌గ్యాస్ వంటి వాటిని రష్యా పంపుతున్నదని ఉక్రెయిన్ కొత్తగా ఆరోపించింది. రష్యా డ్రోన్లన్నింటినీ కూల్చి వేస్తున్నట్లు ఇంతకాలం చెబుతున్న అధికారులు తమ సైనికులు ఉన్న కందకాలపై డ్రోన్లతో గ్యాస్ బాంబులు వేస్తున్నట్లు చెప్పటం విశేషం. పశ్చిమ దేశాల జీవాయుధ ప్రయోగశాలలు ఉక్రెయిన్‌లో ఉన్నట్లు, రసాయనిక ఆయుధాలను ఉపయోగిస్తున్నట్లు రష్యా చెబుతున్న సంగతి తెలిసిందే. గాజాలో ఆసుపత్రులు, సహాయ, నిరాశ్రయులు తలదాచుకున్న శిబిరాల మీద ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులను సమర్థి స్తున్న ఉక్రెయిన్ మరోవైపు రష్యన్ దాడుల్లో తమ ఆసుపత్రులు, పౌరుల మౌలిక సదుపాయాలు దెబ్బతింటున్నట్లు ఆరోపిస్తున్నది. రెండు సంవత్సరాలు దాటిన సైనిక చర్యలో ఇప్పటి వరకు 18శాతం ఉక్రెయిన్ ప్రాంతాలను (స్వాతంత్ర్యం ప్రకటించుకున్న రెండు ప్రాంతాలతో సహా) రష్యా అదుపులో ఉన్నట్లు చెబుతున్నారు. తాజాగా మరిని ప్రాంతాలను స్వాధీనం చేసుకొనేందుకు ముందుకుపోతుం డగా జెలెన్‌స్కీ మరిన్ని ఆయుధాలు కావాలని కోరుతున్నాడు. ఎన్ని ఆయు ధాలు ఇచ్చినా ఎంతగా ప్రచారం చేసినా ఇప్పటి వరకు జరిగిన పరిణామాలను బట్టి ఉక్రెయిన్‌కు ఒరిగేదేమీ లేదని తేలింది.రష్యాను ఎదుర్కొనే సత్తా లేదని ఎరిగినప్పటికీ జెలెన్‌స్కీ ఎందుకు ఇంకా పశ్చిమదేశాల సాయం కోసం పాకులాడుతున్నాడు, రెండేళ్లుగా సాధించలేనిది మరో రెండేళ్ల ఆయుధాలు ఇచ్చినా సాధించగలడా అన్న ప్రశ్నలు ఎవరికైనా తలెత్తటం సహజం. అయినా అతడలా ప్రవర్తిస్తున్నా డంటే పశ్చిమ దేశాల చేతిలో బందీగా మారినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. రష్యాకు వ్యతిరేకంగా ఆయుధాలను మోహరించం, దాని సార్వభౌమత్వానికి ఎలాంటి ముప్పు తలపెట్టం అనే ఒక్క మాట నాటో నోటి నుంచి వస్తే తక్షణమే దాడులు ఆగుతాయని తెలుసు. అయినప్పటికీ అదేమీ తెలియనట్లు ఆయుధాలిస్తాం, కొట్టండి, చావండి అన్నట్లుగా జర్మనీ స్పందన ఉంది. పార్లమెంటు ఉభయ సభలు ఉక్రెయిన్‌కు ప్రకటించిన సాయానికి ఆమోద ముద్ర వేస్తే వెంటనే సంతకం చేస్తానని, ఇరాన్ లేదా రష్యా ఎట్టి పరిస్థితిలోనూ విజయం సాధించ కూడదని ప్రపంచానికి సంకేతం పంపాలని జో బైడెన్ రిపబ్లికన్లను కోరాడు. ఇది యుద్ధోన్మాదం తప్ప మరొకటి కాదు. ఉక్రెయిన్‌ను మరింత నాశనం చేసేందుకే పూనుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది.

ఆహా... పదేండ్లు ఏమీ 'అవినీతిలేని' పాలన!

2014 సంవత్సరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 'ఇప్పటివరకు పదేండ్లుగా అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం అనేక అవినీతి చర్యలకు, కుంభకోణాలకు పాల్పడింది. మేము అధికారంలోకి వస్తే అవినీతి లేని పాలనందిస్తాం' అని ప్రజలకు వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన మోడీ నాయకత్వంలోని బీజేపీ,ఎన్డీయే ప్రభుత్వం పదేండ్ల తర్వాత కూడా "మేము ఎటువంటి అవినీతిమచ్చలేని, నీతివంతమైన పాలన అందించాము, తిరిగి మాకే పట్టం కట్టండి" అని ప్రచారం చేసుకుంటున్నది. నిజంగా పదేండ్లపాటు జరిగిన పాలన అవినీతి లేని పాలనేనా? అనేది ఒకసారి పరిశీలించాల్సిన అవసరం ఉన్నది.

1."మేము అధికారంలోకి వస్తే విదేశాల్లో అక్రమం గా దాచుకున్న నల్లధనాన్ని వెలికితీసి, ప్రతి భారతీయుని ఖాతాలో 15 లక్షల రూపాయలు వేస్తాం" అని ప్రజలకు గ్యారెంటీ ఇచ్చిన మోడీ ఒక్క రూపాయి నల్లధనాన్ని దేశానికి తిరిగి రప్పించలేదు. సరికదా కనీసం నల్లధనం దొంగల పేర్లు కూడా వెల్లడించలేదు. నిజంగా అవినీతి పరులతో కుమ్మక్కవ్వని ప్రభుత్వమైతే అవినీతిపరులను ఆ విధంగా వదిలేసేదా? కనుక అవి నీతి లేని పాలన



స్వచ్ఛమైన పాలన అందించామని చెప్పుకోవడమంటే నేతి బీరకాయలో నెయ్యి చందమే కదా.

2.దేశంలో అవినీతికి పాల్పడిన, పాల్పడుతున్న అనేకమంది ప్రతిపక్ష పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, కార్పొరేట్ సంస్థలపైన సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఆదాయపన్ను శాఖ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థల ద్వారా దాడులు చేయించి, బెదిరించి, భయపెట్టి ఆ తర్వాత వారిని తమ పార్టీలో చేర్చుకొని నీతివంతులుగా సర్టిఫికేట్ ఇవ్వడమే కాకుండా, తదుపరి వారిపై ఇతరత్రా ఏ విధమైన చర్యలు తీసుకోకుండా వదిలేశారు కదా! గురువింద గింజ సామెత గుర్తురావడం లేదా?

3. "అవినీతి, కుంభకోణాల మయంగా మారిన యూపీఏని ఓడిస్తేనే దేశానికి విముక్తి" అని ప్రచారం చేసి, అధికారంలోకి వచ్చిన బీజేపీ, మోడీ ప్రభుత్వం మొదటి విడత పాలనలోనే ఎలక్టోరల్ బాండ్స్‌ను ప్రవేశ పెట్టడం ద్వారా అవినీతిని చట్టబద్ధం చేసింది. ఈ బాండ్ల ద్వారా బీజేపీకి మొత్తం రూ.8252 కోట్లు సమకూరాయి. అవినీతిపరుల మీద కేంద్ర దర్యాప్తు సంస్థలతో దాడులు చేయించి, పెద్ద మొత్తంలో నిధులను దండుకున్నదనే విషయం సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఎస్‌బీఐ, ఎలక్షన్ కమిషన్ బయటపెట్టిన వివరాలను పరిశీలిస్తే అర్థమవుతుంది.

సహజంగా విరాళాలంటే స్వచ్ఛందంగా ఇచ్చేవి. కానీ కేంద్ర దర్యాప్తు సంస్థల దాడులకు గురైన 41 కంపెనీల నుంచి బీజేపీకి 2471 కోట్ల రూపాయలు విరాళాలు అందాయి. వాటిలో 1698కోట్లు దాడుల అనంతరం మూడునెల్లలోపు ఇచ్చినవే. ఎలక్టోరల్ బాండ్ల రూపంలో చందాలు ఇచ్చిన కంపెనీలకు మూడు లక్షల 70 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులు, కాంట్రాక్టులు బీజేపీ ప్రభుత్వాలు కట్టబెట్టాయంటే క్విడ్ ప్రోకో ఏమేరకు జరిగిందనేది అర్థం కావడం లేదా! ఇంతకాలం అవినీతి లేని స్వచ్ఛమైన పాలన అందించామని చాతి చరుచుకునే వారి బండారం తేటతెల్లమైంది కదా! ఫార్మాస్యూటికల్ రంగానికి చెందిన 35 కంపెనీలు బీజేపీకి ఏకంగా వెయ్యి కోట్ల రూపాయల విరాళాలను అందించాయి. పరిశోధనలో ఆ కంపెనీలు నాసిరకం మందులను తయారుచేస్తున్నట్లు తేలింది. అవి చేస్తున్న తప్పుడు పనుల నుంచి తప్పించుకోవడానికి ఈ విరాళాలు ఇచ్చినట్లుగా తెలుస్తోంది.

ఎన్నికల బాండ్ల రూపంలో విరాళాలు పొందిన కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంతో కూడా చెలగాటమాడింది. నిఫ్టీ, సెన్సెక్స్ లాంటి లిస్టెడ్ కంపెనీలు తాము కొన్న ఎలక్ట్రోరల్ బాండ్స్‌లో 81 శాతం బీజేపీకి విరాళంగా ఇచ్చాయి. మరో 35 బూటకపు(షెల్) కంపెనీలు 143 కోట్ల విరాళాలు అందజేశాయి. అసలు లాభాలే రాని కంపెనీలు, తమకొచ్చిన లాభాలకన్నా కూడా ఎక్కువగా విరాళాలు అందించిన కంపెనీలు ఉన్నాయంటే ఈ వ్యవహారంలో ఎంతటి అవినీతి, క్విడ్ ప్రోకో జరిగిందో ఊహించుకోవచ్చు.

ఎలక్టోరల్ బాండ్స్‌తో సంబంధం లేకుండానే 2013-23 సంవత్సరాల మధ్య వివిధ రాజకీయ పార్టీలకు అందిన 7762 కోట్ల విరాళాల్లో ఒక్క బీజేపీకే 5000 కోట్ల రూపాయలందాయి. ఇంకా పీఎం కేర్స్ ఫండ్ పేరుతో కూడా బీజేపీ పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చుకున్నట్లు తెలుస్తోంది. ఆ వివరాలను కూడా బయటకు లాగాల్సి ఉంది. ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా ఒక్క బీజేపీకే లబ్ది చేకూరలేదు, అన్ని పార్టీలకు విరాళాలు అందాయి, కాబట్టి ఇది అవినీతి కాదని సమర్థించుకోవడం గర్హనీయం. ఏమైనా ఈమొత్తం వ్యవహారంలో ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా విరాళాలు తీసుకోని కమ్యూనిస్టు పార్టీల పట్ల జనానికి విశ్వాసం పెరిగింది. 'మేము అవినీతి లేని పాలన అందించాం' అని చెప్పుకునే పాలకుల నిజస్వరూపం ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బహిర్గతమయ్యాక వారికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

- ఉదయ భాస్కర్, 9490300669

చదువురాని అవివేకులు పాలకులైతే?

పుస్తకాల గది నుంచి వచ్చేవారే ఈ సమాజానికి అవసరం. పూజ గది నుంచి వచ్చేవారు బహుశా... పునర్జన్మలకు మాత్రమే అవసరమేమో-

- ఆర్థర్ జాన్, అమెరికన్ సైకియాట్రిస్ట్.

పుస్తకాల గురించి, పుస్తకాలు చదవడంలోని ఆనందం గురించి భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ ఇలా రాసుకున్నారు - పుస్తక ప్రేమికులకు అధ్యయన శీలురకు ఆయన మాటలు తప్పకుండా స్ఫూర్తి నిస్తాయి- "నేను చదివిన పుస్తకంలోని తత్వాన్ని బయటకు తీస్తాను. అవసరం లేని భాగాన్ని వదిలేస్తాను. 'జ్ఞానం అనేది శక్తి. ఆనంద సాధనం'-అన్న హైంజలైట్ మాట అక్షరసత్యం! పుస్తకం చదవడం మొదలు పెట్టగానే నాకు అనంతమైన సుఖానుభవం కలుగుతుంది. చదవటంలో నాకు కలిగే ఆనందం వర్ణింపనలవి కానిది...నాకు బాధ కలిగించే విషయమేమంటే చాలామంది మనవాళ్లు చదవరు. అధ్యయనం లేకుండా జ్ఞానం- జ్ఞానం లేకుండా శక్తీ రావు. ఎవరితోనైనా తలపడే ముందు మనం జ్ఞానంతో, శక్తి యుక్తులతో సమర్థవంతంగా ఉండాలి. ప్రతిఒక్కరూ చదివే అభిరుచిని పెంచుకోవాలి. నేను వెనిస్ నుంచి బొంబాయికి ప్రయాణిస్తూ ఆరురోజుల్లో ఎనిమిది వేల పేజీలు చదివాను. మరోసారి అరవై నాలుగు గంటలపాటు ఒక పుస్తకాన్ని అది పూర్తయ్యే వరకు చదివాను.


"పుస్తకాలు దీపాల వంటివి. అవి మనోమాలిన్యమనే చీకటిని తొలగిస్తాయి. నేను నా భార్యా బిడ్డల కంటే పుస్తకాలనే ఎక్కువగా ప్రేమిస్తాను. విద్యావికాసాలు పొందాలి. విద్యా వికాసాల్ని ఇతరులకు అందించాలి. అంతర్గతంగా ఆందోళన పడాలి. మార్పు కోసం ఆందోళన చేయాలి. సంఘటితపడాలి. సమైక్యంగా ముందుకు సాగాలి. ఒక దేవాలయ నిర్మాణం కంటే ఒక గ్రంథాలయ నిర్మాణం ఎన్నో లక్షల రెట్లు గొప్పది. దేవాలయం ముష్టివాళ్ళను సృష్టిస్తే గ్రంథాలయం దేశాన్ని మార్చే మహావీరుల్ని సృష్టి స్తుంది-" అని అన్నారు డా.బి.ఆర్. అంబేద్కర్. మానవీయ విలువల దృష్టికోణంతో అంబేద్కర్ కృషిని బేరీజు వేస్తే అది ఇలా ఉంటుంది.

"ఇన్సానోంకొ గులాం బనాకర్/హజారోం బాదుషా బనే హై/ లేకిన్ గులామోంకొ ఇన్‌సాన్ బనాకర్/ సిర్ఫ్ ఏక్ హి బాద్‌షా బనే హై -
ఓ హై డా. బీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్!"


అంటే అర్థం మనుషుల్ని బానిసలుగా చేసి, వేల మంది చక్రవర్తులయ్యారు. కానీ, బానిసల్ని మనుషులుగా చేసిన చక్రవర్తి ఒకే ఒక్కడు - ఆయన డా. బీమ్‌రావ్ రామ్ జీ అంబేద్కర్. ఆయన విద్యార్హతలు కూడా ఒకసారి గమనిద్దాం. ఫాసిస్టులకు అంబేద్కర్ అంటే పడదు. కాలాలకతీతంగా అత్యున్నతమైన విద్యనార్జించిన ఆర్థికవేత్త అయ్యాడని ఉడుకుమోతుతనం! ఆయన విద్యార్హతలు ఏ కాలంలోనైనా ఆశ్చర్యం కలిగించేవే! 1917 పిహెచ్.డి. కొలంబియా యూనివర్సిటీ. 1921 ఎమ్మెస్సి. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్. 1922-30 సెప్టెంబర్, బారిస్టర్ ఎట్ లా. గ్రేట్ బ్రిటన్, లండన్. 1923 నవంబర్ డి.యస్సి-లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ 1952. గౌరవ డాక్టరేట్ ఎల్.ఎల్.డి. కొలంబియా యూనివర్సిటీ.1953- 12 జనవరి. డి.లిట్. గౌరవ డాక్టరేట్ ఉస్మానియా విశ్వ విద్యాల యం, హైదరాబాదు. రెండు మాస్టర్స్ డిగ్రీలు, నాలుగు డాక్టరేట్లు. ఇన్ని డిగ్రీలు ఇంత జ్ఞాన సంపదను సంపాదించిన భారతీయుడిగా గుర్తించి, న్యూయార్క్ కొలంబియా యూనివర్సిటీలో ఆయన విగ్రహం ప్రతిష్టించారు. అదీ ఎందుకూ? జ్ఞాన సంకేతంగా- 'సింబల్ ఆఫ్ నాలెడ్జ్'గా గౌరవించారు.

చదువుకు, విజ్ఞతకు, సమాజోద్ధరణకూ, అవినాభావ సంబంధం ఉంది. ప్రస్తుతం అధికారంలో ఉండి, మన దేశాన్ని ఫాసిస్ట్ ధోరణిలోకి నెట్టేస్తున్న వారి విద్యార్హత లేమిటీ? వారి వివేకం ఎక్కడా? మత విద్వేషాలు రెచ్చగొట్టి మారణకాండలు సృష్టిం చడమే పనిగా పెట్టుకున్న వీరు, చరిత్రహీనులుగా మిగలరా? ఆరోతరగతిలో బడినుండి పారిపోయిన వాడిని వెతుక్కొచ్చి రాజ్యాధికారం కట్టబెడితే ఏమవుతుంది? పిచ్చోడి చేతిలో రాయి అవుతుంది! బ్రిటీష్ రాజనీతిజ్ఞుడు ఫ్రాన్సిస్ బేకన్ చెప్పిన ఈ మాట ఎంత గొప్పగా ఉందో ఆలోచించండి. "చదువు - మనిషిని పూర్తిగా మానవుడిగా తీర్చి దిద్దుతుంది. చర్చ-సంసిద్ధ మానవుడిగా తీర్చిదిద్దుతుంది. రాత-ఖచ్చితమైన మానవుడిగా తీర్చిదిద్దుతుంది". చదువుకున్న వివేకవంతులకే సోషలిజం విలువ తెలుస్తుంది. చదువు, సంస్కారం, మానవీయ విలువలపై గౌరవభావం లేని పాలకులు కేవలం జంగిల్ రాజ్యం స్థిరపరిచి, ఆటవిక, పాలనను అందించగలరు. ప్రజల బతుకులు అభద్రతలోకి తోసేయ గలరు. సోషలిజం- సమాజంలో చాలా మార్పులు తెస్తుందనీ, ప్రజలందరికీ అవసరమైన ఆహారం, గృహవసతి, అందిం స్తుందని, మానవుల మధ్య వర్గ విభజనలు తొలగిస్తుందని, ఆర్థిక వ్యవస్థలో ప్రజాతంత్ర యుతమైన ప్రణాళికను ప్రవేశపెడుతుందని, ప్రపంచ శాంతి సమైక్యతల్ని నెలకొల్పు తుందని- ప్రసిద్ధ సామాజిక ఆర్థిక వేత్తలంతా చెపుతూనే ఉన్నారు. అయితే ఇవన్నీ ఊరికే రావని క్రమంగా పెట్టుబడిదారీ వ్యవస్థ ను కూకటి వేళ్లతో పెకిలించి పారేయాలని కూడా చెప్పారు. కానీ నేటి ప్రభుత్వ పెద్దలు ఏం చేస్తున్నారూ? ప్రజా సంక్షేమం పట్టించు కోకుండా కార్పోరేట్ల దగ్గర పాలేర్లలా పడి ఉన్నారు.

ఇలాంటి పరిస్థితిని గమనించి కాబోలు మావో జెడుంగ్ ఓ మాట చెప్పారు- "అధ్యయనం లేకుండా ఒక పరిష్కారం కనుగొనాలనుకునేవారు లేక ఒక ఆలోచనకు రావాలనుకునేవారు కేవలం తెలివి తక్కువ దద్దమ్మలు మినహా మరేమీ కాదు. అలా చేస్తే సరైన పరిష్కారం లభించడం కానీ, మంచి ఆలోచనకు రావడం గానీ, జరగదన్న విషయం తెలుసుకోవాలి!" తమ మూర్ఖపు ప్రకటనలతో జనాన్ని వెనక్కి నడిపించాలని



డాక్టర్ దేవరాజు మహారాజు



ప్రయత్నిస్తున్న నేటి మన ఆలోచన లేని పాలకులకు అధ్యయనం - ఆలోచన వంటి మాటలకు అర్థాలు తెలుస్తాయా? అదేమిటో మన దేశంలోనే చిత్రవిచిత్రమైన సంఘ టనలు జరుగుతుంటాయి. పదోతరగతిలో ఫెయిల్ అయిన క్రికెటర్ సచిన్ 'భారతరత్న' అయ్యాడు. పెట్రోల్ బంక్‌లో పనిచేసిన అంబానీ కోట్ల రూపాయలకు అధిపతి అయ్యాడు. రైల్వే-స్టేషన్‌లో చాయ్ అమ్ముకున్నానన్నవాడు దేశానికి ప్రధాని అయ్యాడు. కానీ, చూడండి - క్లాసులోకి రానివ్వకపోతే, క్లాసు బయటే కూర్చుని చదువుకున్న దళిత బాలకుడు భీమ్‌రావ్ అంబేద్కర్, ఈ దేశపు శిల్పి అయ్యాడని అంటే-ఒప్పుకోరు ఎందుకూ? దేశానికి రాజ్యాంగాన్ని సమకూర్చి, దేశానికో అందమైన ఆకృతి నిచ్చా డంటే పట్టించుకోరెందుకూ? ప్రపంచంలోనే జ్ఞానానికి ప్రతీక- SYMBOL OF KNOWLEDGE అయ్యాడని గర్వంగా చెప్పుకో రెందుకూ? న్యూయార్క్- కొలంబియా విశ్వవిద్యాలయాంలోనే ఆయన స్మృతిచిహ్నాం జ్ఞాన ప్రతీకగా ఉంది కదా? దేశాన్ని హిందూ దేశంగా మార్చడం కాదు గానీ, వారి పాలనలో ఉన్న ఒక రాష్ట్రంలో ఒక చిన్న ఊరిని పూర్తి హిందూ గ్రామంగా మార్చి చూపించ మనండి.. చూద్దాం! చంద్రుడి మీద నీరు లేదని అంటే ఏం చేస్తారూ? భూమి మీది నుంచి అక్కడికి గోమూత్రం తీసుకుపోతారా? ఒకాయన చంద్రుణ్ణి హిందూ దేశ్'గా ప్రకటించాలన్నాడు. మరో ఆ ఫలానా పార్టీ ఎంపీ అయితే మతి భ్రమించినట్టు మాట్లాడాడు. చంద్రుణ్ణి భారత్ జయించిందనీ - మళ్లీ ఆ ఫలానా పార్టీనే అధికారంలోకి తీసుకొస్తే... తాము చంద్రుడి మీద ఒక్కొక్కడికి మూడెకరాలు పంచిపెడతామని ప్రకటించాడు.కోతలు కోయడమే ఆ ఫలానా పార్టీ పాలసీ అయినప్పుడు ఇక దానికి హద్దులెందుకూ? అని అనుకుని ఉంటారు. ఒకడు మను షులను పశువులకంటే హీనంగా చూస్తాడు. విద్వేషాలు రెచ్చగొడతాడు. తన ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని 'జంగిల్ రాజ్'గా మారుస్తాడు. మరొకడు ఆవు మూత్రం సీసాల్లో నింపి, అందంగా ప్యాక్‌చేసి, లీటర్ రూ. 120 నుంచి రూ.1040 వరకు అమ్ముకుంటాడు. వాడో నకిలీ మెల్లైకన్ను బాబా. ఇలాంటి వారంతా దేశంలో గొప్ప

అదేమిటో మన దేశంలోనే చిత్రవిచిత్రమైన సంఘ టనలు జరుగుతుంటాయి. పదోతరగతిలో ఫెయిల్ అయిన క్రికెటర్ సచిన్ 'భారతరత్న' అయ్యాడు. పెట్రోల్ బంక్‌లో పనిచేసిన అంబానీ కోట్ల రూపాయలకు అధిపతి అయ్యాడు. రైల్వే- స్టేషన్‌లో చాయ్ అమ్ముకున్నానన్నవాడు దేశానికి ప్రధాని అయ్యాడు. కానీ, చూడండి - క్లాసులోకి రానివ్వకపోతే, క్లాసు బయటే కూర్చుని చదువుకున్న దళిత బాలకుడు భీమ్‌రావ్ అంబేద్కర్, ఈ దేశపు శిల్పి అయ్యాడని అంటే-ఒప్పుకోరు ఎందుకూ? దేశానికి రాజ్యాంగాన్ని సమకూర్చి, దేశానికో అందమైన ఆకృతి నిచ్చా దంటే పట్టించుకోరెందుకూ?

తాత్వికవేత్తలంట! వీళ్ల గూర్చి విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు పాఠాలు చదువు కోవాలంట! దేశం ఎటు పోతున్నది? ఎవరు రక్షిస్తారీ దేశాన్ని? దేశ ప్రజలు ఆలోచించరా? మేలుకోరా? కర్తవ్యోన్ముఖులు కారా? 2015లో ఎన్డీటీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో స్వయంగా లాల్ కృష్ణ అద్వానీ ఇలా చెప్పారు. "నలభైయేళ్ళ క్రితం ఇందిరాగాంధీ పరిపాలనలో విధించిన ఎమర్జెన్సీ వదిలేయండి. అది కేవలం కొన్ని నెలలు మాత్రమే. ఇప్పుడు మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం ఎమర్జెన్సీలోనే ఉంది. ఏండ్లకేండ్లు గడిచినా అనధికార-అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోంది!" -

భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మీది అక్కసుతో నెహ్రూ జన్మస్థలమైన అలహాబాదు పేరు మార్చి ప్రయాగ్‌రాజ్ అన్నారు. ఢిల్లీలోని నెహ్రూ మ్యూజియం పేరు మార్చి పి.యం. మ్యూజియం అన్నారు. అందులో ఉన్న వన్నీ నెహ్రూ వస్తువులే. ఇతర ప్రధానుల జ్ఞాపక చిహ్నాలేవీ లేవు. ఈ పేర్లు మార్చే రోగం ఈ ప్రభుత్వానికి ఎందుకు పట్టిందో తెలియదు. వీరు పెట్టిన పేర్లు చిరకాలం ఉంటాయా? వీరు అధికారంలోంచి దిగిపోగానే, వీరు పెట్టిన పేర్లు కూడా 'హుష్ కాకి' అయిపోవా? సమకాలీన రాజకీయ పరిస్థితులు చూసి సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ఇలా వ్యాఖ్యానించారు- "మోడీ కాకపోతే ఇంకెవరూ? అని అడుగుతారు. అయిదేండ్లలో ఆయన ఏం చేశారో చూడండి. ఐదు కోట్ల ఉద్యోగాలు గాలికెగిరిపోయాయి. రైతులు సంక్షోభంలో కూరుకుపోయారు. న్యాయ వ్యవస్థ, ఎన్నికల సంఘం, కాగ్, లోక్‌పాల్; సిబిఐ, మీడియా అన్నిటినీ వశపరుచుకున్నారు. మూక దాడులు, ద్వేషపూరిత అబద్ధపు ప్రకటనలు ప్రధాన వార్తా స్రవంతిలో, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారు. వీరికే గనక ఈ దేశ ప్రజలు మరోసారి అవకాశమిస్తే ఇక అంతే-నాగరికత అంతరించి నట్టే!" మనమెంత ప్రమాదకరమైన వాతావరణంలో ఉన్నామన్నది ఇలాంటి వివేకవంతుల మాటల్లోంచి గ్రహించుకోవాలి! అందుకే సుప్రీంకోర్టు ఛీఫ్ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ దేశ ప్రజల్ని ఉద్దేశించి హెచ్చరికలు చేస్తూ తన మద్దతు కూడా తెలిపారు- "మాకు సాధ్యమైనంత వరకు మేం, భారత రాజ్యాంగాన్ని సంరక్షించడానికి ప్రయత్నిస్తున్నాం. కానీ, మాకు ప్రజల అండదండలు కూడా చాలా అవసరం. ప్రజలు పెద్ద ఎత్తున వీధుల్లోకి రావాలి. వారి హక్కుల కోసం వారు ఈ నిరంకుశ ప్రభుత్వాన్ని నిలదీయాలి. ఇది ప్రజల హక్కులు హరిస్తోంది. భయాందోళనలకు గురిచేస్తోంది. అయినా, ప్రజలు తగ్గకూడదు. భయపడకూడదు. ధైర్యంగా ముందుకు రావాలి ప్రభుత్వాన్ని వివరణలు అడగాలి. లెక్కలు తేల్చమనాలి. ప్రభుత్వాలెప్పుడూ ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిందే! ధైర్యంగా ఉండండి! నేను మీతోనే ఉన్నాను!!" అని అన్నారు.

సుప్రీంకోర్టు ఛీఫ్ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ దేశ ప్రజల్ని ఉద్దేశించి హెచ్చ రికలు చేస్తూ తన మద్దతు కూడా తెలిపారు- "మాకు సాధ్యమైనంత వరకు మేం,భారత రాజ్యాంగాన్ని సంరక్షించడానికి ప్రయత్నిస్తున్నాం. కానీ, మాకు ప్రజల అండదండలు కూడా చాలా అవసరం. ప్రజలు పెద్ద ఎత్తున వీధుల్లోకి రావాలి. వారి హక్కుల కోసం వారు ఈ నిరంకుశ ప్రభుత్వాన్ని నిలదీయాలి. ఇది ప్రజల హక్కులు హరిస్తోంది. భయాందోళనలకు గురిచేస్తోంది. అయినా, ప్రజలు తగ్గకూడదు. భయ పడకూడదు. ధైర్యంగా ముందుకు రావాలి ప్రభుత్వాన్ని వివరణలు అడగాలి. లెక్కలు తేల్చమనాలి. ప్రభుత్వాలెప్పుడూ ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిందే! ధైర్యంగా ఉండండి! నేను మీతోనే ఉన్నాను!!" అని అన్నారు.

- సుప్రసిద్ధ సాహితీ వేత్త, విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్ (మెల్బోర్న్ నుంచి)

బీజేపీ మళ్లీ గెలిస్తే మనకిదే చివరిఓటు

కార్పొరేట్లు-మతం కుమ్మక్కయి దేశాన్ని కొల్లగొడుతున్నాయి. బీజేపీ అనుమతిస్తున్న ఈ దోపిడీకి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసి) వంటి ప్రాంతీయ పార్టీలు మద్దతునిస్తున్నాయి. కార్పొరేట్ సంస్థలు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా పాలక వర్గ రాజకీయ పార్టీలకు రూ.వేల కోట్లు చందాలిచ్చి దందా చేసుకోవడం చూశాం. క్విడ్ ప్రో కో (నీకు ఇంత నాకు అంత) పద్ధతిలో ప్రజల ఉద్యోగాలు, ఆరోగ్యం, విద్య, పర్యావరణ వ్యవస్థలన్నిటిపైనా దాడికి దిగడం చూస్తున్నాం. పైగా రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర, సమాఖ్య వ్యవస్థ ఉనికి బీజేపీ పాలనలో ప్రమాదంలో పడింది. బీజేపీ 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' జపం చేస్తున్నందున ఇదే చివరి ఓటుగా మారే అవకాశముంది. ఈ పరిస్థితుల్లో వామపక్షాల బలం పెరగాల్సి వుందని, సామాజిక నిబద్ధత, రాజకీయ నైపుణ్యం కలిగిన ప్రతినిధులు పార్లమెంటుకు చేరుకోవాల్సి వుందంటున్నారు సీపీఐ(ఎం) పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ మహ్మద్ సలీమ్. 'దేశాభిమాని' పత్రికకు ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూ విశేషాలు.



ఈ లోక్‌సభ ఎన్నికల ప్రాముఖ్యత ఏమిటి?

సాధారణ ఎన్నికల ముంగిట్లో వున్నాం. అయితే ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలకు ఓ ప్రాధాన్యత వుంది. దేశంలో ఇంకెన్ని ఎన్నికలు జరుగు తాయో తేల్చే ఎన్నికలివి. 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' అని బీజేపీ చెప్తున్నది. అందువల్ల ఇదే చివరి ఓటు అయ్యే అవకాశం కూడా ఉంది. బీజేపీ పదేండ్ల పాలనలో రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రజాస్వామ్య, లౌకిక, సమాఖ్య రిపబ్లిక్ ఉనికి ప్రమాదంలో పడింది. దేశంలో ప్రజాస్వామ్యం లేకుండా లౌకికవాదం వుండ దు. సెక్యులరిజం లేకుండా ప్రజాస్వా మ్యం వుండదు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మద్దతుతో లౌకిక, ప్రజాతంత్ర రిపబ్లిక్‌కు చరమగీతం పాడుతోంది. మామూలుగా ఎన్నికలంటే రాజ కీయ పోరాటం. ఈ ఎన్నికలలో ఆలోచనల మధ్య పోరు జరుగుతున్నది. ప్రతిపక్ష నేత ఎవరు? అని మోడీ ప్రశ్నించారు. ఇక్కడ నాయ కుడు ఎవరన్నది సమస్య కాదు. విధానాలు ముఖ్యం. పార్లమెంట్ స్థానంలో కార్పొరేట్ ప్రతి నిధులు వుంటారు. కార్పొ రేట్లు-మతం కుమ్మక్కయి దేశాన్ని నాశనం చేస్తున్నాయి. సహజ వనరులను కూడా కొల్లగొడుతున్నారు. బీజేపీ అనుమతిస్తున్న ఈ దోపిడీకి టిఎంసి వంటి ప్రాంతీయ పార్టీలు మద్దతునిస్తున్నాయి. కార్పొరేట్ సంస్థలు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలకు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టడం చూశాం. లాభాల కోసం ప్రజల ఉద్యోగాలు, ఆరోగ్యం, విద్య, పర్యావరణ వ్యవస్థలు అన్నిటిపైనా దాడికి దిగడం చూస్తున్నాం. జమ్మూకశ్మీర్, మణిపూర్‌లు బీజేపీ విభజిత, విద్వేష విధానాలకు బలయ్యాయి. 'హిందూ రాష్ట్ర' పేరుతో భారత దేశాన్ని ఫాసిస్టు మతపరమైన దేశంగా మార్చే ప్రణాళికతో ఆర్‌ఎస్‌ఎస్ అడుగులు వేస్తోంది. అయితే ఇటువంటి దుష్ట పన్నాగాలకు ముగింపు పలికే అవకాశాన్ని ఈ ఎన్నికలు మనకు అందించాయి.

బెంగాల్‌లో పరిస్థితి ఏమిటి?

బెంగాల్ వివిధ మతాలు, సంస్కృతుల మిశ్రమం. ఇస్లాం, సూఫీ, క్రిస్టియన్, జైన మతాలు ఇక్కడ వున్నాయి. కేరళలో నారాయణగురు ముందుకు తెచ్చిన ఉద్యమమే బెంగాల్‌లో జరిగింది. మతాన్ని, భాషను రాజకీయంగా వినియోగించడాన్ని బెంగాల్ ఎప్పుడూ వ్యతిరేకిస్తుంది. బెంగాలీ కూడా మిశ్రమ భాషే. పోర్చుగీస్, పర్షియన్, అరబిక్, సంస్కృతం, ఇంగ్లీష్, టర్కిష్ భాషల మిశ్రమం బెంగాలీ. ఈ విధమైన వైవిధ్యం కలిగి వున్నందుకు బెంగాల్ ఎంతగానో గర్వించింది. అయితే, మమతా బెనర్జీ సహకారంతో ఆర్‌ఎస్‌ఎస్ వీటన్నింటినీ నాశనం చేసింది. ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీలను అంగీకరించడానికి ఎవరూ సిద్ధంగా లేని సమయంలో వాటికి బెంగాల్‌లో ఒక అడ్రస్ కల్పించింది మమతా బెనర్జీ, తణమూల్ కాంగ్రెస్సే. బెంగాల్‌లో మమత ఒకప్పుడు బీజేపీని జాతీయ మిత్రపక్షంగా అభివర్ణించారు. 2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని టిఎంసి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయింది.నేడు బెంగాల్‌లో అవినీతి తీవ్ర సమస్యగా వుంది. సీపీఐ(ఎం) వామపక్షాలు బలంగా ఉన్న ప్రాంతాలో బీజేపీ ఎదగలేకపోయింది. బీజేపీని, దాని మిత్రపక్షాలను, పూర్వ మిత్రపక్షాలను ఓడించడమే లెఫ్ట్‌ఫ్రంట్ విధానం. నిబద్ధత, రాజకీయ అవగాహన ఉన్న ప్రజాప్రతినిధులు పార్లమెంటుకు రావాలి. వామపక్షాలు దీన్ని సాధించగలవు.

లెఫ్ట్‌ఫ్రంట్ లక్ష్యం, పాత్ర ఏమిటి?

ఇవి జాతీయ స్థాయి ఎన్నికలు అయినప్పటికీ ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పరిస్థితి నెలకొంది. మణిపూర్, బెంగాల్, మహారాష్ట్ర, కేరళలో ఒకేవిధమైన పరిస్థితి లేదు. అందుకే రాష్ట్ర స్థాయిలో సీట్ల ఒప్పందాలు చేసుకోవాలని 'ఇండియా' వేదిక నిర్ణయించింది. బెంగాల్‌లో కాంగ్రెస్‌తో లెఫ్ట్ ఫ్రంట్ సీట్ల సర్దుబాటు కుదుర్చుకుంది. సీపీఐ(ఎం) 23 స్థానాల్లోను, ఫ్రంట్‌లోని ఇతర భాగస్వామ్య పార్టీలు ఏడు స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. కాంగ్రెస్‌కు 12 స్థానాలున్నాయి. బిజెపి, టిఎంసీలను ఓడించాలన్న లక్ష్య సాధన కోసమే ఇదంతా.బీజేపీ, టిఎంసీల మధ్య ముఖాముఖి పోటీ వుందన్న కథనాన్ని ఆ పార్టీలు ప్రచారం చేస్తున్నాయి. అయితే బెంగాల్‌లో గట్టి ముక్కోణపు పోటీ వుంది. అవినీతి, మతతత్వపు ముప్పు నుంచి బెంగాల్‌ను కాపాడాలి.

లెఫ్ట్‌ఫ్రంట్‌కు అనుకూలంగా ఉన్న అంశాలు?

క్రూరమైన దాడులను తట్టుకుని సీపీఐ(ఎం)ను పటిష్టంగా నిర్మించే ప్రయత్నాలు గట్టిగా జరుగుతున్నాయి.సీపీఐ(ఎం)లో అంకితభావం, చిత్తశుద్ధి, రాజకీయ విద్యావంతులైన కార్యకర్త లున్నారు. అంతేగాక యువతీ యువకులు పెద్ద సంఖ్యలో వున్నారు.టిఎంసీ, బీజేపీలోని అవినీతిపరులైన నేతలు పరస్పరం పార్టీలు ఫిరాయిస్తున్నారు. ఉపాధ్యాయ నియామకాల కుంభకోణంతో సహా అనేక స్కాముల్లో టిఎంసీ నేతలు సాక్ష్యాధారాలతో పట్టుబడ్డారు. పన్నెం డేళ్ల టిఎంసి పాలన తర్వాత కూడా రాష్ట్రానికి కొత్త ప్రాజెక్టులు రాలేదు. అభివృద్ధి జరగలేదు. ఇలావుండగా బీజేపీ రామాలయం, రామన వమి వంటి అంశాల గురించి మాట్లాడు తున్నది. లెఫ్ట్‌ఫ్రంట్ పాలన బాగుందని ప్రజలు ఇప్పుడు అంటున్నారు. వారు శాంతియుత మైన, అవినీతి రహిత పాలనను కోరుకుంటున్నారు.

పార్లమెంట్‌లో వామపక్షాల ప్రాధాన్యత?

వామపక్షాలను, ముఖ్యంగా సీపీఐ(ఎం)ను లేకుండా చేయాలనుకుంటోంది ఆర్‌ఎస్‌ఎస్. కార్పొరేట్లదీ అదే దుష్టతలంపు. అయితే రైతులు, వ్యవసాయ కార్మికులు, గిరిజనులు, మహిళలు, విద్యార్థులు, యువత తరఫున వామపక్షాలు పోరాడుతున్నాయి. అంతేగాక ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీలను రాజకీయంగా ఎండ గట్టి, ఎదుర్కొంటున్నాయి. దాంతో ఆర్‌ఎస్ ఎస్, కార్పొరేట్ల కంటికి వామపక్షాలు అడ్డంకిగా కనిపిస్తున్నాయి. వామపక్షాలను బలహీన పరచేందుకు ఆ పార్టీలు ప్రయత్ని స్తూనే వున్నా యి. పలు సందర్భాలలో వారనుకున్నట్టే చేశాయి కూడా. ఇది దేశానికి, ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. సామాజిక నిబద్ధత, రాజకీయ నైపుణ్యం కలిగిన ప్రతినిధులు పార్లమెంటుకు చేరుకోవాలి. వామపక్షాలు ఈ లక్ష్యాన్ని సాధించగలవు.



బలమైన వామపక్షం అవశ్యం

ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం బిజెపి అనుసరిస్తున్న మతతత్వం, సమాజంలో చీలికలు తీసుకొచ్చే విద్వేష రాజకీయాలను సమర్థవంతంగా తిప్పికొట్టేది వామపక్షాలేనని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్ అన్నారు. పార్లమెంటులో వామపక్షాల బలం పెరగాల్సిన ఆవశ్యకత గురించి ఆయన నొక్కి చెప్పారు. పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ), అధిక ధరలు, నిరుద్యోగం సహా ప్రజలను పీడిస్తున్న సమస్యలపై నికరంగా పోరాడుతున్న పార్టీ సిపిఎం, ఇతర వామపక్షాలేనని చెప్పారు. కేరళలోని దేశాభిమాని పత్రికకు ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో కరత్ పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఆ విశేషాలు..

'దేశాభిమాని' ఇంటర్వ్యూలో ప్రకాశ్ కరత్

ఈసారి 400 దాటుతుందని మోడీ చెబుతున్నారు. దీనిపై వ్యాఖ్యానిస్తారా?

400కు పైగా సీట్లు గెలవడం అనేది కేవలం బిజెపి కార్యకర్తలకు నైతిక స్థైర్యాన్ని ఇవ్వడానికి చేస్తున్న ప్రచారం మాత్రమే. సమాజంలో మత పరమైన చీలికలు తేవడం ద్వారా లబ్ధి పొందాలనేది బిజెపి ఎత్తుగడ. ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి సమస్యలను ఎలా పరిష్కరిస్తారని ప్రజలు అడుగుతున్నారు. ఇటీవలి అధ్యయనాలు, సర్వేలన్నీ ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. బిజెపి మేనిఫెస్టోలో దీనికి పరిష్కారం చూపే ప్రతిపాదనేదీ లేదు. దాని దృష్టి అంతా మతతత్వం, విభజన రాజకీయాలను ఎలా ముందుకు తీసుకెళ్లాలన్న దానిపైనే ఉంది. గత సారి పుల్వామా దాడిని ఉపయోగించుకుని ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టి అది లాభపడింది. ఈసారి అలాంటి పరిస్థితి లేదు..పలు ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు సాగించిన పోరాటాలు ఈ ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబించనున్నాయి.

ప్రతిపక్షాలన్నీ అవినీతిమయమైనట్లు ముద్రవేసే యత్నం మోడీ చేస్తున్నారు. దీనిని మీరు ఏవిధంగా ఎదుర్కొంటారు?

ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బిజెపి పాల్పడిన భారీ అవినీతిని ప్రజల ముందు బట్టబయలు చేసేందుకు వామపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. గత ఆరేళ్లలో బాండ్ల ద్వారా బిజెపికి రూ.8, 252 కోట్లు ముట్టాయి..ఇందులో రెండు రకాల అవినీతి ఉంది.అనుచిత లబ్ధి పొందడం కోసం కోట్ల రూపాయలు ముడుపులు ముట్టజెప్పడం ఒక రకమైన అవినీతి. ఇడిని, ఆదాయపు పన్ను శాఖను పంపి బాండ్లను కొనుగోలు చేయమని కంపెనీలను బెదిరించడం రెండో రకం అవినీతి.. ఇదంతా అధికార పార్టీ ఒక్కటే చేయలేదు, ప్రభుత్వంతో కలసి ఎలక్టోరల్ బాండ్ల ద్వారా అవినీతిని అది సంస్థాగతీకరించింది. ఈ అవినీతి బయటకొచ్చిన తర్వాత కూడా మోడీ రాష్ట్ర ప్రభుత్వాలు అవినీతిలో కూరుకుపోయాయని నిందించడం చాలా హాస్యాస్పదంగా ఉంది.

బిజెపి మేనిఫెస్టోలో ఉన్న సిఎఎపై కాంగ్రెస్ మౌనం వహించడంపై మీ కామెంట్...?

కాంగ్రెస్ మేనిఫెస్టోలో పౌరసత్వ సవరణ చట్టం ఊసే ఎత్తకపోవడం ఆశ్చర్యం కలిగించింది. పౌరసత్వ సవరణ చట్టాన్ని ప్రవేశపెట్టినప్పుడు, దానిపై విమర్శలు వచ్చాయి, అయినా, కాంగ్రెస్ కచ్చితమైన వైఖరిని తీసుకోలేకపోయింది. కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలకు ఇదో ఉదాహరణ. బంగ్లాదేశ్, పాకిస్తాన్‌ల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన హిందువులకు పౌరసత్వం వస్తుందని బిజెపి అదేపనిగా ఊదరగొడుతోంది. సిఎఎ నుంచి వైదొలిగేలా కాంగ్రెస్‌ని ఇదే ప్రేరేపించినట్లుగా ఉంది.

కేరళలో సిఎఎ అమలు చేయరాదన్న వైఖరిని కాంగ్రెస్ తిరస్కరిస్తోంది కదా..!

ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేదని బిజెపి కూడా వాదిస్తోంది. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకోవచ్చు.

వామపక్షాల నుంచి ఎక్కువ మంది పార్లమెంటులోకి ఎందుకు రావాలి?

బిజెపిని ఓడించి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మేము ప్రయత్నిస్తున్నాం. పార్లమెంటులో బలమైన వామపక్ష ఉనికి లేకుండా, ఆ ప్రభుత్వం బలమైన లౌకిక వైఖరిని తీసుకోదు, ప్రజానుకూల విధానాలను రూపొందించదు, సమాఖ్య సూత్రాలకు కట్టుబడి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడదు. కేరళ లాంటి రాష్ట్రానికి ఇది చాలా ముఖ్యం. కేంద్రం అనుసరిస్తున్న వివక్షాపూరిత చర్యలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఏకైక రాష్ట్రం కేరళ.

రాష్ట్రాల హక్కుల కోసం కాంగ్రెస్ నిలబడలేదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 356ని ఉపయోగించి కాంగ్రెసేతర ప్రభుత్వాలను రద్దు చేసిన చరిత్ర దానికి ఉంది. ప్రజావ్యతిరేక కార్యకలాపాలను అడ్డుకునేందుకు పార్లమెంట్‌లో ఒక బలమైన శక్తి ఉండాలి. వామపక్షాలు సమాఖ్య సూత్రాలకు కట్టుబడి లౌకికవాదాన్ని కాపాడేందుకు గట్టిగా నిలబడతాయి.

కేంద్ర-రాష్ట్ర సంబంధాలను కొనసాగించడంలో కాంగ్రెస్‌కు సరైన ట్రాక్ రికార్డ్ లేదు. ఇంతకుముందు అధికారంలో ఉన్న ఫ్రంట్ ప్రభుత్వాలు మాత్రమే అలా చెప్పుకోగలవు. బలమైన వామపక్షాలు మాత్రమే భారతదేశ ప్రజాస్వామ్య, లౌకిక , సమాఖ్య సూత్రాలను పరిరక్షించగలవు.

దేశంలో వామపక్ష ఉద్యమం గురించి...

ప్రధాన పోటీ బెంగాల్, కేరళ , త్రిపురల్లో ఉంది. వీటితో బాటు ఇతర రాష్ట్రాల్లో కొద్ది స్థానాల్లో మాత్రమే పోటీ చేస్తున్నాం. ప్రతిపక్షాల ఓట్లు చెదరకుండా ఉండేందుకు ఇది ముందస్తు జాగ్రత్త. చిన్న విభజన అయినా బిజెపికి ఉపయోగపడుతుంది. అందుకే కొన్ని రాష్ట్రాల్లో పోటీ చేయడం లేదు.

బీహార్, రాజస్థాన్‌లలో గెలిచే అవకాశమున్న స్థానాల్లోనే పోటీ చేస్తున్నాం.. త్రిపురలో బిజెపి దాడులను తిప్పికొట్టడానికి ఈ పోటీ ఉపయోగపడుతుంది.

రాహుల్ గాంధీ మళ్లీ వాయనాడ్‌లో పోటీ చేయడం గురించి...

ఇది కాంగ్రెస్ రాజకీయ బలహీనతను తెలియజేస్తోంది. ఇతర ప్రాంతాల నుంచి తమ నాయకుడు గెలుస్తాడనే విశ్వాసం ఆ పార్టీకి కొరవ డింది. యుపిలో ఆయన గెలవలేరని అర్థమవు తోంది. బిజెపి ప్రధాన ప్రత్యర్థిగా ఉన్న రాష్ట్రాల్లో , తాను బలహీనంగా ఉన్న రాష్ట్రాల్లో రాహుల్‌ను పోటీకి నిలబెట్టలేకపోవడం కాంగ్రెస్ తాలూకు బలహీనత. ముస్లిం లీగ్‌తో పొత్తును బహిరంగం గా ప్రకటించడానికి కాంగ్రెస్‌కు ధైర్యం చాలడం లేదు. అలా చెప్పలేక 'మీది మాది' ఒకటే ఎజెండా అని అనడం అవకాశవాదమే అనిపించు కుంటుంది. పార్లమెంటులో యుడిఎఫ్ ఎంపీల పనితీరు గురించి ఇక వేరే చెప్పనక్కర్లేదు. కేరళ ప్రయోజనాలను కాపాడడంలో యుడిఎఫ్ పూర్తిగా విఫలమైంది. కేరళలో ఎల్‌డిఎఫ్ ఎందుకు మెజారిటీ సాధించాలనే ప్రశ్నకు కూడా ఇదే సమాధానం. కేరళ ప్రయోజనాలు కాపాడబడా లంటే ఎల్‌డిఎఫ్‌కు మెజార్టీ పార్లమెంటు సీట్లు రావాలి. ఈసారి కేరళలో ఫలితాలు 2019 ఫలితాలకు భిన్నంగా ఉండబోతున్నాయి.



కేసీఆర్‌కు మొగుడు రేవంత్ రెడ్డినే..

కాంగ్రెస్ గేటు తెరిస్తే బీఆర్ఎస్‌లో మిగిలేది ముగ్గురే..

- మునుగోడుకు వందమంది ఎమ్మెల్యేలతో వచ్చినప్పుడే కేసీఆర్ పతనం మొదలు : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ- మునుగోడు

"ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సొంత ఆస్తులను అమ్మి అయినా రాజకీయం చేస్తారు.. రేవంత్‌రెడ్డికి కేసీఆర్‌తోనే పైసలు ఖర్చు పెట్టించి ఆయన్నే పడగొట్టే అంత తెలివి ఉంది.. ఆయనకు సరైన మొగుడు రేవంత్‌రెడ్డే.." అని భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌చార్జి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే ప్రత్యేక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాజగోపాల్‌రెడ్డి మాట్లాడారు. మునుగోడులో 100 మంది ఎమ్మెల్యేలతో వచ్చి తనను ఓడించిన రోజే కేసీఆర్ పార్టీ పతనం కావడం ఖాయమని చెప్పానని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడాన్ని జీర్ణించుకోలేక కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రభుత్వం పడిపోతుందని ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోవడం కాదు పది సంవత్సరాలు పరిపాలన చేసి చూపిస్తామని చెప్పారు. కాంగ్రెస్ గేట్లు తెరిస్తే బీఆర్ఎస్‌లో మిగిలేది కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు మాత్రమేనని అన్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో బీజేపీకి ఓట్లు లేవు.. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మేవారు లేరని అన్నారు. బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి తమ ఉనికిని కాపాడుకునేందుకు ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌పై నోటికి వచ్చినట్టు మాట్లాడితే ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. వారిలాగా కోమటిరెడ్డి బ్రదర్స్ పదవుల కోసం పాకులాడే వ్యక్తులు కాదని చెప్పారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న జగదీశ్‌రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ దుకాణం బంద్ అయిందన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ గెలుపు.. కేవలం బీజేపీ, బీఆర్ఎస్‌ను ఓడించడమే కాదని, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు ప్రత్యేక గుర్తింపు వచ్చేలా అత్యధిక మెజార్టీ సాధించాలని అన్నారు. అందుకోసం కార్యకర్తలు కష్టపడాలని సూచించారు. ఏ నియోజవర్గంలో అధిక మెజార్టీ వస్తే ఆ ప్రాంత అభివృద్ధి కోసం ప్రత్యేకంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులతో 100 కోట్ల నిధులను కేటాయిస్తామని చెప్పారు. తాము ఎంపీగా, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా ఉన్నామని పదేండ్లలో కేసీఆర్ ఈ ప్రాంతానికి నిధులివ్వకుండా అభివృద్ధిని అడ్డుకున్నారని విమర్శించారు. నేడు మునుగోడు రూపురేఖలు మార్చేందుకు మంచి అవకాశం వచ్చిందని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య యాదవ్, కుంభం అనిల్ రెడ్డి, మందుల సామేల్, వేముల వీరేశం, మల్‌రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



కోమటిరెడ్డి బ్రదర్స్‌కు రాజకీయ విలువలు లేవు

జాగ్రత్త.. లాగువిప్పి కొడతాం

- రేవంత్‌రెడ్డిని లిల్లీపుట్ అనడంలో ఎటువంటి సందేహం లేదు
- కేసీఆర్ అనుభవం ముందు మీరంతా లిల్లీపుట్స్..: మాజీమంత్రి జి. జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ -నల్లగొండ టౌన్

"కోమటిరెడ్డి బ్రదర్స్‌కు రాజకీయ విలువలు లేవు.. పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్‌రెడ్డి బీజేపీలోకి వెళ్లడం ఖాయం.. రేవంత్‌ను లిల్లీపుట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు" అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి సందినేని జనార్దన్‌రావు మృతదేహానికి గురువారం ఆయన నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన జగదీశ్‌రెడ్డి.. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న కోమటిరెడ్డి బ్రదర్స్‌పై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజల కోసం ఎన్ని సార్లు అయినా జైలుకు వెళ్లే దమ్ము తనకు ఉందని, నిఖార్సైన ఉద్యమకారుడిని, ఫైటర్‌ని అన్నారు. తనను విమర్శించే అర్హత కోమటిరెడ్డి సోదరులకు లేదన్నారు. వారికి నడిమంతరపు సిరి వచ్చి కింద మీదా ఆగడం లేదన్నారు. నల్లగొండ జిల్లా అన్నదాతలను మోసం చేసి, ఫ్లోరోసిస్ బాధితుల మూలగలు అరిగిపోతున్నా, సాగర్ నీళ్లను ఆంధ్రకు తరలించి.. అప్పటి సీఎం వైఎస్ఆర్ వద్ద ముడుపులు తీసుకున్న వ్యక్తులు కోమటిరెడ్డి సోదరులు అని ఆరోపించారు. వైఎస్ ఇచ్చిన భిక్షతో బతికిన వాళ్లు.. కేసీఆర్‌పై అవాకులు చవాకులు పేలడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా తమ నైజం మార్చుకోకపోతే.. జాగ్రత్త బిడ్డ.. లాగు విప్పి కొడతాం.. నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. రేవంత్ బూట్లు తుడుస్తూ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు.

కాంగ్రెస్‌లో ఉంటూ బీజేపీకి ఓటెయ్యాలని చెప్పిన దగాకోర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఫైనాన్స్ సంస్థలను మోసం చేస్తూ కోట్లాది రూపాయలను దోచుకున్న వీరు ఆగర్భ శ్రీమంతుల్లాగా బిల్డప్ ఇస్తున్నారని అన్నారు. "నా చరిత్ర ఎంటో, మీ చరిత్ర ఎంటో చర్చ పెడదామా" అని సవాల్ విసిరారు. కోమటిరెడ్డి సోదరుల బలుపు అణగగొడతామన్నారు. వ్యక్తిగత ఆరోపణలు చేయడం తనకు అలవాటు లేదని, అలా చెయడం మొదలు పెడితే కోమటిరెడ్డి బదర్స్ ప్రజల్లో తిరగలేరని హెచ్చరించారు.

రేవంత్ రెడ్డిని లిల్లిపుట్ అనడంలో ఎటువంటి సందేహం లేదని, కేసీఆర్ అనుభవం, కమిట్‌మెంట్ ముందు వీరంతా లిల్లిపుట్స్ అని విమర్శించారు. 120 రోజుల పాలనలో ప్రజలకు పనికొచ్చే పనులు ఏమైనా చేశారా..? అంటూ ప్రశ్నించారు. రేవంత్ ముమ్మాటికీ బీజేపీ మనిషే.. బీజేపీలోకి పోతాడు అని కాంగ్రెస్ మంత్రులే లీక్‌లు ఇస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌లో ఐదేండ్ల పాటు సీఎంలను కొనసాగించే అలవాటు లేదన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఏదో ఒకరోజు జైలుకు వెళ్లడం ఖాయం అన్నారు. కేసీఆర్ జోలికొస్తే తన్ని తరిమేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇది ప్రత్యేక ఎన్నిక

- మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్
- నామినేషన్ దాఖలు
- బీజేపీలోకి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇది ప్రత్యేక ఎన్నిక.. దొంగ సర్వేలు, పెయిడ్ ఆర్టికల్స్‌తో ప్రజల అభిప్రాయాన్ని మార్చలేరు.. అని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం మేడ్చల్ కలెక్టరేట్‌లో నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తనకు మిగతా అభ్యర్థులకు అసలు పోలికే లేదని ప్రజలే అంటున్నారని చెప్పారు. డబ్బు సంచులతో రేవంత్ సర్కార్ వస్తుందని, ప్రలోభ పెట్టాలని చూస్తున్నారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చైతన్యానికి మారుపేరు మినీ ఇండియా మల్కాజిగిరి అని, మోడీ తొలి శంఖారావం ఇక్కడే చేశారని చెప్పారు. గెలిచొస్తే ఏది అవసరమైతే అది ఇస్తా అని మోడీ మీకు చెప్పమని చెప్పినట్టు చెప్పారు. మల్కాజిగిరి పట్ల తనకో విజన్ ఉందని, సంపూర్ణంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి, బీజేపీ కంటోన్మెంట్ అభ్యర్థి వంశీ తిలక్, బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొప్పు భాషా, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షులు శిల్పా రెడ్డి పాల్గొన్నారు.

ఈటల అనుభవం ఢిల్లీలో అవసరం: కేంద్రమంత్రి హరిదీప్‌సింగ్ పూరి

ఈటల రాజేందర్ అనుభవం, సేవలు ఢిల్లీలో కూడా అవసరమని కేంద్రమంత్రి హరిదీప్‌సింగ్ పూరి అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేటలోని ఈటల రాజేందర్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రులు హరిదీప్ సింగ్ పూరి, కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిదీప్‌సింగ్ పూరి మాట్లాడుతూ.. ఈటల రాజేందర్ జనప్రియ నేత, అనుభవజ్ఞుడు అని అన్నారు. కరోనా సమయంలో ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు.


బీజేపీలోకి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే

ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి బీజేపీలో చేరారు. ఈటల రాజేందర్ నివాసం వద్ద జరిగిన సభలో కేంద్రమంత్రుల సమక్షంలో బీజేపీ కండువా కప్పుకున్నారు. ఆయనతోపాటు ఆయన భార్య స్వప్న, బార్ కౌన్సిల్ వైస్ చైర్మెన్ సునీల్ గౌడ్ తదితరులు బీజేపీలో చేరారు.

ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా ఉండాలి

ఎటువంటి అనుమానాలకు తావివ్వొద్దు

- స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలి: వంద శాతం వీవీ ప్యాట్ స్లిప్‌ల మ్యాచింగ్‌పై తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో


ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా సాగాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘానికి తెలియజేసింది. స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఎన్నికలు జరగడానికి తీసుకున్న చర్యలను సూచించింది. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి అనుమానాలకు తావివొద్దని సుప్రీంకోర్టు సూచించింది. వందశాతం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం), వీవీ ప్యాట్ పేపర్ స్లిప్స్‌తో క్రాస్ వెరిఫికేషన్ చేయాలని అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్) దాఖలు చేసిన పిటిషన్‌ను గురువారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తలతో కూడిన ధర్మాసనం విచారణ ముగించి, తీర్పు రిజర్వ్ చేసింది. ఏడీఆర్ తరపున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ఇటీవల కేరళలో జరిగిన మాక్ పోల్ గురించి కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. "కాసరగడ్‌లో మాక్ ఓటింగ్ జరిగింది. అక్కడ నాలుగు ఈవీఎంలను వీవీప్యాట్లతో సరిపోలిస్తే బీజేపీకి అదనంగా ఓట్లు వచ్చాయి" అని తెలిపారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ ఈ వ్యవహారాన్ని పరిశీలించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. దీనిపై ఎన్నికల సంఘం తరపున సీనియర్ న్యాయవాది మణిందర్ సింగ్ స్పందిస్తూ కేరళలోని కాసరగడ్‌లో మాక్ పోలింగ్‌లో బీజేపీకి ఎక్కువ ఓట్లు పోలైనట్లు వచ్చిన నివేదికలు తప్పు అని, జిల్లా కలెక్టర్ నుంచి ఆ వార్తలపై వివరణ తీసుకున్నామని, అవన్నీ తప్పుడు వార్తలని పేర్కొన్నారు. దీనిపై పూర్తి రిపోర్టును కోర్టులో సమర్పించనున్నట్లు సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీశ్ కుమార్ తెలిపారు. ఈవీఎంలను ట్యాంపర్ చేయడం అసాధ్యమని అన్నారు. నాలుగు కోట్ల వీవీప్యాట్ స్లిప్‌లు లెక్కించామని, ఎక్కడా మ్యాచ్ కాకపోవడం జరగలేదని అన్నారు.

3.31 కోట్ల మంది ఓటర్లు

(మొదటిపేజీ తరువాయి)

మంది ఉన్నట్టు తెలిపారు. అభ్యర్థులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని సూచించారు. ఆన్‌లైన్‌లోనూ నామినేషన్లు దాఖలు చేయొచ్చనీ, అయితే దాఖలు చేసిన ప్రింట్ కాపీని ఈ నెల 24వ తేదీలోపు సంబంధిత రిటర్నింగ్ అధికారికి అందజేయాలని తెలిపారు. నామినేషన్ల మొదటి రోజైన గురువారం రాష్ట్రవ్యాప్తంగా 48 నామినేషన్లు దాఖలైనట్టు చెప్పారు. ఒక్కో అభ్యర్థి నామినేషన్ పత్రాలతో పాటు ఐదు ఫొటోలివ్వాలని ఈ సందర్భంగా తెలిపారు. అఫిడవిట్‌లోని ప్రతి పేజీలో సంతకం చేయాలనీ, ప్రతి కాలమ్‌నూ నింపాలని చెప్పారు. 'ఎన్నికల ఖర్చుపై అభ్యర్థి బ్యాంకు ఖాతా ఓపెన్ చేయాలి. ఫొటోల విషయంలో అభ్యర్థులు చాలా జాగ్రత్త వహించాలి. టోపీలు, కళ్లద్దాలు పెట్టుకొని ఫొటోలు దిగరాదు. కనీసం రెండు నెలల ముందు తీసుకున్న ఫొటోలను మాత్రమే అందజేయాలి. అభ్యర్థుల ముఖాలు స్పష్టంగా ఉండేలా జాగ్రత్త పడాలి' అని వికాస్‌రాజ్ సూచించారు. లోక్‌సభ ఎన్నికలు, సికింద్రాబాద్ కంటోన్మెట్ ఉప ఎన్నికకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభమైం దని చెప్పారు. ఈనెల 25 వరకు నామినేషన్లు దాఖలు చేయొచ్చని తెలిపారు. నామినేషన్ ఫామ్, అఫిడవిట్‌లో అన్ని వివరాలను పూర్తి చేయాలని కోరారు. నామినేషన్ పేపర్ల దాఖలు సమయంలో ఒకసారి ఆర్వో ఆఫీస్‌లోకి వచ్చిన తర్వాత బయటకు వెళ్లటానికి వీల్లేదని స్పష్టం చేశారు.

నామినేషన్ వేసే అభ్యర్థి డిపాజిట్ ఫీజు కింద రూ.25 వేలు చెల్లించాలన్నారు. షెడ్యూల్ తరగతులు, షెడ్యూల్ తెగల వారికి ఫీజులో తగ్గింపు ఉంటుందని వెల్లడించారు. రాజకీయ పార్టీలు ఫామ్ ఏ, బీలను సీఈఓ ఆఫీస్, ఆర్వో ఆఫీస్‌లో ఇవ్వాలని సూచించారు. అభ్యర్థి కచ్చితంగా క్రిమినల్ హిస్టరీని పబ్లిష్ చేయాలని ఆదేశించారు. ప్రతి అభ్యర్థి నామినేషన్ వేసే ముందు రోజు కొత్త బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి ఎన్నికల



ఖర్చును దాంట్లో చూపించాల్సిందేనని స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలో ఓపెన్ చేసిన బ్యాంక్ అకౌంట్‌ను ఈ ఎన్నికల్లో ఉపయోగించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఈవీఎంలు, వీవీప్యాట్లు సరిపడినన్ని అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా వికాస్ రాజ్ తెలిపారు. 19 ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలకు ఒక నోడల్ అధికారిని కేంద్ర ఎన్నికల సంఘం నియమించిందని వివరించారు. ప్రతీ ఈవీఎం ఎక్కడి నుంచి ఎక్కడికెళ్తుందనే విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం పర్యవేక్షిస్తుందని తెలిపారు. ఎంపీ స్థానాల పరిధిల్లోని 51 అసెంబ్లీ స్థానాల్లో భారీగా నగదు ఖర్చు అయినట్టుగా గుర్తించామని అన్నారు. అందువల్ల పార్లమెంట్ ఎన్నికలపై గట్టి నిఘా పెట్టామని చెప్పారు. ఎన్నికల విధులకు 204 అంతర్రాష్ట్ర, 444 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 160 కేంద్ర సంస్థల బలగాలతో పాటు.. ఇప్పటికే 60 కంపెనీల బలగాలు తెలంగాణలో గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ప్రతీ జిల్లాలో 16 మంది నోడల్ అధికారులు ఉన్నారని...2 లక్షలా 94 వేల మంది పోలింగ్ సిబ్బంది ఎన్నికల విధులను నిర్వర్తిస్తున్నారని తెలిపారు.

ఇప్పటి వరకు పలువురు అభ్యర్థులపై 2 వేల ఫిర్యాదులు వచ్చాయనీ, ఎన్నికల ప్రవర్తనా నియామవళి ఉల్లంఘనకు సంబంధించి నాలుగు వేల ఫిర్యాదులు నమోదైనట్టు చెప్పారు. ఎండాకాలం వల్ల ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. మెడికల్ టీమ్స్ కూడా అందుబాటులో ఉంటాయని అన్నారు. రాష్ట్రంలో 9,990 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తించినట్టు తెలిపారు. ఈ దఫా నాగర్‌కర్నూల్, కుమురం భీం ఆసిఫాబాద్‌తో పాటు కొంత మేరకు రంగారెడ్డి ఎంపీ స్థానాల పరిధిలో అదనపు పోలింగ్ స్టేషన్లకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించినట్టు తెలిపారు.

కేసీఆర్ గడువు కోరారు...

మాజీ సీఎం కేసీఆర్ ఉపయోగిస్తున్న భాషపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై సమాధానం చెప్పాలంటూ జారీ చేసిన నోటీసులపై ఆయన వారం రోజుల గడువు కోరారనీ, కేంద్ర ఎన్నికల సంఘం ఆ విషయాన్ని పరిశీలిస్తున్నదని వికాస్‌రాజ్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా హైదరాబాద్ ఎంపీ స్థానం పరిధిలో కొంత మంది అభ్యర్థుల వ్యాఖ్యలు, చర్యలతో పరిస్థితి సున్నితంగా మారకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారన్న ప్రశ్నకు బదులిస్తూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించవద్దని రాజకీయ పార్టీలను కోరారు. ఉల్లంఘనలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆయన నామినేషన్ తిరస్కరిస్తారా?

ఒక పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మరో పార్టీ అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేస్తున్న వ్యక్తి నామినేషన్ తిరస్కరిస్తారా? అని అడిగిన మరో ప్రశ్నకు వికాస్ రాజ్ సమాధానమిస్తూ, అది చట్టపరిధిలోని అంశమనీ, నామినేషన్ దాఖలు సమయంలో ఆర్వోలు చట్టపరంగా వ్యవహరిస్తారని తెలిపారు.

ఈవీఎం, వీవీప్యాట్‌ల మధ్య తేడా లేదు

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎం, వీవీప్యాట్‌ల సంఖ్య మధ్య ఎలాంటి తేడా రాలేదని సీఈవో తెలిపారు. అంతా సజావుగా జరిగిందని అన్నారు. గత మూడేండ్లుగా బోగస్ ఓట్ల ఏరివేత, అర్హులైన కొత్త ఓటర్లను చేర్చే ప్రక్రియ సత్ఫలితాలనిచ్చిందని వివరించారు.

ఎంపీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- రాష్ట్ర ఎన్నికల సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంపీ ఎన్నికలను పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ తెలిపారు. ఈ మేరకు గురువారం మీడియా సమావేశంలో మాట్లాడిన అనంతరం ఏర్పాట్లకు సంబంధించిన నోట్‌ను విడుదల చేశారు.

రాష్ట్రంలో ఎంపీ ఎన్నికల కోసం ఏర్పాట్లివే...

పార్లమెంటు స్థానాలు .... 17 (ఎస్సీ 3, ఎస్టీ 2, జనరల్ 12)	
తొలిరోజు దాఖలైన నామినేషన్లు ...	48
ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ...	2,79,519
స్వాధీనం చేసుకున్న మొత్తం ...	రూ.136 కోట్లు
ఖర్చుకు సంబంధించి సున్నితంగా ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలు ...	51
చెక్‌పోస్ట్‌లు ...	214
కేంద్ర బలగాలు వచ్చినవి ...	60
కేంద్ర బలగాలు రావాల్సినవి...	100
ఇతర రాష్ట్రాల నుంచి పోలీసు సిబ్బంది ..	20 వేలు
ప్రతి జిల్లాకు నోడల్ ఆఫీసర్లు ..	16
రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య ...	3,31,48,527
పురుష ఓటర్లు ...	1,64,88,170
మహిళా ఓటర్లు ...	1,66,57,605
లింగ నిష్పత్తి	1,010
సీనియర్ సిటీజన్లు...	1,93,641
వికలాంగులు ...	5,27,034
మొత్తం పోలింగ్ స్టేషన్లు...	35,356,
ఈవీఎంలు...	
బ్యాలెట్ యూనిట్లు....	57,048
కంట్రోల్ యూనిట్లు....	44, 569
వీవీప్యాట్లు......	48,134
ఖర్చు అబ్జర్వర్లు...	34
జనరల్ అబ్జర్వర్లు..	17
పోలీస్ అబ్జర్వర్లు ...	9
సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు	9,900
నామినేషన్ల దాఖలు అనుమతించే వ్యక్తుల సంఖ్య ... 4	

లోక్‌సభ బరిలో.. కొత్త ముఖాలు...!

తొలిసారి పార్లమెంటుకు వెళ్లేదెవరో? అభ్యర్థులు కాదు.. పార్టీలకే ప్రాధాన్యత రసవత్తరంగా ప్రచారం

నవతెలంగాణ- మిర్యాలగూడ

వచ్చే నెలలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో నల్లగొండ, భువనగిరి స్థానాల్లో తొలిసారి పార్లమెంట్‌లో అడుగు పెట్టేందుకు సిద్ధమవుతున్నారు.. భువనగిరిలో బీజేపీ అభ్యర్థికి మాత్రమే గతంలో బీఆర్ఎస్ తరపున పోటీ చేసి గెలిచిన అనుభవం ఉంది. అయితే, ఎన్నికల్లో అభ్యర్థులను ప్రామాణికంగా తీసుకోకుండా పార్టీలే ప్రాధాన్యతగా ఓటర్లు ఓటు వేసే అవకాశం ఎక్కువగా ఉంది. అన్ని పార్టీలు ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించగా.. ప్రచారం రసవత్తరంగా సాగుతోంది. గురువారం నుంచి ఈనెల 25 వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు.



తండ్రి చాటున తనయుడు రఘువీర్ రెడ్డి

ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డి నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున తొలిసారి పోటీ చేస్తున్నారు. 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడ నుంచి అసెంబ్లీ టికెట్ ఆశించారు. 2023లో దాదాపు అసెంబ్లీ టికెట్ ఖరారు చేసుకున్నప్పటికీ పలు సర్వేల నివేదిక ఆధారంగా అధిష్టానం సూచన మేరకు వెనక్కి తగ్గారు. ఆ సమయంలో అధిష్టానం హామీతోనే ఇప్పుడు ఎంపీగా పోటీ చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఇద్దరు మంత్రులతో పాటు నలుగురు ఎమ్మెల్యేలు ఉండటం.. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ బలంగా ఉండటం.. తండ్రికి ఉన్న అనుచరుల బలంతోపాటు రఘువీర్ రెడ్డి కొంత కాలంగా చేపడుతున్న పలు సేవా కార్యక్రమాల ప్రభావంతో గెలుపు ఖాయమనే ధీమాలో ఉన్నారు.

సోదరుడి ప్రోద్బలంతో బరిలో కంచర్ల కృష్ణారెడ్డి



నల్లగొండ పార్లమెంటు స్థానానికి బీఆర్ఎస్ తరపున కంచర్ల కృష్ణారెడ్డి తొలిసారిగా లోక్‌సభకు పోటీ చేస్తున్నారు. కృష్ణారెడ్డి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సోదరుడు. న్యాయవాద వృత్తిలో నుంచి రాజకీయాల్లోకి వచ్చి తొలిసారి లోక్‌సభ బరిలో నిలబడ్డారు. పార్లమెంట్ నియోజకవర్గంలో ఇప్పటికే కేసీఆర్, కేటీఆర్ పర్యటనలు చేయగా, జిల్లాకు చెందిన మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విస్తృత ప్రచారం చేస్తున్నారు. గతంలో పార్టీ క్యాడర్ బలంగా ఉండటం.. ప్రస్తుతం కాంగ్రెస్ పట్ల వ్యతిరేకత వస్తుందని.. ఇదే తన విజయానికి దోహదం చేస్తుందని భావిస్తున్నారు.

మాజీ ఎమ్మెల్యేగా అనుభవంతో పార్లమెంటుకు..




బీజేపీ తరపున నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గంలో పోటీ చేస్తున్న శానంపూడి సైదిరెడ్డి రాజకీయాలకు కొత్త కాకపోయినప్పటికీ లోక్‌సభ ఎన్నికల్లో తొలిసారిగా పోటీ చేస్తున్నారు. గతంలో బీఆర్ఎస్ తరపున హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా పనిచేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి ఇటీవల బీజేపీలో చేరారు. వెంటనే ఆ పార్టీ తరపున టికెట్ పొంది తలబడుతున్నారు. దేశంలో మోడీ చరిష్మా పని చేస్తుందని, తనకు విజయావకాశాలు ఉన్నాయన్న ధీమాలో ఉన్నారు. అయితే, ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రభుత్వ భూములు కబ్జా చేశారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి.

పోరాటాల గడ్డపై కమ్యూనిస్టుల నజర్



పోరాటాల గడ్డగా పేరొందిన భువనగిరి పార్లమెంటు నియోజ కవర్గంపై కమ్యూనిస్టుల ప్రాబల్యం ఎక్కువే. నిత్యం పేద ప్రజల కోసం పోరాటాలు సాగిస్తున్న కమ్యూనిస్టు పార్టీలు ఈసారి గెలిచి పార్లమెంటులో అడుగు పెట్టాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. అందులో భాగంగా ప్రజల మధ్య ఉంటూ పని చేస్తున్న పేదల నాయకుడు ఎండీ.జహంగీర్ సీపీఐ(ఎం) అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఆయన తొలిసారిగా పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఆయన చేసిన పోరాటాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలోని నల్లగొండ, భువనగిరి, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లోని జనగామ, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండటం.. ఆయా ప్రాంతాల్లో పార్టీ ప్రజా ఉద్యమాలు బలంగా చేయడంతో తమకు కలిసొస్తుందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. ప్రధానంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలు, ఇతర పార్టీలపై ఉన్న అసంతృప్తి, తాము చేస్తున్న ప్రజా ఉద్యమాలతో ప్రజలు పట్టం కడతారని ధీమాలో ఉన్నారు.

కాంగ్రెస్‌లో పదవుల అనుభవం..



కాంగ్రెస్ పార్టీలో పలు ఉన్నత పదవులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అనుభవించారు. కానీ చట్టసభలకు ఇప్పటివరకు పోటీ చేయలేదు. మొదటిసారిగా భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఈ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అత్యధికంగా తమ పార్టీ ఎమ్మెల్యేలు ఉండటం, రాష్ట్రంలో పార్టీ అధికారం ఉండటంతో పాటు ప్రస్తుతం పార్టీ క్యాడర్ బలంగా ఉండటం కలిసొస్తుందంటున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇన్‌చార్జిగా విస్తృత పర్యటన చేస్తుండటంతో తన గెలుపు ఖాయమని చెబుతున్నారు.

బీసీ నినాదంతో పోటీ



భువనగిరిలో బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న క్యామ మల్లేష్ తొలిసారిగా పార్లమెంట్ బరిలో నిలిచారు. గతంలో కాంగ్రెస్ తరపున ఇబ్రహీంపట్నం నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ దక్కకపోవడంతో బీఆర్ఎస్‌లో చేరారు. ఇప్పుడు బీఆర్ఎస్ తరపున భువనగిరి పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్నారు. ఈ పార్లమెంట్ నియోజకవర్గంలో బీసీలు అత్యధికంగా ఉండటంతో తనకు కలిసి వస్తుందన్న భావనలో ఉన్నారు. లోక్‌సభ పరిధిలోని అతిపెద్ద అసెంబ్లీ నియోజకవర్గమైన ఇబ్రహీంపట్నంలో తనకున్న పరిచయాలు, గతంలో బీఆర్ఎస్ బలంగా ఉండటం, ప్రస్తుతం కాంగ్రెస్ పట్ల వ్యతిరేకత తనకు కలిసి వస్తుందని ధీమాలో ఉన్నారు. అదేవిధంగా బీజేపీ తరపున బూర నర్సయ్యగౌడ్ పోటీలో ఉన్నారు. ఆయన గతంలో బీఆర్ఎస్ తరపున పోటీ చేసి గెలిచారు. ఈసారి బీజేపీ తరపున పోటీ చేస్తున్నారు.



సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాలువలు సత్వరమే పూర్తి చేయాలి

- రోళ్ళపాడును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మార్చాలి
- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మంత్రి తుమ్మలకు రైతులు వినతి

నవతెలంగాణ-ఇల్లందు

సీతారామ ప్రాజెక్ట్ పనులు ప్రారంభం కావడం లేదని, సత్వరమే చర్యలు తీసుకొని పూర్తి చేసి సాగు నీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను రైతులు కలిసి వినతిపత్రం సమర్పించారు. గురువారం ఇల్లందులో ఓ కార్యక్రమానికి వచ్చిన మంత్రిని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ ఆధ్వర్యంలో రైతులు కలిసి తమ సమస్యలను ఏకరవుపెట్టారు. అనంతరం దుగ్గి కృష్ణ మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టు రోళ్ళపాడ్‌కి అనుసంధానం చేయాలని, ప్రధాన కాలువలు సత్వరమే పూర్తి చేయాలని కోరారు. కాలువలు నిర్మాణం కోసం 2019 అవార్డు ప్రకటించిన భూములకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలో భూసేకరణ అవార్డు ప్రకటించి నేటికీ డబ్బులు చెల్లించలేదని మంత్రికి వివరించినట్టు తెలిపారు. గోదావరి నదిపై దుమ్ముగూడెం ప్రాజెక్టు నిర్మాణం చేసి సాగునీరు అందించాలని, రెండు దశాబ్దాలపైగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఇల్లందు నియోజకవర్గం రోళ్లపాడ్‌ను బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మార్చాలని, జూలూరుపాడు మండలం పాపకొల్లు గుట్టల వరకు ప్రధాన కాలువల నిర్మాణం చేసి రెండేండ్లు అవుతున్నా పనులు ముందుకు సాగటం లేదని అన్నారు. 2019లో ఏన్కూరు, కామేపల్లి భూసేకరణ అవార్డు ప్రకటించి నేటికీ డబ్బులు చెల్లించలేదని, కాలువల పనులు ప్రారంభం కావడం లేదని, పాలేరు రిజర్వాయర్‌కు అనుసంధానం చేయాల్సిన సీతారామ ప్రాజెక్ట్ నత్తనడకన సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భూ సేకరణలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం సరైన నష్టపరిహారం అందించాలని కోరారు. కార్యక్రమంలో రైతులు నరేంద్ర, బాలాజీ, వీరయ్య, గోపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వదేశీ టెక్నాలజీ క్రూయిజ్ క్షిపణి పరీక్ష సక్సెస్

- ఒడిశా తీరంలోని చాందీపూర్ నుంచి ప్రయోగం



చాందీపూర్: స్వదేశీ టెక్నాలజీ క్రూయిజ్ క్షిపణి ని డీఆర్‌డీఓ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటీఆర్) ప్రయోగించింది. ఒడిశా తీరంలోని చాందీపూర్ నుంచి గురువారం క్షిపణిని ప్రయోగించారు. నిర్దేశిత లక్ష్యం మేరకు దూసుకెళ్లిందనీ, తాము జరిపిన పరీక్ష విజయవంతమైందని అధికారులు తెలిపారు.

వీకే ఐఏఎస్ అకాడమీలో 15 మందికి ర్యాంకులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఫలితాల్లో వీకే ఐఏఎస్ అకాడమీకి చెందిన 15 మంది విద్యార్థులు ర్యాంకులను సాధించారు. ఈ మేరకు వీకే ఐఏఎస్ అకాడమి వ్యవస్థాపకులు, డైరెక్టర్ వికాస్ కనుబొల్లు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. తమ అకాడమీలో సివిల్ సర్వీసెస్ కోచింగ్ తీసుకున్న కుష్ మొత్వాని 11వ ర్యాంకు, దీప్తి రోహిల్లా 39వ ర్యాంకు, కౌశిక్ 82వ ర్యాంకు, పవన్‌కుమార్ 239 ర్యాంకు, సయ్యద్ ముస్తఫా హష్మి 312వ ర్యాంకు, గౌరవ్ సింఘాల్ 407వ ర్యాంకు, కనిక యాదవ్ 464వ ర్యాంకు, మోనిక 487వ ర్యాంకు, ఉత్కర్ష్ రాయ్ 525వ ర్యాంకు, కె శ్రీనివాసులు 526వ ర్యాంకు, హర్షల్ 539వ ర్యాంకు, సారిక 548వ ర్యాంకు, కిరణ్ 568వ ర్యాంకు, ఆదిత్య 886వ ర్యాంకు, శ్రీకర్ 934వ ర్యాంకులను సాధించారని వివరించారు. సివిల్ సర్వీసెస్‌లో తమ విద్యార్థులు 15 ర్యాంకులు సాధించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. వారికి సహకరించిన అధ్యాపకులు, ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

టెట్‌కు 2.56 లక్షల దరఖాస్తులు

- రేపటితో ముగియనున్న దరఖాస్తు గడువు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు 2,56,744 దరఖాస్తులొచ్చాయి. శనివారంతో టెట్ దరఖాస్తు గడువు ముగియనుంది. ఈ మేరకు ఎస్సీఈఆర్టీ డైరెక్టర్, టెట్ కన్వీనర్ ఎం రాధారెడ్డి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. టెట్ పేపర్-1కు 92,129 మంది, పేపర్-2కు 1,64,615 మంది కలిపి 2,56,744 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని పేర్కొన్నారు. గురువారం ఒక్క రోజే పేపర్-1కు 511 మంది, పేపర్-2కు 1,377 మంది కలిపి మొత్తం 1,888 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని వివరించారు. ఇప్పటి వరకు 12,829 మంది అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సవరణ చేసుకున్నారని తెలిపారు. ఇందులో పేపర్-1కు 4,759 మంది, పేపర్-2కు 8,070 మంది ఉన్నారని పేర్కొన్నారు. దరఖాస్తుల సవరణకు శనివారం వరకే గడువుందని వివరించారు. వచ్చేనెల 20 నుంచి జూన్ మూడో తేదీ వరకు టెట్ రాతపరీక్షలను ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహిస్తారు. ఇతర వివరాల కోసం https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది.



ఊరూరా బీజేపీ ప్రమాదాన్ని చాటి చెప్పండి

- లౌకిక శక్తుల్ని గెలిపిద్దాం.. ఇండియా కూటమిని బలపర్చుదాం
- అంబానీ, అదానీ తప్ప ప్రజల మేలు పట్టదు
- ఈడీలు, బేడీలు పనిచేయక.. మతాన్ని రెచ్చగొట్టి లబ్దిపొందే ప్రయత్నం
- కాంగ్రెస్ హామీలపై సీపీఐ(ఎం) నికరంగా పోరాటం: సంగారెడ్డి ఎన్నికల సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, టీ.సాగర్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

'అవినీతిని పోగొట్టలేదు.. నల్ల ధనం తేలేదు.. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలివ్వలేదు.. ఉన్న ఉద్యోగాల్ని ఊడపీకారు.. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయలేదు.. రాష్ట్రాల ప్రయోజనాల్ని హరిస్తుండ్రు.. పబ్లిక్ సెక్టార్‌ను అమ్మేస్తుండ్రు.. కార్మిక చట్టాల్ని రద్దు చేసిండ్రు. ఈడీలు, బేడీలంటూ విపక్షాల్ని బెదిరిస్తుండ్రు.. పైగా ఒకే పన్ను.. ఒకే కరెంట్.. ఒకే ఎన్నికలు.. అంటూ రాజ్యాంగాన్ని రద్దు చేసి నియంతృత్వ పాలన తెచ్చేందుకు కుట్ర పన్నుతున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి ఇంటికి సాగనంపాలి' అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, టి.సాగర్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం సంగారెడ్డి పట్టణంలో సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి.జయరాజ్ అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో వారు మాట్లాడారు. 2014, 2019 ఎన్నికల్లో బీజేపీ ఇచ్చిన హామీలేవీ ఈ పదేండ్ల పాలనలో అమలు కాలేదన్నారు. పబ్లిక్ సెక్టార్‌ను ధ్వంసం చేసి అదానీ, అంబానీల ప్రయోజనాలే తప్ప దేశ ప్రజల్ని పట్టించుకోలేదన్నారు.

పెద్దనోట్ల రద్దు వల్ల చిరు పరిశ్రమలు మూతపడి ఉపాధి దెబ్బతిన్నదని గుర్తు చేశారు. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిన మోడీ నల్ల చట్టాలు తెచ్చి రైతుల ఉసురు తీస్తున్నారని విమర్శించారు. 29 కార్మిక చట్టాల్ని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చేందుకు ప్రయత్నిస్తున్న మోడీకి కార్మిక వర్గం ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. బీజేపీలో చేరితే ఒకే.. లేదంటే ప్రతిపక్ష పార్టీల సీఎంలు, మంత్రులు, నాయకులపై ఈడీలు, సీబీఐలను ప్రయోగిస్తూ బేడీలు వేస్తూ జైల్లో పెడుతున్నారని అన్నారు.

కేసులు, బెదిరింపులు, ఫిరాయింపులేవీ వర్కవుట్ కాకపోవడంతో మతాన్ని రెచ్చగొట్టి రాజకీయంగా ఎన్నికల్లో లబ్ది పొందాలని బీజేపీ చూస్తుందని ఆరోపించారు. మతం పేరిట, దేవుని పేరిట సెంటిమెంట్లకు ఆకర్షితులై బీజేపీకి ఓట్లేస్తే రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ఉనికే ప్రశ్నార్థకమవుతుందన్నారు. మతోన్మాద బీజేపీని ఓడించి లౌకిక శక్తుల్ని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపు కోసం కార్మికులు, కర్షకులు, రైతులు, కూలీలు, దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలు, యువకులు, ఉద్యోగులు కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల్ని అమలు చేయకపోతే ప్రజల పక్షాన సీపీఐ(ఎం) నికరంగా నిలబడి పోరాడుతుందని స్పష్టం చేశారు.

ఈ సభకు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మల్లేశం, కె.రాజయ్య, అతిమేల మాణిక్యం, జి.సాయిలు, నాయకులు ఎం.యాదగిరి, నర్సింహులు, ప్రవీణ్‌కుమార్, బాగారెడ్డి, పాండురంగారెడ్డి, విద్యాసాగర్, రాజయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

25 నుంచి జవహర్ బాలభవన్‌లో వేసవి శిక్షణా శిబిరం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ జవహర్ బాలభవన్‌లో ఈ నెల 25 నుంచి మే 31 వరకు వేసవి శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు బాలభవన్ డైరెక్టర్, స్పెషల్ ఆఫీసర్ ఎస్.విజయలక్ష్మి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.

పిల్లల్లో ప్రతిభాపాటవాలను వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న వేసవి శిబిరానికి సంబంధించి అడ్మిషన్లు ప్రారంభమైనట్టు తెలిపారు. భరతనాట్యం, చిత్రలేఖనం, క్రాఫ్ట్, జానపద నృత్యం, సంగీతం, స్కేటింగ్, సాహిత్యం, లైబ్రరీ తదితర అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లోని జవహర్ బాలభవన్‌లో నేరుగా సంప్రదించాలని సూచించారు.

ఎస్ఎఫ్ఐ విద్యార్థులపై ఏబీవీపీ దాడి

- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఘటన
- దాడిలో గాయపడిన జనరల్ సెక్రెటరీ కృప
- ఓటమిని జీర్ణించుకోలేకనే దాడులు : ఎస్ఎఫ్ఐ నాయకులు





నవతెలంగాణ-మియాపూర్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఫేర్వెల్ పార్టీలో మత విద్వేషకర పాటలు పెట్టొద్దని చెప్పినందుకు ఎస్ఎఫ్ఐ విద్యార్థులపై ఏబీవీపీ మూకలు అతి కిరాతకంగా దాడి చేశారు. ఈ దాడిలో ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి కృపాతో పాటు 15 మంది విద్యార్థులు తీవ్ర గాయాలపాలయ్యారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధిత విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం.. నాలుగు రోజుల క్రితం జరిగిన ఫేర్వెల్ పార్టీలో మత విద్వేషకర పాటలు పాడుతున్న ఏబీవీపీ విద్యార్థులను ఇతర విద్యార్థులు అడ్డుకొని పాడొద్దని వారించారు. ఈ విషయంపై ఏబీవీపీ నాయకులను ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశ్నించారు. దీన్ని మనసులో పెట్టుకున్న ఏబీవీపీ నాయకులు బుధవారం రాత్రి బ్లేడ్లు, కత్తులతో విద్యార్థుల హాస్టల్ రూముల్లోకి వెళ్లి దాడులకు పాల్పడ్డారు. హాస్టల్ బయట అడ్డుకోవడానికి వచ్చిన విద్యార్థులపై కూడా ఏబీవీపీ నాయకులు తమ ప్రతాపాన్ని చూపించారు. మహిళలని కూడా చూడకుండా, ఇష్టం వచ్చినట్టుగా అసభ్య పదజాలంతో దూషిస్తూ భౌతిక దాడులకు పాల్పడ్డారు. అంతే కాకుండా ఒక వికలాంగ విద్యార్థి అంబులెన్స్‌లో బయట హాస్పటల్‌కు వెళ్తూ ఉంటే, పోలీసుల సమక్షంలోనే అడ్డుకున్నారు. మత విద్వేషాలు రెచ్చగొడుతూ, విద్యార్థులపై భౌతిక దాడులకు దిగారు. ఈ దాడిలో స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ అతీక్ అహ్మద్, ఎస్ఎఫ్ఐ యూనిట్ కార్యదర్శి కృపా, జార్జ్‌తో సహా మొత్తం 15 మంది గాయపడ్డారు. క్షతగ్రాతులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. దాడులకు పాల్పడిన ఏబీవీపీ గుండాలపై పోలీసులు, యూనివర్సిటీ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.

గాయపడిన విద్యార్థులను పరామర్శించిన సీపీఐ(ఎం) నాయకులు

ఏబీవీపీ గుండాల దాడిలో గాయపడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ నాయకులను సీపీఐ(ఎం) శేరిలింగంపల్లి నాయకులు పరామర్శించారు. చందానగర్‌లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి, ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) శేరిలింగంపల్లి జోన్ నాయకులు శోభన్ మాట్లాడుతూ.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఐదేండ్లుగా ఎస్ఎఫ్ఐ గెలుస్తోందని అన్నారు. దీన్ని తట్టుకోలేకనే ఏబీవీపీ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. విద్యార్థుల సమస్యలపై, కేంద్ర ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఎస్ఎఫ్ఐ ప్రశ్నించడం మతోన్మాద ఏబీవీపీ జీర్ణించుకోలేకపోతుందని చెప్పారు. యూనివర్సిటీ యాజమాన్యం ఇలాంటి ఘర్షణలను అరికట్టడం, విద్యార్థులకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి ఘర్షణలను నివారించేందుకు యూనివర్సిటీ యాజమాన్యం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో.. సీఐటీయూ నాయకులు కృష్ణ, మాణిక్యం, తదితరులు ఉన్నారు.

45 డిగ్రీలు దాటిన ఎండలు

- నల్లగొండ జిల్లా మాడ్గులపల్లిలో 45.2 డిగ్రీలు
- ఈ ఏడాది ఇప్పటిదాకా ఇదే అత్యధికం : రాష్ట్రంలో పలుచోట్ల వర్షం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటిపోయాయి. నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి, మంచిర్యాల జిల్లా హాజీపూర్‌లో అత్యధికంగా 45.2 డిగ్రీల చొప్పున గరిష్ట ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ఈ ఏడాది ఇప్పటిదాకా ఇదే ఉష్ణోగ్రత అత్యధికం. 27 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలకుపైనే నమోదయ్యాయి. గరిష్ట ఉష్ణోగ్రతలు అత్యధికంగా రికార్డవుతున్న నేపథ్యంలో రాష్ట్రం మొత్తానికి హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆరెంజ్ హెచ్చరిక జారీచేసింది. రాష్ట్రంలో పలు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశముంది. ఆ జాబితాలో కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, జయశంకర్‌భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలున్నాయి. గురువారం రాత్రి పదున్నర గంటల వరకు రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ధర్మాసాగర్‌లో అత్యధికంగా 4.25 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. నిర్మల్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడా వర్షం కురిసింది. మొత్తం మీద రాష్ట్రంలో 30 ప్రాంతంలో వర్షపాతం నమోదైంది. వచ్చే ఒకటెండ్రు రోజులు పలుజిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశముంది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి.

జహంగీర్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం

- ఉపాధి హామీ చట్ట రక్షణ సీపీఐ(ఎం)తోనే సాధ్యం : రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి



నవతెలంగాణ - మద్దిరాల

పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టం రక్షించబడాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం) భువనగిరి అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలంలోని గోరంట్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రాంతానికి వెళ్లి వారితో మాట్లాడారు. జహంగీర్‌ని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యూపీఏ ప్రభుత్వ హయాంలో సీపీఐ(ఎం) పోరాట ఫలితంగానే దేశంలో పేదలకు ఉపాధి హామీ చట్టం వచ్చిందన్నారు. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు. దశలవారీగా చట్టానికి నిధుల్లో కోత విధిస్తూ పేదల బతుకులకు భరోసా లేకుండా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం అంబానీ అదానీ లాంటి కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెడుతోందన్నారు. పేదరికం, నిరుద్యోగం తగ్గాలన్నా.. పేదలకు ఉపాధి హామీ ద్వారా కూలి గ్యారంటీ దక్కాలన్నా కమ్యూనిస్టులు పార్లమెంట్‌లో ఉండాలన్నారు. సీపీఐ(ఎం) భువనగిరి అభ్యర్థిని పార్లమెంటుకు పంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి, నాయకులు కందాల శంకర్ రెడ్డి, కొప్పుల రజిత, జె.నరసింహారావు, పోలోజు సైదులు, బద్దం మల్లారెడ్డి, రాచమల్ల శ్రీను, కన్నె వీరన్న, దీకొండ రంగయ్య, వెంకన్న, దూదిగాని సోమయ్య, మల్సూరు, పోలోజు శోభ, దీకొండ నాగమ్మ, సోమలక్ష్మి, తాటిపాముల ధనమ్మ, కన్నె సునీత, తాళ్లపల్లి మంగమ్మ, పులుసు సునీత, బద్దం వెంకటమ్మ పాల్గొన్నారు.

మాదిగ జాతికి రేవంత్ రెడ్డి అన్యాయం

మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు

- ఒక్కరోజు నిరాహార దీక్ష



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

మాదిగలకు పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా ఇవ్వకుండా మాదిగ జాతికి సీఎం రేవంత్ రెడ్డి అన్యాయం చేస్తున్నారని మాజీ మంత్రి, మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. మాదిగలకు పార్లమెంట్ ఎన్నికల్లో సీట్లు ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ గురువారం హైదరాబాద్ బేగంపేటలోని తన నివాసంలో ఆయన ఒక్కరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు, సర్వే సత్యనారాయణ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జాతీయ నాయకులు, బీసీ నాయకులు, మహిళలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ.. తాను 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నానని, మంత్రిగా పనిచేశానని చెప్పారు. మాదిగలు అంటే సీఎం రేవంత్ రెడ్డికి చిన్న చూపుగా ఉందని, ఆయనను కలిసి మాట్లాడాలని ప్రయత్నిస్తే కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో మాదిగల ఓట్లు 80 లక్షలకు పైగా ఉన్నాయని, మాదిగల ఓట్లతోనే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారని తెలిపారు. రాష్ట్రంలో రెండు ఎంపీ స్థానాలు మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎన్నికల్లో 17 ఎంపీ స్థానాల్లో మాదిగల ప్రభావం చూపెడతామని హెచ్చరించారు. కేసీఆర్ అనేక తప్పులు చేసి ప్రజల ఆగ్రహానికి గురై ఫామ్‌హౌజ్‌కు పరిమితమయ్యాడన్నారు. అదేవిధంగా ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కుల రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా భావోద్వేగానికి గురయ్యారు. తన జాతి బిడ్డలకు అన్యాయం జరగకూడదని ఏడుస్తున్నానని, మాదిగలకు రెండు ఎంపీ స్థానాలు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆయన రెండు చేతులు జోడించి విన్నవించారు.

చేవెళ్లలో రంజిత్ రెడ్డిని గెలిపిస్తాం : ఎస్కే మహమ్మద్



నవతెలంగాణ - చైతన్యపురి

చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని రంగారెడ్డి జిల్లా సీనియర్ మైనార్టీ నాయకులు ఎస్కే మహమ్మద్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఎన్నికల మైనార్టీ ఇంచార్జిగా నియమాకమైన నిజాముద్దీన్‌ను ఎస్కే మహమ్మద్ శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిజాముద్దీన్ మాట్లాడుతూ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఎన్నికల్లో కష్టపడే వారికి భవిష్యత్‌లో ఇందిరమ్మ కమిటీల్లో న్యాయం జరిగే విధంగా చూస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు యూసఫ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారి వెంట హైమద్ తదితరులు ఉన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



నవతెలంగాణ - చైతన్యపురి

ఎల్బీనగర్ నారాయణ పాఠశాల బ్రాంచ్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం హేమాంబర్, ఆర్ఐ రవి ప్రసాద్‌లు హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. కష్టంతో కాకుండా ఇష్టంతో విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరిప్రసాద్, మీనా, స్వప్న, ఏఓ రాధ, వైస్ ప్రిన్సిపల్ శాలిని, నరేష్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మిక, కర్షక రాజ్యాధికారం సాధిద్దాం

- మేడే సభను జయప్రదం చేయాలి
- వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగాచారి



నవతెలంగాణ - ఎల్బీనగర్

కార్మిక, కర్షక రాజ్యాధికారం సాధిద్దామని వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగాచారి అన్నారు. కొత్తపేట వర్కర్స్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మే 1న నిర్వహించబోయే మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక రంగం, వ్యవసాయ రంగం రైతం గాన్ని ప్రగతికి మూల స్తంభాలైన శ్రమజీవుల కష్టంతో ఈ దేశంలో సంపాదన సృష్టిస్తే..కార్పొరేట్ శక్తుల్లో బందీ కావడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను మోసం చేయడమే అని, ఇంతకన్నా దుర్మార్గం మరొకటి లేదని మండిపడ్డారు. శ్రమను దోచే విధానం విధించే 8 గంటల పని కోసం జరిగిన మొదటి తిరుగుబాటే మేడే అని, ప్రపంచ వ్యాప్తంగా జరిగిన మేడే నిరసన కార్మిక వర్గ, ఉద్యమాలు వర్గ పోరాటాన్ని సిద్ధాంతాన్ని పదును పెట్టిందని, ప్రపంచ కార్మికుల్లారా ఏకంకండి అను నిదానంతో ముందుకు వచ్చిందే మేడే అని వివరించారు. దేశంలోని కార్మికులు, కర్షకులు, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఏకమై మేడే కార్మిక పోరాటాల ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అంతేకాదు నియంతృత్వ, నియంత పాలనకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయడానికి భుజం భుజం కలిపి కదిలి చైతన్యవంతమై నిర్మాణాత్మకంగా పోరాటాలు నిర్వహించాలన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగాచారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ రాములు, రాష్ట్ర సహకార్యదర్శి కొప్పు యాదయ్య, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పూజారి శీను, మీడియా రాష్ట్ర కన్వీనర్ కంతం సైదులు, ఆర్కే పురం డివిజన్ కన్వీనర్ మమ్మద్ ఇస్మాయిల్, సరూర్ నగర్ డివిజన్ నాయకులు దెందే అయోధ్య, సీనియర్ నాయకులు వర్రే ఇస్తారి పాల్గొన్నారు.

వారసత్వ సంపదను
భావితరాలకు అందించాల్సిన అవసరం ఉంది

- హెరిటేజ్ ప్రాముఖ్యతను ప్రజలు తెలుసుకోవాలి
- జీహెచ్ఎంసీ అధ్వర్యంలో 3 పురాతన భవనాలు పునఃర్నిర్మాణం
- కమిషనర్ రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

వారసత్వ సంపదను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. ప్రపంచ హెరిటేజ్ దినోత్సవ సందర్భంగా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో గురువారం దారుల్ షిఫా నుండి ప్రారంభమైన హెరిటేజ్ వాక్ సాలార్ జాంగ్ మ్యూజియం మీదుగా ఉస్మానియా ఆసుపత్రి వద్ద ముగిసింది. హెరిటేజ్ వాక్‌లో కమిషనర్ రోనాల్డ్ రోస్‌తో పాటు జోనల్ కమిషనర్లు, హెచ్.ఓ.డిలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ప్రాముఖ్యత గల వారసత్వ సంపదను కాపాడేందుకు విశేష కృషి చేస్తున్నట్లు, వారసత్వ సంపదను బావితరాల వారికి అందించాలనే సంకల్పంతో చార్మినార్ పెడెస్ట్రెయిన్ ప్రాజెక్టు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో 3 పురాతన భవనాలు పునర్నిర్మాణం, సుందరీకరణ కోసం రూ.18.33 కోట్ల వ్యయంతో మోజం జాహి మార్కెట్, మౌలాలి కామన్, క్లాక్ టవర్ పనులను పూర్తి చేయడం జరిగిందని, చార్మినార్ పెడెస్ట్రెయిన్ క్రింద చేపట్టిన వివిధ అసంపూర్తి పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

చార్మినార్ చుట్టున్న ఆరు కమాన్‌లను పునఃనిర్మాణ, పునరుద్ధరణ పనులకోసం ప్రతిపాదించినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ముర్గి చౌక్, సర్దార్ మహల్ పనులు కూడా చేపట్టి పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. హెరిటేజ్ వాక్‌లో 1908లో మూసీ వరదల సందర్భంగా నగరంలో చేపట్టే అభివృద్ధినీ స్ఫూర్తిగా తీసుకొని ఈ వాక్‌ను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వాక్ సందర్భంగా పాత మున్సిపల్ భవనాన్ని అదే విధంగా సాలార్ జంగ్ మ్యూజియం గతంలో ఏ విధంగా ఉండే ప్రస్తుత ఏ విధంగా ఉందో ఫోటోల ద్వారా చూడడం జరిగిందన్నారు. హెరిటేజ్ నగరంలో ఉన్న ప్రాముఖ్యతపై ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పునఃనిర్మాణ, పునరుద్ధరణ చేపట్టే ఆరు కమాన్‌లు రాణీ గంజ్ కమాన్, షేక్ ఫెయిజ్ కమాన్, చట్ట బజార్ కమాన్, దీవాన్ దేవడి కమాన్, దబీర్పూర కమాన్, హుస్సేన్ అలం కమాన్లు అభివృద్ధి చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ వాక్‌లో సీసీపీ రాజేంద్రప్రసాద్ నాయక్‌తోపాటు జోనల్ కమిషనర్లు రవి కిరణ్, స్నేహ శబరిష్, అభిలాష అభినవ్, పంకజ, వెంకన్న, అడిషనల్ కమిషనర్ కె. శ్రీవాత్సవ్, చంద్రకాంత్ రెడ్డి, చీఫ్ మెడికల్ ఆఫీసర్, చీఫ్ వెటర్నరీ ఆఫీసర్, చీఫ్ ఎంటమాలజి ఆఫీసర్ డాక్టర్ పద్మజ, డాక్టర్ అబ్దుల్ వాకిల్, డాక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యకు చర్యలు తీసుకోవాలి

- కమిషనర్ సత్యనారాయణ రెడ్డి



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లోనూ నీటి సమస్యను నివారించేందకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కమిషనర్ సత్యనారాయణ రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. అదనపు కలెక్టర్ సూచనల మేర కు రాగన్నగూడలోని వార్డు కార్యాలయంలో హెచ్ఎం డబ్ల్యూఎస్ అధికారులు, మున్సిపాలిటీ సిబ్బందితో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పురపాలిక పరిధిలో ఎక్కడా నీటి సమస్య రాకుండా చూడాలని, దీనికోసం హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులతో 24గంటలు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఎక్కడైనా నీటి సమస్య వస్తే 9502025421, 9959262844 నెంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో హెచ్ఎండబ్ల్యూఎస్ డీజీఎం సునీల్, మున్సిపాలిటీ డీఈ సత్యనారాయణ, ఏఈ మల్లికార్జున్, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, వాటర్ మెన్స్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - సంతోష్‌నగర్

ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా భారీ ఎత్తున శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. దానిలో భాగంగా హనుమాన్ జయంతి రోజున సాయంత్రం 4.00 గంటలకు వనస్థలిపురం గురుద్వారా దగ్గర ఉన్న రామాలయం నుండి శోభాయాత్ర ప్రారంభం అయి..వనస్థలిపురం పోలీస్ స్టేషన్, రెడ్ ట్యాంక్, ఎన్.జీ.ఓస్. కాలనీ, ఎస్.కె.డి.చౌరస్తా, వైదేహినగర్, సాహెబ్ నగర్ త్రినేత్ర హనుమాన్ దేవాలయం వద్ద ముగుస్తుందని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణలో డివిజన్ పరిధిలోని మాజీ కార్పొరేటర్లు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, పలు డివిజన్ల తాజా, మాజీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

విజయం సాధించే దిశగా
ప్రణాళికలతో ముందుకెళ్తున్నాం : మధుయాష్కీ గౌడ్



నవతెలంగాణ - నాగోల్

రాష్ట్రంలో 15 లోక్ సభ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే దిశగా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్లు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని హయత్ నగర్, నాగోల్, మన్సూరాబాద్ డివిజన్ల కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో ఆత్మీయ సమ్మేళనాన్ని గురువారం నాగోల్‌లోని అనంతుల రామ్‌రెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సమ్మేళనానికి మధు యాష్కీతో పాటు మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచించిన మేరకు పార్లమెంట్ ఎన్నికలలో మిషన్- 15 లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన గ్యారెంటీలన్నింటినీ అమలు మొదలుపెట్టింద న్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు కూడా సరిగా ఇవ్వకుండా ఇబ్బందుల గురి చేసిందని, కానీ తమ రేవంత్ రెడ్డి సర్కారు నెల మొదటి వారంలోనే జీతాలు అందజేస్తుందని అన్నారు. ఖజానా ఖాళీ చేసి అప్పగించిన ప్పటికీ నిధుల సమీకరణ చేపట్టి అభివృద్ధి కొనసాగిస్తు న్నట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహి ంచిన మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గాన్ని తిరిగి కాంగ్రెస్ కైవసం చేసుకోవాల్సిన ఆవశ్యకం ఏర్పడింద న్నారు. సోదరి పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కోరారు.

గెలిపిస్తే సమస్యలను నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను జడ్పీ చైర్మన్‌గా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో, పాఠశాలలో ఇతర మౌలిక సదుపాయాలకు నిధులు కేటాయించానని గుర్తుచేశారు. ఇక్కడి నియోజకవర్గ సమస్యలపై తనకు అవగాహన ఉందన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే..ప్రభుత్వం దృష్టికి సమస్యలను నేరుగా తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తక్కువ సమయం ఉన్నందున కార్యకర్తలందరూ ఎలాంటి అలసత్వం లేకుండా పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి , మిద్దెల జితేందర్ , కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి, పార్టీ నేతలు ముద్దగోని రామ్మోహన్ గౌడ్, గజ్జి భాస్కర్ యాదవ్, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వరమ్మ యాదవ్, బుడ్డ సత్యనారాయణ , శ్రీనివాస్ యాదవ్ , మంజులా రెడ్డి , రవికాంత్ గౌడ్ , చిరంజీవి గౌడ్ , భవాని, రజిని రావు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ - హయత్ నగర్

లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్ నియోజకవర్గ ఎన్నికల కార్యాలయాన్ని గురువారం ఎల్బీనగర్‌లో ఉన్న సితార హోటల్ పక్కన మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డితో కలిసి టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ ప్రారంభించారు. వారి వెంట ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, పార్టీ నేతలు మిద్దెల జితేందర్, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, ముద్దగోని రామ్మోహన్ గౌడ్, సామ రమణారెడ్డి పాల్గొన్నారు.



సీపీఐ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ- హయత్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం లోని హయత్‌నగర్ మండల నూతన సీపీఐ పార్టీ కార్యాలయాన్ని గురువారం ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యుడు చాడా వెంకటరెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్ని కలు ఎంతో ముఖ్యమైనవని అన్నారు. ఈ ఎన్నికలు ఈ దేశ భవిష్యత్‌కు బాటలు వేసేవని, అందుకే ఈ దేశంలో ప్రజా స్వామ్యం ఉండాలా? నియంతృత్వం ఉండాలా? ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ ఎన్నికలలో బీజేపీ పార్టీని గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, పౌరులు తమ ప్రాథమిక హక్కులను కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో జత కట్టి కేసీఆర్ నియంత పాలనను గద్దె దించామని గుర్తుచేశారు. అదేవిధంగా దేశంలో ఇండియా కూట మిలో సీపీఐ పార్టీ కీలకంగా పని చేస్తుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేకి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని మన్సూరాబాద్‌తో పాటు హయత్ నగర్ డివిజన్లలో పోటీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ టీ నర్సింహా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి, హయత్ నగర్ మండల కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు శ్రీదేవి, రామావత్ సక్రు నాయక్, మహిళా సమైక్య అధ్యక్షులు కే సుజాత, కే సరిత పార్టీ శాఖ కార్యదర్శులు పారిజాత, అనిత, జ్యోతి, సౌజన్య, యమునా, సౌజన్య, నాగరాజు, శేఖర్, మమత, నాగేష్, ముత్తయ్య శ్రీధర్ రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు శోభన్, వెంకట్, శ్రీకాంత్, ఆదిలక్ష్మి, రాధా, సురేందర్, బాలరాజు, అంకన్న తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీకి కొత్త మనోహర్ రెడ్డి రాజీనామా



నవతెలంగాణ - మీర్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బీఎస్పీ పార్టీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే కొత్త మనోహర్ రెడ్డి బీఎస్పీ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యక్తిగత కారణాల రీత్యా మాత్రమే బీఎస్పీ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పారు. కార్యకర్తలు, అభిమానులతో చర్చించిన తర్వాత ఏ పార్టీలోకి వెళ్తామన్న విషయాన్ని తెలియజేస్తానని చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు ఊరడి ప్రకాష్, దోస కంటి రవి, గుల్ల సంతోష్ ముదిరాజ్, చింతపట్ల పవన్ కుమార్, రాయి కంటి జగన్, గాదె సుధాకర్, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

బీజేపీ పాలనలో చేసిందేమీ లేదు



టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

పదేండ్ల బీజేపీ పాలనలో ప్రజలకు చేసింది ఏమి లేదని టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజవర్గం పరిధిలో రామకృష్ణ పురం డివిజన్ ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని గురువారం తెలంగాణ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా దేప భాస్కర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, రామకృష్ణ పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేతలు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు పదేండ్ల బీజేపీ, బీఆర్ఎస్ దోపిడి పాలనతో విసిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన 100 రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆరుగ్యారెంటీలను అమలు చేసిందని హర్షం వ్యక్తం చేశారు. చేవెళ్ల పార్లమెంట్ నుండి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఎన్నికల ఇంచార్జి నిజాంముదిన్, నేరేళ్ల శారద, నందిగామ నరసింహ, రమేష్, యాదయ్య, లింగస్వామి గౌడ్, ఎల్లయ్య జ్ఞానేశ్వర్ యాదవ్, రాజు నాయక్, అక్బర్, కల్యాణ్, సురేష్, విజయ్, కృష్ణ శ్రీకాంత్ రెడ్డి సలీం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వయస్సుల వారికీ పెరుగుతున్న ఫ్యాటీ లివర్

- ఒకేచోట కూర్చుండిపోవడం వలనే ఈ సమస్య
- సమతుల ఆహారం, వ్యాయామం చాలా అవసరం
- వేపుళ్లు, ఐస్‌క్రీంలకు దూరంగా ఉండాలి
- కిమ్స్ ఆస్పత్రి కాలేయ వైద్య నిపుణుడు డాక్టర్ సచిన్ డాగా
- నేడు అంతర్జాతీయ కాలేయ దినోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇటీవలి కాలంలో ఎదుగుదల దశలో ఉన్న పిల్లలు, యువత, మధ్యవయస్సు వారు.. ఇలా ప్రతి ఒక్క వయస్సు వారికీ ఫ్యాటీ లివర్ సమస్య ఎక్కువగా ఉం టోంది. ఇది ప్రధానంగా మన జీవనశైలి వల్లే వస్తుంది. చాలా మంది ఫ్యాటీ లివర్ ఉన్నంత మాత్రాన ఏమవుతుందని అడుగు తుంటారు. దాన్ని కేవలం గుర్తించి వదిలే యడం కాదనీ, భవిష్యత్‌లో వచ్చే ఎన్నో సమస్య లకు అది సూచిక లాంటిదని కిమ్స్ ఆస్పత్రికి చెం దిన ప్రముఖ కాలేయ వైద్య నిపుణుడు డాక్టర్ సచిన్ డాగా తెలిపారు. నేడు అంతర్జాతీయ కాలేయ దినోత్సవం సందడ ర్భంగా ఆయన పలు విషయాలను వెల్లడించారు. "ఫ్యాటీ లివర్ ఉందంటే, మన శరీరంలో విపరీతంగా కొవ్వు పేరుకు పోతోందని అర్థం. మనకు మధుమేహం, లేదా కొలెస్టరాల్ పెరిగిపోతున్నాయని తెలుసుకోవాలి. వాటికి సంబం ధించిన సమస్యలూ వస్తాయి. అంతేకాదు, ఫ్యాటీ లివర్ వల్ల కూడా కొన్ని ప్రమాదాలుంటాయి. దానివల్ల క్రమంగా స్టీటోహెపటైటిస్, సిరోసిస్ ఏర్పడి, చివరకు కాలేయం పూర్తిగా పాడైపోతుంది. కొన్ని కేసుల్లో ఫ్యాటీలివర్ నుంచి కాలేయ కేన్సర్ కూడా వస్తుంది. ఇంత తీవ్రమైన దుష్ప్రభావాలు ఉన్న ఈ ఫ్యాటీ లివర్‌ను మనం పూర్తిగా నివారించుకోవచ్చు, దాన్నుంచి బయటపడొచ్చు కూడా. దాని వల్ల కలిగే ప్రమాదాలు, బయటపడేందుకు, నివారించేందుకు ఉన్న మార్గాలు చాలానే ఉన్నాయి. కొవిడ్ తర్వాత చాలా వరకు వర్క్ ఫ్రం హెూం కారణంగా ఒకేచోట కూర్చుండిపోతు న్నారు. గంటకు పైగా ఒకేచోట కూర్చున్నట్టు అనిపిస్తే వెంటనే లేచి, 10 నిమిషాలు అటూ ఇటూ నడవండి. బయటి ఆహారం తినడం పూర్తిగా మానేయండి. రోజూ రెండు పూటలా కలిపి 400-500 గ్రాముల కూరగాయలు అన్నంలో తప్పకుండా ఉండాలి. ప్రతి భోజనంలో 100-125 గ్రాముల పప్పు, సోయా, చోళే, రాజ్మా, మొలకలు, పల్లీలు.. ఇలాంటివి ఉండాలి. లేదా రోజూ కోడిగుడ్లు, చేపలు లేదా ఉడకబెట్టిన చికెన్ తినచ్చు. రోజూ 25 గ్రాముల నెయ్యి తప్పకుండా తినాలి. వీటితోపాటు అన్నం లేదా రొట్టెలు, వేయించని ఏవైనా తినచ్చు. వేపుళ్లు, ఐస్ క్రీంలు దాదాపు పూర్తిగా మానేయాలి. రాత్రి భోజనం అయిన 16 గంటల తర్వాత ఏదైనా ఆహారం తీసు కుంటే బరువు తగ్గే అవకాశం ఎక్కువ. రోజూ 12వేల అడు గులు నడవాలి.

ఇంటెర్మిటెంట్ ఫాస్టింగ్ వల్ల మన శరీరంలో ఫ్యాట్ మెటబాలిజం పెరుగు తుంది, క్యాలరీలు తీసుకోవడం తగ్గి, ఇన్సులిన్ మెరుగుపడుతు ంది. గుండె కొట్టుకునే వేగం బాగుం టుంది, లిపిడ్ మెటబాలిజం బాగుం టుంది, పొట్టలో కొవ్వు తగ్గుతుంది, బీపీ తగ్గుతుంది. శరీరంలో వాపు తగ్గడం వల్ల కీళ్ల నొప్పులు రాకుండా ఉం టాయి. ఇంటెర్మిటెంట్ ఫాస్టింగ్ వల్ల బరువు బాగా తగ్గక పోవచ్చు గానీ, నడుం చుట్టుకొలత తగ్గుతుంది. జ్ఞాపకశక్తి మెరుగవుతుంది. గుండె రక్తనాళాల్లో బ్లాకులు బాగా తగ్గు తాయి. అన్నం తిన్న 10-12 గంటల తర్వాత వ్యాయామం చేస్తే కాలేయం దగ్గర ఉన్న కొవ్వు కూడా కరిగిపోతుంది. అంతర్జాతీయ కాలేయ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరం మనకు మనం ఒక ఒట్టు వేసుకోవాలి. కాలరీలు తగ్గించాలి, ప్రోటీన్లు తీసుకోవాలి, వ్యాయామం చేయాలి. శరీరానికి విశ్రాంతి ఇవ్వాలంటే కొంత శ్రమించడమే సరికొత్త మార్గం" అని డాక్టర్ సచిన్ డాగా వివరించారు.

గురుకుల విద్యా సంస్థలను బలోపేతం చేయాలి

- ప్రభుత్వ విధానంలో మార్పు రావాలి
- రాలిపోతున్న విద్యాకుసుమాలకు బాధ్యులెవరు..?
- మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి : గ్యార మల్లేష్



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

గురుకుల విద్యా సంస్థలను బలోపేతం చేయాలని బీఎస్పీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షుడు గ్యార మల్లేష్ అన్నారు. ఈ మేరకు గురువారం అబ్దుల్లాపూర్ మెట్‌లో ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన ఆరో తరగతి విద్యార్థి ప్రశాంత్ మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుడి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా కలుషిత ఆహారం తీసుకోవడం వలన గురుకుల విద్యార్థులు విగత జీవులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలలో తరచూగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించడంలో విఫలం అయిందని ఆరోపించారు. గురుకులాల్లో సంబంధిత అధికారులు పర్యవేక్షణ లోపల వలనే పేద విద్యార్థుల జీవితాలు గాలిలో కలుస్తున్నాయని ఆరోపించారు. గతంలో కూడా భువనగిరి గురుకుల పాఠశాలలో ఇద్దరు అమ్మాయిలు చనిపోవడం జరిగిందని గుర్తుచేశారు. ఇలాంటి సంఘటనలు మరవకముందే సూర్యాపేటలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. ఇలాంటి ఘటనలు తరుచుగా చోటుచేసుకోవడం బాధాకరమన్నారు. మృతి చెందిన విద్యార్థి ప్రశాంత్ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగంతో పాటు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే, ప్రతి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కౌన్సెలింగ్ చేయటానికి సైకాలిజిస్ట్ నియమించాలన్నారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యా శాఖ మంత్రిని వెంటనే నియమించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుంటే బీఎస్పీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.

బీజేపీలో చేరిన బత్తుల నవీన్ గౌడ్



నవతెలంగాణ-తుర్కయంజాల్

బీఆర్ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ విద్యార్థి విభాగం మాజీ అధ్యక్షుడు బత్తుల నవీన్ గౌడ్ గురువారం బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి, మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌లు ఆయనకు బీజేపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నవీన్ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బూర నర్సయ్య గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుంట్లూరు వెంకటేష్ గౌడ్, కొండ్రు పురుషోత్తం, నోముల కార్తీక్ గౌడ్, మల్లెల ప్రేమ్ సాయి, బత్తుల సుమన్ గౌడ్, బత్తుల ప్రమోద్ గౌడ్, పల్లె అరుణ్ గౌడ్, సంరెడ్డి వంశీధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాహన తనిఖీల్లో రూ.3,52,795లు స్వాధీనం

నవతెలంగాణ-ముషీరాబాద్



పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీం-3ఏ, వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించగా ఎటువంటి సంబంధిత పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.3,52,795ల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చిక్కడ పల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీతయ్య తెలిపిన వివరాల ప్రకారం. బాటిలింగంపల్లిలోని అచ్చయ్య నగర్ వద్ద ద్విచక్ర వాహనంలో కిషోర్ కుమార్ అనే వ్యక్తి ఎటువంటి సంబంధిత పత్రాలు లేకుండా నగదును తరలించడం గమనించిన పోలీసులు పట్టుకొని వివరాలు అడగగా సరైన పత్రా లు చూపించకపోవడంతో ఆ నగదును సీజ్ చేసి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

డాక్టర్ ఏఎస్ రావు దేశ పురోభివృద్ధికి కృషి

నవతెలంగాణ-ముషీరాబాద్



డాక్టర్ ఏఎస్ రావు దేశ పురోభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఏఎస్‌రావు టెలి ఫిలిం నిర్మాణం చేయటం హర్షనీయమని దాశ రథి ఫిలిం సొసైటీ అధ్యక్షులు ఎఎస్ వినయ్ కుమార్ అన్నారు. డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన వేదిక నిర్మాణంలో నిర్మించి, దాశరధి ఫిలిం సొసైటీ సమర్పించు "మహా మనిషి ఏఎస్ రావు"టెలి ఫిలిం నిర్మాణం చేపట్టారు. ఆ ఫిలిం ప్రోమో రిలీజ్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం దొడ్డి కొమరయ్య హాల్‌లో దాశరధి ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాశరధి ఫిలిం సొసైటీ అధ్యక్షులు ఏఎస్ వినయ్ కుమార్, ఏఎస్ రావు విజ్ఞాన వేదిక అధ్యక్షులు యాదగిరిరావు, ప్రధాన కార్యదర్శి పీవీ చారి, దర్శకులు రఘు రామచంద్ర, హాజరై ఫిలిం ప్రోమో రిలీజ్ చేశారు. వినయ్ కుమార్ మాట్లాడుతూ ఏఎస్‌రావు ప్రముఖ శాస్త్ర వేత్త ఈసీఐఎల్ వ్యవస్థాపకులు దేశ స్వావలంబన కొరకు జీవితాంతం కృషి చేసిన గొప్ప శాస్త్రవేత్త అని కొనియాడారు. వారి సేవకులకు గుర్తుగా పద్మశ్రీ, పద్మభూషణ్ శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డులు పొందారని తెలిపారు.

'వలస పేదల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి'



- జన్ సేవా సంఘ్ డిమాండ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఉత్తర భారతదేశం నుంచి తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరానికి వలస వచ్చి స్థిర నివాసం ఉంటున్న లక్షలాది మంది వలస నిరుపేదలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని జన్ సేవా సంఘ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ విషయంలో త్వరలో సీఎం ఎ.రేవంత్ రెడ్డికి తమ సమస్యలపై వినతి పత్రం అందజేయనున్నట్టు తెలిపింది. గురువారం బషీర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘ్ అధ్యక్షులు ఆర్.పి. సింగ్, ప్రధాన కార్యదర్శి రాజీవ్ రంజన్ చౌబే, కోశాధికారి బినీత్ కుమార్ సింగ్ తదితరులు మాట్లాడుతూ దశాబ్దాల క్రిందట హైదరాబాద్, తెలంగాణ జిల్లాల్లోని వివిధ ప్రాంతాలలోకి ఉత్తర భారతదేశం నుంచి వలస వచ్చిన పేదలు రకరకాల పనులు, చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని చెప్పారు. వారికి రాష్ట్ర ప్రభుత్వం ఏలాంటి సౌకార్యాలు, వసతులు కల్పించలేదని విచారం వ్యక్తం చేశారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని, ప్రత్యేక కమిషన్ నియమించాలని కోరారు.వలస పేదల పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో నిర్మాణ, కార్మిక, కర్షక, రవాణా, చిరు వ్యాపారాలు, సకల జనులకు అన్ని రకాలుగా సేవలు అందించి జీవనం కొనసాగిస్తున్నారని, కావున తెలంగాణలోని ప్రవాసీలు, పేదలు, చిన్న వర్గాల వారి కోసం అవినీతిని అరికట్టే పాలసీ అమలు చేయాలని హామీ ఇచ్చే పార్టీకే మద్దతు తెలపాలని సూచించారు.వలస పేదల కోసం కృషి చేసే పార్టీకే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నీతి, నిజాయితీపరులైన అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని వారు సూచించారు. ఈ సమావేశంలో సంఘ్ ప్రతినిధులు రాధే శ్యామ్, ఎండి.మున్నావార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈద్ మిలాప్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

అసిస్టెంట్ డైరెక్టర్, చేతన సొసైటీ ఫర్ మెడికల్ అండ్ హెల్త్ అండ్ ఆల్ డిపార్టుమెంట్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైఫాబేగం గురువారం ఈద్ మిలాప్ సందర్భంగా రాష్ట్ర ప్రతినిధులకు షీర్ కుర్మా అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్‌కే. ప్రసన్న, కోశాధికారి అరుణ, ప్రతినిధులు వరంగల్ శోభ, డాక్టర్ రత్నమంజుల, రమా వెంకటమ్మ, సుధా తదితరులు పాల్గొన్నారు.

సౌదీలోని ఫాతిమా వందేండ్ల సమాధిని పునర్నిర్మించాలి

- జన్నూల్ బాకీ ఆర్గనైజేషన్ నాయకుల డిమాండ్

నవతెలంగాణ-ముషీరాబాద్



సౌదీలోని ప్రాఫిట్ మహమ్మద్ కూతురు ఫాతిమా వందేళ్ల సమాధిని ఆధునీకరణ పేరుతో కూల్చివేశారని వెంటనే పునర్ నిర్మించాలని జన్నూల్ బాకీ ఆర్గనైజేషన్ నాయకుల డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో జన్నూల్ బాకీ ఆర్గనైజేషన్ నాయకులు బొప్పర మౌలానా ఫయాజ్ అలీ హాజరై మాట్లాడుతూ సౌదీలోని ప్రాఫిట్ మహమ్మద్ కూతురు కూతురి సమాధిని 1926లో నిర్మించ డం జరిగిందని తెలిపారు. దానిని నేడు సౌదీ ప్రభుత్వం ఆధునీకరణ పేరుతో కూల్చివేతలపై పాల్పడిందని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సమాధిని పునర్నిర్మించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. సౌదీ ప్రభుత్వం సమాధి నిర్మాణం చేపట్టకపోతే మా సంస్థకైనా పర్మిషన్ ఇవ్వాలని మేము ఆ సమాధిని కట్టుకుంటామని తెలిపారు. ఫాతిమా సమాధి కట్టడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

బాధ్యతతో ఎన్నికల విధులు నిర్వర్తించాలి

- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధుల నిర్వహణకు హైదరాబాద్ జిల్లాలో నియమించిన ఆయా నోడల్ అధికారులు తమ తమ విధులను పూర్తి అవగాహనతో బాధ్యతగా చేయాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు. గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, ఎక్స్ పెండేచర్ మానిటరింగ్, స్వీప్, మ్యాన్ పవర్, మెటీరియల్ మేనేజ్మెంట్, పీడబ్ల్యూడీ, తదితర నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులతో ఆయా నోడల్ అధికారులు పని తీరుపై కూలంకషంగా చర్చించారు. ఆయా కమిటీల నోడల్ అధికారులకు సంబంధిత విషయాలలో పలు సూచనలు చేశారు. సీ-విజిల్, ఎస్ఎంఎస్ మానిటరింగ్ సెల్, ఎన్‌జీఎస్ పోర్టల్, ఎన్ కోర్ యాప్, క్యూ మేనేజ్మెంట్, ఓటరు టర్న్ ఔట్, రిడ్రెస్సల్‌సెల్ తదితర యాప్ ఇతర ఎన్నికల ఏర్పాట్ల చర్చించారు. పోస్టల్ బ్యాలెట్ ప్రింటింగ్ జాగ్రత్తగా చేయించాలని, ఫారం-12 ఆమోదం పొందిన ఉద్యోగులు అందరూ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునేలా ఆయా ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారికి సూచించారు. ఎన్నికల విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది అందరూ పోస్టల్ బ్యాలెట్ తో తమ ఓటు హక్కు వినియోగించుకోనే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూం ఇన్ ఔట్ వేర్వేరుగా దారులు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఓటర్ టర్నవుట్ పెరిగే లా విస్తతంగా చేపడుతున్న పలు స్వీప్ కార్యక్రమాలపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాలన్నారు. "సి" విజిల్‌లో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు నిర్ణీత సమయంలో పరిష్కరించాలన్నారు. ఎన్నికల సిబ్బందికి రెండో విడత శిక్షణ కు సిద్ధం



చేసుకోవాలని సంబంధిత నోడల్ అధికారికి సూచించారు. ఎన్నికల విధుల నుండి ఎవరికీ ఎలాంటి మినహాయింపు లేదని, తప్పని సరిగా ఎన్నికల విధులకు హాజరు కావాలని, ఆయా శాఖల హెచ్ ఓ డి లకు ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధిత సిబ్బందిని విడుదల చేయాలని లేఖ పంపాలన్నారు. ఓటింగ్ శాతం పెంచేలా పెద్దయెత్తున క్యాంపెయిన్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలింగ్ తేదీ మే, 13న తెలియజేస్తూ ప్రతి ఒక్క ఓటరు ఓటు వేసేలా, అవగాహన కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. పొరపాట్లకు తావివ్వకుండా ఆయా నోడల్ అధికారులు అప్రమత్తతతో జాగ్రతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఈ.వీ.డీ.ఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, ఎన్నికల అడిషనల్ కమిషనర్ అలివేలు మంగ తయారు, చంద్రకాంత్ రెడ్డి, ఆయా నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గైర్హాజరైన వారిపై క్రిమినల్ కేసులు

- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల విధుల కోసం నియమించబడిన అధికారుల శిక్షణ తరగతులకు గైర్హజరు అయిన వారిపై జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ కోరాడ ఝులిపించారు. శిక్షణ తరగతులకు గైర్హాజరైన సిబ్బందిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు కమిషనర్ తెలిపారు. నాంపల్లి లోని (సీఆం సీఎస్) కమిషనర్, సహకార రిజిస్ట్రార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచే స్తున్న సయ్యద్ ఇలియాస్ అహమ్మద్, ఉస్మానియా యూనివర్సిటీ (మేయిన్ క్యాంపస్) సీనియర్ అసిస్టెంట్ జి.రవి ప్రసాద్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ (ఓయూ ప్రధాన క్యాంపస్) అసి స్టెంట్ ప్రొఫెసర్ డా.జె. కష్టయ్య, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ (డీఈఓ) జూనియర్ అసిస్టెంట్ మజీద్ ఖాన్, ఖాజీపురాలోని గవర్నమెంట్ హై స్కూల్, స్కూల్ అసిస్టెంట్ (టీజీటీ) గణితం మీర్జా నసీర్ బేగ్, కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్ పంజా గుట్ట డివిజన్ డీఎస్‌టీఓ కే.నాగరాజుపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. వారితోపాటు కమ ర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్ (పంజాగుట్ట డివిజన్) జూని యర్ అసిస్టెంట్ కె. మధు సూధన్ కుమార్, బర్కాస్ లోని బాయ్స్(టీఎంఆర్‌ఈఐఎస్) టీచర్ సయ్యద్ అబ్దుల్లా జుబేర్, హజ్‌కమిటీ జూనియర్ అసిస్టెంట్ కే. మహేష్, ఎర్రమంజిల్‌లోని (ఆర్ అండ్ బీ) సీనియర్ అసిస్టెంట్, చిలివేరి శంతన్ కుమార్‌పై చర్యలు తీసుకున్నారు. ఎన్నికల శిక్షణ తరగతులకు గైర్హాజరు అయిన వారికి ఈ నెల 20 తేదీలోపు మర లా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. గైర్హాజరు అయిన వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని కమిషనర్ హెచ్చరించారు.

'మత్స్య పారిశ్రామిక సంఘాలను బలోపేతం చేసుకోవాలి'

- శాసన మండలి డీప్యూటీ చైర్మెన్ డా.బండా ప్రకాష్ ముదిరాజ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్



రాష్ట్రంలోని ముదిరాజ్ కులస్తులు సంఘటితంగా ముందుకు సాగి మత్స్య పారిశ్రామిక సంఘాలను బలోపేతం చేసుకుని కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డీప్యూటీ చైర్మెన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ సూచించారు. గురువారం నారాయణ గూడలోని మహా సభ రాష్ట్ర కార్యాలయంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్య వర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండా ప్రకాష్ ముదిరాజ్ మాట్లాడు తూ రాష్ట్రంలో ఉన్న 33 జిల్లాల కమిటీలను చైతన్యం చేసి సంఘాలు ఏర్పాటు చేసుకుంటే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం మహా సభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుర్రాల మల్లేశం ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రవికాంత్, రాష్ట్ర యువత అధ్యక్షుడిగా పండుగ బాలు, రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శిగా బండి సతీష్, రాష్ట్ర కార్యదర్శిగా మేకల రవీందర్ లను నియమిస్తూ వారికి నియామక పత్రాలను అందజేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు మందుల వరలక్ష్మి, అధ్యయన వేదిక చైర్మెన్ నీల రాములు, రాష్ట్ర నాయకులు బల్ల సత్తయ్య, యాదగిరి, డాక్టర్ బోళ్ల వెం కట్, కనకయ్య, రవీందర్, పోలు లక్ష్మణ్, మల్లిఖార్జున్, బండారి రమేష్, నాగరాజు, గుంటుక శంకర్, సురేష్, ప్రశాంత్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'మేడే వేడుకలకు అనుమతి కోరుతూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఏఐటీయూసీ వినతి'

నవతెలంగాణ-హిమాయత్ నగర్



ప్రపంచవ్యాప్తంగా మే ఒకటవ తేదీన కార్మిక వర్గం 'మేడే' ఉత్సవాలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించుకుంటుందని, ఈ సంవత్సరం ఎన్నికల కోడ్ ఉన్నందున ఎలాంటి విఘాతం కల్పించకుండా 'మేడే' వేడుకలు జరుపు కునేందుకు అనుమతి ఇవ్వాలని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, కార్యదర్శి వై.ఓమయ్యాలు గురువారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వికాస్ రాజును బూర్గుల రామకృష్ణారావు భవన్ లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఏఐటీయూసీ 1920లో ఏర్పడి ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా లేకుండా కార్మిక వర్గ శ్రేయస్సు కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని, మేడే వేడుకలు ప్రపంచవ్యాప్తంగా 138 సంవత్సరాలుగా నిర్విరామంగా కొనసాగుతున్నాయని, కార్మిక వర్గం తమ హక్కుల దినంగా భావిస్తూ ఎంతో పవిత్రంగా ఈ వేడుకలను జరుపుకుంటు న్నందున రాష్ట్రంలో ఎలాంటి అడ్డంకులు లేకుండా కార్మిక వర్గం మేడే జెండాలను ఎగురవేసి ఉత్సవాలను నిర్వహించుకునేందుకు ఊరేగింపులు, బహిరంగ సభలను ఏర్పాటు చేసుకుని కార్మిక వర్గం మంచి వాతావరణంలో మేడే వేడుకలు జరుపుకునేందుకు అనుమతి ఇవ్వాలని వారు కోరారు. మేడే వేడుకలు కార్మిక వర్గం వాడ వాడ, వీధి వీధిలో నిర్వహిస్తున్నం దున స్థానికంగా అనుమతులు తీసుకోవడం వీలు పడదని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఎన్నికల అధికారులందరికీ, పోలీసులకు మేడే వేడుకలు నిర్వహించు కునేందుకు అనుమతులు మంజూరు చేస్తూ కింది స్థాయి అధికారులకు తగిన సూచనలు ఇవ్వడం ద్వారా ఈ వేడుకలను విజయవంతం చేసేందుకు సహకరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషనర్ స్పందిస్తూ మేడే వేడుకలకు అనుమతి ఇచ్చే విధంగా కేంద్ర ఎన్నికల కమిషన్ సైతం తమ విజ్ఞప్తిని పంపుతానని తద్వారా రాష్ట్రంలో మేడే వేడుకలు నిర్వహించుకునేం దుకు తమ వంతు సహకారం అందిస్తామని ఆయన ప్రతినిధి వర్గానికి హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్‌కు బీ ఫామ్ అందజేత



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ చేతుల మీదుగా హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ పార్టీ బీ ఫామ్ అందు కున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

- పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షులు గడ్డం శ్యామ్ ,ప్రధాన కార్యదర్శి శ్రీను

నవతెలంగాణ-ముషీరాబాద్



ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా వేసవికాలంలో తరగతులను నిర్వహిస్తున్న కార్పోరేట్ ప్రయివేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షులు గడ్డం శ్యామ్, ప్రధాన కార్యదర్శి శ్రీను డిమాండ్ చేశారు. గురువారం పీడీఎస్‌యు గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో విద్య నగర్‌లోని మార్క్స్ భవన్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షులు గడ్డం శ్యామ్ మాట్లాడుతూ ఇంటర్ బోర్డు మార్చి 31 నుంచి ఇంటర్ కళాశాలకు వేసవికాలం సెలవులు ఇచ్చిందని తెలిపారు. కార్పొరేట్, ప్రయివేట్ కళాశాలలు జెఈఈ, నీట్, ఎంసెట్ పేర విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. ఇంటర్ విద్య శ్రీచైతన్య, నారా యణ విద్యా సంస్థలు అడుగు పెట్టాక రోజుకు 16 నుంచి 18 గంటలు చదువు పేర విద్యార్థులను హింసిస్తున్నారు. అది తాళలేక ప్రతి అకడమిక్ ఇయర్‌లో పదుల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యల కు పాల్పడుతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం పదిఫలితాలు రాకున్నా బోర్డు అనుమతి లేకున్నా ఇంటర్ అడ్మిషన్స్ చేస్తున్నారని పేర్కొన్నారు. తక్షణమే బోర్డు నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తూ, అక్రమంగా ఇంటర్ అడ్మిషన్స్ చేస్తున్నా విద్యాసంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి గౌతం,విద్యానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ లు పాల్గొన్నారు.

కల్లుగీతపై నిర్బంధాన్ని ఎత్తివేయాలి

- తెలంగాణ గౌడ, కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ

నవతెలంగాణ-ముషీరాబాద్



తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కల్లుగీత సొసైటీలపై ఎన్నడు లేని విధంగా నిర్బంధాన్ని ప్రవేశపెట్టారని వెంటనే ఆ నిర్బంధాన్ని ఎత్తివేయాలని తెలంగాణ గౌడ, కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మెన్ బాలగౌని బాలరాజ్ గౌడ్, కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మెన్ ఎలికట్టే విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం చిక్కడపల్లిలోని సమన్వాయ కమిటీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కల్లుగీత సొసైటీలపై ఎన్నడు లేని విధంగా పోలీసులు, రెవెన్యూ, ఎన్‌సిబి బృందాలు విచ్చలవిడిగా దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక మందిపై నాన్ బెయిలబుల్ కేసులు కూడా పెట్టారన్నారు. శాంపిల్‌ల పేరిట అరెస్టులు చేసి జైలులో పెట్టడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. కల్లుగీతను పర్యవేక్షించే ఆబ్కారీ శాఖకుసంబంధం లేకుండా దాడులు చేయడం ఎందుకని ప్రశ్నించారు. తక్షణమే గీతా కార్మికులపై పెట్టిన కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 40 లక్షల జనాభా ఉన్న గౌడలకు ఒక్క ఎంపీ సీటు కేటాయించకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఒక సీటు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. చెట్ల నుంచి పడి మృతి చెందిన గీత కార్మికులకు పది లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, జనగామ జిల్లాకు వెంటనే సర్దార్ సర్వాయి పాపన్న పేరును పెట్టి గెజిట్‌ను విడుదల చేయాలని, వైన్స్ షాపుల్లో 25 శాతం రిజర్వేషన్ గౌడలకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం ఉపాధ్యక్షులు ఐలన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఐపీఎల్ టికెట్ల విక్రయాలలో జరుగుతున్న కుంభకోణాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

- హెచ్‌సీఏ బోర్డ్ అవినీతి అక్రమాలపై ఉన్నత స్థాయి కమిటీ నియమించి విచారణ జరిపించాలి
- బ్లాక్‌లో ఐపీఎల్ క్రికెట్ టికెట్లు అమ్ముకుంటున్న హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఐపీఎల్ టికెట్ల విక్రయాలలో జరుగుతున్న కుంభ కోణాలపై విచారణ జరిపి, దోషులపై చర్యలు తీసుకోవాలని, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) బోర్డ్ అవినీతి, అక్రమాలపై ఉన్నత స్థాయి కమిటీ నియమించి విచారణ జరిపించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్రలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హిమాయత్ నగర్‌లోని ఎస్. సత్యనారాయణ రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ హైదరాబాద్ ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో జరిగిన గత రెండు ఐపీఎల్ మ్యాచ్‌లకు టిక్కెట్లు లభించని క్రికెట్ ప్రేమికులు, స్థానిక క్రీడా సంస్థ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ), సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ ఆర్‌హెచ్‌ఓ) నిర్వాహకులు, టికెటింగ్ ఏజెన్సీ పేటీయం అమ్మకాలు, పంపిణీలో పారదర్శకంగా లేదని ఆరోపించారు. ఉప్పల్ స్టేడియంలో ఈ నెల 25న సన్‌రైజర్స్ హైదరాబాద్ రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య ఐపీఎల్ మ్యాచ్ జరగాల్సి ఉందని, ఈ మ్యాచ్ కు సంబంధించిన టికెట్లను గత శుక్రవారం విక్రయానికి పెట్టారని, అయితే టికెట్లను పేటియంలో అమ్మకానికి పెట్టిన క్షణాల్లోనే టికెట్లు అమ్ముడు పోయాయంటూ బోర్డ్ ప్రకటించారని, దాదాపు 36 వేలకు పైగా టికెట్లను అమ్మకానికి పెట్టిన అరగంట, గంటలోపే ఏవిధంగా అమ్ముడుపోతాయో హెచ్‌సీఏ, సన్ రైజర్స్ యాజమాన్యాలు రాష్ట్ర ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. సెలబ్రిటీలు, ప్రభుత్వ అధికారులు, ప్రభావవంతమైన వ్యక్తులకు టిక్కెట్లు, కాంప్లిమెంటరీ పాస్‌లు వారి సంబంధాలను పెంచుకోవడానికి ఇవ్వబడుతున్నాయని, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ), సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్ హెచ్‌ఓ) నిర్వాహకులు మాత్రం టికెట్లను బ్లాక్ చేసి మార్కెట్ ద్వారా అక్రమంగా విక్రయించారన్నారు. క్రికెట్ ప్రేమికుడు ప్రదీప్ తమ కార్యాలయానికి వచ్చి మాట్లాడుతూ పాస్‌పోర్ట్ పొందడం కంటే ఐపీఎల్ టికెట్ పొందడం చాలా కష్టమని తమకు చెప్పినట్లు వారు అన్నారు. గతంలో హెచ్ సీఏ, ఐపీఎల్ నిర్వాహకులు టిక్కెట్ల విక్రయాల వివరాలను బహిర్గతం చేసే వారని, కానీ నేడు ఆ ఆచరణను నిలిపివేశారని ధ్వజమెత్తారు. హెచ్‌సీఏ నేడు ప్రభావవంతమైన వ్యక్తులకు మాత్రమే టిక్కెట్ పాస్‌లను అక్రమంగా జారీ చేస్తున్నారని ఆరోపించారు. బల్క్ టిక్కెట్లను కార్పొరేట్ సంస్థలకు విక్రయించడం టిక్కెట్ల కొరతకు దారి తీస్తోందని, కాబట్టి ప్రభుత్వం టిక్కెట్ల విక్రయాన్ని ఆధార్ కార్డుల కు అనుసంధానం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఐపీఎల్ టిక్కెట్ల విక్రయంతో తమకు ఎలాంటి సం బంధం లేదని, ఇందులో ఎస్ఆర్ హెచ్, పేటీయం ప్రమేయం మాత్రమే ఉందని ప్రకటనలు చేసిన హెచ్ సీఏ బోర్డ్ అధ్యక్షులు జగన్ మోహన్‌రావు తాము సూటిగా ఒక ప్రశ్న వేస్తున్నామని, సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజ మాన్యమే ఐపీఎల్ టికెట్ల అమ్మకాలలో నిర్లక్ష్యం వహిస్తే మరి బోర్డ్ అధ్యక్షుడిగా రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకు నివేదిక ఇవ్వలేదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి క్రీడా అంశాలలో నష్టం జరుగుతుందని నివేదిక ఇవ్వకుండా దొడ్డిదారిన టికెట్ల విక్రయాలను అక్రమ మార్గాన చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఎన్ని టికెట్లు హెచ్ సీఏకు వచ్చాయి, ఎన్ని టికెట్లు అభిమానులకు చేరిందో వివరాలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. హెచ్ సీఏ బోర్డ్, సన్ రైజర్స్ యాజమాన్యాల వికృత వ్యాపార క్రీడలో క్రీడా అభిమానులు నష్టపోవాల్సిన అవస రం ఏముందని, వెంటనే బోర్డ్ టికెట్లకు సంబంధించిన వివరాలను పబ్లిక్ డొమైన్ లో పొందుపరచాలని, జవాబుదారీ తనంగా ఉండా లని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా వ్యాపారంపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్య ప్రసాద్, శ్రీమాన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఆర్.బాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, మజీద్, కళ్యాణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ భూ మాఫియాపై ఉక్కుపాదం మోపండి

- అఖిల భారత సర్వసేవ సంఘ్ అధ్యక్షులు గోరంక చంద్ర మహాపాత్రో

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



గత భూదాన యజ్ఞ బోర్డు చైర్మెన్ గున్న రాజేందర్ రెడ్డితో సహా ఫోర్జరీ పత్రాలు సృష్టించి భూదాన భూములను దోచుకున్న భూదాన్ భూ మాఫియా పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని అఖిల భారత సర్వసేవ సంఘ్ ప్రధాన కార్యదర్శి గోరంక చంద్ర మహాపాత్రో విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అన్యాక్రాంతమైన భూదాన భూములను తిరిగి స్వాధీనం చేసుకొని, భూమి లేని నిరుపేదలకు తక్షణమే తెలంగాణ భూదాన బోర్డును ఏర్పాటు చేసి పంపిణీ చేయాలనీ కోరారు. నాంపల్లి గాంధీ భవన్‌లో ఉన్న తెలంగాణ సర్వోదయ మండలి కార్యాల యంలో 74వ భూదాన దినోత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షులు ఆర్. శంకర్ నాయక్ అధ్యక్షత వహించగా గోరంక చంద్ర మహాపాత్రో తోపాటు అఖిల భారత సర్వసేవ సంఘ్ మేనేజింగ్ ట్రస్టీ షేక్ హుస్సేన్, మాజీ పార్లమెంట్ సభ్యులు సయ్యిద్ అజీజ్ పాషా తదితరులు హాజరై భూదాన యోధుడు ఆచార్య వినోబా భవే, భూదాన దాత వెదిరె రామచంద్ర రెడ్డిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోరంక చంద్ర మహాపాత్రో మాట్లాడుతూ వేల ఎకరాల, వందల కోట్ల విలువైన భూదాన్ భూ కుంభకోణంపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణలో ఆచార్య వినోబా భావే సంపన్నులైన భూస్వాముల నుంచి విరాళంగా సేకరిం చిన భూదాన భూములను భూమి లేని నిరుపేదలకు పంపిణీ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. షేక్ హుస్సేన్ మాట్లాడుతూ భూదాన్ ఉద్యమం సమ యంలో సుమారు 1, 77,333 ఎకరాల భూములను ధనిక భూస్వాములు స్వచ్ఛందంగా ఆచార్య వినోబా భవే కు అప్పగించారని, అందులో అప్పటి ప్రభుత్వం కొంత మేరకు పేదలకు భూమిని పంపిణీ చేసిందని. గత ప్రభుత్వాలు లక్ష ఎకరాలకు పైగా మిగిలి ఉన్న భూదాన భూములను పేదల కు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల వేలాది ఎకరాలు అన్యాక్రాంతమైనవని, అందులో అధిక మొత్తంలో భూములను అప్పటి భూదాన యజ్ఞ బోర్డు చైర్మెన్ గున్న రాజేందర్ రెడ్డి నకిలీ పత్రాలు సృష్టించి అమ్ముకున్నాడని ఆరోపిం చారు. సయ్యిద్ అజీజ్ పాషా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధులు రావి నారాయణరెడ్డి, సంఘ సంస్కర్త వెదిరె రామచంద్ర రెడ్డి వంటి మహామహులు భూమిలేని పేదల కోసం తమ భూములను ఆచార్య వినోబా భవే కు దానంగా ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి భూదాన భూ బకాసురులపై కఠిన క్రిమినల్ చర్యలు తీసుకొని, పేదలకు పంపిణీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్. శంకర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ భూదాన యజ్ఞ బోర్డు గత చైర్మెన్ గున్న రాజేందర్ రెడ్డి పాత తేదీలతో ప్రొసీడింగ్స్ సృష్టించి భూదాన భూములను నేటికీ అమ్ముకుంటున్నాడని తెలిపారు. గున్న రాజేందర్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకొని, కబ్జా చేసిన భూములను తిరిగి స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని అయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండలి నేతలు కె. చందు, బి. భాస్కర్, గిరిప్రసాద్, యాదమ్మ, వి. విజయ, ఎస్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్‌ను గురువారం తన నివాసం వద్ద పలు బస్తీలకు చెందిన ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు కలిసి పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు. బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన పలువురు నాయకులు శ్రీశైలం గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కొరకు కృషి చేయాలని ఆయన అన్నారు.



గాజులరామారం డివిజన్ ఉమాదేవి నగరలో శ్రీ శివ కేశవ పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం శ్రీ సీతారాముల పల్లకి ఊరేగింపు భక్తుల భజనలు, మహిళల కోలాటాల, హారతుల మధ్య కన్నుల పండువగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు కూరపాటి కరుణాకర్ రాజు, సమ్మయ్య యాదవ్, కృష్ణమూర్తి గుప్తా, అశోక్ చారి, రాములు గౌడ్, శ్రీనివాస్ యాదవ్,యాదవ్, కుమార్, అరుణ్ బస్తి వాసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ జగద్గిరిగుట్ట

మైనారిటీల పక్షపాతి కాంగ్రెస్



- ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం
- కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలోని మైనారిటీల పక్షపాతి కాంగ్రెస్ అని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి అన్నారు. గురువారం గాజులరామారం డివిజన్ పరిధి మెట్రో ఫంక్షన్ హాల్‌లో ఆయన ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 8 డివిజన్‌లో మైనారిటీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ మే నెలలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు. మైనారిటీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్వారీ గుంతలో పడి ఇద్దరు విద్యార్థులు మృతి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రమాదవశాత్తు క్వారీ గుంతలో పడి ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లమ్మ బండకు చెందిన షేక్ గౌస్ కుమారుడు షేక్ ఆయాన్(15), అదే ప్రాంతానికి చెందిన షేక్ నవాజ్(15) హైదర్‌లు స్థానికంగా ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్నారు. మధ్యాహ్నం పూట బడులు కావడంతో మధ్యాహ్నం సమయంలో గాజుల రామారంలోని దేవేందర్ నగర్, మిథిలా నగర్ మధ్యలో గల క్వారీ గుంతలో ఈతకని వెళ్లారు. షేక్ ఆయాన్, షేక్ నవాజ్ ఇద్దరు క్వారిలో దిగారు. వెంట వచ్చిన హైదర్‌కు ఈత రాకపోవడంతో మీద కూర్చున్నాడు. ఇద్దరు మునిగిపోవడంతో హైదర్ లబోదిబోమని రోదిస్తూ అక్కడి నుండి వెళ్తున్న పలువురికి విషయం తెలపడంతో కుటుంబ సభ్యులకు, జగద్గిరిగుట్ట పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని బయటికి తీసి సమీపంలోని ప్రగతి నగర్‌లో గల ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే వారు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించడంతో పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



(ఫైల్ ఫోటో)
షేక్ ఆయాన్



(ఫైల్ ఫోటో)
షేక్ నవాజ్

కాంగ్రెస్ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలి



- కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

బూత్ కమిటీ సభ్యుల నుంచి ఎంపీ స్థాయి వరకు ప్రతీ కార్యకర్త పార్టీ విజయానికి తప్పనిసరిగా కృషి చేయాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ సూచించారు. ఈ నెల 19న జరిగనున్న విస్తృత స్థాయి సమావేశం సందర్భంగా గురువారం కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నెంబర్ వన్‌లోనీ సితార హెూటల్లో ముఖ్య నాయకులతో కూకట్ పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బండి రమేష్ మాట్లాడుతూ బూత్ స్థాయిలో వీలైనంత త్వరగా కమిటీలు నియమిం చాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ రెండు డివిజన్‌కు కలిపి ఒక దగ్గర త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. కోఆర్డినేట ర్ వినయ్ రెడ్డి మాట్లాడుతూ మతపరంగా జనాభాను విడదీయడం అవసరం లేదని అది కాంగ్రెస్ పార్టీ సిద్ధాం తం కాదన్నారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు ప్రతీ ప్రయో జనాల కోసం ప్రతీ కార్యకర్త పనిచేయాలన్నారు. పార్ల మెంట్ ఎన్నికల్లో విజయంమే లక్ష్యంగా పోరాడాలని సూచించారు. టీపీసీసీ కార్యదర్శి సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సతీష్ రెడ్డి, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, కొప్పిశెట్టి దినేష్ కుమార్,మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

మురుగు నీరు అంబీర్ చెరువులో కలవకుండా చర్యలు తీసుకుంటాం..



- కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

చుట్టూ ప్రక్కల కాలనీల నుండి వచ్చే మురుగు నీరు అంబీర్ చెరువులో కలవకుండా ప్రత్యేక చర్యలను తీసుకుంటామని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధి లోని అంబీర్ చెరువు అలుగును నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్‌తో పాటు, 3వ వార్డు కార్పొరే టర్ వెంకట్రామయ్య, 20వ వార్డు కార్పొరేటర్ బాలాజీ నాయక్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భం గా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రత్యేక పైప్ లైన్ ద్వారా మురుగు నీరు మళ్లింపు చర్యలను చేపట్టి చెరువు కలుషితం కాకుండా చేస్తామన్నారు. చెరువును సుందర వనంగా తీర్చిదిద్దుతామన్నారు. చెరువులో మురుగు నీరు(డ్రయినేజీ) కలవడం వలన చుట్టూ పక్కల కాలనీ వాసులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నా రని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల చర్యలను తీసుకుంటామని తెలియచేసారు. అంబీర్ చెరువు అలుగును పరిశీలించి, అలుగు వద్ద చెత్త, చెదారం పెరుకుపోవడం వలన నీటి ప్రవాహం సాఫీగా సాగక, మురుగు నీటి వ్యవస్థతో ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారన్నారు. అలుగు వద్ద పెరుకపోయిన చెత్త చెదారం ను వెంటనే జేసీబీ సహాయంతో అలుగు వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడం జరుగు తుందన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులకు లేకుండా చూడాలని, నీటి ప్రవాహం సాఫీగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్, అధికారులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో కాలనీ వాసులు నవీన్ నాయుడు, బ్రహ్మం, సీతారామ రాజు, వర్మ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

మొదటి రోజు 7 నామినేషన్లు



- బీజేపీ నుంచి ఈటల రాజేందర్ నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి-7 పార్లమెంట్ స్థానానికి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. గురువారం జిల్లాలో 8 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. మల్కాజిగిరి జిల్లా పార్లమెంట్ స్థానానికి 1.భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఈటల రాజేందర్, 2. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఈటల జమున నామినేషన్ దాఖలు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పాలది పవన్ కుమార్, బేగరి లోకేష్ నామినేషన్ దాఖలు చేశారు. అలయెన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థిగా మేడే సత్యం, ఇండిపెంట్ అభ్యర్థిగా చిలకా చంద్రశేఖర్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా మలోటు శంకర్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా పెసరికాయల పరీక్షిత్తు రెడ్డి రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా, వెరసిమొత్తం 9 నామినేషన్లు దాఖలు చేసినట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు.

డాక్టర్ అజయ్ కుమార్ అగర్వాల్‌కు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అవార్డ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇంటర్నేషనల్ ఛాంబర్స్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్ నేషనల్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు ఎస్ఎంఈ ఛాంబర్స్ ఆఫ్ ఇండియా సలహాదారు డాక్టర్ అజయ్ కుమార్ అగర్వాల్ ఇటీవల గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించి అవార్డు పొందడంతో అద్భుతమైన మైలురాయిని సాధించారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని గురువారం జూబ్లీహిల్స్ లోని రోడ్ నంబర్ 45లోని చబ్బీ చో రెస్టారెంట్‌లో అజయ్ అగర్వాల్ సక్సెస్ మీట్‌ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ మాజీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ, రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ చైర్మన్ అజయ్ మిశ్రా హాజరయ్యారు. అజయ్ అగర్వాల్ పేరు ది థికెస్ట్ బుక్ ఆఫ్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో 23 మంది పాజిటివ్ ఛేంజ్ మేకర్స్ ఇన్ ది వరల్డ్ 2023లో చేర్చబడింది. లండన్ ఆర్గనైజేషన్స్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ నిర్వహించిన ఈ అవార్డు ప్రదానోత్సవం లండన్‌లోని ప్రతిష్టాత్మక లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగింది. అజయ్ అగర్వాల్ సర్టిఫికేట్, అవార్డు విజేతల ప్రొఫైల్‌లతో కూడిన పుస్తకాన్ని నిర్వాహక కమిటీ నుంచి ఇటీవలే అందుకున్నారు. పబ్లిక్ రిలేషన్స్, రైటింగ్, మోటివేషనల్ స్పీకింగ్, సోషల్ యాక్టివిటీస్‌లో అగర్వాల్ అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులతో సత్కరించబడ్డారు. అతను పీఆర్ మెజీషియన్‌గా విస్తృతంగా గుర్తింపు పొందారు. అజయ్ అగర్వాల్ రోమ్‌లో ప్రజాస్వామ్యం, మీడియా అండ్ రాజకీయాలపై అంతర్జాతీయ సింపోజియంతో సహా పలు అంతర్జాతీయ కార్యక్రమాలకు ముఖ్య వక్తగా ఆహ్వానించబడ్డారు. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని లెవెస్ విశ్వవిద్యాలయం వంటి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయా లలో సంక్షోభ కమ్యూనికేషన్‌చ, పీఆర్ పై ఉపన్యాసాలు అందించారు. ఈ సందర్భంగా అజయ్ అగర్వాల్ మాట్లాడుతూ 'నాకంటూ ప్రత్యేక గుర్తింపు లేకుండా ఈ జీవితాన్ని ముగించాలనుకోవడం లేదు' ఎందుకంటే నేను ఈ రోజు ఉన్నత స్థితిలో ఉండటానికి సమాజామే కారణమని నేను భావిస్తున్నాను. నేను సామాజిక కార్యక్రమాల ద్వారా సమాజానికి తిరిగి ఇవ్వాలి అని అనుకుంటున్నాను అని అజయ్ అగర్వాల్ అన్నారు.


'కొలకలూరి మధు జ్యోతి విద్యా విభూషిణి'



నవతెలంగాణ-కల్చరల్

చిన్న వయస్సులోనే ఎందరో సాహితీ నిష్ణాతులు ఉపాధ్యక్షులుగా పని చేసిన ద్రావిడ విశ్వవిద్యాలయంకు కొలకలూరి మధు జ్యోతి ఉపాధ్యక్షురాలుగా నియామితులు కావటం ఆమె విశేష ప్రతిభకు నిదర్శనం అని ప్రముఖులు ప్రశంసించారు. ఆమె విద్యా విభూషిణి అని పేర్కొన్నారు. శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు వేదిక పై గాన సభ క్రోధి ఉగాది పురస్కారం ఆచార్య కొలకలూరి మధు జ్యోతికి ప్రదాన సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కాశీ విశ్వేశ్వరరావు, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ పాల్గొని పురస్కారం బహూకరించి మాట్లాడారు. విమర్శ వ్యాసం కథ పలు ప్రక్రియల రచనా వ్యాసంగంలో కృషి చేసిన మధు జ్యోతి ఉత్తమ ఉపన్యాసకురాలు అని వివరించారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ తమ అభినందన తెలుపుతూ... మధు జ్యోతి తండ్రి ఇనాక్ అడుగు జాడల్లో నడిచినా ఆమె కంటూ ప్రత్యేక సాహితీ వ్యక్తిత్వం కల వారని ఇందుకు వారి రచనలు ఉదాహరణ అన్నారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్థన మూర్తి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రతి ఏటా గాన సభ ప్రదానం చేస్తున్న ఉగాది పురస్కారంకు ప్రత్యేకత వుందని ప్రతిభా వంతులు ఎందరో వున్నా వారిలో వొక్కరినే ఎంపిక చేసి ఇస్తున్నామని తెలిపారు. సంఘ సేవకులు పబ్బ వైకుంఠం పాల్గొన్నారు.

నేడు వరల్డ్ లివర్ డే



- రెనోవా-ఎన్ఐజీఎల్ హాస్పిటల్స్ డైరెక్టర్ అండ్ సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు అండ్ లివర్ ట్రాన్సుప్లాంట్ సర్జన్ డాక్టర్ ఆర్‌వి.రాఘవేంద్ర రావు

నవతెలంగాణ-సిటీబ్యూరో

'లివర్ సంబంధిత వ్యాధుల గురించి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాదీ ఏప్రిల్ 19వ తేదీన "వరల్డ్ లివర్ డే"గా జరుపు కుంటున్నాం. ఈ మేరకు లివర్ వ్యాధుల తీవ్రత గురించి అందరికీ అవగాహన కల్పించే ఉద్దేశంతో "లివర్ క్యాన్సర్ పరిణామాలు.. చికిత్సా విధానాలు.. అధునాతన వైద్యం" గురించి తెలుసుకుందాం అని రెనోవా - ఎన్ఐజీఎల్ హాస్పిటల్స్‌కు చెందిన డైరెక్టర్ అండ్ సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు అండ్ లివర్ ట్రాన్సుప్లాంట్ సర్జన్ లిడాక్టర్ ఆర్‌వీ. రాఘవేంద్ర రావు వివరించారు. అవేంటో ఆయన మాట ల్లోనే.. జీర్ణ వ్యవస్థలో లివర్ ఒక ముఖ్యమైన అవయవం. జీర్ణాశయా నికి కుడివైపున ఇది అమరి ఉంటుంది. ఇది ఆహారాన్ని జీర్ణం చేయటంలో కీలకపాత్ర పోషించటంతో పాటు ప్రోటీన్ సంశ్లేషణ, మలినాల విసర్జన వంటి అనేక జీవన క్రియల్లో ఉపయోగపడుతుంది. నిరంతరాయంగా పనిచేసే క్రమంలో ఇది వ్యాధి గ్రస్తమవుతుంది. ఇందుకు అనేక కారణాల్ని గుర్తించారు. వైరల్ ఇన్‌ఫెక్షన్, మద్య పానం, కొన్ని రకాల మందుల వాడకం, క్యాన్సర్, పుట్టుకతో వచ్చే లోపాలు వంటివి ముఖ్యమైనవిగా చెప్పవచ్చు భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా అతి ప్రమాదకరం గా పరిగణించబడే క్యాన్సర్ వ్యాధి లివర్ క్యాన్సర్. ఈ క్యాన్సర్ నివారణ మరియు చికిత్సలో అనేక ఆధునిక చికిత్సలు అందుబాటు లోకి వస్తున్నాయి.

ఈ చికిత్స విధానంలో ముఖ్యమైనవి

1.లివర్ సర్జరీ (హెపటెక్టమీ)

ఈ అత్యున్నత సున్నితమైన శస్త్ర చికిత్స (హెపటెక్టమీ) ద్వారా క్యాన్సర్ ఎఫెక్ట్ అయిన లివర్ భాగాన్ని తొలగిస్తారు. క్యాన్సర్‌ని పూర్తిగా నిర్మూలించడంలో ఈ హెపటెక్టమీ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ప్రస్తుత కాలంలో ఈ ఆపరేషన్‌ని లాపరోస్కోపి, రోబోటిక్ అసిస్టెడ్ విధానాల ద్వారా కూడా చేయడానికి వీలవుతుంది. తద్వారా ఆపరేషన్ మెరుగ్గా చేయగలగడమే కాకుండా రోగికి రికవరీకి కూడా ఈ విధానాలు దోహదపడుతాయి.

2. లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్

లివర్ క్యాన్సర్ బాగా ముదిరిన దశలో ఉన్నప్పుడు లేదా క్యాన్సర్‌తో పాటు లివర్ సిర్రోసిస్ బాగా ముదిరిన దశలో ఉన్నప్పుడు లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ పద్ధతి ద్వారా చెడిపోయిన లివర్‌ని పూర్తిగా తొలగించి కొత్త లివర్ ని అమరుస్తారు. ఇందుకు ఆరోగ్యవంతమైన లివర్‌ని బ్రెయిన్ డెడ్ (కాడెవర్ లివర్ - డిడిఎల్‌టి) అయిన వ్యక్తి నుంచి లేదా కుటుంబ సభ్యుల నుంచి (లివింగ్ డోనార్ - ఎల్ డి ఎల్‌టి) ద్వారా పొందడానికి అవకాశం ఉంటుంది. అయితే ఈ విధానంలో అనేక సాధక బాధకాల్ని అధిగమించవల సిన అవసరం ఉంటుంది.

3.కీహెూల్ ఆపరేషన్స్

కొన్ని సందర్భాలలో ఈ క్లిష్టమైన హెపటెక్టమీ ఆపరేషన్స్‌ని తేలికపాటి లాపరోస్కోపి, రోబోటిక్ విధానాల ద్వారా చేయడానికి వీలవుతుంది. తద్వారా రోగి రికవరీని సుగమం చేయడమే కాకుండా ఆపరేషన్ చేసిన ప్రాంతంలో గాటు గాని మచ్చ గాని లేకుండా ఆపరేషన్ పూర్తి చేయడానికి వీలవుతుంది.

4.క్యాన్సర్ మందుల వాడకం

ఆధునిక రీసెర్చ్ ద్వారా అందుబాటులోకి వచ్చిన పరిజ్ఞానంతో లివర్ క్యాన్సర్‌ని కొన్ని మందుల వాడకం ద్వారా నిర్జీవం చేయడానికి వీలవుతుంది. ఇందులో ప్రముఖంగా టార్గెటెడ్ థెరపీ, ఇమ్యునోథెరపీల ద్వారా శరీరం రోగ నిరోధక శక్తిని వినియోగించుకుంటూ లివర్ క్యాన్సర్ తీవ్రతని, పురోగతిని అరికట్టడానికి, క్యాన్సర్ దశని తగ్గించడానికి వీలవుతుంది.

5.టీం వర్క్

లివర్ క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన రోగాల్ని సమర్థవంతంగా ఎదుర్కోవడంలో అన్ని రంగాలు కలిసి పని చేయడం చాలా ముఖ్యం. ఇందులో ప్రతి రోగిని ఆకాంలజిస్టు, హెపాటాలజిస్ట్, సర్జన్, ఇతర రంగాల నిపుణులు పరిశీలించి విశ్లేషణ చేయడం ద్వారా రోగి పరిస్థితి, క్యాన్సర్ తీవ్రత, క్యాన్సర్ దశ లాంటి అనేక విషయాలను పరిగణలోకి తీసుకుంటూ మల్టీ డిసిప్లినరీ విధానాల ద్వారా క్యాన్సర్ పై పై చేయి పొందడానికి వీలవుతుంది.

6.సవాలు

ఇంత ఆధునిక పురోగతి జరిగినప్పటికీ కూడా లివర్ క్యాన్సర్‌ని తొలి దశలోనే గుర్తించడం అనేది ఇంకా ఒక్క సవాలుగానే ఉన్నది. క్యాన్సర్‌ని కలుగజేసే హెపటైటిస్ బి, హెపటైటిస్ సీ వైరస్‌ల నియంత్రణ కూడా ఇంకా పూర్తి స్థాయిలో జరగాల్సి ఉన్నది. అయితే నిరంతరం పరిశోధ నలు కొనసాగిస్తూ ఆధునిక శస్త్ర చికిత్సలు అవలంబిస్తూ సమాజంలో లివర్ క్యాన్సర్ పైన దానికి అందుబాటులో ఉన్న చికిత్స విధానాల పైన అవగాహన కల్పిస్తూ మరింత పురోగతి పొందడానికి అవకాశం ఉంది.

7.జాగ్రత్తలు

అనేక రకాల లివర్ సమస్యలను క్రమబద్ధమైన జీవన సరళి, చక్కటి ఆహారపు అలవాట్లతో నివారించవచ్చు. మద్యపానానికి దూరంగా ఉండటం, హెపటైటిస్ వ్యాక్సిన్ తీసుకోవటం ద్వారా లివర్ వ్యాధులను నివారించుకోవచ్చు.

ఉచిత హీట్ స్ట్రోక్ క్లినిక్ ప్రారంభం



- బేగంపేట మెడికవర్ హాస్పిటల్‌లో ఏర్పాటు

నవతెలంగాణ-సిటీబ్యూరో

హీట్ స్ట్రోక్ బారిన పడిన వారు అలసట, తలనొప్పి, తల తిరగడం, వికారం వంటివి సర్వసాధారణం. హీట్‌స్ట్రోక్ రాకముందే తరచుగా చెమటలు పట్టడం వంటివి ఉంటాయి. అలాగే నడవడంలో ఇబ్బంది, మూర్ఛలు లేదా స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కూడా ఉండవచ్చు. వడదెబ్బ రాగానే అత్యవసరంగా వైద్యం అందించకపోతే ప్రాణాలకే ముప్పు ఉండే అవకాశం ఉంటుంది. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్, బేగంపేట నందు న్యూరో కన్సల్టేషన్ ఉచితం, ఇతర బ్లడ్, ఇతర ఇన్వెస్టిగేషన్స్‌పై 50 శాతం తగ్గింపు. ఈ అవకాశం నేటి నుంచి మే 31వ తేదీ వరకు మాత్రమే ఉంటుంది. ఈ సందర్భంగా న్యూరాలజిస్ట్ డాక్టర్ నవ్య గోపాల్ మాట్లాడుతూ ఎండలు రోజు రోజుకూ పెరుగుతున్నాయనీ, అధిక ఉష్ణోగ్రతలు శరీర ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపించే అవకాశాలు ఉన్నాయన్నారు. హీట్ స్ట్రోక్.. దీనినే వడదెబ్బ కూడా అంటారనీ, మీ శరీర ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకంటే ఎక్కువ పెరిగినప్పుడు ఈ అత్యంత తీవ్రమైన వేడి, వడదెబ్బ సంభవించవచ్చు అని తెలిపారు. వేసవి నెలల్లో ఈ పరిస్థితి సర్వసాధారణం అనీ, ఇతర సీజన్లతో పోల్చుకుంటే ఆరోగ్య పరంగా వేసవిలో మరిన్ని జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని అంటున్నారు. జనరల్ ఫిజిషియన్ డాక్టర్ రాజేష్ ఉక్కాల మాట్లాడుతూ ఈ కాలంలో ఆయిల్ ఫుడ్స్‌కి దూరంగా ఉండాలన్నారు. వంటల్లో కూడా నూనె వాడకం తగ్గించా లన్నారు. ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. మసాలా కూరలు తగ్గించాలన్నారు. ఉదయం పూట అల్పా హారంగా నూనెతో చేసిన వంటలు తీసుకోకపోవడం ఎంతో ఉత్తమం అన్నారు. కాఫీ, టీలకు దూరంగా ఉండా లన్నారు. కర్బుజా, పుచ్చకాయలు, ఈత కాయలు, తాటి ముంజులు వంటి సీజనల్ పండ్లను తీసుకోవాలన్నారు. కూల్ డ్రింకులకు బదులుగా కొబ్బరి నీరు తాగాలన్నారు. మజ్జిగ అన్నంలో మామిడి పండ్లను కలిపి తినడం వల్ల విటమిన్ ఏ, డి శరీరానికి అధిక మోతాదులో అందుతా యన్నారు. పలచని మజ్జిగలో నిమ్మ రసం, ఉప్పు కలిపి పిల్లలు, పెద్దలు అందరు తాగితే ఆరోగ్యానికి చాలా మంచిదన్నారు. ఆహారంలో తగినంత ఉప్పు, నీరు, పోషక విలువలు ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. రోజుకు కనీసం నాలుగు లీటర్ల మంచినీరు తప్పక తీసుకోవా లన్నారు. ఇంట్లో వాతావరణం చల్లగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా పసి పిల్లలపై ఎండ ప్రభా వం పడకుండా చూసుకోవాలన్నారు. ఎండలో ప్రయాణిం చే వారు గొడుగు, హెల్మెట్, గ్లౌజ్‌లు వాడాలన్నారు. ఎండ లో బయటికి వెళ్లే సమయంలో కండ్లద్దాలు సన్‌స్క్రీన్ లోషన్లు వాడాలన్నారు. సాధ్యమైనంత వరకు ఎండ సమ యంలో బైటికి వెళ్లకపోవడమే మంచిదన్నారు. బయటకి వెళ్ళాలంటే సరైన సమయాలు ఎంచుకోవాలన్నారు.

విస్తరణ బాటలో పొల్మోర్ స్టీల్

నవతెలంగాణ-సిటీబ్యూరో

పొల్మోర్ స్టీల్ ప్రయివేటు లిమిటెడ్ ఫ్యాక్టరీ అనేది రైల్వే కంపెనీలకు కీలకమైన విడిభాగాలు తయారు చేసి ఇచ్చే సంస్థ.. తెలంగాణలో భారీగా విస్తరించి, తద్వారా ఈ ప్రాంతంలో మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించేందుకు సిద్ధమవుతోంది. మెదక్ జిల్లాలోని కాళ్లకల్, ముప్పిరెడ్డిపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలోని ఆటోమోటివ్ పార్కులో ఉన్న ఈ సంస్థ.. వద్ధి బాటలో కొనసాగుతోంది. భారతదేశంలో పోలండ్ రాయబారి, ఛార్జ్ డి ఎఫైర్స్ డాక్టర్ సెబాస్టియన్ డొమ్‌జల్స్కి ఈ ప్లాంటును గురువారం సందర్శించారు. ఆయనతో పాటు పోలండ్ కాన్సుల్ జనరల్ డాక్టర్ అలెక్సాండర్ దండా, పోలండ్ రాయబార కార్యాలయంలో ఆర్థిక వ్యవహారాల కౌన్సెలర్ పావెల్ మొక్రజైకి, పొల్మోర్ స్టీల్ మేనేజింగ్ డైరెక్టర్ కేవీఆర్ సుబ్బారావు కూడా ఉన్నారు. ఈ బృందం ఇప్పుడున్న ప్లాంటుతో పాటు నిర్మా ణంలో ఉన్న రెండోప్లాంటునూ సందర్శించింది. పొల్మోర్ స్టీల్ ప్రయివేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కేవీఆర్ సుబ్బారావు మాట్లాడుతూ "భారతదేశంలో పలు యూరోపి యన్ కంపెనీలు ఉన్నాయి. అదే బాటలో పొల్మోర్ స్టీల్ మరింతగా విస్తరించనుందని గర్వంగా చెబు తున్నాం. మరో మూడు ఎకరాల భూమి తీసుకుని 2.5 మిలియన్ యూరోల పెట్టుబడి కూడా సంపాదించి, అద నంగా మరో వందమందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాం. పోలండ్‌లో ని మాత సంస్థలో కూడా 30 మంది పొల్మోర్ స్టీల్ ఉద్యోగులు ఇక్కడి నుంచి వెళ్లి పని చేస్తున్నారు. దీనివల్ల మనవాళ్లు యూరప్ వెళ్లి అక్కడ నైపుణ్యాలు నేర్చుకోవ డంతో పాటు యూరోపియన్ ప్రమాణాలతో ఉత్పత్తులు తయారుచేయడానికి వీలవుతోంది" అని చెప్పారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | ఏప్రిల్ 19, 2024 | www.navatelangana.com

స్వప్న భువకర్‌కు ఓయూ నుంచి డాక్టరేట్



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్వప్న భువకర్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. 2018 లో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఓరియంటల్ తెలుగు విభాగం నుండి డా.జ్యోత్స్న ప్రభ పర్యవేక్షణలో 'మాదిరెడ్డి సులోచన నవలలు తెలంగాణ సామాజిక జీవన చిత్రణ' అనే అంశం పై స్వప్న భువకర్ పిహెచ్.డిలో చేరారు. ఇటీవలే పిహెచ్.డి పూర్తి చేశారు. స్వప్న భువకర్ ప్రస్తుతం మల్కాజిగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. వీరు పాఠశాల విద్య భారత అభ్యుదయ హైస్కూల్ జియాగూడ నుంచి, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పీజీ పూర్తి చేశారు. స్వప్న భువకర్ పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పత్రసమర్పణ చేశారు. 'రెడ్ స్ట్రింగ్' అనే కవితాసంపుటిని కూడా రాశారు. వీరికి డాక్టరేట్ వచ్చిన సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు.

అమెరికా ఈసీఎస్ సమావేశానికి ప్రొ.బి.రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

అమెరికా ఎలాక్ట్రో కెమికల్ సొసైటీ వారు నిర్వహించే 245 వ, ఈసీఎస్ సమావేశానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం సైన్స్ కళశాల ఫిజిక్స్ విభాగం (భౌతిక శాస్త్రం) అసోసియేట్ ప్రొపెసర్ బుర్రెడ్డి రవీందర్ రెడ్డికి ఆహ్వానం పంపారు. మే 26 నుండి 30 వరకు అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్ నగరంలో జరగనున్న ఈసీఎస్ సమావేశంలో ప్రొ.రవీందర్ రెడ్డి సూపర్ కేఫాసిటర్స్ అనే తన పరిశోధన పత్రాన్ని ఓరల్ ప్రజంటేషన్‌ను 20 నిమిషాల పాటు తన పరిశోధన అంశం లో ఉన్న ప్రధాన ఉద్దేశాన్ని వివరించనున్నారు. నూతనంగా దేశవ్యాప్తంగా వస్తున్న ఎలక్ట్రికల్ వాహనాల్లో ఉపయోగించే బ్యాటరీ, సూపర్ కేఫాసిటర్స్ శక్తిని మరింత పెంచడమే తన పరిశోధన పత్రములో ఉన్న ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రొ.రవీందర్ రెడ్డి 33 పబ్లికేషన్స్ కలిగి ఉన్నారు. పలువురు విద్యార్థులచే పీహెచ్డీ చేస్తున్నారు. ఒకరు పీహెచ్డీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రొపెసర్స్ ,ఉద్యోగులు, విద్యార్థులు రవీందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.



అందంగా ఉండే ప్రతి ఒక్కరూ సెలబ్రిటియే

- నటి అనన్య నాగళ్ల

నవతెలంగాణ-బంజారాహిల్స్

అందంగా ఉండే ప్రతి ఒక్కరూ సెలబ్రిటియే అనినటి అనన్య నాగళ్ల అన్నారు. బంజారాహిల్స్ రోడ్ నెం 12లో రాయచందని క్యాపిటల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ గ్రో హెయిర్ అండ్ గ్లో స్కిన్ 6వ క్లినిక్‌ను టాలీవుడ్ నటి అనన్య నాగళ్ల, గ్రో హెయిర్ ఫౌండర్ శరణ్ వెల్‌లతో కలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి, అలవాట్లకు ప్రతి ఒక్కరిలో జుట్టు రాలడం సమస్య పెరిగిపోయిందన్నారు. చెన్నై ఆధారిత సంస్థ గ్రో హెయిర్ అత్యాధునిక చికిత్సలు ఇక్కడ అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. అందం మరింత ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తుందని, అత్యాధునిక, సాంకేతిక పరమైన సౌకర్యాలతో కూడిన స్కిన్, హెయిర్, చికిత్స లు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే విధంగా కృషి చేశారని తెలిపారు.దేశ వ్యాప్తంగా 38 క్లినిక్ లు కలిగి ఉన్న తాము 2024 డిసెంబర్ నాటికి వంద క్లీనిక్‌లను ఏర్పాటు చేయనున్నామని వివరించారు. ఫ్రాంచైజీ భాగస్వామి భార్గవి గంజి మాట్లాడుతూ... అత్యాధునికి, సాంకేతిక చికిత్సల ద్వారా హెయిర్ గ్రోత్ , ఎఫ్‌యూఈ హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్, పీఆర్‌పీ ప్రో ఫ్లస్ , లేజర్ హెయిర్ థెరపీ, గ్రోహైర్ కాస్మెటిక్ సిస్టమ్ వంటి క్లినికల్, నాన్-క్లినికల్ చికిత్సలతో జుట్టు తిరిగి పెరగడం కోసం యూఎస్-ఎఫ్‌డీఏ ఆమోదించిన అధునాతన సేవలను అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా వారం రోజుల పాటు స్కిన్ అండ్ హెయిర్ సమస్యలపై ఉచిత కన్సల్టేషన్ ఇస్తున్నామని, 9787556789 ను సంప్రదించవచ్చని వారు తెలిపారు.

రామాయణం హిందీ పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-బంజారా హిల్స్

వాల్మీకి రచించిన రామాయణాన్ని సంస్కృతం నుంచి ఇంగ్లీషులో అమీ గణాత్రా జీ తిరిగి రాయడం దానిని ప్రజానీకానికి సులువుగా అర్థమయ్యే, భారతదేశంలో ఎక్కువగా మాట్లాడుకునే హిందీ భాషలో అనువాదం చేసే భాగ్యం తమకు దక్కిందనిప్రగ్యా బంక, అనంత్ కైతాన్ దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో రామాయణం హిందీ అనువాద పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాము డు అందరివాడు అని, విశ్వ మానవాళి క్షేమం కోరిన మహాపురుషుడు అని అన్నారు. రాముడు లాంటి మహానుభావుడు నా భూతో నా భవిష్యత్తు అంటూ కీర్తించారు.



నామినేషన్‌లో పాల్గొన్న కక్కిరేణి హరీష్

నవతెలంగాణ-ఓయూ

బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ నామినేషన్ కార్యక్రమానికి బీజేపీ హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్ ఆధ్వర్యంలో భారీ కారు ర్యాలీతో బయలుదేరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కక్కిరేణి హరీష్ మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంటులో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.



ఆర్వో ఆఫీస్‌ను సందర్శించిన ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్

- స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం-09 హైదరాబాద్ కలెక్టరేట్‌లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ ఎస్.సెంథిల్ కుమారన్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన సువిధ, ఎంసీసీ, అసిస్టెంట్ ఎక్స్‌పెండిచర్ అధికారి కార్యాలయం, వీఎస్‌టీ సెంటర్లలలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన టెక్నోస్మానియా

- ఇలాంటివి విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు పెంపొందించి, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయి
- ఓయూ వీసీ, ప్రిన్సిపాల్ ప్రొ. డి. రవీందర్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీలో ఈ నెల 18, 19, 20 తేదీల్లో నిర్వహిస్తున్న మూడు రోజుల జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ టెక్నోస్మానియా - 2024 ను గురువారం టెక్నాలజీ కళాశాల ఆడిటోరియంలో ఓయూ వీసీ ప్రొ.డి. రవీందర్ ,కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. చింత సాయిలు, కన్వీనర్ ప్రొ. ఎస్.శ్రీను నాయక్ , వైస్ ప్రిన్సిపాల్ ప్రొ. వి.రమేష్ కుమార్, స్టూడెంట్ కోఆర్డినేటర్ ఆర్.శ్యామ్ సుందర్ తో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన ఓయూ వీసీ ప్రొ. రవీందర్ మాట్లాడుతూ. టెక్నో స్మానియ నిర్వహణకు కృషి చేసిన అందరినీ అభినందించారు. 21 ఎజెండాతో ఓయూను అభివృద్ధి చేసిన విధానాన్ని వివరించారు. ఈ నెల టెక్నోస్మానియ మాదిరిగానే ఓయూ తక్ష్ ను ఈ నెల 24న ఉదయం వాకింగ్ ను,25 న ఓపెన్ డే ను, పూర్వ విద్యార్థుల సమ్మేళనం ను, 26న ఓయూ ఆవిర్భావ దినోత్సవంను నిర్వహిస్తాం అన్నారు. టెక్నోస్మానియా కూడా ఓయూ జెండా ను రెప రెపలాడిస్తుందన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల అంతర్గత శక్తిని వెలికి తీయడం తో పాటు వారి లోని నాయకత్వ లక్షణాలు పెంపొందే లా చేస్తుంది అన్నారు. ఇటీవలే 100 ఏండ్ల ఓయూ పైలాన్ ను, ఆర్ట్స్ కళాశాలకు కేంద్ర ప్రభుత్వం సహకారం తో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చేశామన్నారు. ఓయూలో బాలికల అడ్మిషన్ శాతం పెరిగినందున అదనపు హాస్టల్‌లు ఏర్పాటు చేస్తున్నా మన్నారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. సాయిలు మాట్లాడుతూ. విద్యార్థులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. టెక్నోస్మానీయా అనేది విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాలను వెలికి తీసే కార్యక్రమం అన్నారు. కన్వీనర్ ప్రొ. ఎస్. శ్రీను నాయక్ మాట్లాడుతూ టెక్నోస్మానియ 2024లో డిపార్ట్మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో కేటాలసిస్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఫుడ్ సినిర్జిసం, డిపార్ట్మెంట్ ఆఫ్ టెక్స్టైల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో టెక్స్ క్రోమ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో టెక్నో ఫార్మా, హొటల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో టెక్నో హాస్పిటాలిటీ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, పారిశ్రామిక వేత్తలు తమ తమ విభాగాలలో పరిశోధన పత్రాలు సమర్పిస్తారని చెప్పారు. అంతరంగ్‌లో భాగంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమములో పాల్గొని దీనిని విజయవంతం చేయాలని కోరారు. వైస్ ప్రిన్సిపాల్ ప్రొ. వి. రమేష్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యార్థుల చేత, విద్యార్థుల కోసం నిర్వహించే అతిపెద్ద కార్యక్రమం అన్నారు. అనంతరం డిపార్ట్మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో కేటాలసిస్-2024 ను నిర్వహించారు. తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ రామప్ప సిద్ది చాంపియనింగ్ హెూలిస్టిక్ ఇంజినీరింగ్ మెథడ్స్ ఫర్ వాటర్, ఎనర్జీ, పొల్యూషన్ రిమెడియేషన్ అనే అంశం పై ప్రసంగించారు.తరువాత వివిధ విభా గాల ఆధ్వర్యంలో సమాంతరంగా ఒకే సారి పేపర్ ప్రెజెంటేషన్స్, పోస్టర్ ప్రెజెంటేషన్స్ నిర్వహించారు.

అలరించిన నృత్యాలు

టెక్నోస్మానియాలో భాగంగా సాయంత్రం విద్యార్థులు డ్యాన్సులు, పాటలు, స్కిట్స్, కవిత్వం తో హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలో ప్రొ. వి.వి.బసవరావు,ఆచార్య బి. రాజం , ఫ్యాకల్టీ కో ఆర్డినేటర్స్ డా. ఎ. పరశురామ్,డా. బి. పరమేశ్వర్లు, డా. సాదం ఐలయ్య, డా. వి. భాస్కర్, డా. కె. శ్రీనివాసులు, డా. ఎస్. అనిత,స్టూడెంట్ కో ఆర్డినేటర్ లు శ్యామ్ సుందర్, మాధవి, ఆకాష్, పి. అఖిల, ముకేష్, జె. సాహిత్య, ఎం. సూరి దుర్గ, ఎం. అరవింద్ తోపాటూగా కళాశాల అధ్యాపకులు ,విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



బీఫాంలు అందుకున్న పద్మారావు, నివేదిత

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ భవన్‌లో సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ కు బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ బీ ఫారం అందజేశారు. సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాన్ని ఈ సారి బీఆర్‌ఎస్ కైవసం చేసుకోనుందని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ : బీఆర్‌ఎస్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్నకు గురువారం తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ సీఎం కేసీఆర్ బీఫాంను అందజేశారు. కంటోన్మెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత విజయఢంకా మోగించాలని ఈ సందర్భంగా కేసీఆర్ ఆశీర్వదించారు. ఎన్నికల ప్రచారాన్ని ఉదతంగా నిర్వహించి, ప్రజలందరి మన్నన లు పొందా లని సూచించారు. సర్వేలు, దివంగత ఎమ్మెల్యేలు సాయన్న, లాస్యనందిత అందించిన సేవలు, ప్రజల అభిప్రాయం ప్రకారం చూస్తే కంటోన్మెంట్‌లో గులాబీజెండా ఎగరడం ఖాయమని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు కంటోన్మెంట్ నివేదిత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



'సికింద్రాబాద్'లో సమస్యల పరిష్కారానికి కృషి

- కాంగ్రెస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్
- సికింద్రాబాద్ పార్లమెంట్ గెలిపించి రాహుల్ గాంధీకి బహుమతిగా అందజేస్తాం : కోట నీలిమ



నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. బేగంపేట్ లోని పైగా ప్యాలెస్‌లో సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కమిటీ విస్తృత సమావేశం గురువారం నిర్వహించారు. కాంగ్రెస్ సనత్ నగర్ ఇంచార్జ్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దానం నాగేందర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి బీజేపీలో కలుస్తారనే విష ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ రాష్ట్రంలో అమలు చేస్తున్న గ్యారెంటీలతో ప్రభుత్వానికి మంచి గుర్తింపు వచ్చిందన్నారు. కాంగ్రెస్ సనత్ నగర్ ఇన్‌చార్జ్ డాక్టర్ కోటా నీలిమ మాట్లాడుతూ సనత్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు కచ్చితంగా మెజార్టీ వచ్చేలా చేస్తామని ప్రకటించారు. మహిళా శక్తి కాంగ్రెస్ వెంటే ఉందని తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో సికింద్రాబాద్ పార్లమెంటు గెలిచి రాహుల్ గాంధీకి బహుమతిగా ఇస్తామని తెలిపారు. రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రతి బూత్‌లో మెజార్టీ వచ్చే విధంగా బూత్ కమిటీలు పనిచేయాలని పిలుపునిచ్చారు అప్పుడే గెలుపు సాధ్యమవుతుందని సూచించారు. ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ బూత్ కమిటీ పార్టీకి అమ్మ వంటిదన్నారు. బూత్ కమిటీలోని కార్యకర్తలే పార్టీకి నిజమైన కార్యకర్తలని తెలిపారు. ప్రతి బూత్‌లో పార్టీ ను మరింత బలోపేతం చేయవలసిన బాధ్యత బూత్ కమిటీలపై ఉందని సూచించారు. విజయ రెడ్డి మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంటులో ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మరో 20 రోజులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేస్తే ప్రజల జీవితాలు మారుతాయని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రోహిత్, నాగేందర్ రాజ్, డాక్టర్ రవీందర్ గౌడ్, ఏ బ్లాక్ అధ్యక్షుడు త్రికాల మనోజ్ కుమార్, ఎస్సీ బ్లాక్ అధ్యక్షుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యులు సంస్కృత భాషను అభ్యసించాలి

- ఆయుర్వేదం-పంచగవ్యచికిత్సావిధానం పై సంస్కృత అకాడమీలో ఒక్కరోజు కార్యశాలలో వక్తలు



నవతెలంగాణ-ఓయూ

ఆయుర్వేదవైద్యలందరూ సంస్కృత భాషను తప్పని సరిగా అభ్యసించాలని వక్తలు అభిప్రాయపడ్డారు. ఆయుర్వేదం-పంచగవ్యచికిత్సావిధానం పై సంస్కృత అకాడమీలో గురువారం ఒకరోజు కార్యశాల నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన అకాడమీ డైరెక్టర్ ఆచార్య నీలకంఠం మాట్లాడుతూ ఆయుర్వేద చికిత్సా విధానమంతా వేల సంవత్సరాల క్రితమే సంస్కృతభాషలో రచించారని, ఆ శాస్త్రాన్ని ఆంగ్లేయులు వారి భాషలోకి అనువదింపజేసుకొని, అభ్యసించి, వైద్యశాస్త్ర మంతా ముందుగా మేం కనుగొన్నదేనని ప్రచారం చేసుకుం టున్నారని తెలిపారు. కేంద్ర-రాష్ట్రప్రభుత్వాలు భారతీయ చికిత్సా విధానాన్ని, సంస్కృత భాష అధ్యయనాన్ని ప్రోత్సహించాలన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాకా సుధాకర్ రావు మాట్లాడుతూ సర్వశాస్త్రాలకు మూలం సంస్కృతమని సంస్కృత ప్రభావం లేని భారతీయ భాష లేదన్నారు. ఆయుర్వేదం, వృక్షశాస్త్రం, భూగర్భజలశాస్త్రం మొదలగువాటి గురించి వివరించి, వీటిలో ఆధిపత్యం సంపాదించాలంటే సంస్కృతం నేర్చుకోవాలని సూచించారు. పంచగవ్యచికిత్సా విధానానికి సంబంధించిన సుప్రసిద్ధవైద్యులు డాక్టర్ మురళీధర రావు , డాక్టర్ సుదర్శన్ సింగ్ , డాక్టర్ సురేఖ , రాష్ట్రపతి పురస్కార గ్రహీత డాక్టర్ పద్మ ఈ కార్యశాలలో ప్రసంగించారు. ఆయుర్వేదం ముఖ్యంగా పంచగవ్య చికిత్సా విధానం ఎంత సులభమైనదో, ఎంత ఆరోగ్యప్రదమైనదో వివరించారు. పంచగవ్యవిధానంపై అనేక సందేహాలకు సమాధానం చెబుతూ, దీని ప్రచారానికి అందరూ నడుంకట్టాలని, వ్యాధిరహిత భారతదేశాన్ని తయారు చేద్దామని ప్రార్థించారు. సుమారు వందమందికి పైగా పాల్గొని సంప్రదాయ వైద్యవిధానం పట్ల వారి అభిరుచిని ప్రకటించారు. రెండు సంవత్సరాలుగా సంస్కృతం ద్వారా ఆయుర్వేదం క్లాసులు నిర్వహిస్తున్న డాక్టర్ జోషి సంతోష్ కుమార్ ఈ కార్యశాల ఆవశ్యకతను వివరించారు. ఢిల్లీలోని కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగలిగామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ వరలక్ష్మి, సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

ఓయూలో ఏబీవీపీ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఏబీవీపీ దిష్టిబొమ్మను ఓయూ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవి నాయక్ మాట్లాడుతూ బుధవారం అర్ధరాత్రి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ మతోన్మాద గుండాలు భౌతిక దాడికి పాల్పడడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో గత రెండు రోజుల నుండి క్యాంపస్ లో భయంకరమైన వాతావరణాన్ని, సంస్కృతిని సృష్టిస్తున్నటువంటి ఏబీవీపీ మతోన్మాద సంఘాన్ని బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. నిరంతరం విద్యార్థి సమస్యల మీద పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులను ఏబీవీపీ మూకలు కర్రలు,కత్తులతో భౌతికంగా దాడి చేశారన్నారు. క్యాంపస్ లో 6000 మంది విద్యార్థులు చదువుకుంటు న్నారని.. ఏబీవీపీ చేస్తున్న టువంటి అరాచకాలకు అక్కడ చదువుకుంటున్నటువంటి విద్యార్థులకు రక్షణ కరువైందన్నారు. అకాడమిక్ వాతావర ణాన్ని ఏబీవీపీ సంఘం దెబ్బతీస్తున్నదని చెప్పారు. విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఏబీవీపీకిఎస్ఎఫ్ఐ చావు దెబ్బ కొట్టిన కూడా బుద్ధి రావడం లేదని, నిందితులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని వారిని క్యాంపస్ నుండి రెస్ట్ గెట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు శ్రీకాంత్, మనుస్సార్,కృష్ణ నాయకులు పవన్ కళ్యాణ్ రాజ్ కుమార్ తనుష్ రామకృష్ణ శ్రీనాథ్ పాల్గొన్నారు.

డాక్టర్ సింగం శ్రీనివాస్‌కు సన్మానం



నవతెలంగాణ-బంజారా హిల్స్

సేవా కార్యక్రమాలలోనే నిజమైన సంతృప్తి లభిస్తుందని మాజీమంత్రి, సినీ నటుడు బాబు మోహన్ అన్నారు. మెదక్ జిల్లాకు చెందిన డాక్టర్ సింగం శ్రీనివాస్ సామాజిక సేవే లక్ష్యంగా పనిచేస్తూ 1000 పైగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినందుకు గాను సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌బీఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాబు మోహన్, సుధా జైన్, డాక్టర్ మాణిక్ కొరియోగ్రాఫర్ నిక్సన్, డాక్టర్ పద్మిని లు హాజరై శ్రీనివాసులు సన్మానించారు. వారు మాట్లాడుతూ ఎంత సంపాదించినా రాని సంతృప్తి కేవలం పేదలకు చేసే సేవల ద్వారా వస్తుందన్నారు. మెదక్ జిల్లాలోని కుగ్రామం రాయల్ పల్లి కి చెందిన శ్రీనివాస్ డయాగ్నస్టిక్ సంస్థ ఏర్పాటు చేసి వేలాది మందికి సహాయం చేయడం గొప్ప విషయం అన్నారు. వందలాది మంది వైద్యుల సహాయంతో పలు రాష్ట్రాలలో వైద్య శిబిరాలు నిర్వహించి ఎంతో మందిని ఆదుకున్నారన్నారు. వైద్య శిబిరాలతోనే చేతులు దులుపుకోకుండా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు సైతం నిర్వహించడం మనసున్న మనుషులకే సాధ్యమని అన్నారు. ఆర్.బి.ఎల్ ప్రతినిధులు ఇమ్రోజ్, వెంకట్రామన్ కృష్ణమూర్తి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం







నవతెలంగాణ-బేగంపేట్/కంటోన్మెంట్

కంటోన్మెంట్ ఉప ఎన్నిక నేపథ్యంలో నియోజకవర్గంలో ప్రచారం ఊపందుకుంటోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ గురువారం కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధి 150 డివిజన్ రెజిమెంటల్ బజార్‌లోని మదర్ థెరిస్సా విగ్రహం నుండి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పరికి బస్తీ, ముత్యాలమ్మ టెంపుల్, స్వీపర్ బస్తిలో పర్యటించి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను వివరించారు. మే 13న జరిగే కంటోన్మెంట్ బై ఎలక్షన్, మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు శ్రీ గణేష్‌తో పాటు మల్కాజిగిరి పార్లమెంటరీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలు నాయకులు కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు డి బి దేవేందర్ అల్లాడి గౌరీ శంకర్, బంగారు సదానంద్ బద్రీనాథ్ యేసు రత్నం, రేజిమెంటల్ బజార్‌కు. చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ అసెంబ్లీ, మల్కాజిగిరి పార్లమెంట్‌లను కాంగ్రెస్ అధిక మెజార్టీతో కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రారంభమైన నివేదిత ప్రచారం

కంటోన్మెంట్ : బీఆర్‌ఎస్ కంటోన్మెంట్ అభ్యర్థి నివేదిత ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. గురువారం సాయంత్రం నుంచి ఆమె పాదయాత్ర చేశారు. రసూల్‌పూర అన్న నగర్ లో భారీ ఎత్తున ప్రచారం. నిర్వహించారు. ఇన్చార్జి శ్రీధర్ రెడ్డి , మాజీ చైర్మన్ శ్రీనివాస్, మాజీ డైరెక్టర్ దేవులపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొని అన్న నగర్ లో గల్లి గల్లి లో పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటి ప్రచారం చేశారు. ఓటర్లను కలిసి మద్దతును అభ్యర్థించారు.

ఆరోగ్యకరమైన అలవాట్లతో కాలేయాన్ని కాపాడుకోండి

- యశోద వైద్య నిపుణులు డాక్టర్. ధర్మేష్ కపూర్

నేడు ప్రపంచ కాలేయ దినోత్సవం



నవతెలంగాణ-బేగంపేట్

కాలేయ వ్యాధులు మానవులలో సంభవించే మరణాలకు 14వ సాధారణ కారణమని.. అత్యంత కీలకమైన ఈ అవయవ ప్రాధాన్యతను తెలియజెప్ప టానికి ఏప్రిల్ 19ని ప్రపంచ కాలేయ దినంగా ప్రకటించడం జరిగిందని. సీనియర్ హెపటా లజిస్ట్ అండ్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ స్పెషలిస్ట్, యశోద హాస్పిటల్స్ డాక్టర్. ధర్మేష్ కపూర్ అన్నారు. గురువా రం సికింద్రాబాద్‌లోని యశోధ ఆస్పత్రిలో ఆయన మాట్లాడుతూ 'ప్రతీ సంవత్సరం ప్రపవంచ వ్యాప్తంగా అన్ని దేశాలు పాటిస్తున్న ఈ వరల్డ్ లివర్ డే లక్ష్యం వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యం కాపాడుకోవటానికి కాలేయాన్ని పరిరక్షించుకోవడం, దానిని దెబ్బదీసే వ్యాధులను గూర్చి ప్రజలకు అవగాహన కలిగించడం. కాలేయం మన జీర్ణవ్యవస్థకు అనుబంధంగా ఉన్న అతి పెద్ద గ్రంధి. ఇది 500 పైగా ప్రాణాధార విధులను నిర్వర్తిస్తుంది. మనం తినే, తాగే, వేసుకునే మందులు కూడా చివరకు కాలేయం గుండా ప్రయాణించాల్సిందే. జీర్ణమయిన ఆహార పదార్థాలు, కరిగి కలిసిపోయిన మందులతో కూడిన రక్తన్ని జాగ్రత్తగా వడబోసే కాలేయం దానిలో ప్రమాదకర రసాయనాలను తొలగించి వేస్తుంది. ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది. రక్తంలో చక్కెర శాతాన్ని క్రమబద్ధం చేస్తుంది. కొలస్ట్రాల్ శాతాన్ని అదుపు చేస్తుంది. జీర్ణక్రి యకు తోడ్పడే పైత్యరసం(బైల్)ను విడుదలచేస్తుంది. ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా కాలేయం వ్యాధులకు గురై దెబ్బదింటుంది. కొద్దిపాటి జాగ్రత్తలు పాటించటం, ఆరోగ్యకరమైన అలవాట్లను అనుసరించటం ద్వారా కాలేయాన్ని కాపాడుకుని సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని వైద్యనిపుణులు చెబుతున్నారు.

అన్నిరకాల ధాన్యాలు, కాయగూరలు, పళ్ళు, పాల ఉత్పత్తులతో కూడిన ఆరోగ్యకరమైన, సమతుల ఆహారాన్ని తీసుకొండి. క్రమం తప్పకుండా వారంలో 5 రోజుల పాటు రోజుకు 30నిమిషాల పాటు వ్యాయామం చేయండి. మద్యం-ధూమ పానానికి దూరంగా ఉండండి. ఏవైనా మందులు వేసుకొనే ముందు డాక్టరును సంప్రదించండి. ఔషధాలను అధిక మొత్తంలో వాడటం, వేర్వేరు మందులను వాడేటపుడు కలయికలో పొరపాటు కాలేయాన్ని తీవ్రంగా దెబ్బదీస్తాయి. కొన్ని సార్లు ప్రాణాంతకం కూడా కావచ్చు. వైరసుల వల్ల వచ్చే హెపటైటిస్ వ్యాధి సోకకుండా ఉండేందుకు వాక్సినేషన్ చేయించుకొండి. ఏరకమైన లక్షణాలు కనిపించకుండానే ఈ వ్యాధి సోకి కాలేయానికి నష్టం కలిగించగలదు. హెపటైటిస్ ఎ., బి. వైరసులకు వాక్సిన్లు అందుబాటులోకి వచ్చాయి. మద్యం, ధూమపానం వంటి అలవాట్లు ఉన్న పక్షంలో తప్పని సరిగా ప్రతీ ఏడాది కాలేయానికి సంబంధించిన పరీక్షలు చేయించుకొండి. వాటి ఆధారంగా డాక్టర్లు సూచించిన జాగ్రత్తలు తీసుకోవటం చాలా అవసరం" అని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
శుక్రవారం | ఏప్రిల్ 19, 2024 | www.navatelangana.com

విద్యార్థిని ఆత్మహత్య

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మనస్థాపంతో బీ.టెక్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కొరిమిల్ల శ్రీదేవి కుమార్తె కొరిమిల్ల వైష్ణవి(20) తో కలిసి ఆల్విన్ కాలనీ పైప్ లైన్ సమీపంలో గల గొట్టిముక్కల ప్రేమ్ సరోవర్ అపార్ట్ మెంట్‌లో నివాసముంటున్నారు. శ్రీదేవి భర్త కురిమిల్ల సూర్యరావు 4 ఏండ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. వైష్ణవి దుండిగల్ లోని ప్రయివేటు కళాశాలలో బీ.టెక్ చదువుతుంది.తండ్రిపై అతిగా ప్రేమతో చనువుగా ఉండేదని నాన్న లేకపోవడంతో ఎంతో బాధ అవుతుందని తనతో ఎన్నోసార్లు చెబుతుండేదని తల్లి బోరున విలపిస్తూ చెప్పింది. దీంతోపాటు కొంత కాలంగా తలనొప్పితో కూడా బాధపడుతూ ఉండడంతో ఏకాంతంగా ఉంటుండేదని తల్లి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం తల్లి వాకింగ్‌కు బయటికి వెళ్ళింది.తిరిగి వచ్చి చూసేసరికి తలుపులు తెంవక పోవడంతో ఇరుగు పొరుగువారి సహాయంతో తలుపులు తెరిపించారు. వైష్ణవి చీరతో ఫ్యాన్ కు ఉరేసుకొని కనిపించింది. నాన్న లేనిది ఉండలేకపోతున్నానని వైష్ణవి సూసైడ్ లెటర్ రాసి పెట్టింది. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో బీ.టెక్ విద్యార్థి మృతి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి చెందిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... గాజుల రామారం సమీపంలోని మహదేవపురం,షిరిడి హిల్స్ లోగల అన్నపూర్ణ రెసిడెన్సి లో ఏశబోయిన రాములు భార్య,ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడి తో కలిసి నివాసం ఉంటున్నారు.కుమారుడు ఏషబోయిన లక్ష్మణ్(19) లేపాక్షి కళాశాలలో బీ.టెక్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. గురువారం ఉదయం బైక్ పై టీ.ఎస్ 08 కే.బి 8277 ఇంటి నుంచి మల్లారెడ్డి నగర్ లో గల టిఫిన్ సెంటర్ కు వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. మల్లారెడ్డి నగర్ లోని వైశాలి టింబర్ డిపో సమీపం వద్ద వేగంగా వస్తున్న మార్క్ పోలో బస్సు టి.యస్.08 యు.యం.0524 బైకును వేగంగా ఢీకొట్టడంతో లక్ష్మణ్ కింద పడగా బస్సు చక్రాలు తలపై నుండి వెళ్లడంతో బలమైన గాయాలై రక్త మడుగులో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.అజాగ్రత్తగా నడిపి విద్యార్థి మృతికి కారకుడైన బస్సు డ్రైవర్ చాంద్ పాషా పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

ఫ్యాటీ లివర్ వ్యాధి సాధారణ సమస్య

- ఆ వ్యాధిని అర్థం చేసుకోవడం కష్టమే
- డా.గొలమారి శ్రీనివాస రెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఫ్యాటీ లివర్ వ్యాధిని అర్థం చేసుకోవడం చాలా కష్టమని.. ఈ వ్యాధి రెండు రకాలుగా ఉంటుందని ఇంటర్నల్ మెడిసిన్-మణిపాల్,డి ఎం (హెపటాలజీ-ILBS, న్యూఢిల్లీ)కింగ్స్ కాలేజ్ హాస్పిటల్ లండన్‌లోని LITU అండ్ ట్రాన్స్‌ప్లాంట్‌లో ఫెలో, UK కన్సల్టెంట్ - క్లినికల్ అండ్ ట్రాన్స్‌ప్లాంట్ హెపటాలజిస్ట్, థెరప్యూటిక్ ఎండోస్కోపిస్ట్, స్టార్ హాస్పిటల్స్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నవతెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ: NAFLD (నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) అంటే ఏమిటి?

డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి : NAFLD అనేది సాధారణంగా ప్రతీ రోజు విధి నిర్వహణలో కనిపించే అత్యంత సాధారణ సమస్య? కానీ ఈ వ్యాధి గురించి చాలా మందికి అవగాహన లేదు. ప్రపంచవ్యాప్తంగా ఈ నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ అనేది దీర్ఘకాలిక కాలేయ వ్యాధికి ప్రధాన కారణం, దీనితోపాటు స్థూలకాయం, మధుమేహం మెటబాలిక్ సిండ్రోమ్ రేటు వంటి వ్యాధుల పెరుగుదల సమాంతరంగా ఉంటుందనీ.దీని వలన వైద్య ఆర్థికపరమైన భారం అధికంగా ఉంటుంది. ఇటీవలి అధ్యయనాలు కూడా ప్రాణాంతకమైన హృదయ కాలేయ సంబంధిత అనారోగ్యాలు రోగులలో మరణాల ప్రమాద రేటు అధికంగా ఉందని సూచిస్తున్నాయి, వ్యాధి పురోగతికి ప్రమాదం ఉన్నప్పటికీ, డీకంపెన్సేషన్ హెపాటోసెల్యులార్ కార్సినోమా, కాలేయ వ్యాధుల స్పెక్ట్రమ్, NAFLD మొత్తం రూపాన్ని కలిగి ఉంటుంది. ఆల్కహాల్ వినియోగం ఉన్నప్పటికీ, ఫాటీ లివర్ (స్టీటోసిస్) నుండి NASH (స్టీటోహెపటైటిస్) సిర్రోసిస్ వరకు మార్పు చెందుతుంది. స్టీటోసిస్ అనేది మీ కాలేయంలో ఎక్కువ కొవ్వు పేరుకుపోవడం వల్ల కలిగే ఒక సాధారణ పరిస్థితి. ఆరోగ్యకరమైన కాలేయంలో తక్కువ మొత్తంలో కొవ్వు ఉంటుంది. కొవ్వు మీ కాలేయం బరువులో 5 శాతానికి చేరినప్పుడు ఇది సమస్యగా మారుతుంది. NASH అంటే కొవ్వుతో పాటు ఎర్రబడిన కాలేయం, ఇది ఫైబ్రోసిస్ సిర్రోసిస్‌కు దారితీస్తుంది. NAFLD వ్యాధి సాధారణంగా లక్షణ హీనంగా రివర్సబుల్‌గా ఉంటుంది. ఈ NASH కొత్తగా ఫైబ్రోసిస్ సిర్రోసిస్‌కు పురోగమిస్తుందని NAFLD అనేది మెటబాలిక్ సిండ్రోమ్ హెపాటిక్ లక్షణం. ఇది ఊబకాయంలో సర్వసాధారణంగా ఉంటుంది. ఇది జన్యు స్వరూపాలు ఉన్న ఆసియన్లలో ఎక్కువగా కనిపిస్తుంది.

నవ తెలంగాణ: వ్యాధి వ్యాప్తి ?

డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి : భారతదేశంలో, దీని వ్యాప్తి దాదాపు 35 శాతం ఉంటుంది.

నవ తెలంగాణ: ఫ్యాటీ లివర్ వ్యాధికి నియంత్ర ఏలా? వ్యాధి గ్రస్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి :సెంట్రల్ ఊబకాయంతో ఇన్సులిన్ నిరోధకత డ్రైవింగ్ ఈవెంట్,లిపోటాక్సిసిటీ (అధిక కొలెస్ట్రాల్),గట్ డైస్బియోసిస్ (పేగు బాక్టీరియా),అధిక కేలరీల ఆహారం, శారీరక వ్యాయామం లేకపోవడం సరైన సమయంలో నిద్ర ఆహారం తీసుకునే ఆహారంలో పోషక పదార్థాలు డైట్ పాటించకపోవడం. వీటిని సరైన మోతాదులో తీసుకోకపోతే ఇంటర్ ఆర్గాన్ క్రాస్ టాక్ ఫైబ్రోసిస్, విసెరల్ అడిపోసిటీ జెనెటిక్ పాలిమార్ఫిజమ్‌లకు దారితీసే ప్రగతిశీల నిరంతర వాపుకు దారితీస్తుంది.

నవతెలంగాణ: ఫ్యాటీ లివర్ వ్యాధికి కారణం/ఎవరికి వస్తుంది?

డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి : ఫ్యాటీ లివర్ వ్యాధి ఊబకాయం/అధిక బరువు, T2DM, అధిక రక్తపోటు డైస్లిపిడెమియా (అధిక కొలెస్ట్రాల్), పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్, హైపోథైరాయిడిజంతో బాధపడేవారికి వస్తుంది.



నవతెలంగాణ: సమాజంలో NAFLD ప్రభావము ఏమిటి?

డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి : NAFL, ఆరు సంవత్సరాల పరిశీలనలో ఫైబ్రోసిస్, సిర్రోసిస్ హెచ్ సిసి ప్రమాదం వలన 11%, కాలేయ సంబంధిత అన్ని కారణాల వలన 7% మరణాలకి దారి తీస్తుంది. 19 సంవత్సరాల ఒక అధ్యయనంలో 3500 మంది మీద చేసిన పరిశీలనలో 1039 మంది మరణించారు. ఎంఎసఈ భాగాలతో కూడిన NAFLD మొత్తం,గుండె,కాలేయ మరణాలు తక్కువ మనుగడతో సంబంధం కలిగి ఉందన్నారు.

నవతెలంగాణ: ఫ్యాటీ లివర్ యొక్క లక్షణాలు ఏమిటి?

డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి : ఫ్యాటీ లివర్ వ్యాధి ఉన్న వ్యక్తులకు కాలేయం వ్యాధి సిర్రోసిస్‌గా మారే వరకు ఎటువంటి లక్షణాలు కనిపించవు. లక్షణాలు ఉదరం కుడి ఎగువ భాగంలో పూర్తిగా నిండిన అనుభూతి, వికారం, ఆకలిని కోల్పోవడం వంటివి ఉండవచ్చు.

నవతెలంగాణ:ఫ్యాటీ లివర్ వ్యాధిని ఎలా నిర్ధారిస్తారు?

డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి : ఫ్యాటీ లివర్ వ్యాధి తరచుగా ఎటువంటి లక్షణాలను కలిగి ఉండదు కాబట్టి, మీ వైద్యుడు దానిని గుర్తించే మొదటి వ్యక్తి కావచ్చు. కాని ఇతర పరిస్థితుల రక్త పరీక్షల్లో అధిక స్థాయి కాలేయ ఎంజైమ్‌లు ఎర్ర జెండా చూపిస్తాయన్నారు.ఎలివేటెడ్ లివర్ ఎంజైమ్‌లు మీ కాలేయం గాయపడిందని సంకేతం. ఫైబ్రో స్కాన్ కాలేయంలో కొవ్వు భాగాన్ని ఫైబ్రోసిస్‌ను అందిస్తుంది. కొవ్వు పరిస్థితి లేదా ఫైబ్రోసిస్ వ్యాధి యొక్క పరిధిని చూడడానికి కాలేయం బయాప్సీ అవసరం

నవతెలంగాణ : ఫ్యాటీ లివర్ వ్యాధికి ఎలా చికిత్స చేస్తారు?

డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి : ఫ్యాటీ లివర్ వ్యాధికి ప్రత్యేకంగా మందులు కాలేయ వ్యాధి యొక్క తీవ్రతపై ఆధారపడి ఉంటాయి. హెపాటాలజిస్టులు వ్యాధి యొక్క పరిస్థితికి దోహదపడే కారకాలను నిర్వహించడంలో మీకు సహాయం చేయడంపై దృష్టి పెడతారు. ఈ వ్యాధికి చికిత్సలో ఇవి ఉంటాయనీ ఆల్కహాల్‌కు దూరంగా ఉండటం,బరువు తగ్గడం,మధుమేహాన్ని నిర్వహించడానికి మందులు తీసుకోవడం,రక్తంలో కొవ్వు.విటమిన్ ఇ వంటి యాంటీ ఆక్సిడెంట్లు, కొన్ని కొత్త మందులు వ్యాధి పురోగతిని ఆపడానికి సహాయపడతాయి.

నవతెలంగాణ : ఫ్యాటీ లివర్ వ్యాధిని ఎలా నివారించవచ్చు?

డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి : ఫ్యాటీ లివర్ వ్యాధిని నివారించడానికి ఉత్తమ మార్గం ఆరోగ్యాన్ని కాపాడుకోవడం- ఆరోగ్యకరమైన బరువుతో పాటు మీరు అధిక బరువు/స్థూలకాయంతో ఉన్నట్లయితే, క్రమంగా బరువు తగ్గడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, మీ ఆల్కహాల్ వినియోగాన్ని పరిమితం చేయడం,సూచించిన విధంగా మందులు తీసుకోవడం క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడమే ముఖ్యం.

'అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గౌలిగూడ అగ్ని మాపక కేంద్రం ఫైర్ ఆఫీసర్ మహమ్మద్ ముస్తఫా అన్నారు. గురువారం గౌలిగూడలోనీ అగ్నిమాప కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. వంటింటి పైభా గంలో గాలి వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు. చిన్నపిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎల్పీజీ వాడకం పూర్తయిన వెంటనే రెగ్యులేటర్ వాల్యూమ్ ఆపివే యాలనీ, గ్యాస్ లీక్ అవుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే రెగ్యులేటర్ వాల్యూ ను ఆపివేయాలని సూచించారు. ఎలక్ట్రికల్ స్విచ్లు ఆన్ ఆఫ్ చేయొద్దన్నారు. వంట గదిలో కిరోసిన్, డీజిల్, పెట్రోల్ అదనపు గ్యాస్ సిలిండర్ వంటివి ఉంచరాదని సూచించారు. స్కూల్స్ షాపింగ్ మాల్, హాస్పిటల్‌లో అగ్నిమాపక పరికరాలు ఉంచుకోవాలని సూచించారు. షాపింగ్ మాల్స్‌లో ఎలక్ట్రికల్ సామాగ్రి ఐఎస్ మార్కు గల వాటిని మాత్రమే వాడాలని సూచించారు. గోదాములు. గిడ్డంగుల్లో స్టాక్‌ను చెక్క సీపర్లపై మాత్రమే నిల్వ చేయాలన్నారు. వివిధ రకాల వస్తువులను స్టోరేజ్ హర్రల్లో వేరువేరుగా నిల్వ చేయాలనీ, నిలువల మధ్యలో గ్యాప్ క్రాస్ సెక్షన్లను ఉంచాలన్నారు. అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే 101 కి సమాచారం అందించాలని కోరారు. 20వ తేదీ వరకు అగ్నిమాపక వారో త్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.



నివాళ్లర్పించిన కావ్య కిషన్ రెడ్డి

నవతెలంగాణ-అంబర్‌పేట

భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎస్. గౌతమ్ రావు తండ్రి ప్రభాకర్ రావు రెండు రోజుల క్రితం మరణించడంతో వరంగల్ జిల్లాలోని తొండ గ్రామానికి కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి భార్య కావ్య కిషన్ రెడ్డి వెళ్లి గౌతమ్ రావును పరామర్శించారు. అనంతరం ప్రభాకర్ రావు చిత్రపటానికి కావ్య కిషన్ రెడ్డి నివాళులర్పించారు. పార్టీ నేతలు యశ్వంత్, జ్యోతి, ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి క్రిమినల్ కోర్టులో కరెంటు అంతరాయం

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నాంపల్లి క్రిమినల్ కోర్టులో గురువారం మధ్యాహ్నం విద్యుత్‌లో అంతరాయం ఏర్పడింది. దీంతో కోర్టు అధికారులు అయోమయానికి గురయ్యారు. వివరాల్లోకి వెళ్లితే... మెహిదీపట్నం విద్యుత్ శాఖ ఇన్‌చార్జీ డీఈ వెంకట్ రావు తెలిపిన వివరాల ప్రకారం నాంపల్లి క్రిమినల్ కోర్టులో గురువారం మధ్యాహ్నం ఎన్‌సీబీ ట్రిప్ కావడంతో 5 నిమిషాల పాటు కరెంట్ (అంతరాయం) ఏర్పడిందని దీంతో చీకట్లోనే కోర్టులో వాదనలు జరిగాయని తెలిపారు. వెంటనే అక్కడ ఉన్న కోర్టు ఎలక్ట్రీషియన్ దానిని ఆన్ చేయడంతో సమస్య సర్దుమని గిందన్నారు.

ఎన్సీసీ జాతీయ పర్వతారోహణ క్యాంప్..

- మొదటి స్థానంలో ఓయూ ఎన్సీసి క్యాడేట్ డి.సిద్దార్థ్..
- 28 రోజుల్లో 16 వేల 460 ఫీట్లు పర్వత రోహణ అధిరోహన

నవతెలంగాణ-ఓయూ



ఉస్మానియా విశ్వవిద్యాలయం, సైఫాబాద్ సైన్స్ కళాశాల ఎన్‌సీసీ క్యాడేట్ డోంగ్రే సిద్దార్థ్ ఎన్ సీసీ జాతీయ స్థాయి పర్వత రోహణలో మెదటి స్థానంలో నిలిచారు. సిద్దార్థ ప్రస్తుతం సైఫాబాద్ సైన్సు కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం అభ్యసిస్తున్నారు. జాతీయ స్థాయిలో ఈ క్యాంపు లో నలుగురు క్యాడేట్స్‌ను దేశవ్యాప్తంగా ఎంపిక చేయగా అందులో ఈయన ఒకరు. అరుణా చల్ ప్రదేశ్ రాష్ట్రంలో నియస్ ప్రాంతంలోని హిమాయల పర్వతాలను మార్చి 21 నుంచి ప్రారంభించిన సిద్దార్థ్ 17న, పర్వతాన్ని అధిరోహించి జాతీయ పాతకాన్ని అక్కడ పాతరు. 28 రోజుల పాటుగా ఆయన ఈ పర్వత రోహణ చేసి 16 వేల 460 పిట్ల ఎత్తైన బేసిక్ క్యాంప్ నుంచి పర్వతాన్ని అధిరోహిం చారు. కోమరంభీం జిల్లా కౌటల మండలం , గుడ్ల బోరిగా గ్రామానికి చెందిన వ్యవసాయ దళిత దంపతులు సురేఖ , మారుతీ దంపతుల సంతానం అయిన సిద్దార్థ్ కు గురుకులల్లో చదువుతున్న రోజుల్లోనే అడ్వెంచర్స్ అంటే ఇష్టపడే వారు. సిద్దార్థ్ కఠోర శ్రమతోనే ఇలా సాహసోపేత పర్వత రోహణ లో జాతీయ స్థాయిలో మెదటి స్థానంలో నిలవడంతో ఓయూ వీసీ ప్రొ.రవీందర్ , రిజిస్టార్ ప్రో.లక్ష్మీ నారాయణ , మూడవ తెలంగాణ బెటాలియన్ ఎన్సీసి లెఫ్టినెంట్ కల్నల్ శరత్ , హైదరాబాద్ గ్రూప్ ఎన్సీసి గ్రూప్ కమాండర్ కల్నల్ అనిల్ , ప్రిన్సిపాల్ ప్రో.లక్ష్మణ్ నాయక్ ,కళాశాల ఎన్సీసి ఆఫీసర్ డా.పల్లాటి. నరేష్ లు ఆయనను అభినందించారు.





శ్రీరామనవమి శోభయాత్ర సందర్భంగా బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి మాధవిలతను సన్మానిస్తున్న జంబాగ్ డివిజన్ బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ(కట్టప్ప) కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్, నర్సింగ్‌రావు, రంగేష్ తదితరులు
నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సౌకర్యాలు కచ్చితంగా ఉండాలి

- తాగునీరు, టాయిలెట్స్, షేడ్స్, షామియానాలు ఏర్పాటు చేయాలి
- కేంద్రాల్లో ఓటర్స్ అసిస్టెన్స్ బూత్ ఫ్లెక్సీలు పెట్టాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కమిషనర్ రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి పోలింగ్ కేంద్రంలో కచ్చితంగా మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ ఏఆర్వోలు, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో అసెంబ్లీ సెగ్మెంట్ ఏఆర్‌వోలు, ఇంజనీరింగ్ అధికారులతో భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, స్ట్రాంగ్ రూమ్, కమిషనింగ్, కౌంటింగ్, బ్యారీకేటింగ్, రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యూషన్, ఫుడ్ ఏర్పాటు కోసం కావాల్సిన వ్యయంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ జిల్లాలోని రెండు పార్లమెంట్ నియోజకవర్గాలలో 1675 లొకేషన్స్‌లో 3986 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఈసీ మార్గదర్శకాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో కచ్చితంగా కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్రాల్లో ఓటర్స్ అసిస్టెన్స్ బూత్ ఫ్లెక్సీలు పెట్టాలని సూచించారు.

హైదరాబాద్ పార్లమెంటరీ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతి సెగ్మెంట్‌లోని పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు, సివిల్, ఎలక్ట్రికల్, డ్రింకింగ్ వాటర్, ఫుడ్,ఆర్సీడీసీ, కమిషనింగ్, స్ట్రాంగ్ రూమ్ తదితర పనులు చేపట్టేందుకు కావాల్సిన వ్యయ వివరాలను సెగ్మెంట్‌ల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్దిష్టమైన ప్రణాళికతో కార్యచరణ తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం-08 రిటర్నింగ్ అధికారి పాటిల్ హేమంత్ కేశవ్, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, కంటోన్మెంట్ సీఈవో ఆకాష్, డీఆర్వో వెంకటాచారి, ఎలక్షన్స్ తహసీల్దార్ జహురోద్దీన్ ఏఆర్వోలు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RR DISTRICT AT:L.B.NAGAR
I.A.No.106 of 2023 & I.A.No.104 of 2023 in O.S.No.219 of 2023

Between:
Vaddepally Srisailam ...Plaintiff
And
M.C.Vimalanathan & others ...Defendants

To
M.V.Vimalanathan S/o M.Chinnathambi. Aged about 71yrs, Occ Retired Employee, R/o.H.No.10, Ammuguda, Bazar, Secunderabad

Please take notice that the above named Plaintiff filed the above O.S. No. 19 of 2023 to declare the plaintiff as absolute owner and possessor of suit schedule property of Plot No.24, admeasuring 507 sq.yards, Plot No.25, admeasuring 300 sq. yards, total 807 sq yards, in Sy.No. 196, situated at Kuntloor (V), Hayathangar (M), R.R. District, as well as to declare the Regd. Sale Deeds doct. Nos.8716/1986 and 698 of 1990 as Null and Void and the plaintiff also filed the above I.A. No 106 of 2023 and 107 of 2023 restraining you and other respondents/defendants from alienating the suit schedule property as well as not to interfere in to the suit schedule property and the matter is posted to **08-05-2024** for your appearance and counter, if any, hence you are hereby required to appear before this Court **on 08-05-2024 at 10-30 A.M.** either in person or through an Advocate, duly instructed by the concerned, failing which the matter will be decided in ex-parte

// By order of the Court //
A.NARASIMHA RAO
Advocate
Flat No.503.Sri Sai Residency, Benind Sri Sai Baba Temple Kaman Prashanithnagar Colony, Vanasthalipuram: Hyderabad-070
Cell: 9848047426

IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: RAJENDRANAGAR
O.S.NO.579 OF 2022

BETWEEN:
SATYAVATHI ...PLAINTIFF
AND
R KALA BHAI & OTHERS ...DEFENDANTS

NOTICE

Please take notice that the above-mentioned Os. No.579 of 2022 and IA no.527/22 in the same, which both were filed by the Plaintiff against you Respondent/ Defendants No.4 & 8, i.e. Defendant & Respondent No.4, Lakshmi Bai W/o Rameshwar Singh, Aged 67 years, Occ: Household, R/o 1- 4/A, Nekhnampura, Hyderabad, and Defendant and Respondent No.8, PH.Ram Mohan Rao, S/o P.H. Narendra Rao, Aged Major, Occ: Business, R/o Plot No.175, Sree ram Nagar Colony, (Secretariat Colony) Pupalaguda, Hyderabad. 75.and the same stands posted **to 24.04.2024** for your appearance either in person or through your Advocate on the above said date **by 10:30 am,** before the Hon'ble II Addl Junior Civil Judge, Ranga Reddy District at Rajendranagar, otherwise the case will be decided as per law. Hence, this Notice.

(By order of the Hon'ble Court)
Dr.B.SHAI REDDY
ADVOCATE
Flat No.G-3, SRI SAI NIVAS APTS, H.No. 17-98, Kamala Nagar, Dilsukhnagar, Hyderabad.060.Cell: 9441186886

IN THE COURT OF THE ADDL JUNIOR CIVIL JUDGE, CUM VII ADDL METROPOLITAN MAGISTRATE, R.R. DISTRICT. AT: HAYATHNAGAR COURT
O.S.NO. 276 OF 2024

Between:
Sri.Yeleshwarapu Siva Rama Sagar& another ...Plaintiff
AND
1.TheTahsildar,Hayathnagar, Mandal,RangaReddy Dist.
2. All Concerned . ...Defendants

To whom so ever it May Concern

Please take Notice that the Plaintiffs filed the above Original Suit seeking for declaration of 1) Sri Yeleshwarapu Siva Rama Sagar. 2) Smt. Vempaty Santosh Lakshmi as the legal heirs of Late Sri. Yeleshwarapu Hara Gopala Krishna(Father), who died on 29-07-2021 and Late Smt.Yeleshwarapu Bhanumathi (Mother), who died on 12-07-2016 leaving behind Plaintiffs herein as their legal heirs. The above case stands posted on 3rd May 2024. In case anybody has any right/interest/objection in above said Original Suit shall appear before the above Hon'ble Court at 10-30 AM on 03.05.2024 either in person or through counsel with all documentary evidence in support of their claim or objection, failing which the matter will be decided by the Hon'ble Court in accordance with law.

(BY ORDER OF THE COURT)
PALLE RAJASHEKAHR
NASINA CHANDRA SEKHAR
Advocates.
H.NO:13-6-460/19, MaheshNagar, ShivaBagh, Gudimalkapur, Hyd.
Cell.No: 9347348936

IN THE COURT OF THE I ADDL. DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT:: AT KUSAHIGUDA.
C.M.A.No. 43 OF 2023

BETWEEN:
P. Madav Yadav & others .....Appellants
AND
M.Rambabu and others. ......Respondents.

To
R1. M.Rambabu S/o Sekharaiah, aged about 48 years, Occ: Business, R/o Plot No.168, 169 and 170, Maheshnagar, ECIL Post, Hyderabad. -500062.
R2. M.Srinivas S/o Sekharaiah, aged about 56 years, Occ: Business, R/o Plot No.168, 169 and 170, Maheshnagar, ECIL Post, Hyderabad. -500062

That the above named appellants filed the above CMA against you and others and the said CMA is now posted to 30-04-2024 for your appearance. Therefore appear before the Hon'ble Court on the date mentioned above at 10-30 AM either in person or through an advocate, failing which, the matter will be decided in your absence as per law.

"BY THE ORDER OF THE COURT"
S. Madhusudhan Reddy,
Advocate,
2-4-514, Plot No.2, Road No.4, New Nagole Colony, Hyderabad – 500102.
Ph: 9440724909

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE R.R.DISTRICT AT: L.B.NAGAR
I.A.No.106 of 2023 & I.A.No.107 of 2023 in O.S.No.219 of 2023

Between:-
Vaddepally Srisailam ...Plaintiff
And
M.C.Vimalanathan & others ...Defendants

To
1.Neeli Sharmarithakamani D/o.N. Kathalappa, Aged about 50 yrs,
2.Neeli Srinivas S/o N.Kathalappa, Aged about 47 yrs
3.Neeli Venkatesh S/o.N.Kathalappa, Aged about 44 yrs. All are R/o H.No.4-8-283, Gowliguda. Hyd

Please take notice that the above named Plaintiff filed the above O.S No.219 of 2023 to declare the plaintiff as absolute owner and possessor of suit schedule property of Plot No.24, admeasuring 507 sq. yards, Plot No.25, admeasuring 300 sq yards, total 807 sq yards, in Sy.No.196, situated at Kuntloor (V), Hayathangar (M). R.R.District, as well as to declare the Regd. Sale Deeds doct Nos 8716/1986 and 698 of 1990 as Null and Void and the plaintiff also filed the above I.A. No.106 of 2023 and 107 of 2023 restraining you and other respondents/defendants from alienating the suit schedule property as well as not to interfere in to the suit schedule property and the matter is posted **to 08-05-2024** for your appearance and counter, if any, hence you are hereby required to appear before this Court **on 08-05-2024 at 10-30 A.M.** either in person or through an Advocate, duly instructed by the concerned, failing which the matter will be decided in ex-parte

// By order of the Court //
A.NARASIMHA RAO
Advocate
Flat No 503, Sri Sai Rasiklericy, Behind Sri Bar Baba Temple Kaman, Prashanthnagar, Colony, Vanasthallipuram Hyderabad-070
Cell:848047426

PUBLIC NOTICE

The public is here by informed that **SRI.AKKINA UMAMAHESWARA RAO S/O AKKINA RAMAIAH,** has lost the Original Sale Deed property document on 16-04-2024 at 1.30 pm while travelling from Kukatpally to Gandipet Sub Registration office,Situated at Narsingi Villagefor the purpouse of registration workwhereas, the lost Link document whose schedule of property shows that Open Plot bearing No.116 admeasuring 500 Sq.yards in Survey No.135, Situated at Narsingi Village, GandipetMandal, Ranga Reddy District, Telangana State. The Registered Sale Deed Document No.2046/1967, Dated:06/10/1967, Registered at S.R.O. Hyderabad West which was purchased from its absolute owner. If anybody find such document, they are requested by our clientSRI.AKKINA UMAMAHESWARA RAOS/O AKKINA RAMAIAH,to return it to the below address and shall be rewarded with Good and Handsome money.

sd-
G.VENKAT RAM REDDY
MOHAMMED RAHMAN
ADVOCATES
Flat No: 20 Soni Commercial Complex Kukatpally Hyderabad -500072
mobile no : 9963278477

IN THE COURT OF THE HON'BLE III ADDITIONALSENIOR CIVIL JUDGE CUM III ADDITIONAL ASSISTANCE SESSIONS JUDGE, R.R DISTRICT, AT: L.B.NAGAR
O.S. NO. 586 OF 2023

Between:
Kanukurthy Yamuna Bhai & others ....Plaintiffs
AND
All concerned ....Defendant No.2

NOTICE

That the above named plaintiffs filed the above suit for Declaration to declare them as legal heirs of deceased LATE.KANUKURTHY SUDHAKAR ROA, who died intestate on 04.04.2012 AT CARE HOSPITAL,Nampally Hyderabad. By leaving behind the plaintiffs as his legal heirs. the above suit is pending against above said Defendant No 2, before the Hon'ble III ADDITIONAL SENIOR CIVIL JUDGE CUM III ADDITIONAL ASSISTANCE SESSIONS JUGDE R.R District At: L.B Nagar and the above suit is posted on 30-04-2024 for any objections. If any person/s is/are having any objections he/she may appear before the Hon'ble Court on 30-04-2024 at 10.30 A.M. either in person or through an advocate, failing which the matter will be decided as per Law in your absence.

SCHEDULE OF A PROPERTY

All that the part and parcel open plot No.54 in Sy.No.128,130 and131 situated at Kothapet village, Hayath Nagar Ranga Reddy Taluk admeasuring 300 sq. Yards in a layout plan vide Sale Deed Document No.2040/1982 dated.25/05/1982, the then R.R. District Bounded by:
NORTH : Plot No.53
SOUTH : 30' Wide Road
EAST : Plot No.56
WEST : Plot No.55

//BY ORDER OF THE COURT//
Date:30-04-2024
Place: L.B Nagar.Flat No.101, Tirumala Residency,
M/s. **M. SATEESH YADAV**
Advocates
Mohan Nagar,Kothapet, R.R District Hyderabad-500035.

IN THE COURT OF THE CHAIRMAN MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, YADADRI-BHUVANAGIRI): AT BHONGIR
M.V.O.P NO.02 OF 2022

BETWEEN:
Pamula Praveen ...Petitioner
AND
Marri Ramesh and others ...Respondents

NOTICE

To
2. Rajanala Babu, S/o. Sriramulu, Age: 36 years, Occ: Business, R/o. H.No.2-30, Yadgaripally, East Keesara Mandal, Medchal-Malkajgiri District.

That the above case is posted 05-07-2024 for your appearance and in case, if you the above addressee herein fail to attend before the above said court in the above said case on 05-07-2024 at 10.30AM; the matter will be decided exparte.

// BY THE ORDER OF THE HON'BLE COURT //
G. SREENIVAS REDDY
ADVOCATE: BHONGIR.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: CHEVELLA: R.R.DIST. AT: CHEVELLA
O.S.NO.119 OF 2023

Between:
Smt.Vadla Bharathamma ...Plaintiffs
AND
Smt.Vadla Annamma and others, ...Defendants

To.
D-1.SMT.VADLA ANNAMMA W/O. Late Venkataiah Aged about 80yrs, Occ: House wife,
D-2.SRI.VADLA GANESH S/o.Late Venkataiah Aged about 55yrs,Occ: Pvt.Service, No.1 & 2 areR/o.H. No.1--93, Budvel Village, GHMC Rajendranagar Circle, Rajendra nagar Mandal, R R Dist-500077
D-7.SMT.VADLA SAKKUBAI W/o. Late Buchaiah Chary Aged about 50yrs, Occ: House wife,
D-8.SRI.VADLA JAGADISH CHARY S/o.Late Buchaiah Chary Aged about 32yrs,Occ:Pvt.Service,
D-9.SRI.VADLA MAHESH CHARY S/o.Late Buchaiah Chary Aged about 30yrs, Occ:Pvt. Service,
D-10.SRI.VADLA SURESHCHARY S/o.Late Buchaiah Chary Aged about 28yrs, Occ: Pvt.Service,
Def.No.7 to 10 are R/o.H.No.8-1-9 /2, Mailardevpally Village, GHMC Rajendranagar Circle, Ranga Reddy District-500005.
...Defendants No.1,2 & 7 to 10.

SUMMONS

Whereas the above named Plaintiff has filed the above Suit against you for Partition and Separate Possession. You are hereby summed to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit and IA or who shall be accompanied by some person able to answer all such questions **on 22-04-2024 at 10-30 0 clocks.** In the forenoon to answer the claim, and further you are hereby directed to file your written statement within 30 days from the date of service of summons. Take notice in default of your appearance which the matter will be heard and decided in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/-
P.MALLESH YADAV
ADVOCATE,
Off: Opp. H.P Patrol Pump, Hyd Road, Ranga Reddy Dist-501503
Cell: 9885051277

పద్మశాలి టౌన్ షిప్‌లో కార్పొరేటర్ శ్రీదేవి ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్ షిప్‌లో చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఆధ్వర్యంలో పట్నం సునీతామహేందర్‌రెడ్డి కూతురు పట్నం మనీషారెడ్డి మార్నింగ్ వాకర్స్‌ను కలిసి ఎన్నికల నిర్వహించారు. చేతి గుర్తుపై ఓటేసి పట్నం సునీతామహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ కార్పొరేటర్ పావనీ మణిపాల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు గడ్డం ప్రసాద్, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, రాఘవరెడ్డి, అంజిరెడ్డి, సీతారాం రెడ్డి, కాసుల పోచయ్య గౌడ్, నాగిళ్ల బాల్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, పెద్ది నాగరాజ్, పెద్ది శ్రీనివాస్, పద్మశాలి టౌన్‌షిప్ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, జనార్ధన్, దామోదర్ రెడ్డి, కృష్ణ, నరేందర్, గోపాల్ యాదవ్, లింగం, నాయక్, ఏస్ ఖరీం, బసంత్ రెడ్డి, బాల్ నర్సింహ, విఠల్ నాయక్, రమాకాంత్ రెడ్డి, లింగం, హిరాలాల్ నాయక్, నీరాజరెడ్డి, దీపక్ రెడ్డి, వెంకట్ గౌడ్, భాను నేత, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశానికి పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. కార్యకర్తలను కలుపుకుని సమన్వయంతో పని చేయాలని సూచించారు. -నవతెలంగాణ,బోడుప్పల్

ఓటు వజ్రాయుధం లాంటిది



- **మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్‌రావు**

నవతెలంగాణ-బోడుప్పల్

భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని పీర్జాదిగూడ కార్పొరేషన్ కమిషనర్ త్రిలేశ్వర్‌రావు అన్నారు. గురువారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ త్రిలేశ్వర్‌రావు ఆధ్వర్యంలో 'సిస్టమెటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ ప్రోగ్రాం' (SVEEP-2024) RP స్వయం సహాయక సంఘాలు, మున్సిపల్ అధికారులకు, మెప్మా సంఘాల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, ఓటు కలిగి ఉన్న వారే ప్రజాస్వామ్యంలో రాజులు, రాణులు అన్నారు. ఓటును తప్పకుండా కలిగి ఉండాలని సూచించారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోని ఎన్నికల్లో భాగస్వాములయ్యేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నగర పరిధిలోని పర్వతాపూర్ డబుల్ బెడ్రూం సముదాయాల వద్ద ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సభ్యులు అనీల్, వార్డు ఆఫీసర్లు, పాల్గొన్నారు.

అందుబాటులో ఉండే వ్యక్తినే గెలిపించండి



- **బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి**

నవతెలంగాణ-ఉప్పల్

ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే వచ్చే రాజకీయ నాయకుల మాయ మాటలు నమ్మొద్దని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా నాయకుడిని ఆదరించాలని బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతాపూర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకుల సన్నాహక సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎన్నికల ఇన్‌చార్జి జహంగీర్ పాషతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు, బడుగు బలహీన వర్గాల కోసం అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. రామంతాపూర్ ప్రజలు కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఒక్కసారి అవకాశం ఇస్తే మల్కాజిగిరిని అభివృద్ధి చేసి చూపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంధం జోత్స్న నాగేశ్వరరావు, ముస్తాక్ డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సంపత్‌రావు, శ్రీకాంత్ గౌడ్, జానకి, జంగయ్య, సంధ్య, లక్ష్మి, మహిళా అధ్యక్షురాలు స్వప్న, ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార లైసెన్స్‌లు రెన్యూవల్ చేసుకోండి



- **మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి**

నవతెలంగాణ-జవహర్‌నగర్

నిర్ణీత గడువులోగా వృత్తి వ్యాపార లైసెన్సులు రెన్యూవల్ చేసుకోవాలని జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి అన్నారు. జవహర్ నగర్ నగర పాలక సంస్థ పరిధిలో వ్యాపారం చేస్తున్నటువంటి దుకాణాల యజమానులు అందరూ తప్పనిసరిగా 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లైసెన్స్ ఫీజు చెల్లించి, కొత్త లైసెన్సులు తీసుకోవాలని, పాత లైసెన్సులు రెన్యూవల్ చేసుకోవాలని గురువారం ప్రకటనలో తెలిపారు.

పోచమ్మ గుడి నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి



- **ఆలయ కమిటీ అధ్యక్షుడు సాంబయ్య గౌడ్, కార్పొరేటర్ సతీష్ కుమార్**

నవతెలంగాణ-జవహర్‌నగర్

పోచమ్మ గుడి నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, దేవాలయాల నిర్మాణంలో తన పూర్తి సహకారం ఉంటుందని కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్ అన్నారు. గురువారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ గుడి పనులను దేవాలయ కమిటీ అధ్యక్షుడు దొంతగాని సాంబయ్య గౌడ్‌తో కలిసి డివిజన్ కార్పొరేటర్ పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ శుక్రవారం ఉదయం ఆలయ నిర్మాణానికి శంకుస్థాపనకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సెక్రటరీ ప్రతాప్ చారీ, ట్రెజరర్ లక్ష్మణ్, వైస్ ప్రెసిడెంట్ సుశీల, సత్యనారాయణ, రాధాకృష్ణ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు పట్టిన శని..బేతి సుభాష్‌రెడ్డి

- **నాయకులు గంధం నాగేశ్వర్ రావు, ఇంద్రాసేనారెడ్డి**
- **బేతి పార్టీ వీడడంతో సంబురాలు**



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి పట్టిన శని అని, బేతి పార్టీ వీడడంతో ఆయన పీడ విరగడ అయ్యిందని బీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్‌రావు, ఇంద్రాసేనారెడ్డి అన్నారు. గురువారం మాట్లాడుతూ.. బేతి బీఆర్ఎస్‌లో పదవులు అనుభవించి తన అవసరాల కోసం బీజేపీలో చేరడం సిగ్గు చేట్టన్నారు. ఆయన చరిత్రలో ఉద్యమ ద్రోహిగా మిగిపోతారని విమర్శించారు. ఆయన విధానాలను ఉప్పల్ ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. ప్రజలు ఇలాంటి ద్రోహికి సమయం వచ్చినప్పుడు గుణపాఠం చెప్తారని తెలిపారు. ఏ మొకం పెట్టుకొని ప్రజలలో తిరుగుతావని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రవిచారి, మహేష్, తదితరులున్నారు.

నిర్మించారు..నిర్వహణ మరిచారు!

- **కేసీఆర్ కూరగాయల మార్కెట్ వద్ద నిరుపయోగంగా ఉన్న వైనం**
- **లక్షల రూపాయల ప్రజాధనం వృథా**
- **పట్టింపులేని అధికార యంత్రాంగం**



నవతెలంగాణ-జవహర్‌నగర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మరుగు దొడ్లను నిర్మిస్తున్నారు. కానీ స్థానికంగా ఉన్నా అధికారులు వాటిని పట్టించుకోకుండా గాలికి వదిలేస్తున్నారు. బహిరంగ మల, మూత్ర విసర్జన చేయకండి, మరుగు దొడ్లను వాడండి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి. అని ప్రతీ సమావేశాల్లో నీతి మాటలు చెప్పే అధికారులు ఆచరణలో అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్ల నిర్వహణను గాలికి వదిలేయడంతో అధ్వానంగా తయారయ్యాయి. అటు ఉద్యోగాలలో ఇటు వ్యాపారాలలో మగవారితో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు కొన్ని సందర్భాల్లో ప్రజా మరుగుదొడ్లు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన రహదారి కేసీఆర్ కూరగాయల మార్కెట్ పక్కన పట్టణ ప్రగతిలో భాగంగా ప్రజల సౌకర్యార్థం లక్షల రూపాయలు ఖర్చుచేసి మరుగుదొడ్లను నిర్మించి, అన్ని వసతులు ఏర్పాటు చేసినప్పటికీ వాటి నిర్వహణను సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో అవి నిరుపయోగంగా మారాయి. కేసీఆర్ కూరగాయల మార్కెట్‌లో మహిళలే అధికంగా వ్యాపారం చేసుకుంటున్నారు. వారితో పాటు పట్టణ వాసులకు సౌకర్యార్థంగా ఉంటుందని నిర్మించారు. కానీ ఎప్పుడు చూసినా తాళం వేసి మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉండడంతో కూరగాయల మార్కెట్‌కు వచ్చే ప్రజలు, వ్యాపారులు, వివిధ పనుల కోసం మున్సిపల్ కార్యాలయంకు వచ్చే వారు మలమూత్ర విసర్జనకు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది. లక్షల రూపాయల ప్రజాధనం వృథా అవుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు మరుగుదొడ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.


జవహర్ నగర్ నగరపాలక సంస్థ పరిధిలో 28 డివిజన్లు ఉండగా, ప్రజా మరుగుదొడ్లు మాత్రం నాలుగు ఉన్నాయి. సుమారుగా రెండు లక్షల యాభై వేల పై చిలుకు జనాభా ఉన్న నగరంలో ఇంకా కొన్ని చోట్ల కొత్తగా ఏర్పాటు చేసి, పాత వాటిని పూర్తిగా వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

త్వరలో అందుబాటులోకి తీసుకొస్తాం

-ముక్కెర రవి, కేసీర్ కూరగాయల మార్కెట్ కమిటీ చైర్మెన్

మెంటైనర్‌గా ఉన్న వ్యక్తి వాళ్ల బంధువులు చనిపోవడంతో ఊరికి వెళ్లారు. దీంతో మరుగుదొడ్లలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. లోపల పైపులు, కుండీలు, ఫర్నిచర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో కొద్దిరోజులుగా తాళం వేసి ఉంచాం. మార్కెట్ కమిటీ డబ్బుతో నాలుగు రోజుల క్రితం అన్ని రిపేరు చేయించాం. త్వరలో కేర్ టేకర్‌ను పెట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం.

ప్రజా అవసరాల కోసమే మరుగుదొడ్ల నిర్మాణం



ప్రజల అవసరాల కోసమే మరుగుదొడ్లు నిర్మించాం. కేసీఆర్ కూరగాయల మార్కెట్ దగ్గర ఉన్న మరుగుదొడ్లు తాళం వేసి నిరుపయోగంగా ఉన్నట్లు మా దృష్టికి రాలేదు. త్వరలో మార్కెట్ వద్దకు వెళ్లి పరిశీలించి మరుగుదొడ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటాం. జనాభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని, అవసరం ఉన్నచోట కొత్తవి నిర్మించడానికి ప్రణాళికలు తయారు చేస్తున్నాం.

-తాజ్ మోహన్ రెడ్డి, జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్

రేపు ఈసీఐఎల్ చౌరస్తాలో బహిరంగ సభ

- **హాజరు కానున్న సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు**
- **టబీజేపీని ఓడిద్దాం, ప్రజాస్వామ్యం, దేశం, రాజ్యాంగాన్ని కాపాడుదాం**
- **సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి సత్యం**



నవతెలంగాణ-సిటీబ్యూరో

బీజేపీని ఓడిద్దాం, ప్రజాస్వామ్యం, దేశం, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ రేపు ఈసీఐఎల్ చౌరస్తాలో సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్నట్టు సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి సత్యం గురువారం తెలిపారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు హాజరుకానున్నట్టు తెలిపారు. ఈ బహిరంగ సభలో పెద్ద ఎత్తున ప్రజలు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ దేశ ప్రజానీకాన్ని, కార్మికవర్గాన్ని బీజేపీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఎన్నికల వేళ వికసిత్ భారత్, సుస్థిర అభివృద్ధి, రామరాజ్య స్థాపన వంటి నినాదాలతో మూడోసారి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు జిమ్మిక్కులు చేస్తున్నదన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను నిర్లక్ష్యం చేసిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి కీలక సమస్యలను, కార్మికులను, ఇతర ప్రజానీకాన్ని చుట్టుముట్టాయన్నారు. కార్మికుల ఆర్థిక సమస్యలతో పాటు దేశ ప్రజలు ప్రజాస్వామ్యం, ఫెడరల్ స్ఫూర్తి, రాజ్యాంగ హక్కులు, లౌకికతత్వం, సామాజిక న్యాయం వంటి కీలక సవాళ్ళు ఎదుర్కొంటున్నారనీ, ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. దేశ ఆర్థిక సార్వభౌమత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాష్ట్ర, జిల్లా కార్మికవర్గం తమ ఓటును బాధ్యతతోనూ, విచక్షణతోనూ వినియోగించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ కోరుతున్నట్టు తెలిపారు. విద్యుత్ సవరణ చట్టాన్ని తెచ్చి మోడీ ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకుని కార్పొరేట్ విద్యుత్ కంపెనీలకు వేల కోట్ల లాభాలు కట్టబెట్టేందుకు తెగబడిందనీ, దీని ప్రభావం తెలంగాణలోని రైతాంగంపై తీవ్రంగా వడనున్నదన్నారు. వినియోగదారులు ఇప్పుడు చెల్లిస్తున్న యూనిట్ ధర కంటే అనేక రెట్లు కరెంటు బిల్లులు చెల్లించాల్సి వస్తుందన్నారు. సింగరేణి ప్రయివేటీకరణలో భాగంగా తెలంగాణలోని 4 బొగ్గు బ్లాకులను వేలం వేసేందుకు అనేకసార్లు ప్రయత్నించిందన్నారు. గడిచిన పదేండ్లలో దేశంలో 1,03,000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. మూడు వ్యవసాయ చట్టాలను తెచ్చిందన్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల సబ్సిడీలు తగ్గించి ధరలు పెంచి రైతన్నల నడ్డి విరిచిందన్నారు. రైతాంగాన్ని వ్యవసాయం నుంచి దూరం చేసే కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించారన్నారు. 2015లో మోడీ పార్లమెంట్‌లో చేసిన కనీస మద్దతు ధర హామీ పదేండ్లుగా అమలు చేయకుండా రైతాంగాన్ని మోసగించిన బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జే.చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్, జి.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు తల్లిదండ్రుల సంఘం పరామర్శ



నవతెలంగాణ-సిటీబ్యూరో

భువనగిరి గురుకుల హాస్టల్‌లో కలుషిత ఆహారం తినడం వల్ల తీవ్రమైన అస్వస్థతకు గురై రక్త విరేచనాలతో గాంధీ ఆస్పత్రి అడ్మిట్ అయ్యి చికిత్స పొందుతున్న విద్యార్థులు యశ్వంత్‌ను, మిగతా ఇద్దరు విద్యార్థులను తల్లిదండ్రుల సంఘం అధ్యక్షులు భూపతి మోహన్ ఆధ్వర్యంలో పరామర్శించారు. తదనంతరం, మహేంద్ర హిల్స్ స్కూల్ క్యాంపస్‌ను సందర్శించి , ప్రిన్సిపల్‌ను కలిసి డార్మెటరీ, వంటశాల ప్రాంగణమంతా కలియ తిరిగి పిల్లల యోగక్షేమాలు తెలుసుకున్నారు. వసతుల గురించి ఆరా తీశారు. ముందు జాగ్రత్త చర్యల గురించి చర్చించారు. ఈ సందర్భనలో వంటశాల ప్రాంగణంలో పనిచేసే పని వాళ్ల కొరత తీవ్రంగా ఉన్నది, దాని వలన పిల్లలు ఆలస్యంగా భోజనం చేయాల్సి వస్తుందని ప్రిన్సిపాల్ తమ దృష్టికి తీసుకొచ్చారని వారు చెప్పారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకసరి వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపాల్ రెడ్డి, స్కూల్ కమిటీ జనరల్ జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్, ఉపాధ్యక్షులు నర్రా ప్రవీణ్, కార్యవర్గ సభ్యులురవి, రాములు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-శామీర్‌పేట

ఉమ్మడి శామీర్ పేట మండల వ్యాప్తంగా కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్నాయి. గురువారం మూడు చింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి గ్రామంలోని బీఆర్ఎస్ నాయకులు మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి వజ్రేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో పెద్దిరెడ్డి బలరాంరెడ్డి, కొత్తకాపు శ్రీనివాస్‌రెడ్డి, భవానంతచారి, వట్టెల ఆంజనేయులు, రెహమాన్, బాల పోచయ్య, సత్యనారాయణ, శేఖర్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్, విష్ణుగౌడ్, తదితరులున్నారు.

విద్యుత్ డిమాండ్‌లో 'గ్రేటర్' రికార్డు



- **4వేల మెగావాట్లు దాటిన గరిష్ట డిమాండ్**
- **గత ఏడాది మేలోని గరిష్ట డిమాండ్... ఈ ఏడాది ఏప్రిల్ నెలలోనే నమోదు**
- **మూడేండ్ల డిమాండ్‌తో పోల్చుకుంటే, ఈ ఏడాది 16 - 20 శాతం పెరుగుదల**

నవతెలంగాణ-సీటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ నగరంలో విద్యుత్ డిమాండ్ రోజురోజుకు పెరుగుతూ కొత్త రికార్డులను నెలకొల్పుతున్నది. తాజాగా గురువారం గ్రేటర్ లో 4,053 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదైంది. జనవరి నెలలో నిర్వహణ పనులు సమర్ధవంతంగా పూర్తి చేయడం, ఆర్టిజన్ నుంచి యాజమాన్యం వరకు నిత్యం అప్రమత్తంగా ఉండటం, ఎక్కడైనా సరఫరాలో సమస్యలు ఎదురైతే వాటిని వెంటనే పరిష్కరించడం మూలాన, ఈ సీజన్‌లో అంచనాలకు మించి విద్యుత్ వినియోగం, డిమాండ్లు పెరిగినా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరాయ సరఫరా కొనసాగిస్తున్నారు.



గతేడాది మే 19న 3,756 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదు కాగా ఈ ఏడాది ఏప్రిల్ 1న 3,832గా నమోదై గతేడాది మే నెల రికార్డును అధిగమించింది. మార్చి 2022 తో పోల్చుకుంటే 2023 లో గరిష్ట డిమాండ్‌లో కేవలం 2.5 శాతం పెరుగుదల ఉండగా 2024లో 20.04 శాతం పెరుగుదల నమోదయ్యింది. వినియోగంలో సైతం 0.68 శాతం కాగా, 2024లో 24 .52 శాతం నమోదయ్యింది. ఏప్రిల్ 2022తో పోల్చుకుంటే 2023లో గరిష్ట డిమాండ్‌లో కేవలం 1.81 శాతం పెరుగుదల ఉండగా 2024 (17.04.2024)లో 16.11 శాతం భారీ పెరుగుదల నమోద య్యింది. వినియోగంలో సైతం 0.97 శాతం కాగా, 2024 లో 17.59 శాతం నమోదయ్యింది.

అన్ని వర్గాలకు విద్యుత్ సఫరా..

అన్ని రంగాల వారికి నిరంతర విద్యుత్ సరఫరా గావించాలనే ప్రభుత్వ పెద్దల చిత్తశుద్ధికి తోడు విద్యుత్ అధికారులు సిబ్బంది నిరంతరం వినియోగదారులకు అందుబాటులో ఉండి, ఎక్కడైనా సరఫరాలో సమస్యలు ఎదురైనప్పుడు యుద్ధప్రాతిపదికన సమస్యలు పరిష్కరించడం వలననే ఈ విధంగా అత్యధిక డిమాండ్ నమోదవుతున్నదని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు.

సివిల్స్ ఆలిండియా 627 ర్యాంకర్ యశ్వంత్ నాయక్‌కు సన్మానం



నవతెలంగాణ-సంతోష్‌నగర్

2023 సివిల్ సర్వీస్‌లో ఆలిండియా 627 ర్యాంక్ సాధించిన వడిత్య యస్వంత్ నాయక్‌ను పలువురు నాయకులు సన్మానించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత కేతావత్ సోమ్లాల్ నాయక్, మాజీ ట్రైకార్ చైర్మెన్ రాంచందర్ నాయక్, మాలు నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంగోతు రాంబాబు నాయక్, రేఖ్య నాయక్, పరుశురాం నాయక్, సేవాలాల్ సేనా వైస్ ప్రెసిడెంట్ మోతిలాల్ నాయక్, సేవాలాల్ సేనా మీడియా ఇన్‌చార్జి, ఎస్సీ, ఎస్టీ, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నర్సింహా నాయక్, బాలు నాయక్ లైవ్ స్టేట్ సెక్రటరీ ధనావత్ మాలు నాయక్,సుశీల రాజ్ గురువారం మర్యాదపూరకంగా కలిశారు. ఈ సందర్భంగా యశ్వంత్ నాయక్, ఆయన తల్లిదండ్రులకు ఘన సన్మానించి శుభాకంక్షలు తెలిపారు.

985వ ర్యాంక్ సాధించిన శృతి



యూపీఎస్‌సీ విడుదల చేసిన ఫలితాల్లో జటోత్ శృతి 985వ ర్యాంక్ సాధించడం జరిగింది. ఐఐటీ బాంబే లో ఇంజనీరింగ్ పూర్తి చేసి తరువాత ఢిల్లీలో కోచింగ్ తీసుకున్నారు. రోజుకు 12 నుంచి 14 గంటలు ఏకాగ్రతతో చదవడం, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ విజయం సాధ్యమైందని శృతి తెలిపారు. తండ్రి జాటోత్ వెంకట్ నాయక్ శంషాబాద్ విమానాశ్రయంలో సీనియర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. తల్లి అనుష బాయి ప్రముఖ గాయకురాలు, బంజారసంఘం బడంగపేట్ ఉపాధ్యక్షు రాలు. చెల్లి అనంతపురంలో ఇంజనీరింగ్ చదువుతున్నా రు. శృతికి, వారి తల్లిదండ్రులకు బంజార సంఘం బడం గ్పేట్ వారు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

ధర్మానికి, ఆధర్మానికి జరిగే పోరాటమే ఈ ఎన్నికలు

- **బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్**



నవతెలంగాణ-మేడ్చల్

మల్కాజిగిరిలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం తన నామినేషన్ దాఖలకు ముందు ఈటల రాజేందర్ నివాసంలో ఏర్పాటు చేసిన సభకు కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పూరి, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. అనంతరం ఈటల మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మల్కాజిగిరిలో తన గెలుపును ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. కొందరు దొంగ సర్వేల పేరుతో మల్కాజిగిరి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కురుక్షేత్ర యుద్ధంలాగా ధర్మానికి, అధర్మానికి జరిగే పోరాటమే ఈ ఎన్నికలని వ్యాఖ్యానించారు. ప్రజలందరూ తన గెలుపునకు కృషి చేయాలని కోరారు. కేంద్ర మంత్రి హర్దీప్‌సింగ్ పూరి మాట్లాడుతూ.. 7ఏండ్లుగా మంత్రి పదవిగా కొనసాగిన ఈటల రాజేందర్ సేవలు జాతీయ స్థాయిలో అవసరమన్నారు. కరోనా సమయంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అనంతరం కార్యకర్తలతో కలిసి మోటార్ సైకిల్‌పై ర్యాలీగా వెళ్లి మేడ్చల్ జిల్లా కలెక్టరెట్ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారికి రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బొడిగ శోభ, ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డి, మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గౌరారం జగన్ గౌడ్, కౌన్సిలర్లు తదితరులున్నారు.

భావి తరాలకు స్ఫూర్తి దుర్గాదేవి



కొండపల్లి దుర్గాదేవి... ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ పేరు తెలియనివారు అతి కొద్దిమంది. ఉన్నత కుటుంబంలో పుట్టినా నిరుపేదల కోసం అహర్నిశలూ శ్రమించారు. ఎన్నో కష్టాలను అనుభవించారు. అయినా పేదల పక్షమే నిలిచారు. బాధిత మహిళలకు అండగా నిలబడ్డారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తన వంతు పాత్ర పోషించారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఖమ్మం జిల్లా మొదటి అధ్యక్షురాలిగా, కార్యదర్శిగా, రాష్ట్ర నాయకురాలిగా వివిధ హోదాలలో సుదీర్ఘ కాలం పని చేశారు. అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు. భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచిన ఆ గొప్ప నాయకురాలి రెండవ వర్ధంతి సందర్భంగా ఆమెతో నాకున్న కొన్ని జ్ఞాపకాలు మీ ముందుంచుతున్నాను.



దుర్గాదేవి 1933లో ఇల్లందు దగ్గరి కారేపల్లి గ్రామంలో పుట్టారు. తల్లి నేదునూరి రంగమ్మ, తండ్రి నేదునూరి వీరరాఘవరావు. ఇద్దరూ కమ్యూనిస్టు పార్టీ నాయకులు. వీరి పెంపకంలో పెరిగిన కుటుంబ సభ్యులందరూ పార్టీ కార్యకర్తలుగా, నాయకులుగా రాటుదేలారు. దుర్గాదేవి పినతండ్రి నేదునూరి జగన్నాథం ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో కార్యదర్శివర్గ సభ్యులుగా పని చేశారు. వీరందరి ప్రభావం దుర్గమ్మపై ఉండేది. ఆమెకు ఎనిమిదేండ్ల వయసున్నప్పుడు వారి ఇంట్లోనే పార్టీ నిర్మాణ తరగతులు జరిగాయి. ఆమెకు పదిహేనేండ్ల వయసులో 1948లో కేఎల్ నరసింహారావుతో అండర్ గ్రౌండ్‌లో దండల పెండ్లి జరిగింది. ఈ పెండ్లికి ఏడుగురు మాత్రమే హాజరయ్యారు. అప్పట్లో కేఎల్ నాగపూర్, బొంబయి వెళ్ళి ఆయుధాలు తీసుకొచ్చి తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొనే ఉద్యమ కారులకు సరఫరా చేసేవారు. ఈ పనిలో దుర్గాదేవి భర్తకు సహకరించేది. ఇది అత్యంత సాహసోపేతమైన పని. అయినా ఎలాంటి భయం లేకుండా సాయుధపోరాటంలో ఆమె తన వంతు పాత్ర పోషించారు. ఇలా దుర్గాదేవి ఉద్యమంలో భర్తకు అన్ని విధాలుగా సహకరించేవారు.

వితంతువులను కొత్త జీవితం

ధనవంతుల కుటుంబంలో పుట్టినా దుర్గమ్మ పార్టీ, మహిళా సంఘ అభివృద్ధి కోసం అత్యంత సాధారణ జీవితం గడిపారు. ఎన్నో కష్టాలు, కన్నీళ్లను అనుభవించారు. అయినా ఎక్కడా వెనకడుగు వేయలేదు. భర్త ఎమ్మెల్యేగా ఉన్నా తన ముగ్గురు పిల్లల్ని అత్యంత సాధారణంగా పెంచారు. అప్పట్లో ఆరుట్ల కమలాదేవి, దుర్గమ్మ కుటుంబం పార్టీ కేటాయించిన ఒకే ఇంట్లో ఉండేవారు. తెలంగాణ సాయుధ పోరాటం ముగిసిన తర్వాత ఆ ఉద్యమంలో భర్తలను పోగొట్టుకున్న మహిళలకు చదువు చెప్పించేవారు. వారికి తిరిగి వివాహాలు చేసి కొత్త జీవితం ఇచ్చేవారు. వారి పిల్లలకు కూడా చదువు నేర్పించేవారు. ఇలా అహర్నిశలూ పేదలు, మహిళల కోసమే ఆమె కృషి చేశారు.

మొదటి పరిచయం

రాష్ట్ర కార్యదర్శి మోటూరు ఉదయం, మల్లు స్వరాజ్యం తరచూ వస్తూ ఖమ్మం జిల్లా ఉద్యమానికి గైడెన్స్ ఇచ్చేవారు. 1982లో ఒంగోలు పట్టణంలో రాష్ట్రస్థాయి ఐద్వా క్లాసులు ఎనిమిది రోజులపాటు నిర్వహించారు. అఖిలభారత నాయకులు విమలా రణదివే, అహల్యా రంగ్నేకర్ క్లాసులు బోధించారు. ఈ క్లాసులకు చింతూరు నుండి నేను మొదటిసారి హాజరయ్యాను. ఆ ప్రాంత ఉద్యమ నాయకులు భీష్మారావు వెంటబెట్టుకుని వచ్చి ఖమ్మం రైల్వే స్టేషన్‌లో దుర్గాదేవికి నన్ను అప్పగించి వెళ్ళారు. అలా ఉద్యమంలో అడుగుపెట్టాను. జిల్లా కమిటీ సభ్యురాలిగా దుర్గాదేవితో పని చేస్తూ వచ్చాను.

ఐద్వా పోరాటాల ఫలితంగా...

1990 తర్వాత నేను ఖమ్మం సెంటర్‌కు వచ్చాను. ఆనాటికి ఖమ్మం జిల్లా ఆస్పత్రిలో విపరీతమైన అవినీతి, అరాచకాలు, పేషంట్లను, పేషంట్లతో ఉండేవారిని హింసించే సంస్కృతి ఉండేది. పక్కనే ఉన్న నర్సు ట్రైనింగ్ అమ్మాయిలపైన కూడా ఆస్పత్రి సిబ్బంది రౌడీలుగా తయారై హాస్టల్ వార్డెన్‌ను బెదిరించి లైంగిక దాడులు చేస్తుండేవారు. నర్సులను వేధించేవారు. ఆస్పత్రి పక్కన ఉండే ఖాళీ స్థలంలో బహిర్భూమికి వెళ్ళిన పెషెంట్ సహాయకులపై కూడా దాడులు చేసేవారు. వీటన్నింటికీ వ్యతిరేకంగా 1995 నుండి 1996 వరకు ఏడాది కాలం సుదీర్ఘ పోరాటం చేసి డాక్టర్లతో సహా కొంతమందిని సస్పెండ్ చేయించాము. ఐద్వా పోరాటాల ఫలితంగా చాలా వరకు ఈ హింసను అరికట్టగలిగాం. ఆనాటి అలాంటి దారుణ పరిస్థితుల్లో ఉన్న ఆ ఆస్పత్రి ఇప్పుడు నూతన భవనంతో దేదీప్యమానంగా ఉందంటే అందులో దుర్గాదేవి కృషి ఎంతో ఉందని చెప్పాలి.

అగ్రవర్ణంలో పుట్టినా...

జిల్లాలో జరిగిన వ్యవసాయ కూలి మహిళల హక్కుల కోసం దుర్గాదేవి ఆధ్వర్యంలో మేము నిరంతరం పోరాటం చేశాము. ఆమె అగ్రవర్ణంలో, భూస్వామ్య కుటుంబంలో పుట్టి కూడా కార్మికవర్గ దృక్పథంతో పనిచేసేవారు. అందరితో కలిసిపోయారు. కోయగూడేలు, ఎస్‌సి పేటలతో సహా ఏ గ్రామ ప్రజలు అన్నంపెట్టినా ఎటువంటి ఇబ్బంది పడకుండా తినేవారు. మాంసాహారం మాత్రం తినేవారు కాదు. పక్కన మేము తింటున్నా ఇబ్బందిపడేవారు కాదు. జిల్లా ముఖ్యమైన సమావేశాలు ఎక్కువగా ఆమె ఇంట్లోనే జరిగేవి. మా తొమ్మిది మంది టీమ్‌కి తానే స్వయంగా వంటచేసి పెట్టేవారు. అప్పట్లో కుల వివక్ష తీవ్రంగా ఉండేది. అలాంటిది ఇంట్లో వాళ్ళు తినే ప్లేటులోనే మాకు వడ్డించేవారు. మాకు చాలా గొప్పగా అనిపించేది. ఆ కుటుంబం మొత్తం కూడా మమ్మల్ని కుటుంబ సభ్యులుగానే చూసేవారు.

టీంని ప్రోత్సహించేవారు...

మహిళా ఉద్యమానికి కావలసిన నిధులు సమకూర్చడంలో గానీ, ఉద్యమాలు, క్లాసులు నిర్వహించడంలో గానీ... ఇలా ప్రతి కార్యక్రమంలో ముందుండి టీంని ప్రోత్సహించేవారు. ఎంత చిన్న కార్యక్రమమైనా బాగా ఆలోచించి ప్లాన్ చేసేవారు. రాష్ట్ర నాయకురాలిగా ఆమె వరంగల్ జిల్లాను చాలాకాలం గైడ్ చేసారు. 45 ఏండ్ల పాటు సుదీర్ఘ కాలం పోరాటాలు సాగించారు. చివరలో ఇంట్లో జారిపడి కాళ్ళకి, గుండెకి కూడా మేజర్ ఆపరేషన్ అయిన రెండు నెలలు తిరగకుండానే ఆఫీస్‌కు వచ్చి మీటింగ్‌లో పాల్గొనేవారు. 80 ఏండ్ల వయసు వరకు అలుపు లేకుండా పనిచేసిన పోరాట యోధురాలు దుర్గాదేవి. అటువంటి గొప్ప నాయకురాలు, నేటి తరానికి స్ఫూర్తి ప్రధాతకు రెండవ వర్ధంతి సందర్భంగా జోహార్లు.

ఎక్కడ అన్యాయం జరిగినా...

పేరులోనే కాదు మహిళల సమస్యల పట్ల కూడా దుర్గామాతలాగే పోరాడేవారు. చెప్పుకుంటే దీనికి ఎన్నో ఉదాహరణలున్నాయి. ఖమ్మం జిల్లా వాజేడు మండలం వరకు చాలా విస్తారమైన అడవులతో నిండిన జిల్లా. ఈ జిల్లా అంతా ఎక్కడ మహిళలపై అన్యాయం జరిగినా ఆ ఘటనని ఖండించేవారు. అంతేకాదు వెంటనే ఆ ప్రాంతానికి వెళ్ళి వారిని వ్యక్తిగతంగా కలిసి, విచారణ జరిపి దోషులపై చర్య తీసుకునే వరకూ పోరాటం చేసేవారు. 1990 ప్రాంతంలో పాల్వంచలో వనమా రాఘవేంద్ర ఒక మైనార్టీ మహిళను అడవిలోకి తీసుకెళ్ళి ఆమెపై లైంగిక దాడికి పాల్పడి హత్య చేశాడు. ఈ విషయం తెలిసి మేము జీపు తీసుకుని ఆ ప్రాంతానికి వెళ్ళి పర్యవేక్షించి ముద్దాయిని అరెస్టు చేయించాము. పాల్వంచలో ర్యాలీ తీసాము. ఇటువంటి అనేక ఘటనలు ఉన్నాయి. ఇలా ఆ రోజుల్లోనే చాలా ధైర్యంగా ఆమె అన్యాయాలను ఎదిరిస్తూ పోరాడారు.

ఎమర్జెన్సీ కాలంలో...

1974లో ఆంధ్రప్రదేశ్ మహిళాసంఘం (పున:నిర్మాణం) రాష్ట్ర మహాసభలు ఖమ్మంలో జరిగాయి. ఈ సభలు దుర్గమ్మ నాయకత్వంలోనే జరిగాయి. ఈ సభలోనే ఖమ్మం జిల్లా కమిటీ ఏర్పాటు చేసారు. ఆ తర్వాత బయ్యారం గ్రామంలో జరిగిన ఖమ్మం మహిళా శిక్షణా తరగతులకు కూడా ఆమె నాయకత్వం వహించారు. ఖమ్మం జిల్లా అధ్యక్షురాలిగా ఏలూరి జయమ్మ, కార్యదర్శిగా కొండపల్లి దుర్గాదేవితో పాటు 15మందితో మొదటి జిల్లా కమిటీ ఏర్పడింది. ఆనాటి నుండి వారివురు ఇల్లందు నియోజకవర్గంలో గ్రామగ్రామం తిరుగుతూ మహిళా సమస్యలపైన పనిచేసి బలమైన మహిళా ఉద్యమాన్ని నిర్మించారు. ఎమర్జెన్సీ కాలంలో కూడా ఖమ్మం జిల్లావ్యాప్తంగా వామపక్ష కుటుంబాల మహిళలని చైతన్యం చేస్తూ కదిలించారు. ఆ విధంగా 1980 నాటికి ఖమ్మం జిల్లా 8 నియోజకవర్గాలలో మహిళా కమిటీలు ఏర్పడి ఒక బలమైన జిల్లా కమిటీ ఏర్పడి వారిద్దరి నాయకత్వంలో ఉద్యమం అభివృద్ధి చెందింది.

- బి.హైమావతి

ఫుడ్ పాలిట్రిక్స్

(మొదటిపేజి తరువాయి)

పోస్ట్ చేస్తూ, జూన్ 4న ఇండియా ఫోరం మరింత "తీపి విజయాన్ని" అందజేస్తుందని వ్యాఖ్యను జోడించారు. ఈ వీడియో వైరల్ కావడంతో ఒక వినియోగదారుడు "ఎంకె స్టాలిన్ కోసం మైసూర్ పాక్ కొనుగోలు చేసిన వీడియోతో మోడీ విభజన ఆహార రాజకీయాలకు రాహుల్ గాంధీ చెక్ పెట్టారు" అని వ్యాఖ్యానించారు.బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ ప్రచారంలో రోటీ, చేపలు తింటున్న వీడియోను పోస్ట్ చేయడంపై బీజేపీ విమర్శలు చేసింది. నవరాత్రులలో మాంసాహారం తిన్నందుకు ఆయనపై బీజేపీ దాడి చేసింది. అయితే నవరాత్రికి ముందు ఈ వీడియో చిత్రీకరించినట్లు తేజస్వి స్పష్టం చేశారు.బెంగాల్ ప్రజల ఆహారంలో చేపలు ప్రధాన అంతర్భాగం. దీనిని తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలలో ఒకటిగా మార్చింది. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ఆహార ప్రాధాన్యతలపై ప్రభావం చూపుతుందని ఓటర్లను హెచ్చరించిన బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, చేపలు తినే ఎవరికైనా బీజేపీతో ఇబ్బంది అని తెలిపారు. "ఎవరైనా చేపలు తింటే కూడా బీజేపీకి సమస్యే. మేము ఏమి తినాలో, ధరించాలో నిర్ణయించడానికి మీరు ఎవరు?" అని మమతా బెనర్జీ అన్నారు.

హిమాచల్ ప్రదేశ్ మండి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి కంగన రనౌత్ తాను గొడ్డు మాంసం తింటానని గతంలో ప్రకటించారు. ఇప్పుడు మాట మార్చేసి 'నేనెప్పుడు అన్నాను' అని అంటున్నారు. వాస్తవానికి ఈశాన్య రాష్ట్రాల్లోని బీజేపీ నేతలంతా గొడ్డు మాంసాన్ని తెగ లాగేస్తారు. అందువల్ల ఆ మాంసం జోలికి బీజేపీ హైకమాండ్ నోరు విప్పదు. వెజిటేరియన్ ఫుడ్ గురించి కేంద్రమంత్రులంతా ఫుడ్ సెంటిమెంట్ (వెజిటేరియన్)ను జోడించేలా ఓటరన్నపై వల విసురుతున్నారు.రాజకీయ విశ్లేషకుడు అమితాబ్ తివారీ మాట్లాడుతూ "ప్రత్యర్థులను హిందూ వ్యతిరేకులుగా చిత్రీకరించేందుకు బీజేపీ ఈ అంశాన్ని లేవనెత్తుతోంది. ప్రధాని మోడీ, అమిత్ షా జుమ్లా మాస్టర్లు. నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి సమస్యల నుండి దృష్టిని మరల్చడానికి బీజేపీ చేస్తున్న స్పష్టమైన ప్రయత్నం ఇది. బీజేపీని ఎదుర్కోవడంలో ప్రతిపక్షం ఇరుక్కుపోతుంది. ప్రధాన సమస్యలు తెరమరుగవుతున్నాయి" అని తివారీ అన్నారు.

కరీంనగర్ టిక్కెట్ అందుకే ఆపారా?

(మొదటిపేజి తరువాయి)

ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది. ఆయన కాంగ్రెస్‌లో చేరితే కరీంనగర్ ఎంపీ టిక్కెట్ ఇచ్చేందుకు ఆ పార్టీ సిద్ధంగా ఉన్నది. అభ్యర్థి ఎంపికలో అక్కడ ఎలాంటి సమస్యలు లేకపోయినా, ఆయన కోసమే ఆ టిక్కెట్‌ను మరొకరికి ఇవ్వడం లేదని వినిపిస్తోంది. మరోవైపు ఆ బీఆర్ఎస్ కీలక నేతతో చర్చలు జరపడాన్ని ఆ జిల్లాకు చెందిన మంత్రి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు తెలిసింది. ఆ కీలక నేత ఇప్పటికే అవినీతి, అక్రమాలు, భూకబ్జాలకు పాల్పడి కోట్లకు పడగలెత్తారనీ, అటువంటి నాయకుడిని చేర్చుకోవడం సరైంది కాదనే అభిప్రాయంతో మంత్రి ఉన్నట్టు తెలిసింది. ఇప్పటికే వెలిచాల రాజేందర్, ప్రవీణ్‌రెడ్డి టిక్కెట్ రేసులో ఉన్నారు. వారిలో ఒకరికి మంత్రి మద్దతు ఇస్తున్నట్టు ఆయా వర్గాలు చెబుతున్నాయి.



బీజేపీలో ముసలం

కరీంనగర్‌లో బీజేపీని ఓడించడం ద్వారా ఉత్తర తెలంగాణలో బలమైన శక్తిగా ఎదిగేందుకు కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులేస్తున్నది. పదేండ్లుగా బీజేపీ అధికారంలో ఉందనీ, ఐదేండ్లుగా బండి సంజయ్ ఎంపీగా ఉన్నా...ఆ నియోజకవర్గానికి కేంద్రం నుంచి పైసా కూడా తీసుకురాలేదనే విమర్శలున్నాయి. దీంతోపాటు కొంత మంది బీజేపీకి చెందిన బలమైన నేతలు కూడా సంజయ్‌పై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వాళ్లు ఆ పార్టీకి దూరంగా ఉంటున్నారు. సంజయ్ ఒంటెత్తు పోకడలు కూడా స్థానిక నేతలకు నచ్చడం లేదు. అక్కడ బీజేపీ గెలుపునకు అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతున్నా... అంతర్గతంగా ఆ పార్టీకి ఎదురుగాలి వీస్తోందనే వార్తలొస్తున్నాయి.


ఒకే దెబ్బకు రెండు పిట్టలు

ఈనేపథ్యంలో ఒకే దెబ్బకు రెండు పిట్టలన్నట్టు కరీంనగర్‌కు చెందిన బీఆర్ఎస్ కీలక నేతను చేర్చుకోవడం ద్వారా అటు బీఆర్ఎస్‌ను, ఇటు బీజేపీని ఒకేసారి దెబ్బకొట్టొచ్చని కాంగ్రెస్ భావిస్తోంది. కాగా బీఆర్ఎస్ నేత పరిస్థితి 'ముందు నుయ్యి...వెనుక గొయ్యి'లా తయారైంది. పార్టీ మారితే బీఆర్ఎస్ అధినేత ఏమనుకుంటారో అనే ఆందోళన...కాంగ్రెస్‌లో చేరకపోతే ముఖ్యమంత్రి, ఏం చేస్తారోననే భయం పట్టుకున్నట్టు ఆ పార్టీకి చెందిన నేత ఒకరు చెప్పారు. ఈ విషయం ఇప్పటికే అటు తిరిగి ఇటు తిరిగి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వద్దకు చేరింది. దీంతో ఆయన మేల్కొన్నట్టు తెలిసింది. సదరు నేతలను ఆయన పిలిపించుకుని మాట్లాడినట్టు విశ్వసనీయ సమాచారం. ఈ

హనుమాన్ జయంతి యాత్రకు షరతులతో అనుమతివ్వాలి

పోలీసులకు హైకోరు ఆదేశం

నవతెలంగాణ-హైదరాబాద్



హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించబోయే ర్యాలీకి షరతులతో అనుమతినివ్వాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. 'వంద బైక్‌లను అనుమతించాలి. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు రెండు గంటలే అనుమతివ్వాలి. డీజే సౌండ్‌ను వాడకూడదు. రాజకీయ ప్రసంగాలు, రెచ్చగొట్టే ఉపన్యాసాలు చేయకూడదు. షరతులని ఉల్లంఘిస్తే పోలీసులు చర్యలు తీసుకోవచ్చు'..అని జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. హనుమాన్ విజయ యాత్ర ర్యాలీని ఈ నెల 23న తీసేందుకు దరఖాస్తు చేసుకుంటే అనుమతి ఇవ్వలేదంటూ తెలంగాణ రాష్ట్ర భజరంగ్ సేన అధ్యక్షుడు ఎస్ ఆర్ లక్ష్మణరావు దాఖలు చేసిన వ్యాజ్యాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి విచారించారు. హైదరాబాద్ పాతబస్తీలోని కొన్ని ప్రాంతాల నుంచి తాడ్‌బండ్ వరకు ర్యాలీకి అనుమతినివ్వాలని పిటిషనర్ వాదన. దీనిపై ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు విచారణను మూసేసింది.

భద్రాద్రిలో ముగిసిన శ్రీరామ నవమి ఉత్సవాలు

- వైభవంగా పట్టాభిషేక మహోత్సవం
- పట్టు వస్త్రాలను సమర్పించిన గవర్నర్

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాద్రిలో శ్రీరాముని పట్టాభిషేక మహోత్సవం జయప్రదంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణ పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ పూజారులు ఈ కార్యక్రమాన్ని గురువారం తెల్లవారుజామునే సుప్రభాత సేవ అనంతరం ఉత్సవమూర్తులను అలంకరించి మేళ తాళాలతో మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా స్వామి వారిని మిథిలా స్టేడియం వద్దకు తీసుకువచ్చి విశ్వక్సేన పూజ నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శాస్త్రబద్ధంగా పట్టాభిషేక తంతుని పూర్తిచేశారు. భగభగ మండే భానున్ని లెక్కచేయకుండా రాష్ట్ర నలుమూల నుండి తరలివచ్చిన అనేకమంది సందర్శకులు ఈ కార్యక్రమాన్ని కన్నులారా తిలకించారు.

పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర గవర్నర్

తిరు కల్యాణ మహోత్సవం అనంతరం అత్యంత ప్రాధాన్యతతో జరిగిన మహాపట్టాభిషేకానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ పట్టు వస్త్రాలను సమర్పించారు. ఉదయం 10 గంటల సమయానికే భద్రాచల రామాలయానికి చేరుకున్న గవర్నర్ కుటుంబ సమేతంగా మూలమూర్తులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలీ అవర్ ఆవరణలో ఉన్నటువంటి లక్ష్మీ తాయారు అమ్మవారు వద్ద శాస్త్రనామ గోత్రనామ పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆంజనేయస్వామిని దర్శించిన గవర్నర్ ఉత్సవ వేదిక అయిన మిథిలా స్టేడియం వద్దకు చేరుకొని స్వామివారి పట్టాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. గవర్నర్ పర్యటనలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిషనర్ హనుమంతరావుతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీఓ ప్రతీక్ జైన్, దేవాలయ ఈవో ఎల్.రమాదేవితో పాటు ఉన్నతాధికారులు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వేడుకలను విజయవంతం చేశారు.

తొలి రోజు నామినేషన్ల పర్వం

(మొదటిపేజి తరువాయి)

పార్టీ అభ్యర్థి నీలం మధు తమ నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్‌కు అందజేశారు. తెలంగాణ ప్రజాశక్తి పార్టీ తరపున దొడ్ల వెంకటేశం, స్వతంత్ర అభ్యర్థిగా చిక్కుపల్లి నవీన్‌కుమార్ నామినేషన్ వేశారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ షేట్కర్ నామినేషన్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరుకు అందచేశారు.

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గానికి మొదటి రోజు మూడు నామినేషన్లు దాఖలయినట్టు రంగారెడ్డి జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి శశాంక్ తెలిపారు. సోషలిస్టు పార్టీ ఇండియా పార్టీ అభ్యర్థిగా బి. వెంకట్ రమేష్ బాబు, స్వతంత్ర అభ్యర్థిగా మహమ్మద్ ముస్తాఫా రిజ్వాన్, ఇండియా ప్రజా బంధు పార్టీ అభ్యర్థిగా పాలమాకుల మధు ఒక్కో సెట్ చొప్పున రాజేందర్‌నగర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ కార్యాలయంలో నామినేషన్లు వేశారు. ఖమ్మం పార్లమెంట్ స్థానానికి ఆధార్ పార్టీ నుంచి కుక్కల నాగయ్య నామినేషన్ దాఖలు చేశారు. నల్లగొండ పార్లమెంట్ ఎన్నికలకు తొలిరోజు 4 నామినేషన్లు దాఖలయ్యాయి. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్.. తొలి నామినేషన్ పత్రాన్ని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి హరిచందన దాసరికి అందజేశారు. బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి తరపున ఆపార్టీ రాష్ట్ర నాయకులు మాధగోని శ్రీనివాస్ గౌడ్, బండారు ప్రసాద్ తదితరులు నామినేషన్ దాఖలు చేశారు. ప్రజావాణి పార్టీ అభ్యర్థిగా లింగిడి వెంకటేశ్వర్లు రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. సోషలిస్ట్ పార్టీ అభ్యర్థిగా ఆర్. సుభద్ర రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రజావాణి పార్టీ అభ్యర్థిగా లింగిడి వెంకటేశ్వర్లు రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థులుగా బేతి నరేందర్ ఒక సెట్, మర్రి స్వామి ఒక సెట్‌ను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కే. హనుమంతుకు తమ నామినేషన్లను అందజేశారు. వరంగల్ లోక్‌సభ స్థానానికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్టు వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. ఆలయెన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థిగా అంబోజు బుద్ధయ్య, ఇండిపెండెంట్‌గా బరిగెల శివ, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా (రిజిష్టర్డ్ అన్ రికాగ్నైజ్డ్) అభ్యర్థిగా తౌటపల్లి నర్మద ఒక్కో సెట్ చొప్పున నామినేషన్లను దాఖలు చేశారు. అలాగే మహబూబాబాద్ జిల్లా ఎస్టీ పార్లమెంటు స్థానానికి.. స్వతంత్ర అభ్యర్థిగా భానోత్ లింగ్యా నాయక్.. రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్‌కు తన నామినేషన్ పత్రాలు అందజేశారు. ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానానికి రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. ఆధార్ పార్టీ అభ్యర్థిగా మాలోత్ శ్యామ్‌లాల్ నాయక్, స్వతంత్ర అభ్యర్థిగా రాథోడ్ సుభాష్ నామినేషన్ పత్రాలను కలెక్టరేట్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజర్షి షాకు అందించారు. కరీంనగర్ ఎంపీ స్థానానికి రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. స్వతంత్ర అభ్యర్థులుగా కరీంనగర్‌లోని విద్యానగర్‌కు చెందిన కోట శ్యాం కుమార్, గంగాధర్ మండలం గట్టుబూత్కూరు గ్రామానికి చెందిన పొత్తూరి రాజేందర్.. తమ నామినేషన్ పత్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతికి అందజేశారు.

వేసవి తాగునీటికి సాగర్ నీరు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల ఎండాకాలం తాగునీటి అవసరాల కోసం కృష్ణానది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) ఆదేశాలు జారీచేసింది. ఈనెల 12న జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా బోర్డు ఉత్తర్వులు ఇచ్చింది. నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని నాగార్జునసాగర్‌లో 500 అడుగుల వరకు నీటిని వినియోగించుకోవాలని సమావేశంలో నిర్ణయించిన విష యం విదితమే. దాదాపు 14.195 టీఎంసీల వరకు నీరు అందుబాటులో ఉందని కేఆర్ఎంబీ తెలియజేసింది. అందులో ఏపీకి 5.5 టీఎంసీలు కేటాయిం చారు. మిగిలిన నీటిని హైదరాబాద్ సహా ఇతర జిల్లాల తాగునీటి అవసరాల కోసం వినియోగించడానికి తెలంగాణకు అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. గత సమావేశంలో తెలంగాణ మంచినీటి అవసరాల కోసం 8.5 టీఎంసీలను వాడుకోవచ్చని కేఆర్ఎంబీ స్పష్టం చేశారు. ఈమేరకు గురువారం కేఆర్ఎంబీ సభ్యకార్యదర్శి డిఎం రాయిపురే ఆదేశాలు ఇచ్చారు.

మార్చి నెల పారితోషికాలు చెల్లించాలి : ఆశా యూనియన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆశాలకు మార్చి నెల పారితోషికాలు, పల్స్ పోలియో, లెప్రసీ సర్వే పెండింగ్ డబ్బులు తక్షణమే చెల్లించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) కోరింది. ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి, రాష్ట్ర నాయకులు పి.మీనా వైద్యారోగ్యశాఖ కమిషనర్ కర్నన్ గురువారం కలిసి వినతిపత్రం సమర్పించారు. మూడు రోజుల్లో చెల్లిస్తామని కమిషనర్ హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. అదే విధంగా సర్క్యులర్ లేకపోయినా మట్టి ఖర్చులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.50 వేలు చెల్లిస్తామని, ఈ మధ్య కాలంలో చనిపోయిన వారి అందజేయాలని తెలిపారన్నారు.

ఎఫ్ఐఆర్‌ను కొట్టేయండి

నవతెలంగాణ-హైదరాబాద్

హైదరాబాద్ పంజాగుట్ట వద్ద బ్యారికేడ్లను ఢీకొట్టిన రోడ్డు ప్రమాద కేసును కొట్టేయాలంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కొడుకు సాహిల్ అలియాస్ రాహిల్ దాఖలు చేసిన పిటిషన్‌లో ప్రతివాదిగా ఉన్న పోలీసులకు నోటీసులు జారీ అయ్యాయి. కౌంటర్ దాఖలు చేయాలని జస్టిస్ కె.లక్ష్మణ్ వారిని ఆదేశించారు. కేసు నమోదు అక్రమమనీ, ప్రమాదం జరిగిన చోట ఎలాంటి హెచ్చరిక సూచికలు లేవంటూ పిటిషనర్ తరుపు లాయర్ వాదించారు. పిటిషనర్‌ను అరెస్టు చేశాక కింది కోర్టు బెయిల్ ఇచ్చిందనీ, ఈ పిటిషన్‌లో ఉత్తర్వుల జారీ అవసరం లేదనేది పోలీసుల వాదన. దీనిపై తదుపరి విచారణను హైకోర్టు జూన్ 11కు వాయిదా పడింది.

క్లీన్ ఇమేజ్‌ని చూడండి

(మొదటిపేజి తరువాయి)

అభివృద్ధి కోసం కేటాయించిన నిధుల గురించి తెలిపారు. కేంద్ర మంత్రిని అని కూడా చూడకుండా తనపై బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడినా పెద్దగా పట్టించుకోలేదనీ, అలా మాట్లాడటాన్ని వారి విజ్ఞతకే వదిలేశానని చెప్పారు. అలాంటి వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. కేంద్ర నిధులతో పాటు పలు కంపెనీల సహకారంతో సీఎస్ఆర్ నిధులతోనూ తాను సికింద్రాబాద్ అభివృద్ధి కోసం కృషి చేశానని వివరించారు. పనిచేశానని భావిస్తే ఓటు వేయండి..పనిచేయలేదనుకుంటే ఓటెయ్యకండి అంటూ అంతిమ నిర్ణయాన్ని ప్రజలకు వదిలేశారు. మళ్లీ గెలిపించుకుంటే సికింద్రాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ..కొందరు దేశంలో ప్రజాస్వామ్యం కొరవడిందని చెప్పడాన్ని తప్పుబట్టారు. అమెరికాతో పాటు ఏ ప్రజాస్వామిక దేశంలోనైనా లోపాలుంటాయనీ, కానీ, మనది అత్యంత బలమైన ప్రజాస్వామిక దేశమని స్పష్టం చేశారు. కులాలు, మతాల కోసం జరుగుతున్న ఎన్నికలు కావనీ, ప్రజలు తమ భవిష్యత్తు, దేశాభివృద్ధి కోసం ఓటు వేయాలని పిలుపునిచ్చారు. వ్యక్తులు కాదు..వ్యవస్థ శాశ్వతమనే విషయాన్ని ప్రజలు గుర్తెరుగాలన్నారు. రాష్ట్రాల హక్కుల కోసం పోరాడాలిగానీ, అందుకోసం దేశాన్ని విచ్ఛిన్నం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధి రాణి రుద్రమ, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, హనుమంతరావు, మర్రి శశిధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవచిత్రం



ఆది సాయికుమార్

కృష్ణ ఫ్రమ్ బృందావనం

హీరో ఆది సాయికుమార్, దర్శకుడు వీరభద్రమ్ చౌదరితో 'చుట్టాలబ్బాయ్' వంటి మంచి చిత్రాన్ని చేసిన తర్వాత మళ్లీ విలేజ్ డ్రామా, ఫ్యామిలీ, లవ్, కామెడీ, ఫీల్ గుడ్ ఎమోషన్ ఇలా అన్ని అంశాలతో సినిమా చేస్తున్నారు. ఈ మూవీని లక్ష్మీ ప్రసన్న ప్రొడక్షన్స్ బ్యానర్ మీద తూము నరసింహా, జామి శ్రీనివాసరావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి 'కృష్ణ ఫ్రమ్ బృందావనం' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఈ చిత్ర పూజా కార్యక్రమాలు గురువారం కాకతీయ హిల్స్‌లోని వెంకటేశ్వరుడి సన్నిధిలో ఘనంగా జరిగాయి. ముహూర్తపు షాట్‌కు దిల్ రాజు క్లాప్ కొట్టగా.. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. ఇక స్క్రిప్ట్ అందజేస్తూ కెమెరాను సాయి కుమార్ స్విచ్ ఆన్ చేశారు.

హీరో ఆది సాయి కుమార్ మాట్లాడుతూ,'కుటుంబమంతా కలిసి చూసి నవ్వుకునేలా ఉంటుంది. జూన్ నుంచి షూటింగ్ స్టార్ట్ చేయబోతున్నాం. నా గత చిత్రాల మాదిరిగానే ఈ సినిమాకి కూడా అనూప్ రూబెన్స్ మంచి సాంగ్స్ ఇవ్వబోతున్నారు' అని తెలిపారు. 'ఇది ఆద్యంతం వినోదభరితంగా ఉంటుంది. హీరోయిన్ పాత్రకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. మా సినిమాను నిర్మాతలు తూము నరసింహా, జామి శ్రీనివాసరావు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మిస్తున్నారు. చోటా కే ప్రసాద్ ఎడిటింగ్, రామ్ డైలాగ్స్, శ్యాం విజువల్స్ ఈ సినిమాకు హైలెట్‌గా నిలుస్తాయి. ఇది ఆదికి మరో మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అవుతుంది' అని దర్శకుడు వీరభద్రమ్ చౌదరి అన్నారు.



రవితేజ

మిస్టర్ బచ్చన్ కీలక షెడ్యూల్ పూర్తి

రవితేజ, డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబోతో రూపొందుతున్న 'మిస్టర్ బచ్చన్' చిత్రం ఉత్తరప్రదేశ్‌లో 30 రోజుల సుదీర్ఘ షెడ్యూల్‌ను ముగించుకుంది. కీలక షెడ్యూల్‌ని విజయవంతంగా పూర్తి చేయడంతో దర్శకుడు హరీష్ శంకర్, చిత్ర బృందం అయోధ్య ఆలయాన్ని సందర్శించి రామ్ లల్లా ఆశీస్సులు తీసుకున్నారు. దర్శకుడు ఆలయాన్ని సందర్శించిన దృశ్యాలతో ఉన్న వీడియోను మేకర్స్ గురువారం విడుదల చేశారు.

జగపతిబాబు కీలక పాత్రని పోషిస్తుండగా, రవితేజ సరసన భాగ్యశ్రీ బోర్స్ హీరోయిన్‌గా నటిస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వ ప్రసాద్ ఈ ప్రాజెక్ట్‌ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి నామ్ తో సునా హోగా అనేది ట్యాగ్లైన్.

పొట్టేల్.. మన మట్టి కథ



దర్శకుడు సాహిత్ మోత్కూరి మూడవ ప్రాజెక్ట్ 'పొట్టేల్'. యువ చంద్ర కృష్ణ ప్రధాన పాత్రలో అనన్య నాగెళ్ల మహిళా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. నిసా ఎంటర్టైన్మెంట్స్ నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్ సురేష్ కుమార్ సడిగే నిర్మించిన ఈ చిత్ర టీజర్‌ని డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా విడుదల చేశారు.

డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ,'సాహిత్‌తో నాలుగేళ్ళుగా పరిచయం. ఈ కథ ఫోన్‌లో చెప్పాడు. ఈ టీజర్ చూస్తున్నపుడు.. ఇలాంటి కంటెంట్ మలయాళం సినిమాలో ఎక్కువగా చూస్తుంటాం. తెలుగులో ఇలాంటి సినిమాలు రావట్లేదని అనుకుంటాం. ఇలాంటి సినిమాలు చాలా తక్కువ వస్తుంటాయి. మీ అందరికీ ఈ సినిమా నచ్చుతుందని అనుకుంటున్నాను' అని తెలిపారు.

'ఇది మన మట్టికథ. మనకి దగ్గరగా ఉండే సినిమా ఇది. స్క్రీన్ ప్లేలోని మ్యాజిక్ ప్రేక్షకులని అబ్బురపరుస్తుంది. మంచి ఎమోషన్‌తో ఉండే పక్కా కమర్షియల్ తెలుగు సినిమా ఇది. ఇందులో గంగా పాత్ర చేశాను. ఆ పాత్ర మనలో ఒకడిగా ఉంటుంది' అని హీరో యువ చంద్ర కృష్ణ చెప్పారు. అనన్య నాగళ్ల మాట్లాడుతూ,'మీ అందరి స్పందన చూస్తుంటే టీజర్ పెద్ద హిట్ అని తెలుస్తోంది. సందీప్ రెడ్డి వంగా మా టీం అందరికీ పెద్ద ఎనర్జీ ఇచ్చారు. దర్శకుడు సాహిత్ చెప్పిన దాని కంటే వందరెట్లు అద్భుతంగా ఉందీ టీజర్. ఇంత మంచి సినిమా ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. మా కెరీర్‌లో ఇది ది బెస్ట్ సినిమా అవుతుంది' అని అన్నారు.

'ఈ సినిమాకి మొదటి నుంచి సపోర్ట్ చేస్తున్న ప్రణయ్, సందీప్‌కి థ్యాంక్స్. పొట్టెల్ ఎమోషనల్ రైడ్‌కి తీసుకెళుతుంది. టీజర్ స్నీక్ పీక్ మాత్రమే. ఈ సినిమా విషయంలో మేమంతా చాలా గర్వంగా ఫీలౌతున్నాం. నిర్మాతలు చాలా గొప్పగా సపోర్ట్ చేశారు' అని దర్శకుడు సాహిత్ మోత్కురి చెప్పారు. నిర్మాతలు నిశాంక్, సురేష్ కుమార్ మాట్లాడుతూ,'ఈ సినిమా వెనుక సాహిత్ కృషి ఉంది. తను లేకపోతే సినిమా లేదు. యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల, అజయ్ అందరూ అద్భుతంగా నటించారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. మీ అందరికీ తప్పకుండా నచ్చుతుంది. శేఖర్ చంద్ర నేపధ్య సంగీతం అదరగొట్టారు. తప్పకుండా సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది' అని చెప్పారు.

భిన్న కాన్సెప్ట్‌తో మై డియర్ దొంగ



అభినవ్ గోమటం టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'మై డియర్ దొంగ'. శాలినీ కొండెపూడి, దివ్య శ్రీపాద, నిఖిల్ గాజుల, వంశీధర్ గౌడ్, శశాంక్ మండూరి కీలక పాత్రలు పోషించారు.

క్యామ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై గోజల మహేశ్వర్‌రెడ్డి నిర్మించిన ఈ చిత్రం తెలుగు ఓటీటీ మాధ్యమం 'ఆహా'లో విడుదల కాబోతోంది. ఈ నేపథ్యంలో ప్రసాద్స్ ల్యాబ్‌లో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రియదర్శి ముఖ్య అతిథిగా హాజరై ట్రైలర్‌ను లాంచ్ చేశారు.

నిర్మాత మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, 'మై డియర్ దొంగ అంటే ఈ టీమ్‌లో శాలిని. ఆమె ఒక స్టోరీ రాసి, అందులో నటించడం అంటే చాలా గొప్ప విషయం. ఆమె ఒక డైరెక్టర్‌ను సెలెక్ట్ చేసుకుని ఈ ప్రాజెక్ట్‌ను ఇంత సక్సెస్ చేయడంలో ఆమే కీలకం. తర్వాత ఆహా ఈ ప్రాజెక్ట్‌లో కీలకంగా వ్యవహరించింది. మ్యూజిక్ ఈ సినిమాకు గ్రేట్ ఎసెట్. శాలిని, అభినవ్ మధ్య వచ్చే సన్నివేశాలు బాగా పండాయి' అని తెలిపారు.

'నా స్క్రిప్ట్‌ను, నా యాక్టింగ్‌ను ఆహా టీమ్ ఎంతగానో నమ్మారు. నాకు ఫస్ట్ కాన్ఫిడెన్స్ ఇచ్చింది వాళ్లే. సినిమా రిలీజ్ అయ్యాక ఎలాంటి టాక్ వస్తుందో అని భయపడ్డా. కానీ ఇప్పుడే సక్సెస్ వైబ్స్ వస్తున్నాయి' అని హీరోయిన్, రైటర్ శాలినీ చెప్పారు. ఆహా కంటెంట్ హెడ్ వాసు మాట్లాడుతూ, 'డైరెక్టర్ సర్వాంగ పని తీరు చాలా బాగుంది. అభినవ్ క్రేజీనెస్ గురించి చెప్పాల్సిన పని లేదు. దొంగగా ఎవరు చేస్తే బాగుంటుందని శాలినీ, నేను అనుకున్నప్పుడు అభినవ్ పేరే వచ్చింది. ఈనెల 19న దీన్ని ఆహాలో చూడండి' అని అన్నారు.

'ఆహా టీమ్ అందరికీ థ్యాంక్యూ. ఫస్ట్ పాజిటివ్ ఫీడ్ బ్యాక్ వాళ్లదగ్గర నుంచే వచ్చింది. శాలినీ, నేను పదేళ్ల నుంచి ఫ్రెండ్స్. ప్రియదర్శి నన్ను పెట్టి ఒక షార్ట్ ఫిల్మ్ డైరెక్ట్ చేశాడు. ఇప్పుడు శాలినీ స్క్రిప్ట్‌లో యాక్ట్ చేశా. ఆమె ఫస్ట్ ప్రాజెక్ట్ చాలా బాగా వచ్చింది' అని హీరో అభినవ్ గోమటం చెప్పారు.

రహస్య శాసనాన్ని కాపాడే యోధుడు



తేజ సజ్జా

తేజ సజ్జా, కార్తీక్ ఘట్టంనేని కాంబినేషన్‌లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న సూపర్ యోధ చిత్రం 'మిరాయ్' టైటిల్ గ్లింప్స్‌ని రామానాయుడు స్టూడియోలో డి.సురేష్ బాబు లాంచ్ చేశారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, మరాఠీ, చైనీస్ భాషల్లో వచ్చే వేసవి కానుకగా ఏప్రిల్ 18న ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు.

దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మాట్లాడుతూ, 'మిరాయ్ అనేది అశోకుని కాలంలో రహస్యమైన ఓ శాసనం. దాన్ని కొందరు కాపాడుతుంటారు. ఈ నేపథ్యంతో దీన్ని అద్భుతమైన సినిమాగా మలచబోతున్నాను' అని చెప్పారు.

'కార్తీక్‌తో జర్నీ చాలా బాగుంది. తనకు ఓ విజన్ ఉంది. ఈ సినిమాలో ప్రతి పైసా వెండితెరపై కనులపండుగలా ఉంటుంది. పాన్ వరల్డ్‌గా సినిమాను చేయనున్నాం. తేజ సజ్జకు ముందు రికార్డ్‌లను బద్దలు కొట్టే సినిమా అవుతుంది' అని నిర్మాత టి.జి. విశ్వప్రసాద్ అన్నారు. తేజ సజ్జ మాట్లాడుతూ, 'ఈ సినిమాని మాకున్న వనరులతో పెద్ద సినిమాగా చేయబోతున్నాం. నన్ను యోధునిగా కార్తీక్ చూపించబోతున్నాడు. ఇది తప్పకుండా అందర్నీ అలరిస్తుంది' అని తెలిపారు.

ఆద్యంతం భావోద్వేగభరితం



రాజా రవీంద్ర ప్రధాన పాత్రలో సాయిజా క్రియేషన్స్ పతాకం పై చల్లపల్లి చలపతిరావు ఆశీస్సులతో ఉమాదేవి, శరత్ చంద్ర నిర్మాతలుగా పద్మారావు అబ్బిశెట్టి (అలియాస్ పండు) దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రం 'సారంగదరియా'. సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంటోంది. మే నెలలో సినిమాను విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. గురువారం ఈ మూవీ టీజర్‌ను హీరో శ్రీవిష్ణు విడుదల చేసి చిత్రయూనిట్‌కి అభినందనలు తెలియజేశారు.

ఇది పక్కా ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అని టీజర్ చెప్పకను చెప్పింది. మధ్యవయస్కుడైన ఓ వ్యక్తి.. తన భార్య ఇద్దరు కొడుకులు, కూతురితో సంసారాన్ని వెళ్లదీస్తుంటాడు. సమాజంలో పరువుగా బతికితే చాలు అనుకునే వ్యక్తికి తన కొడుకులు, కూతురు వల్ల ఇబ్బందులు వస్తాయి. సమాజం అతన్ని నిలదీసే పరిస్థితులు ఎదురవుతాయి. అప్పుడు ఆ కన్నతండ్రి ఏం చేశాడు.. తన కుటుంబాన్ని ఎలా కాపాడుకున్నాడు.. అనే కథాంశంతో 'సారంగదరియా' చిత్రం రూపొందిందని టీజర్ ద్వారా స్పష్టమవుతుంది. ఈ సందర్భంగా నిర్మాతలు ఉమాదేవి, శరత్ చంద్ర చల్లపల్లి మాట్లాడుతూ, "మా 'సారంగదరియా' టీజర్‌ను విడుదల చేసిన హీరో శ్రీవిష్ణుకి ప్రత్యేక ధన్యవాదాలు. హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాలుంటాయి. త్వరలోనే రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తాం' అని తెలిపారు.

'దర్శకుడిగా ఇది నా తొలి చిత్రం. ఒక మధ్యతరగతి ఫ్యామిలీలో జరిగిన కొన్ని ఘర్షణలతో కథ ఉంటుంది' అని డైరెక్టర్ పద్మారావు అబ్బిశెట్టి (పండు) అన్నారు.

ఆటలు

ఐపీఎల్‌లో నేడు

చెన్నై X లక్నో

వేదిక : లక్నో , రా॥ 7.30

స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..



గెలుపు ముంగిట పంజాబ్ బోల్తా

ముంబయి చేతిలో తొమ్మిది పరుగుల తేడాతో ఓటమి



ఛండీగఢ్: ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్)లో మరో ఉత్కంఠ మ్యాచ్ జరిగింది. ముల్లన్‌పూర్ వేదికగా ముంబయి ఇండియన్స్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ జట్టు 9 పరుగుల తేడాతో అనూహ్యంగా ఓటమిపాలైంది. ముంబయి నిర్దేశించిన 193పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముంబయి చివరి నాలుగు ఓవర్ల 28పరుగుల చేయాల్సిన దశలో పంజాబ్ వరుసగా వికెట్లను చేజార్చుకొని మరో ఉత్కంఠ పోటీలో పరాజయాన్ని చవిచూసింది. ముంబయి నిర్దేశించిన 193పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో పంజాబ్ 14పరుగులకే 4వికెట్లు కోల్పోయి ఓటమికోరల్లో నిలిచింది. ఆ తర్వాత జట్టుస్కోర్ 111పరుగులకు చేరేసరికి మరో మూడు వికెట్లు కోల్పోయింది. ఆ దశలో అశుతోష్ శర్మ(61; 28బంతుల్లో 2ఫోర్లు, 7సిక్సర్లు), హర్‌ప్రీత్ బ్రార్(20) ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడారు. వీరిద్దరూ ఔటయ్యాక పంజాబ్ గెలుపుపై ఆశలు వదులుకుంది. చివర్లో రబడా సిక్సర్ కొట్టి మ్యాచ్ ముగించేలా కనిపించినా.. రనౌట్ కావడంతో ఫలితం తారుమారైంది. ముంబయి బౌలర్లు కోర్జే, బుమ్రాకు మూడేసి, మధ్వాల్, హార్దిక్, శ్రేయస్‌లకు ఒక్కో వికెట్ దక్కాయి.

అంతకుముందు ముంబయి ఇండియన్స్ బ్యాటర్, మిస్టర్ 360 డిగ్రీస్ సూర్యకుమార్ యాదవ్ ఒంటరి పోరాటం చేశాడు. సూర్యకుమార్ అర్ధసెంచరీకి తోడు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, హైదరాబాద్ బ్యాటర్ తిలక్ వర్మ కూడా చెలరేగడంతో ముంబయి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 192పరుగులు చేసింది. జరుగుతున్న మ్యాచ్‌లో సూర్య కుమార్ యాదవ్(78; 53బంతుల్లో 7ఫోరుఒల, 3సిక్సర్లు) అర్ధసెంచరీతో రాణించాడు. ముంబయి ఓపెనర్ ఇషాన్ కిషన్(8) రబడా బౌలింగ్‌లో ఔటయ్యాడు. భారీ షాట్ ఆడి.. బౌండరీ వద్ద హర్‌ప్రీత్ బ్రార్ చేతికి చిక్కాడు. దాంతో, 18 పరుగుల వద్ద ముంబయి తొలి వికెట్ కోల్పోయింది. ఇషాన్ ఔటైనా గత మ్యాచ్‌లో సీఎస్కేపై సెంచరీ బాదిన రోహిత్ శర్మ(36) దంచాడు. చివర్లో పంజాబ్ కింగ్స్ బౌలర్ హర్షల్ పటేల్ కట్టడి బౌలింగ్ చేయడంతో ముంబయి భారీస్కోర్‌పై ఆశలు వదులుకుంది.

సామ్ కర్రన్‌కు పగ్గాలు...

పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శిఖర్ ధావన్ వ్యక్తిగత కారణాలతో ముంబయి ఇండియన్స్‌తో మ్యాచ్‌కు దూరంగా కావడంతో సామ్ కర్రన్ జట్టు పగ్గాలు అందుకున్నాడు. కోట్లు కుమ్మరించి సామ్ కర్రన్‌ను కొనుగోలు చేసిన పంజాబ్ కింగ్స్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోతోంది. ధావన్ సారథ్యంలోని పంజాబ్ జట్టు ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఆడిన ఆరు మ్యాచుల్లో మూడు మ్యాచుల్లో గెలిచి.. మరో మూడో మ్యాచుల్లో ఓడింది. హర్షల్ పటేల్‌కు మూడు, సామ్ కర్రన్‌కు రెండు, రబడాకు ఒక వికెట్ దక్కాయి.

స్కోర్‌బోర్డు...

ముంబయి ఇండియన్స్ ఇన్నింగ్స్: ఇషాన్ కిషన్ (సి)హర్‌ప్రీత్ బ్రార్ (బి)రబడా 8, రోహిత్ శర్మ (సి)హర్‌ప్రీత్ బ్రార్ (సి)సామ్ కర్రన్ 36, సూర్యకుమార్ యాదవ్ (సి)ప్రభుసిమ్రన్ (బి)సామ్ కర్రన్ 78, తిలక్ వర్మ (నాటౌట్) 34, హార్దిక్ పాండ్యా (సి)హర్‌ప్రీత్ బ్రార్ (బి)హర్షల్ పటేల్ 10, టిమ్ డేవిడ్ (సి)సామ్ కర్రన్ (బి)హర్షల్ పటేల్ 14, షెఫర్డ్ (సి)శశాంక్ సింగ్ (బి)హర్షల్ పటేల్ 1, మహ్మద్ నబి (రనౌట్)హర్షల్ పటేల్ 0, అదనం 11. (20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 192పరుగులు.

వికెట్ల పతనం: 1/18, 2/99, 3/148, 4/167, 5/190. 6/192, 7/192

బౌలింగ్: లివింగ్‌స్టోన్ 2-0-16-0, అర్ష్‌దీప్ సింగ్ 3-9-35-0, కగిసో రబడా 4-0-42-1, హర్షల్ పటేల్ 4-0-31-3, సామ్ కర్రన్ 4-0-41-2, హర్‌ప్రీత్ బ్రార్ 3-0-21-0

పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్: సామ్ కర్రన్ (సి)ఇషాన్ (బి)బుమ్రా 6, ప్రభుసిమ్రన్ (సి)ఇషాన్ (బి)కోర్జే 0, రూషో (బి)బుమ్రా 1, లివింగ్‌స్టోన్ (సి అండ్ బి)కోర్జే 1, హర్‌ప్రీత్ భాటియా (సి అండ్ బి) శ్రేయస్ గోపాల్ 13, శశాంక్ సింగ్ (సి)తిలక్ వర్మ (బి)బుమ్రా 41, జితేశ్ శర్మ (ఎల్‌బి)ఆకాశ్ మధ్వాల్ 9, అశుతోష్ శర్మ (సి)నబి (బి)కోర్జే 61, హర్‌ప్రీత్ బ్రార్ (సి)నబి (బి)హార్దిక్ 21, హర్షల్ పటేల్ (నాటౌట్) 1, రబడా (రనౌట్)నబి/ఇషాన్ 8, అదనం 21. (19.1ఓవర్లలో ఆలౌట్) 183పరుగులు.

వికెట్ల పతనం: 1/10, 2/13, 3/14, 4/14, 5/49, 6/77, 7/111, 8/168, 9/174, 10/183

బౌలింగ్: కోర్జే 4-0-32-3, బుమ్రా 4-0-21-3, మధ్వాల్ 3.1-0-46-1, హార్దిక్ 4-0-33-1, శ్రేయస్ గోపాల్ 2-0-26-1, షెఫర్డ్ 2-0-20-0

టాప్‌లో నెపోంనెచ్చి

రెండోస్థానంలో గుకేశ్, నకమురా



టొరంటో(కెనడా): ఫిడే క్యాండిడేట్ ఛాంపియన్‌షిప్‌లో భారత గ్రాండ్‌మాస్టర్‌గుకేశ్ 2వ స్థానానికి పడిపోయాడు. గురువారం జరిగిన 11వ రౌండ్ పోటీలో అమెరికాకు చెందిన ఫ్యాబినో కరోనాతో మ్యాచ్‌ను డ్రా చేసుకున్నాడు. దీంతో గుకేశ్.. నకమురాతో కలిసి సంయుక్తంగా 2వ స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక రష్యా గ్రాండ్‌మాస్టర్ నెపోంనెచ్చి విదిత్ గుజరాతిని చిత్తుచేసి అగ్రస్థానానికి ఎగబాకాడు. 11వ రౌండ్ ముగిసిన అనంతరం నెపోంనిచ్చి 7పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. గుకేశ్, నకమురా సంయుక్తంగా 6.5పాయింట్లతో రెండోస్థానంలో ఉన్నారు. ఇక మహిళల విభాగంలో కోనేరు హంపి 5.5పాయింట్లతో 4వ స్థానానికి ఎగబాకగా.. ఆర్. వైశాలి 4.5పాయింట్లతో 7వ స్థానంలో కొనసాగుతోంది.

11వ రౌండ్ ముగిసిన అనంతరం పాయింట్ల పట్టిక

పురుషుల విభాగం..

1. నెపోంనెచ్చి(రష్యా)	= 7.0 పాయింట్లు
2. హికారు నకమురా(అమెరికా)	= 6.5 "
3. డి.గుకేశ్(భారత్)	= 6.5 "
4. ఫ్యాబినో కరునా(అమెరికా)	= 6.0 "
5. ఆర్.ప్రజ్ఞానంద(భారత్)	= 5.5 "
6. విదిత్ గుజరాతి(భారత్)	= 5.0 "
7. అలిరెజా ఫిరోజా(ఫ్రాన్స్)	= 4.5 "
8. నిజత్ అబసోవ్(అజర్‌బైజాన్)	= 3.0 "

మహిళల విభాగం..

1. టాన్ జోంగీ(చైనా)	= 7.5 పాయింట్లు
2. లీ టింగ్జీ(చైనా)	= 7.0 "
3. ఎ.జోర్యాకినా(రష్యా)	= 5.5 "
4. కోనేరు హంపి(భారత్)	= 5.5 "
5. కటెర్యానా లగ్నో(రష్యా)	= 5.5 "
6. అన్నా ముచ్యోక్(ఉక్రెయిన్)	= 4.5 "
7. ఆర్.వైశాలి(భారత్)	= 4.5 "
8. ఎన్.సలిమోవా(బల్గేరియా)	= 4.0 "

కోహ్లీకి అరుదైన గౌరవం..

జైపూర్ మ్యూజియంలో మైనపు విగ్రహం



జైపూర్: భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి మరో అరుదైన గౌరవం దక్కింది. రాజస్థాన్‌లోని జైపూర్ వ్యాక్స్ మ్యూజియంలో కోహ్లి మైనపు విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోహ్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు మ్యూజియం వ్యవస్థాపక డైరెక్టర్ అనూప్ శ్రీవాస్తవ గురువారం వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతేడాదిగా పర్యాటకులు, ముఖ్యంగా పిల్లలు, యువత నుంచి మ్యూజియంలో కోహ్లీ విగ్రహం ఏర్పాటు చేయాలని పెద్దఎత్తున డిమాండ్లు వచ్చినట్లు తెలిపారు. వారి అభిప్రాయాలను గౌరవిస్తూ.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులను దృష్టిలో పెట్టుకొని కోహ్లి విగ్రహాన్ని మ్యూజియంలో పెట్టినట్లు వెల్లడించారు. 35 కిలోల బరువు కలిగిన ఈ విగ్రహాన్ని తయారుచేసేందుకు రెండు నెలల సమయం పట్టింది. ఈ మ్యూజియంలో ఇప్పటికే 44 మైనపు విగ్రహాలను ఏర్పాటుచేశారు. వీటిలో మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, అబ్దుల్ కలాం, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, కల్పనా చావ్లా, అమితాబ్ బచ్చన్, మదర్ థెరీసా, సచిన్ టెండూల్కర్, మహేంద్రసింగ్ ధోనీ వంటి పలువురు ప్రముఖుల మైనపు విగ్రహాలు ఉన్నాయి.

గాయంతో పారిస్ ఒలింపిక్స్‌కు శ్రీశంకర్ దూరం



న్యూఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన భారత లాంగ్‌జంపర్ మురళీ శ్రీశంకర్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తీవ్ర మోకాలి గాయం కారణంగా పారిస్ ఒలింపిక్స్ నుంచి వైదొలుగుతున్నట్లు గురువారం ప్రకటించాడు. ఒలింపిక్స్‌కు సిద్ధమౌతున్న శ్రీశంకర్ మంగళవారం శిక్షణలో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతనికి వైద్య పరీక్షలు నిర్వహించగా.. శస్త్రచికిత్స అవసరమని తేలింది. దీంతో తప్పనిపరిస్థితుల్లో ఒలింపిక్స్ నుంచి వైదొలుగుతున్నట్లు కన్నీళ్ల పర్యంతమై పేర్కొన్నాడు. బ్యాంకాక్‌లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో శ్రీశంకర్ 8.37మీ జంప్‌తో ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన సంగతి తెలిసిందే. ఆ పోటీల్లో శ్రీశంకర్ రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. పారిస్ ఒలింపిక్స్‌కు లాంగ్‌జంప్ విభాగంలో భారత్‌ను అర్హత సాధించిన ఏకైక అథ్లెట్ శ్రీశంకర్ మాత్రమే. 25ఏళ్ల శ్రీశంకర్ 2022 బర్మింగ్‌హామ్ వేదికగా జరిగిన కామన్వెల్త్ గేమ్స్, 2022లో హాంగ్జౌ వేదికగా జరిగిన ఆసియా క్రీడల్లో రజత పతకంతో మెరిసాడు. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో 7.69మీ. జంప్ చేసి 13వ స్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయాడు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

చౌకబారు మాటలొద్దు

- రాహుల్‌గాంధీకి ఎంపీ కె.లక్ష్మణ్ హితవు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గుజరాత్ మోడల్‌గా దేశాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రధాని మోడీ ముందుకెళ్తున్నారనీ, ఆయనపై రాహుల్‌గాంధీ చౌకబారు మాటల్ని మానుకోవాలని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ సూచించారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్, వెంకటేశ్వర్‌గౌడ్‌తో పాటు పలువురు నేతలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ..బీజేపీ అభ్యర్థుల నామినేషన్ల ర్యాలీలు చూస్తుంటే విజయోత్సవ ర్యాలీల్లాగా కనిపిస్తున్నాయన్నారు. రాహుల్ గాంధీ దేశాన్ని విభజించేందుకు రకరకాలుగా కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఉత్తరాదిన కాంగ్రెస్ పనిఅయిపోయిందనీ, దక్షిణాదినా ఆ పార్టీ ఖతం కాబోతున్నదని చెప్పారు. ఎలక్టోరల్ బాండ్లకు ముందు నల్లధనం ఇష్టానుసారంగా ప్రవహింపజేసేవారనీ, బాండ్లతో మోడీ పారదర్శకతను తీసుకొచ్చి నల్లధనాన్ని అరికట్టారని తెలిపారు. వాటి ద్వారా కాంగ్రెస్, ఇతర పార్టీలు విరాళాలు పొందలేదా? అని ప్రశ్నించారు. ఈడీ, సీబీఐలను అడ్డుపెట్టుకుని బీజేపీ విరాళాలు సేకరిస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించడం సిగ్గు చేటన్నారు. మళ్లీ మోడీ ప్రధాని అయితే దేశంలో ఎన్నికలుండవనే తప్పుడు ప్రచారాన్ని కొట్టిపడేశారు. ఓటమి కోసం కారణాలను వెతుక్కోవడంలో భాగంగానే ఎలక్టోరల్ బాండ్లు, ఈవీఎంల పల్లవిని కాంగ్రెస్ ఎత్తుకున్నదని విమర్శించారు.

వర్షాకాలంలో వరదలను అరికట్టాలి

- సీఎంకు చాడ లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రానున్న వర్షాకాలంలో వరదలను అరికట్టటం కోసం రాష్ట్రంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన లేఖ రాశారు. హైదరాబాద్ నగరంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారులు, బడా రాజకీయ నాయకులు, పలుకుబడి కలిగిన వ్యక్తులు వేలాది నాలాలు, చెరువులను కబ్జా చేసి విల్లాలు, అపార్టుమెంట్‌లు, అక్రమ కట్టడాలను నిర్మించారని తెలిపారు. ఈ నిర్మాణాలతో నాలాల్లోని మురుగు నీరు కాలనీల్లోకి వస్తోందని పేర్కొన్నారు. నగరంలో ఉన్న చెరువు, కుంటలను నిజాం కాలంలో మంచినీటికి ఉపయోగించేవారని తెలిపారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంగా వాటిని సరైన పద్ధతిలో ఉపయోగించుకోపోవటం వల్ల మురుగునీరు నిలువ కేంద్రాలుగా మారాయని తెలిపారు. చెరువులు మాయం కావటం వల్ల భూగర్భ జలాలు అడుగంటాయని పేర్కొన్నారు. కృష్ణా, గోదావరి నీళ్ళపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల కాలంలో మూసి ప్రక్షాళన పేరుతో బడ్జెట్ కేటాయింపులు చేశారనీ, కానీ పనులు పూర్తి కాలేదని తెలిపారు. ఈ వేసవి కాలంలో యుద్ధప్రాతిపదికన చెరువులు, నాలాలలో చెత్త, చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా తొలిగిస్తే హైదరాబాద్‌లో వరదలను అరికట్టవచ్చని తెలిపారు. కబ్జాకోరులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మహాత్మాగాంధీ జీవితం స్ఫూర్తిదాయకం

- సావనీర్ ఆవిష్కరణలో మహేష్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మహాత్మాగాంధీ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ చెప్పారు. గురువారం హైదరబాద్‌లోని గాంధీభవన్‌లో 'గాంధీ స్మారక నిధి వజ్రోత్సవాల సావనీర్-2024'ను ఆయన ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ ఆశయాలు, అహింస సిద్ధాంతాన్ని ప్రపంచానికే ఆదర్శనమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత సూర్యనాయక్, ఎడిటోరియల్ బోర్డు సభ్యులు జీవీ. సుబ్బారావు, సుబ్రమణ్యం, కాంగ్రెస్ యువ నేత ప్రశాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

టీపీసీసీ లీగల్ సెల్ చైర్మెన్‌గా పొన్నం

- బాధ్యతలు స్వీకరించిన అశోక్‌గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

టీపీసీసీ లీగల్ సెల్ చైర్మెన్‌గా పొన్నం అశోక్‌గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి వందలాది మంది న్యాయవాదులు హాజరయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు.

ఆ 17 మందిలో ఒకరుతిరిగొచ్చారు !



న్యూఢిల్లీ : ఇరాన్‌లో దిగ్బంధించిన నౌకలోని 17 మంది భారతీయ నౌకా సిబ్బందిలో ఒకరు స్వదేశానికి తిరిగివచ్చారు. కేరళలోని త్రిసూర్‌కు చెందిన ఆన్ టెస్సా జోసెఫ్ గురువారం కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకోగా, ఆమెకు స్థానిక అధికారులు స్వాగతం పలికారు. పోర్చుగల్ జెండాతో ఉన్న ఎంఎస్‌సి ఏరీస్ అనే నౌకను గత వారంతంలో ఇరాన్ దిగ్బంధించిన సంగతి తెలిసిందే. ఇందులో ఉన్న మిగిలిన 16 మంది భారతీయ సిబ్బందిని స్వదేశానికి రప్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కేంద్ర విదేశాంగ శాఖ తెలిపింది.

యూపీఎస్సీ పరీక్షల్లో రాణిస్తున్న ముస్లింలు

ఈ సారి 70 శాతానికి పైగా పెరిగిన రిక్రూట్‌మెంట్

- 1016 మందికి గానూ 51 మంది ఎంపిక
- వీరి నుంచి టాప్-100లో నలుగురు
- జనాభాను బట్టి చూస్తే ఈ సారి ఎంపికైంది 5 శాతం మందే
- ఆ సంఖ్య ఇంకా పెరగాలి
- విద్యావేత్తలు, నిపుణుల సూచన



న్యూఢిల్లీ : భారత్‌లో మైనారిటీలుగా ఉన్న ముస్లింలు పలు రంగాల్లో వెనకబడి ఉన్నారు. సరైన విద్య అందకపోవటం, ఆర్థిక సమస్యల కారణంగా వారు ఉన్నత స్థానాలకు చేరుకోవటం చాలా కష్టంగా మారుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లోనూ ముస్లింలు భారత్‌లోనే అత్యంత కఠినమైన యూపీఎస్‌సీ పరీక్షల్లో సత్తా చాటుతున్నారు. గట్టి పట్టుదలతో సివిల్స్ పరీక్షలు, ఇంటర్వ్యూలలో రానిస్తూ దేశంలో ఉన్నతోద్యోగాలకు ఎంపికవుతున్నారు. మైనారిటీలలో తమ లాంటి వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు. మూడ్రోజుల క్రితం విడుదలైన సివిల్స్ ఫలితాల్లో ముస్లింలు 50 మందికి పైగా ర్యాంకులు సాధించటమే దీనికి నిదర్శనం. 14 ఏండ్ల క్రితం షా ఫైసల్ యూపీఎస్సీ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నప్పుడు.. ఆ సమయంలో యావత్ ముస్లిం సమాజం గర్వపడింది. ఆ వర్గంలోని విద్యార్థులు, యువతను సివిల్స్ వైపునకు అడుగు వేసేలా షా ఫైసల్ టాప్-1 ర్యాంకు దోహదం చేసిందనీ, ప్రస్తుత పరిస్థితులూ ఈ వర్గం వారిలో మరింత ఆలోచనలను కలిగిస్తాయని మేధావులు, సామాజిక విశ్లేషకులు అంటున్నారు. ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్‌ఎస్ వంటి ఉన్నతమైన ఉద్యోగాల కోసం ప్రతి ఏడాదీ యూపీఎస్సీ పరీక్షలను నిర్వహిస్తుంది. ఇది ప్రపంచంలోని అత్యంత కష్టతరమైన పోటీ పరీక్షలలో ఒకటి. ఈ సారి వెలువడిన ఫలితాల్లో 50 మందికి పైగా ముస్లింలు ర్యాంకులు సాధించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఇది 70 శాతం ఎక్కువ. నౌషీన్ (ఆల్ ఇండియా ర్యాంక్ 9), వార్దా ఖాన్ (18), జుఫిషన్ హక్ (34), ఫాబీ రషీద్ (71)లు సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్(సీఎస్ఈ) 2023 మెరిట్ జాబితాలో మొదటి 100 మందిలో ఉన్న నలుగురు కావటం గమనార్హం.

2022లో ఈ సంఖ్య 29, 2021లో 25గా ఉన్నది. దీంతో 2023 జాబితాలో ముస్లిం ప్రాతినిధ్యంలో పెరుగుదల కనిపించటం గమనార్హం. "వారు(ముస్లింలు) ఇప్పటికీ స్థూలంగా తక్కువ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అది వారి జనాభా నిష్పత్తికి కూడా సరిపోలటం లేదు. ఏదైనా 'మైనారిటీ'.. సివిల్ సర్వీసెస్‌లో తన ప్రాబల్యాన్ని పెంచుకుంటే అది మాత్రం ముస్లింలు కాదు.. జైనులు" అని విద్యావేత్త, అసిస్టెంట్ ప్రొఫెసర్ విజేందర్ చౌహాన్ అన్నారు. ఆయన న్యూఢిల్లీలో 20 సంవత్సరాలకు పైగా యూపీఎస్సీ ఆశావాహులకు మాక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు.

మంగళవారం విడుదల చేసిన యూపీఎస్సీ సివిల్ సర్వీస్ మెరిట్ 2023 ప్రకారం.. మొత్తంగా మొత్తం 1,016 మంది అభ్యర్థులు ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఇతర శాఖల్లోకి నియామకం కోసం ఎంపికయ్యారు. గత మూడేండ్లలో సీఎస్ఈ ఖాళీలు స్వల్పంగా పెరగటం గమనార్హం. 2021లో పోస్టుల సంఖ్య 712 కాగా, 2022లో 1022కి, 2023లో 1,016కి పెరిగింది.

మైనారిటీలలో పరీక్ష గురించి అవగాహన ఉన్నందున, హాస్టల్స్, స్టడీ మెటీరియల్, కోచింగ్ క్లాసలను అందించటం ద్వారా విద్యార్థులకు సహాయం చేయటానికి కమ్యూనిటీలు ముందుకు వస్తున్నాయని మేధావులు అంటున్నారు.కాగా, 2023 యూపీఎస్సీ నియామకాల్లో జైన్ వర్గం ప్రాతినిధ్యం కూడా పెరుగుతున్నదని తుది ఫలితాలు వెల్లడిస్తున్నాయి. ఈ ఏడాది ఈ జాబితాలో వారి సంఖ్య 12 మందిగా ఉన్నారు. అయితే, ముస్లింల ప్రాతినిధ్యం పెరుగుతున్నదని చెప్పటానికి ఈ డేటా సరిపోదని సివిల్ సర్వీస్ కోచింగ్ రంగ నిపుణులు అంటున్నారు. "ముస్లింలకు ఉద్యోగాలు రావు, పెద్ద వ్యక్తులకు మాత్రమే ఉద్యోగాలు వస్తాయని పూర్వం ప్రజలు భావించేవారు. ఈ అపోహ తగ్గుతున్నది. కానీ దామాషా ప్రకారం ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉన్నది" అని స్వచ్ఛందంగా కోచింగ్‌లు నిర్వహించే ఫౌండేషన్‌లు తెలుపుతున్నాయి. భారతజనాభాలో ముస్లిం అభ్యర్థులు.. వారి వాటాను బట్టి చాలా తక్కువ అని కొందరు విశ్లేషకులు చెప్తున్నారు. " దేశంలో జైనుల జనాభా 0.4 శాతం. ఆ గణన ప్రకారం జైనుల నిష్పత్తికి సరిపోయేలా 480 మంది ముస్లింలు ఉండాలి. దేశంలో ముస్లిం జనాభాను బట్టి చూస్తే.. 1,016 మంది అభ్యర్థులలో 51 మంది అభ్యర్థులు తక్కువే" అని వివరిస్తున్నారు. "మొత్తం 1016 మందికి గానూ 51 మంది ముస్లింలు మాత్రమే ఈ సంవత్సరం అర్హత సాధించారు. అంటే ఈ సంఖ్య 5 శాతమే. భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఏ యూపీఎస్సీ ఎంపిక జాబితాలో 14 శాతం ముస్లింలు లేరని గుర్తుంచుకోవాలి" అని మేధావులు విశ్లేషిస్తున్నారు.

హిందూత్వ శక్తుల ద్వేషం

యూపీఎస్సీలో ముస్లింల ప్రదర్శన ఈ సారి కాస్త పెరగటంపై కొన్ని హిందూత్వ శక్తులు విషం చిమ్ముతున్నాయి. ప్రజల్లో ద్వేషాన్ని రగిలిస్తూ, హిందూత్వ అజెండాగా పని చేసే సుదర్శన్ న్యూస్ ఎడిటర్-ఇన్-చీఫ్ సురేశ్ చవాన్కే సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ముస్లింలు రానిస్తుండటంపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు. నాలుగేండ్ల క్రితం చవాన్కే 'యూపీఎస్సీ జిహాద్'పై ఒక ఎపిసోడ్‌తో ముందుకొచ్చారు. ముస్లింలను భారతీయ సివిల్ సర్వీసెస్‌లోకి చొప్పించే కుట్ర అని ఆ ఎపిసోడ్‌లో ఆరోపించారు. ఆ సమయంలో ఆయన ఛానెల్‌పై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతే వచ్చింది. కేంద్రం కూడా ఆ ఎపిసోడ్‌ను తప్పుబట్టక ఏర్పడని పరిస్థితి వచ్చింది. ఆ ఎపిసోడ్‌ను ఆక్షేపనీయమైనదిగా పేర్కొంటూ ఆ సమయంలో సుప్రీంకోర్టులో అఫిడవిట్‌ను కూడా దాఖలు చేసింది మోడీ సర్కారు. అయితే, ఈ సారి యూపీఎస్సీ పరీక్షల్లో ముస్లింలు 51 మంది ఎంపికయ్యారనీ, గతంలో 29 మంది, అంతకముందు 25 మంది, ఆ తర్వాత ఇంకెంత మందో? అని చవాన్కే ట్వీట్ చేయటం గమనార్హం.

కేరళ ప్రజల మద్దతు ఎల్డీఎఫ్ కే

- వామపక్షాలు గెలిస్తేనే పార్లమెంటులో ప్రజావాణి : కేరళ ఎన్నికల ప్రచారంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేరళలో వామపక్ష అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ పిలుపునిచ్చారు. గురువారం పాల్గాట్ పార్లమెంటరీ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఎ. విజయ రాఘవన్, అల్తూర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న డీఎస్-ఎస్ఎం అఖిల భారత అధ్యక్షులు, రాష్ట్ర మంత్రి రాధాకృష్ణ ఎన్నికల ప్రచార సభల్లో బి.వెంకట్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వామపక్ష అభ్యర్థులు గెలిస్తేనే పార్లమెంట్‌లో ప్రజావాణిని వినిపించడానికి అవకాశం ఉంటుందని, వామపక్షాల బలం తగ్గడం వల్ల ప్రజా సమస్యలు పక్కకు పోయి కార్పొరేట్లకు ఉపయోగపడే విధానాలు ముందుకు వస్తున్నాయని అన్నారు. గత పదేండ్ల బీజేపీ పాలనలో కార్పొరేట్ మతోన్మాద విధానాలు బలపడ్డాయని, వీటికి వ్యతిరేకంగా వామపక్షాలే నికరంగా పోరాడాయని తెలిపారు. వామపక్ష అభ్యర్థులు గెలిస్తే ప్రజా అనుకూల ప్రత్యామ్నాయ విధానాలను ముందుకు తేవడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. కేరళలో బీజేపీ, యూడీఎఫ్ కూటమిని ఓడించి వామపక్ష కూటమి ఎల్‌డీఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వామపక్ష అభ్యర్థుల పట్ల ప్రజల సానుకూలత ఉందని అన్నారు. బీజేపీ హిందూ ముస్లింల మధ్య విభజన తెస్తుం దని విమర్శించారు.



నరేంద్ర మోడీ గుజరాత్ మోడల్ అని చెబుతున్న గుజరాత్‌లో కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం 15 శాతంపైగా పేదరికం పెరిగిందని అన్నారు. ఆర్థిక నిపుణుల అంచనా ప్రకారం ఇది 30 శాతం పైగా ఉంటుందని తెలిపారు. కానీ కేరళలో ప్రభుత్వ లెక్కల ప్రకారమే 0.7 శాతం కంటే తక్కువ పేదరికం ఉందని పేర్కొన్నారు. కేరళ ప్రభుత్వం ఉపాధి, ఉద్యోగ కల్పన, మానవ అభివృద్ధి, అందరికీ ఇండ్లు కల్పించిందని ప్రభుత్వ నివేదికలే చెబుతున్నాయని అన్నారు. శ్రమజీవులైన వ్యవసాయ కార్మికులు, రైతాంగం, కార్మికులు, కౌలు రైతులకు మేలు జరగాలంటే తిరిగి వామపక్ష అభ్యర్థులను గెలిపించుకోవడం వల్లనే సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. ఈ కేరళ మోడల్ నేడు దేశానికి అవసరమని చెప్పారు. దేశంలో బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్ముతుంటే, వాటిని కేరళ ప్రభుత్వం తీసుకొని ప్రభుత్వ రంగంలో నడుపుతున్నదని అన్నారు. కేరళలో గెలిచిన ప్రజాప్రతినిధులు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు.

దేశంలో కార్పొరేట్ శక్తులకు ఉపయోగం కలిగేలా తీసుకుని వచ్చిన రైతు నల్ల చట్టాలు, నిరుద్యోగ సమస్య, నూతన జాతీయ విద్యా విధానం, కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్‌లు, సీఏఏ వంటి ప్రజా వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా వామపక్షాలే పోరాడాయని గుర్తుచేశారు. పార్లమెంట్‌లో వామపక్ష పార్టీలు లేకపోవడం వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం జరిగిందో కేరళ ప్రజలు ఆలోచిస్తున్నారని బి.వెంకట్ తెలిపారు. దేశాన్ని కార్పొరేట్, మతోన్మాద విధానాలతో నష్టం చేస్తున్న బీజేపీ, కేరళ ప్రయోజనాల కోసం కాకుండా అవకాశ వాదంతో ఉన్న కాంగ్రెస్‌ను ప్రజలు ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు.

మోడీ ప్రకటనలు 'కోడ్'ను ఉల్లంఘించాయి





- ఈసీకి ఫిర్యాదు చేశాం : సీతారాం ఏచూరి

కోజికోడ్ : లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా దేశంలోని పలు ప్రాంతాల్లో ప్రధాని మోడీ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎంసీసీ)ని ఉల్లంఘించేలా ప్రకటనలు చేశారని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆరోపించారు. 'రాముడి' అంశంపై మతతత్వానికి పదును పెట్టటమే లక్ష్యంగా మోడీ చేసిన ప్రకటనలను జాబితా చేస్తూ ఎన్నికల కమిషన్(ఈసీ)కి ఫిర్యాదు చేసినట్టు ఏచూరి తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. లెఫ్ట్ ఫ్రంట్‌పై చేస్తున్న ఆరోపణలకు కౌంటర్‌గా కాంగ్రెస్, యూడీఎఫ్‌లను కూడా ఆయన విమర్శించారు. "ఎల్డీఎఫ్, ప్రత్యేకించి సీపీఐ(ఎం)ను.. మోడీపై దాడి చేయకుండా మౌనంగా ఉన్నదని ఆరోపిస్తూ కాంగ్రెస్, యూడీఎఫ్‌లు ఆరోపించటం విచిత్రంగా ఉన్నది.పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏ) వ్యతిరేకిస్తూ అరెస్టయిన తొలి రాజకీయ నేతలలో తానూ ఒకడిననీ, ఆర్టికల్ 370 రద్దు తర్వాత కాశ్మీర్‌లో రాజకీయ నాయకులను నిర్బంధించారని ఆరోపిస్తూ సుప్రీంకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేసింది వామపక్ష పార్టీనే. ఎలక్టోరల్ బాండ్ల(ఈబీ)ను సుప్రీంకోర్టులో వ్యతిరేకించి మొదటి పార్టీ సీపీఐ(ఎం)" అని సీతారాం ఏచూరి గుర్తు చేశారు. ఈ సమస్యలన్నింటిలో, అనేక ఇతర విషయాలలో కాషాయ పార్టీని వ్యతిరేకించటంలో సీపీఐ(ఎం) ముందున్నదనీ, ఇన్ని సందర్భాల్లో బీజేపీని వ్యతిరేకించలేదని మాపై ఆరోపణలు చేసేవారు ఎక్కడున్నారని ఆయన ప్రశ్నించారు.

సీపీఐ(ఎం) వటకర లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి కె.కె శైలజపై సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఏచూరి ఈ ప్రకటన చేశారు. ఆమెపై జరుగుతున్న ప్రచారాన్ని 'తీవ్రమైన, అసభ్యకరమైనది'గా ఆయన అన్నారు. ఇది ఆమె ఎన్నికల్లో విజయం సాధించినట్టు సూచిస్తున్నదని చెప్పారు. కాంగ్రెస్‌కు చెందిన పలువురు నేతలు పార్టీని వీడి బీజేపీలో చేరినందున ఆ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోవాలని ఏచూరి కోరారు. వ్యక్తిగత దాడులతో కాకుండా వాస్తవాలు, సారాంశాల ఆధారంగా మాట్లాడదామని ఆయన అన్నారు. ప్రచార సమయంలో అందరూ గౌరవాన్ని, మర్యాదను కొనసాగించాల్సిన అవసరమున్నదని ఏచూరీ చెప్పారు.శైలజపై సోషల్ మీడియా వేదికలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై కాంగ్రెస్ మిత్రపక్షమైన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్(ఐయూఎంఎల్) కార్యకర్తపై పోలీసులు కేసు నమోదు చేశారు. శైలజపై సైబర్ దాడి వటకర కాంగ్రెస్ అభ్యర్థి షఫీ పారంబిల్‌కు తెలిసే జరుగుతున్నదని ఆరోపిస్తూ ఆయనపై సీపీఐ(ఎం) ఈసీకి ఫిర్యాదు చేసింది. కాగా, యూడీఎఫ్ కార్యకర్తలు శైలజపై దురుద్దేశపూర్వకంగా ప్రచారం చేశారన్న ఆరోపణలను కాంగ్రెస్ కొట్టిపారేసింది. కేరళలో షెడ్యూల్ ప్రకారం.. ఏప్రిల్ 26న లోక్‌సభ ఎన్నికలు జరగనుండగా, జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.

'ఓటుకు నోటు' కేసు వాయిదా

- జులై 24న విచారిస్తామన్న సుప్రీం
- మరోసారి వాయిదాలు కోరవద్దని ప్రతివాదులకు ఆదేశం
- ఏమైన అంశాలుంటే రాతపూర్వకంగా సమర్పించాలని సూచన



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

'ఓటుకు నోటు కేసు' కు సంబంధించి వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు జులై 24కు వాయిదా వేసింది. అయితే జులై 24న తరువాత మరోసారి వాయిదాలు కోరవద్దని తెలంగాణ ప్రభుత్వం, చంద్రబాబు తరపు న్యాయవాదులకు సూచించింది. ఈ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిని నిందితుడిగా చేర్చాలని, దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని కోరుతూ ఆళ్ల రామకృష్ణారెడ్డి సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.ఈ పిటిషన్‌ను గురువారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ ఎస్ వీఎన్ భట్టిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది.

తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి, తెలంగాణ స్టాండింగ్ కౌన్సిల్ శ్రవణ్ కుమార్, చంద్రబాబు తరపు సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూత్రా, పిటిషనర్ ఆళ్ల రామకృష్ణా రెడ్డి తరపు సీనియర్ న్యాయవాది బసంత్‌లు హాజరయ్యారు. కేసు విచారణ ప్రారంభం కాగానే ఈ కేసులో చట్టానికి సంబంధించి అనేక అంశాలు ముడిపడి ఉన్నాయని, ఆ వివరాలను అందించేందుకు సమయం కావాలని తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాది మేనకా గురుస్వామి కోర్టును కోరారు. ఈ విజ్ఞప్తులపై స్పందించిన ధర్మాసనం, ఇంకెంత సమయం కావాలని ప్రశ్నించింది.

ఇందుకు రెండు వారాల్లో కేసుతో ముడిపడి ఉన్న వివరాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని మేనకా గురుస్వామి కోర్టుకు నివేదించారు. మరోవైపు చంద్రబాబు తరపు సిద్దార్థ లూత్రా జోక్యం చేసుకొని తాము వాదనలు వినిపించడానికి సిద్ధంగా ఉన్నామని కోర్టుకు తెలిపారు. అయితే సుప్రీంకోర్టుకు వేసవి సెలవులు నేపథ్యంలో వాదనలు మధ్యలోనే ఆగిపోయే అవకాశం ఉందన్నారు. అందువల్ల వేసవి సెలవుల తరువాత వాదనలకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ వాదనలపై ఆళ్ల రామకృష్ణారెడ్డి తరపున సీనియర్ న్యాయవాది బసంత్ అభ్యంతరం తెలిపారు.

ఈ కేసు 2015లో జరిగిన వ్యవహారమని, అప్పుడు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌పై విచారణ పెండింగ్‌లోనే ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఏదో ఒక సాకుతో ప్రతిసారి ఇలాగే కేసు విచారణ వాయిదా పడుతూ వస్తోందని, అందుకే త్వరితగతిన విచారణ చేపట్టాలని ధర్మాసనాన్ని కోరారు. ఇరువైపు వాదనలు విన్న ధర్మాసనం, పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇన్నేండ్లుగా కేసు విచారణ సాగుతోందని చెబుతున్నారని, అలాంటప్పుడు రెండు వారాల్లోనే ఏమీ ఆగిపోదు కదా? అని ప్రశ్నించింది. అయితే మరోసారి ఈ కేసులో వాయిదాలు కోరవద్దని ప్రతివాదులకు స్పష్టం చేసింది. జులై చివరి వారంలో వాదనలు వినిపించడానికి సిద్ధంగా ఉండాలని తేల్చి చెప్పింది. ఈ కేసులో ఏమైనా అంశాలను కోర్టు దృష్టికి తీసుకురావాలనుకుంటే, వాటిని రాత పూర్వకంగా సమర్పించాలని సూచించింది. తదుపరి విచారణ జూలై 24కు వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది.

దమ్ముంటే నాపై పోటీచేయాలి

- రాజగోపాల్‌రెడ్డికి బూర నర్సయ్యగౌడ్ సవాల్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దమ్ముంటే మునుగోడు ఎమ్మెల్యేగా రాజీనామా చేసి తనపై పోటీచేయాలని భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ సవాల్ విసిరారు. తమ బ్రాండ్ అంబాసిడర్ మోడీనేననీ, ఆయన పేరుతోనే ఓట్లు అడుగుతామని స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. భువనగిరి గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థి ప్రశాంత్ మృతిచెందటం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతోందన్నారు. రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ వల్లనే నల్లగొండ జిల్లాలకు నీటి సమస్య వచ్చిపడిందన్నారు. ఎండిన పంటలకు ఇస్తామన్న ఎకరాకు రూ.10 వేల నష్టపరిహారం ఏమైందని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ ఆగష్టు 15లోపు చేస్తామంటున్నారనీ, ఆ రోజు రైతులను రేవంత్‌రెడ్డి ఏప్రిల్ ఫూల్ చేస్తారని చెప్పారు. మెజార్టీ ఆస్పత్రుల్లో ఆరోగ్య శ్రీ అమలు కావడంలేదనీ, పది లక్షలు ఇస్తున్నామనేది బోగస్ అని కొట్టిపడేశారు. బీసీ సబ్ ప్లాన్ చట్టబద్ధంగా అమలు చేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఎంపీ ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారని ఆరోపించారు. కేఏ పాల్‌గా రాజగోపాల్ తయారయ్యారని ఎద్దేవా చేశారు. పొట్టోడు, అతన్ని ఒప్పుకోం అన్న కోమటిరెడ్డి బ్రదర్స్ ఇప్పుడేమో ఒకరు మంత్రి పదవి కాపాడుకోవడం కోసం, మరొకరు హోంశాఖ మంత్రి కోసం రేవంత్‌రెడ్డిని పొగుడుతున్నారన్నారు. వారిద్దరి కంటే రేవంత్‌రెడ్డి తెలివైనోడనీ, అన్నదమ్ములిద్దరి కింద బాంబుపెట్టి ఎంజాయ్ చేస్తున్నారని చెప్పారు.

ఢిల్లీ లిక్కర్ స్కాంలో...

- అభిషేక్ బోయినపల్లి మధ్యంతర బెయిల్ పొడిగింపు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణం మనీలాండరింగ్ కేసులో కవిత సన్నిహితుడిగా దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తోన్న అభిషేక్ బోయినపల్లి మధ్యంతర బెయిల్‌ను సుప్రీంకోర్టు మే 8 వరకు పొడిగించింది. తన భార్య అనారోగ్యం దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని గతేడాది జూలైలో అభిషేక్ బోయినపల్లి దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. దీన్ని సవాల్ చేస్తూ అభిషేక్ బోయినపల్లి సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్(ఎస్ఎల్పీ) దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను మార్చి 20న విచారించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం అభిషేక్ బోయినపల్లికి నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అలాగే తదుపరి విచారణను ఏప్రిల్ 29కి వాయిదా వేసింది. అయితే గతంలో ఇచ్చిన బెయిల్ సమయం ముగియడంతో మరోసారి అభిషేక్ బోయినపల్లి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అభిషేక్ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు కొనసాగిస్తూ పిటిషనర్ మధ్యంతర బెయిల్ పొడిగించాలని కోరారు. ఈ విజ్ఞప్తిపై ఈడీ అభ్యంతరం తెలపకపోవడంతో అభిషేక్ బోయినపల్లి మధ్యంతర బెయిల్‌ను మే 8 వరకు పొడిగిస్తున్నట్లు సర్వోన్నత న్యాయస్థానం ఉత్తర్వులు విడుదల చేసింది. అయితే గతంలో మెన్షన్ చేసిన... పాస్‌పోర్ట్ సరెండర్, నేషనల్ క్యాపిటల్ రీజియన్(ఎన్సీఆర్) దాటి వెళ్లాలంటే కోర్టు అనుమతి తీసుకోవాలన్న నిబంధనలు యథావిధిగా ఉంటాయని స్పష్టం చేసింది. కాగా లిక్కర్ స్కాం కేసులో అక్టోబర్ 2022లో అభిషేక్ బోయినపల్లిని సీబీఐ అరెస్ట్ చేసింది. అనంతరం మనీలాండరింగ్ కేసులో నవంబర్ 2022లో ఈడీ అభిషేక్‌ని అదుపులోకి తీసుకుంది. అనంతరం రౌస్ అవెన్యూ స్పెషల్ కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ విధించగా... దాదాపు 19 నెలలు అభిషేక్ బోయినపల్లి తీహార్ జైల్లోనే ఉన్నారు.

బిజినెస్

గూగుల్‌లో నిరసనగళం

- ఇజ్రాయిల్ ప్రాజెక్టుపై ఆందోళన
- 28 మంది ఉద్యోగులపై వేటు
- త్వరలో భారీగా ఉద్వాసనలు..!



న్యూయార్క్ : ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య యుద్ధ ఆందోళనలు తుదకు కార్పొరేట్ సంస్థలను తాకాయి. ఈ అంశంలో ఏకంగా టెక్ దిగ్గజం గూగుల్ ప్రాజెక్టుపై ఆ సంస్థ ఉద్యోగులే నిరసనగళం ఎత్తారు. గూగుల్ ఉద్యోగులు కంపెనీ క్లౌడ్ సిఇఒనే ఎదురించడం విశేషం. ఇజ్రాయిల్‌తో క్లౌడ్ కంప్యూటింగ్ కాంట్రాక్ట్ ప్రాజెక్ట్ నింబస్‌ను వ్యతిరేకిస్తూ సిబ్బంది ఆందోళన చేపట్టారు. ఈ కాంట్రాక్ట్‌కు వ్యతిరేకంగా ఉద్యోగులు ఇటీవల న్యూయార్క్, సన్నీవేల్‌లోని రెండు గూగుల్ కార్యాలయాల ఎదుట ధర్నా చేశారు. అంతకుముందు మంగళవారం గూగుల్ క్లౌడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) థామస్ కురియన్ కార్యాలయాన్ని 8 గంటల పాటు ముట్టడించి అక్కడి నుంచి కదిలేందుకు నిరాకరించారు. ఏకంగా రూ.10వేల కోట్ల ప్రాజెక్ట్‌ను ఉపసంహరించుకోవాలంటూ డిమాండ్ చేశారు. ఇజ్రాయెల్‌తో కంపెనీ చేసుకున్న ఒప్పందాలను వెంటనే నిలిపేయాలని కోరారు. నిరసనకు దిగిన ఉద్యోగులను ఆ కంపెనీ అరెస్ట్ చేయించింది. అనంతరం 28 మంది ఉద్యోగులను గూగుల్ తొలగించింది. అమెరికా దన్నుతో ఇతర దేశాలపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా పోరటం చేయడం టెక్ కార్పొరేట్ చరిత్రలోనే విశేషం. ఆందోళనలో పాల్గొన్న ఉద్యోగులను అడ్మినిస్ట్రేటివ్ లీవ్‌లో ఉంచినట్లు కంపెనీ తెలిపింది. అయినా అక్కడి నుంచి ఏమాత్రం నిరసన విరమించుకోకపోవడంతో 28 మందిపై వేటు వేసినట్లు ప్రకటించింది. ఇజ్రాయెల్ ప్రభుత్వంతో గతంలో గూగుల్ క్లౌడ్ కంప్యూటింగ్ 1.2 బిలియన్ డాలర్ల ప్రాజెక్ట్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఉద్యోగుల ప్రధాన డిమాండ్.

మళ్లీ తొలగింపులు షురూ..

పొదుపు చర్యలు, కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా గూగుల్ మరోసారి భారీగా ఉద్యోగులను తొలగించనుందని రిపోర్టులు వచ్చాయి. ఈ విషయాన్ని కంపెనీ సిఎఫ్ఒ రాసిన అంతర్గత లేఖలో పేర్కొన్నారు. "కృత్రిమ మేధ (ఎఐ) వల్ల టెక్ రంగంలో మార్పులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కఠిన నిర్ణయాలూ తీసుకోవాల్సి వస్తోంది. మన ప్రాధాన్యాలు ఏంటో గుర్తించి వాటిపై దృష్టి పెట్టాలి. ఈ క్రమంలోనే ఫలితంగా నైపుణ్యం కొరవడిన కొంతమంది సిబ్బందిని బయటకు పంపాల్సి వస్తోంది." అని సిఎఫ్ఒ తెలిపారు. కాగా.. ఎంత మందిని తొలగిస్తున్నారు?, ఎంత మందిని బదిలీ చేసేది వెల్లడించలేదు.

తోషిబాలో 5వేల మందిపై వేటు

పొదుపు చర్యల్లో భాగంగా జపాన్‌కు చెందిన తోషిబా 5వేల పైగా ఉద్యోగులపై వేటు వేయనుందని నిక్కీ నివేదించింది. ఇది సంస్థలోని మొత్తం ఉద్యోగుల్లో పది శాతానికి సమానం కావడం ఆందోళన కలిగించే అంశం. టోక్యోకు చెందిన ఈ సంస్థ నాన్‌కోర్ వ్యాపారాలను తగ్గించడం ద్వారా తన కార్యకలాపాలను క్రమబద్ధీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు నిక్కీ నివేదించింది.

ఇన్ఫోసిస్‌లో తగ్గిన 26వేల మంది ఉద్యోగులు

- క్యూ4లో రూ.7,969 కోట్ల లాభాలు



బెంగళూరు : దేశంలోనే రెండో అతిపెద్ద ఐటి కంపెనీ ఇన్ఫోసిస్ ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 30 శాతం వృద్ధితో రూ.7,969 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.6,128 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.37,441 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ4లో 1.3 శాతం పెరిగి రూ.37,923 కోట్లకు చేరింది.

రెవెన్యూ, లాభాలు భారీగా పెరిగినప్పటికీ.. వరుసగా ఐదో త్రైమాసికంలోనూ నియామకాలు పడిపోవడం గమనార్హం. 2023 మార్చి ముగింపు నాటికి మొత్తం ఉద్యోగుల సంఖ్య 3,43,234గా ఉండగా.. క్రితం ఆర్థిక సంవత్సరంలో 7.5 శాతం లేదా నికరంగా 25,994 మంది తగ్గడంతో మొత్తం మానవ వనరుల సంఖ్య 3,17,240కి పరిమితమయ్యింది. గడిచిన 23 ఏళ్లలో ఇంత భారీగా ఉద్యోగాలు తగ్గడం ఇదే తొలిసారి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తమ రెవెన్యూలో ఒక శాతం నుంచి మూడు శాతం వరకూ వృద్ధి ఉండొచ్చని ఆ కంపెనీ అంచనా వేసింది.

ధనుక నుంచి 'లానెవో' పురుగుమందు

హైదరాబాద్ : ప్రముఖ వ్యవసాయ రసాయనాల కంపెనీ ధనుకా అగ్రిటెక్ లిమిటెడ్ కొత్తగా బయో ఎరువు 'మైకోర్ సూపర్'తో పాటు శక్తివంతమైన పురుగుమందు 'లానెవో'ను ఆవిష్కరించినట్లు తెలిపింది. ఈ రెండు ఉత్పత్తులు వ్యవసాయంలో పంటల రక్షణ, దిగుబడి పెంపుదలలో విప్లవాత్మక మార్పులకు రూపకల్పన చేస్తాయని ఆ కంపెనీ విశ్వాసం వ్యక్తం చేసింది. బయో-ఎరువు 'మైకోర్ సూపర్', వ్యవసాయంలో పంటల రక్షణ మరియు దిగుబడి పెంపుదలలో విప్లవాత్మక మార్పులకు రూపకల్పన చేసింది.

ధనుకా యొక్క క్రిమిసంహారక పోర్ట్‌ఫోలియోను మరింత బలోపేతం చేస్తున్నట్లు ధనుకా అగ్రిటెక్ లిమిటెడ్‌లోని అలయన్సెస్, సప్లై చైన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హర్ష్ ధనుక తెలిపారు.

పిబి పార్ట్‌నర్స్ 'ఫ్యూచర్ రెడీ విజన్' ఆవిష్కరణ

గూర్‌గావ్ : పాలసీబజార్‌లో భాగమైన పిబి పార్ట్‌నర్స్ తన వార్షిక సమావేశం శపత్ 3.0ను విజయవంతంగా ముగించినట్లు తెలిపింది. గూర్‌గావ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో తమ ఫ్యూచర్ రెడీ విజన్‌ను ఆవిష్కరించినట్లు పేర్కొంది. కొత్త ఆర్థిక సంవత్సరంలో బీమా రంగంలో ఆవిష్కరణలు, సాంకేతిక పురోగతి, ఆర్థిక చేరికలను పెంపొందించేందుకు పిబి పార్ట్‌నర్స్ తన ఏజెంట్ భాగస్వాములతో చర్చించినట్లు వెల్లడించింది

ఇన్‌స్టామార్ట్‌తో స్విగ్గీమాల్ అనుసంధానం

న్యూఢిల్లీ : క్విక్ కామర్స్ సంస్థ ఇన్‌స్టామార్ట్‌ను స్విగ్గీమాల్‌తో అనుసంధానం చేసినట్లు స్విగ్గీ వెల్లడించింది. ఇన్‌స్టామార్ట్ వ్యాపారాన్ని మరింత విస్తరించాలనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు నిత్యావసర సరకుల డెలివరీకే పరిమితమైన ఇన్‌స్టామార్ట్ ఇకపై దుస్తులు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, స్టేషనరీ తదితర 35 రకాల వస్తువులను అందించనున్నామని స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ హెడ్ ఫణి కిషన్ తెలిపారు. ఇందులో బుక్ చేసిన ఉత్పత్తులను గంటలోనే డెలివరీ చేయడం దీని ప్రత్యేకత.

ఐసిఐసిఐ లాంబర్డ్ లాభాల్లో 19% వృద్ధి

ముంబయి : గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన చివరి త్రైమాసికం (క్యూ4)లో ఐసిఐసిఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ 19 శాతం వృద్ధితో రూ.519 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.436 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.4,047 కోట్లుగా ఉన్న నికర ప్రీమియం.. గడిచిన క్యూ4లో 18 శాతం పెరిగి రూ.4,767 కోట్లకు చేరింది. కాగా.. ప్రతీ ఈక్విటీ షేర్‌పై తుది డివిడెండ్ కింద రూ.6 చెల్లించడానికి కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది.

ఆసక్తికరంగా జమ్మూ కాశ్మీర్ రాజకీయం

- జమ్మూ కాశ్మీర్‌లో ఇద్దరు మాజీ సీఎంలు పోటీ
- ఇండియా ఫోరంలో జమ్మూలో కాంగ్రెస్, కాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ పోటీ
- జమ్మూలో కాంగ్రెస్‌కు పీడీపీ మద్దతు
- కాశ్మీర్ లోయ నుంచి పారిపోయిన బీజేపీ
- ఆర్టికల్ 370 రద్దు తరువాత తొలి ఎన్నికలు



జె.జగదీష్, నవతెలంగాణ

జమ్ముకాశ్మీర్‌లో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఆర్టికల్ 370 రద్దు తరువాత జరిగే తొలి లోక్‌సభ ఎన్నికల్లో ఐదు స్థానాలను ఐదు విడతల్లో నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 19 నుంచి మే 20 వరకు మొదటి ఐదు విడతల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడతలో ఉదంపూర్, రెండో విడతలో జమ్మూ, మూడో విడతలో అనంతనాగ్, నాలుగో విడతలో శ్రీనగర్, ఐదో విడతలో బారాముల్లా ఎన్నికలు జరగనున్నాయి. కాశ్మీర్ లోయలో ఉన్న మూడు స్థానాలకు పోటీ చేస్తున్న పీడీపీ, జమ్మూ, ఉదంపూర్ స్థానాల్లో కాంగ్రెస్‌కు మద్దతిస్తుంది.

బరిలో ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు

జమ్మూకాశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికల్లో ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు పోటీ చేస్తున్నారు. అనంతనాగ్ లోక్‌సభ నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీపై మరో మాజీ ముఖ్యమంత్రి గులాం నబీ ఆజాద్ పోటీ చేస్తారని ప్రకటించారు. అయితే చివరి నిమిషంలో ఆయన పోటీ నుంచి విరమించుకొని, ఆయన పార్టీ తరపున మహ్మద్ సలీమ్ పర్రేను బరిలోకి దింపారు. బారాముల్లా నుంచి మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా బరిలో ఉన్నారు. ఉదంపూర్‌లో బీజేపీ తరపున కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, ఇండియా ఫోరంలో భాగంగా కాంగ్రెస్ తరపున చౌదర్ లాల్ సింగ్, డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ (డీపీఏపీ) తరపున జీఎం సరూరి పోటీ చేస్తున్నారు. జమ్మూ నుంచి బీజేపీ తరపున జుగల్ కిషోర్ శర్మ, కాంగ్రెస్ నుంచి రామన్ భల్లాల పోటీ చేస్తున్నారు. అనంతనాగ్ స్థానానికి పీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ, డీపీఏపీ నేత మెహబూబా ముఫ్తీ , నేషనల్ కాన్ఫరెన్స్ నేత మియాన్ అల్తాఫ్ అహ్మద్ పోటీ చేస్తున్నారు. అప్నీ పార్టీ తరపున జాఫర్ ఇక్బాల్ మన్హాస్ పోటీ చేస్తున్నారు. శ్రీనగర్ లోక్‌సభ స్థానానికి పీడీపీ తరపున యూత్ ప్రెసిడెంట్ వహీద్ పారా, నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి మాజీ మంత్రి అగా రుహుల్లా పోటీ చేస్తున్నారు. జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా ఈసారి పోటీ చేయటం లేదు. ఆయన స్థానంలో రుహుల్లా పోటీ చేస్తున్నారు. బారాముల్లా (ఉత్తర కాశ్మీర్) నుంచి నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పోటీ చేస్తున్నారు. పీడీపీ నుంచి మాజీ రాజ్యసభ సభ్యుడు మీర్ ఫయాజ్ పోటీ చేస్తున్నారు.

పోటీ చేసే పార్టీలు

గత ఎన్నికల్లో జమ్మూ కాశ్మీర్‌లోని ఐదు స్థానాల్లో నేషనల్ కాన్ఫరెన్స్ మూడు, బీజేపీ రెండు స్థానాలను గెలుచుకున్నాయి. ప్రస్తుత ఎన్నికల్లో ఇండియా ఫోరంలో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పోటీ చేస్తున్నాయి. జమ్మూ కాశ్మీర్‌లో ఐదు, లడఖ్‌లో ఒక ఎంపీ మొత్తం ఆరు ఎంపీ స్థానాల్లో కాశ్మీర్‌లో పరిధిలోని శ్రీనగర్, బారాముల్లా, అనంతనాగ్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ పోటీ చేయగా, జమ్మూ పరిధిలోని జమ్మూ, ఉదంపూర్‌లోనూ, కేంద్ర పాలిత ప్రాంతం లఢఖ్‌లోనూ కాంగ్రెస్ పోటీ చేస్తుంది. బీజేపీ, జమ్మూకాశ్మీర్ పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (జేకేపీడీపీ), జమ్మూకాశ్మీర్ పీపుల్స్ కాన్ఫరెన్స్ (జేకేపీసీ), డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ (డీపీఏపీ) ఒంటరిగా పోటీ చేస్తున్నాయి.

కాశ్మీర్ నుంచి పారిపోయిన బీజేపీ

370 ఆర్టికల్ రద్దు తరువాత అభివృద్ధి అంటూ డాంభికాలు పలుకుతున్న బీజేపీ కాశ్మీర్‌లో పోటీ నుంచి తప్పుకుంది. కాశ్మీర్ పరిధిలోని శ్రీనగర్, బారాముల్లా, అనంతనాగ్ లోక్‌సభ నియోజకవర్గాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించలేదు. దీనిపై స్పందించిన మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆర్టికల్ 370 రద్దు ప్రభావం ఉంటే బీజేపీ పోటీ చేయాలని సవాల్ విసిరారు. కాశ్మీర్ మొత్తాన్ని బహిరంగ జైలుగా మార్చారని, ఎన్నికలు ప్రకటించినప్పటి నుండి యువకులను అరెస్టు చేసే ప్రక్రియ ప్రారంభించారని మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ ఆరోపించారు.

జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా

జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలనేదే అక్కడి ప్రజల ప్రధాన డిమాండ్. అలాగే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని కూడా డిమాండ్ ఉంది. ఆర్టికల్ 370 రద్దు తరువాత ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పులు రాలేదు. కాకపోతే ప్రజలు అభద్రతా భావంలో ఉన్నారు. అక్కడ యాపిల్ పండించే రైతుల సమస్యలను పట్టించుకునే నాథుడే లేరు. దీంతో యాపిల్ రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. గతంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా సరైనా సమయంలో రాష్ట్ర హోదా ఇస్తామని ప్రకటించారు. ఇటీవల ప్రధాని మోడీ కూడా త్వరలోనే జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇస్తామని ప్రకటించారు. అయితే కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతున్న బీజేపీ నేతల మాటలపై ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. అయితే 370 ఆర్టికల్ రద్దు తరువాత జమ్మూ కాశ్మీర్ జిల్లా అభివృద్ధి మండళ్ల ఎన్నికలు జరిగాయి. ప్రతిపక్ష పార్టీల గుప్కార్ కూటమి విజయం సాధించింది.

మొత్తం ఓట్లు	:	86.93 లక్షలు
పురుషులు	:	44.35 లక్షలు
మహిళలు	:	42.58 లక్షలు
లోక్‌సభ స్థానాలు	:	5
పోలింగ్ జరిగే దశలు	:	5

మధ్యప్రదేశ్‌లో పాగా వేసేదెవరు?

- రామమందిరంతో బీజేపీ
- నిరుద్యోగం, ధరల పెరుగుదలతో కాంగ్రెస్



జె.జగదీష్, నవతెలంగాణ

దేశంలో హిందీ రాష్ట్రాల్లో మధ్యప్రదేశ్ ఒకటి. ఈ రాష్ట్రంలో 29 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. అందులో పది ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు స్థానాలు కాగా, 19 స్థానాలు జనరల్ కేటగిరి స్థానాలు ఉన్నాయి. రాష్ట్రంలో మొదటి నాలుగు విడతల్లో ఎన్నికలు జరుగనున్నాయి. మధ్యప్రదేశ్‌లో తొలి విడతలో ఆరు స్థానాల్లో పోలింగ్ జరగనుంది. ఈ విడతలో 88 మంది బరిలో ఉన్నారు. ఈ నెల 19న పోలింగ్ జరగనుంది. రెండో విడతలో ఏడు స్థానాలకు ఏప్రిల్ 26న పోలింగ్ జరుగనుంది. మూడో విడతలో ఎనిమిది స్థానాలకు మే 7న, నాలుగో విడతలో ఎనిమిది స్థానాలకు మే 13న పోలింగ్ జరగనుంది.

ఎన్నికలకు సిద్ధమైన కాంగ్రెస్

2018 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో గెలిచిన కాంగ్రెస్, చిన్న పార్టీలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే ఆరు నెలల అనతికాలంలోనే జరిగిన 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్తిగా డీలా పడింది. 29 స్థానాల్లో కేవలం ఒక స్థానాన్నే గెలుచుకుంది. ఆ తరువాత లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత జ్యోతిరాథిత్య సింధియా 2020 మార్చిలోనే 21 మంది ఎమ్మెల్యేలతో తిరుగుబాటు చేశారు. దీంతో కమల్ నాథ్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పతనమైంది. వెంటనే సింధియా బీజేపీలో చేరడంతో కాంగ్రెస్‌లో సంక్షోభం నెలకొంది. బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైంది.

సింధియాకు రాజ్యసభ ఎంపీ ఇచ్చి కేంద్ర మంత్రిని చేశారు. అలాగే రాష్ట్రంలో సింధియా వర్గం ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇచ్చారు. అయితే ఇటీవల 2023 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత కాంగ్రెస్‌లో స్తబ్దత నెలకొంది. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి కమల్ నాథ్ బీజేపీలో చేరుతారనే చర్చతో మధ్యప్రదేశ్ కాంగ్రెస్‌లో ఏం జరుగుతుందో ఎవరికి తెలియని పరిస్థితి నెలకొంది. అయితే చివరికి ఆయన వెనక్కి తగ్గడంతో కథ సుఖాంతమైంది. ఇప్పుడు కాంగ్రెస్ పూర్తిగా కోలుకుని ఎన్నికల యుద్ధానికి సిద్ధమైంది.

బీజేపీలో అంసతృప్తి రాగాలు

బీజేపీలో అసంతృప్తి రాగాలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయి. పార్టీ నేతలు, ఎంపీలు తీవ్రంగా తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలో బీజేపీ అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లింది. అయితే ఎన్నికల్లో గెలిచిన తరువాత ఆయనను పక్కపెట్టి, మోహన్ యాదవ్‌ను ముఖ్యమంత్రి చేశారు. దీంతో శివరాజ్ సింగ్ చౌహాన్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆయన మాత్రం రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటానని, జాతీయ రాజకీయాలకు వెళ్లనని ప్రకటించారు. అయితే బీజేపీ మాత్రం ఆయనకు ఎంపీ టిక్కెట్టు ఇచ్చి రాష్ట్రంలో లేకుండా చేస్తుంది.

అలాగే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ భోపాల్ ఎంపీ ప్రజ్ఞా సింగ్ ఠాకూర్‌కి ఆ పార్టీ టిక్కెట్టు నిరాకరించింది. దీంతో ఆమె అసంతృప్తిని వెల్లగక్కింది. కెపి యాదవ్ (గుణ), రాజ్‌బహదూర్ సింగ్ (సాగర్), జెఎస్ దామోర్ (రత్లాం), రమాకాంత్ భార్గవ (విదిషా), వివేక్ షెజ్వాల్కర్ (గ్వాలియర్)లకు కూడా బీజేపీ టిక్కెట్లు ఇవ్వలేదు. వీరంతా బీజేపీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఎవరెన్ని స్థానాల్లో పోటీ ?

గత ఎన్నికల్లో బీజేపీ 28 స్థానాలను గెలుచుకుంది. కాంగ్రెస్ ఒక్క స్థానానికే పరిమితమైంది. ప్రస్తుత ఎన్నికల్లో బీజేపీ 29 స్థానాల్లో పోటీ చేయగా, ఇండియా ఫోరంలో భాగంగా కాంగ్రెస్ 28, ఎస్పీ ఒక స్థానంలో పోటీ చేస్తున్నాయి. మధ్యప్రదేశ్‌లో ఓబీసీలు 50 శాతం, ఎస్టీలు 20 శాతం, ఎస్సీలు 15 శాతం, అగ్రవర్ణాలు 15 శాతం ఉన్నారు. ముస్లీంలు 7 శాతం ఉన్నారు.

నిరుద్యోగ సమస్య

బీజేపీ రామమందిరం అంశాన్ని నమ్ముకుంది. కాంగ్రెస్ నిరుద్యోగం, ధరల పెరుగుదల అంశాలపై ఫోకస్ పెట్టి ప్రచారం చేస్తుంది. యువత అసహనంతో ఉన్నారు. దీన్ని సానుకూలంగా మార్చుకునేందుకు ఇండియా ఫోరం పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. అందుకే ఉద్యోగ నియామకం, సాయుధ దళాల్లో కాంట్రాక్టీకరణ పథకం అగ్నిపథ్ రద్దు వంటి అంశాలను ప్రచారాస్త్రాలుగా కాంగ్రెస్ ఉపయోగిస్తోంది. అలాగే కుల గణనను కూడా ప్రతిపక్షం డిమాండ్ చేస్తుంది.

భార్యాభర్తలే ప్రత్యర్థులు

భార్య కాంగ్రెస్ తరపున, భర్త బీఎస్పీ తరపున పోటీ చేస్తున్నారు. కంకర్ ముంజారే, అనుభా ముంజరే భార్యాభర్తలు. భార్య అనుభ గతేడాది నవంబర్‌లో మధ్యప్రదేశ్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి బీజేపీ అభ్యర్థి గౌరీశంకర్ బైసన్‌పై విజయం సాధించారు. అనుభ భర్త కంకర్? ముంజారే ఓ మాజీ ఎమ్మెల్యే, ఎంపీ కూడా. ప్రస్తుతం ఈయన బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీలో)లో ఉన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కంకర్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పోలింగ్‌కు కొన్నిరోజుల ముందే ఆయన అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికలు ముగిసేవరకు ఒకే ఇంట్లో ఉండకూడదని నిర్ణయించుకున్నారు. ఆ మేరకు ఇంటిని వీడి బయటకొచ్చేశారు. ప్రస్తుతం ఆయన జిల్లాలోని ఓ డ్యామ్ సమీపంలో పూరిగుడిసెను ఏర్పాటు చేసుకుని నివాసం ఉంటున్నారు. ఇక్కడి నుంచే తన ప్రచార కార్యక్రమాలను చక్కబెడుతున్నారు. ఇక ఏప్రిల్ 19న పోలింగ్ ముగిసిన రోజే మళ్లీ తిరిగి ఇంటికెళ్తానని ఆయన చెబుతున్నారు. భర్త కంకర్ ముంజరే నిర్ణయం పట్ల ఎమ్మెల్యే అనుభ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల వేళ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం తనకు నచ్చలేదన్నారు. 33 ఏండ్లుగా తాము సంతోషంగా వైవాహిక జీవితం గడుపుతూ వచ్చామని చెప్పారు.

ఈబీకి ట్యాక్స్‌పేయర్ల డబ్బు

- ఎలక్టోరల్ బాండ్ స్కీమ్ నిర్వహణ కోసం రూ.14 కోట్లు
- ఆర్టీఐ సమాధానంలో వెల్లడి

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ సర్కారు తీసుకొచ్చిన వివాదాస్పద ఎలక్టోరల్ బాండ్ల(ఈబీ) పథకం అమలుకు ట్యాక్స్‌పేయర్ల డబ్బుపై ప్రభుత్వం ఆధారపడింది. ఈబీల ముద్రణ, నిర్వహణ కోసం రూ.14 కోట్లను పన్ను చెల్లింపుదారుల నుంచి వచ్చే డబ్బుతో కేంద్రం భర్తీ చేసింది. ఆర్టీఐ కార్యకర్త రిటైర్డ్ కమోడోర్ లోకేష్ బాత్రా దాఖలు చేసిన సమాచార హక్కు (ఆర్టీఐ) ప్రశ్నకు ప్రతిస్పందనగా వెల్లడైన డేటాలో ఇది తెలిసింది. ఈ సమాచారం ప్రకారం.. ఎలక్టోరల్ బాండ్ల ముద్రణ, నిర్వహణపై పన్ను చెల్లింపుదారుల డబ్బుతో చెల్లించాల్సిన దాదాపు రూ. 14 కోట్ల బిల్లును కేంద్రం భరించింది. మొత్తం 30 దశల్లో 'ఎలక్టోరల్ బాండ్ల విక్రయానికి కమీషన్'గా రూ.12,04,59,043 వసూలు చేయగా, బాండ్ల ముద్రణ ఖర్చుల కోసం రూ.1,93,73,604గా ఉన్నది. కమీషన్ మొత్తం అనేది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) ఎలక్టోరల్ బాండ్లను విక్రయించటానికీ, నిర్వహించటానికి వసూలు చేసే డబ్బును సూచిస్తుంది. 'మాస్క్-ఎ ప్రింట్ సెక్యూరిటీని ధవీకరించే పరికరం' కోసం అదనంగా రూ. 6,720 విధించినట్టు ఆర్థిక వ్యవహారాల శాఖ' ఆర్టీఐ ప్రతిస్పందన తెలిపింది. ఈ బాండ్లను ముద్రించే పనిలో ఉన్న నాసిక్‌కు చెందిన ఇండియా సెక్యూరిటీ ప్రెస్.. డినామినేషన్ వారీగా రూ. 1,000, రూ., 10,000, రూ. 1 లక్ష, రూ. 10 లక్షలు, రూ. 1 కోటి విలువైన బాండ్లను ముద్రించిన విషయాన్ని తెలిపింది. దీని ప్రకారం.. 1,000 రూపాయల విలువైన 2,65,000 ఈబీలు, రూ. 10,000(2,65,000 ఈబీలు), రూ. 1 లక్ష(93,000 ఈబీలు), రూ.10 లక్షల (26,000 ఈబీలు), రూ.1 కోటి (33,000 ఈబీలు) విలువ చేసే బాండ్లను ముద్రించారు. ఈ బాండ్‌ల ముద్రణ, నిర్వహణ ఖర్చు దాతలు, గ్రహీతలు భరించలేదనీ, ప్రభుత్వం, పన్ను చెల్లింపుదారులు భరిస్తారన్న విషయం వెల్లడైంది.

సన్ రైజర్స్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి : యువజన సంఘాలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఐపీఎల్ క్రికెట్ టికెట్లను బ్లాక్‌లో అమ్ముకుంటున్న హెచ్‌సీఏ, సన్ రైజర్స్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీవైఎల్ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. గురువారం హైదరాబాద్‌లోని మార్క్స్ భవన్‌లో పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కెఎస్ ప్రదీప్, ఏఐవైఎఫ్ అధ్యక్షులు వలిఉల్లాఖాద్రి, ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ సమావేశమయ్యారు. హెచ్‌సీఏ బోర్డ్ అవినీతి అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీ నియమించి విచారణ జరపాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో జరిగే ఐపీఎల్ మ్యాచ్‌లకు సంబంధించిన టికెట్ల విక్రయాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఉప్పల్ స్టేడియంలో ఈ నెల 25 సన్ రైజర్స్ హైదరాబాద్- రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య ఐపీఎల్ మ్యాచ్ జరగాల్సి ఉందనీ, ఈ మ్యాచ్ కు సంబంధించిన టికెట్లను శుక్రవారం విక్రయానికి పెట్టారని తెలిపారు.వాటిని పేటిఎంలో అమ్మకానికి పెట్టిన క్షణాల్లోనే అమ్ముడు పోయాయంటూ బోర్డ్ ప్రకటించటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. అరగంట గంటలోపే దాదాపు 36 వేలకు పైగా టికెట్లను ఏవిధంగా అమ్మారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంతకుముందు ఉప్పల్ వేదికగా ముంబై, చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ సందర్భంగా కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైందని ఆరోపించారు.

బీహార్‌లో గెలిచేదెవరు?



- ఇండియ ఫోరం, ఎన్డీఏ మధ్య ద్విముఖ పోటీ
- నిరుద్యోగం, ధరల పెరుగుదలే ఎన్నికల ఎజెండా

జె.జగదీష్, నవతెలంగాణ

జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసే బీహార్‌లో ఇండియా ఫోరం, ఎన్డీఏ మధ్య ద్విముఖ పోటీ నెలకొంది. 40 స్థానాలున్న బీహార్‌లో ఏడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడతలో నాలుగు, తరువాత నాలుగు విడతల్లో ఐదేసి స్థానాలు, చివరి రెండు విడతల్లో ఎనిమిదేసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈసారి తమ స్థానాలను నిలబెట్టుకోవాలని ఎన్డీఏ కూటమి ప్రయత్నించగా, బీహార్‌లో విజయంతో ఎన్డీఏ కూటమిని మట్టి కరిపించేందుకు ఇండియా ఫోరం వ్యూహాన్ని రచిస్తుంది.

మొత్తం ఓట్లు	:	7,64,33,329
పురుషులు	:	4,00,29,136
మహిళలు	:	3,64,01,903
ట్రాన్స్ జండర్స్	:	2,290
మొత్తం లోక్‌సభ స్థానాలు	:	40

పొత్తులు, కూటములు

చైతన్యవంతమైన బీహార్‌లో దాదాపుగా పాత కూటమి పొత్తులే కొనసాగుతున్నాయి. గత ఎన్నికల్లో బీజేపీ, జేడీయూ, లోక్ జనశక్తి పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమి ఏకంగా 39 సీట్లను గెలుచుకుంది. బీజేపీ 17 సీట్లలో పోటీ చేసి అన్నీ గెలుచుకుంది. జేడీయూ 17 సీట్లకు 16 చోట్ల, ఎల్జేపీ ఆరింటికి ఆరూ కైవసం చేసుకున్నాయి. కాంగ్రెస్, ఆర్జేడి తదితర పార్టీల మహాకూటమి ఓటమి చెందింది. కాంగ్రెస్ తొమ్మిది చోట్ల పోటీ చేసి ఒక సీటు గెల్చుకోగా, ఆర్జెడి 19 స్థానాల్లో పోటీ చేసి ఒక్క స్థానాన్ని గెలుచుకోలేకపోయింది. ఈసారి ఎన్డీఏ కూటమిలో బీజేపీ 17, జేడీయూ 16, చిరాగ్ పాశ్వాన్ సారథ్యంలోని ఎల్జేపీ 5, జితన్ రామ్ మాంఝికి చెందిన హిందుస్తాన్ ఆవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్ సమతా ఒక్కో స్థానంలో పోటీ చేయనున్నాయి. ఇండియా ఫోరంలో ఆర్జేడీ 26, కాంగ్రెస్ 9, సీపీఐ(ఎంఎల్) 3, సీపీఐ(ఎం)1, సీపీఐ 1 స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. అయితే ఆర్జేడీ తమ 26 సీట్లలో మూడింటిని మాజీ మంత్రి ముకేశ్ సాహ్ని సారథ్యంలోని వికాసిల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ)కి కేటాయించింది.

కప్పగెంతుల నితీష్

బీహార్ రాజకీయాల్లో ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కప్పగెంతులకు మారుపేరుగా నిలిచారు. ఏదో ఒక పార్టీ పొత్తుతో 15 ఏండ్లుగా సీఎం పీఠాన్ని అంటిపెట్టుకున్నారు. ఒకసారి బీజేపీతో, అనతి కాలంలోనే ఆర్జేడీతో ఇలా కూటములు మారుస్తూ పబ్బం గడుపుకుంటూ జాతీయ రాజకీయాల్లోనూ చక్రం తిప్పుతున్నట్లు కలరింగ్ ఇస్తున్నారు. 2015 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్డీఏ కూటమికి గుడ్ బై చెప్పి బయటకు వచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ, సమాజ్ వాదీ, జేడీఎస్, కాంగ్రెస్ మహా కూటమిగా పోటీ చేశాయి. ఆర్జేడీ అతి పెద్ద పార్టీగా ఆవిర్భవించినా నితీష్ సీఎం పదవి దక్కించుకున్నారు. రెండేండ్లు తిరిగేసరికి మహాకూటమికి రాంరాం చెప్పి మళ్లీ బీజేపీతో జట్టుకట్టారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమితో సీట్ల సర్దుబాటు చేసుకున్నారు. ఆ తరువాత 2020 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎన్డీఏ భాగస్వామిగా పోటీ చేసి సీఎం పీఠమెక్కారు. బీజేపీ 74, జేడీయూ 43 స్థానాలు వచ్చాయి. బీజేపీకి ఎక్కువ సీట్లు దక్కినా నితీష్ మళ్లీ సీఎం పదవి దక్కించుకున్నారు. మళ్లీ రెండేండ్లలోనే ఆయన మళ్లీ ప్లేటు ఫిరాయించారు. ప్రతిపక్షాలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ప్రతిపక్షాల ఇండియా ఫోరంలో చేరారు. ఆయనను ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటిస్తారని ఆశించారు. కాని అది జరగకపోవడంతో ఇండియా ఫోరం నుంచి బయటకెళ్లి, ఎన్డీఏ కూటమిలో చేరారు. ఇలా కప్పగెంతులేస్తూ ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఉన్నారని నితీష్ కుమార్ పై ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

బీజేపీ సీట్లకు గండి

దీర్ఘకాలంగా అధికారంలో ఉన్న నితీష్ ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఎన్డీఏ సీట్లకు గండి పడనుంది. రాష్ట్రంలో కులగణన చేపట్టడాన్ని నితీష్ సొమ్ము చేసుకోవాలనుకుంటున్నారు. అది తమ ఘనతేనని కాంగ్రెస్, ఆర్జేడీ ప్రచారం చేసుకుంటోంది. దేశవ్యాప్తంగా ఆ హామీ ఇస్తున్న విషయాన్ని, మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తోంది. బీజేపీ రామ మందిరాన్నే నమ్ముకుంది. ఎన్నికల వేళ వెన్నుపోటు పొడిచిన నితీష్‌కు గుణపాఠం నేర్పాలని ఇండియా ఫోరం పట్టుదలగా ఉంది. ఆయనది పచ్చి అవకాశవాదమంటూ కాంగ్రెస్, ఆర్జేడీ దుమ్మెత్తిపోస్తున్నాయి. రాష్ట్రంలో కులగణన తమ సంకీర్ణ సర్కారు ఘనతేనని ప్రచారం చేస్తున్నాయి.

కులాలు చుట్టూ రాజకీయాలు

బీహార్‌లో దశాబ్దాలుగా కులాల చుట్టూనే రాజకీయాలు తిరుగుతున్నాయి. నితీష్ చేపట్టిన కులగణన మరోసారి రిజర్వేషన్ల అంశాన్ని చర్చకు పెట్టింది. రాష్ట్రంలో 94 లక్షల కుటుంబాలు (34.13 శాతం) నెలకు రూ.6,000 సంపాదన కూడా లేక పేదరికంలో మగ్గుతున్నాయని కులగణనలో వెల్లడైంది. రాష్ట్రంలో రిజర్వేషన్లను 65 శాతానికి పెంచాల్సిందేనని నితీష్ పేర్కొన్నారు. రాష్ట్ర జనాభాలో 19.65 శాతం ఎస్సీలు, 1.68 శాతం ఎస్టీలున్నారు. వారిలో ఏకంగా 42.7 శాతం మంది నిరుపేదలని కులగణనలో తేలింది. 27.13 శాతం ఓబీసీలు ఉన్నారు. వీరిలో 14.26 శాతం యాదవులు, 4.3 శాతం కుష్వాహ, 2.9 కుర్మీలు ఉన్నారు. దాదాపు 17.7 శాతం మంది ముస్లింలు ఉన్నారు. 10.6 శాతం అగ్ర వర్ణాలు ఉన్నాయి. అందులో బ్రాహ్మణులు 3.7 శాతం, రాజ్ పుత్ (ఠాకూర్లు) 3.4 శాతం, భూమిహార్లు 2.9 శాతం, కాయస్థులు 0.6 శాతం ఉన్నారు.

పాశ్వాన్ కుటుంబంలో చిచ్చు పెట్టిన బీజేపీ

బీహార్‌లో పాశ్వాన్ కుటుంబానికి పేరుంది. నాలుగైదు దశాబ్దాల పాటు రామ్ విలాస్ పాశ్వాన్ జాతీయ రాజకీయాల్లో ఉన్నారు. ఎవరు అధికారంలో ఉన్నా, ఆయన కేంద్ర మంత్రిగా ఉండేవారు. అలాంటి కుటుంబంలో బీజేపీ చిచ్చు పెట్టింది. అబ్బాయ్-బాబాయ్ మధ్య బీజేపీ గొడవ పెట్టింది. ఎల్జేపీ వ్యవస్థాపకుడు రామ్ విలాస్ పాశ్వాన్ మరణం తరువాత ఆయన వారసత్వం కోసం కుమారుడు చిరాగ్, సోదరుడు పశుపతి పరాస్ హెూరాహెూరీగా తలపడ్డారు. చివరికి పార్టీని పరాస్ చేజిక్కించుకున్నారు. చిరాగ్‌కు ఎల్జేపీ (రాం విలాస్), పశు పతికి రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ (ఆర్ఎపి) పేర్లను ఎన్నికల సంఘం కేటాయించింది. పశుపతి కేంద్ర మంత్రిగా ఉండేవారు. పశుపతి పార్టీకే బీజేపీ మద్దతునిచ్చింది. చిరాగ్‌ను రామ్ విలాస్ పాశ్వాన్ బంగ్లాను కూడా ఖాళీ చేయమని కేంద్రం నోటీసు ఇచ్చింది. మళ్లీ ఏమైందో ఏమోగాని పశుపతి పార్టీకి బీజేపీ ఒక్క సీటూ ఇవ్వకపోవడంతో ఆయన కేంద్ర మంత్రివర్గం నుంచి వైదొలిగారు. సొంతంగా పోటీ చేస్తామని ప్రకటించారు. చిరాగ్‌కు బీజేపీ ఐదు సీట్లు ఇచ్చింది.